అనుదినం... జనస్వరం
www.navatelangana.com
నవతెలంగాణ
శనివారం 06-07-2024
సమగ్ర తెలుగు దినపత్రిక
సంపుటి : 10 | సంచిక : 140 | Published from Karimnagar, Rangareddy, Hyderabad, Khammam | 12 పేజీలు | వెల : 6.50

చీఫ్ ఎలక్టోరల్ ఆఫీసర్‌గా సుదర్శన్‌రెడ్డి : సీఈసీ ఆదేశాలు



నవతెలంగాణ ప్రత్యేక ప్రతినిధి-హైదరాబాద్
తెలంగాణ రాష్ట్ర చీఫ్ ఎలక్టోరల్ ఆఫీసర్(సీఈవో)గా రాష్ట్ర సాధారణ పరిపాలనా విభాగం ముఖ్యకార్యదర్శి సి సుదర్శన్‌రెడ్డిని నియమిస్తూ కేంద్ర ఎన్నికల సంఘం ఉత్తర్వులు జారీ చేసింది. ఈమేరకు ...11లో



12లో..

వెల్‌కమ్ మియా భాయ్

టీ20 ప్రపంచకప్ చాంపియన్ మహ్మద్ సిరాజ్‌కు అభిమానుల అపూర్వ స్వాగతం



బొగ్గు వేలం రద్దు చేయాలి..

హైదరాబాద్‌లో సింగరేణి భవన్ ఎదుట ధర్నా
రాష్ట్రవ్యాప్తంగా కలెక్టరేట్ల వద్ద నిరసనలు
అవసరమైతే రాష్ట్రబంద్

ప్రయివేటీకరించే అధికారం మోడీకి ఎక్కడిది?

బొగ్గు బ్లాకులను నేరుగా సింగరేణికే కేటాయించాలి : వామపక్ష నేతలు

సింగరేణి పరిరక్షణకు సమరశీల ఉద్యమం

సింగరేణి గనుల విషయంలో కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి అబద్ధాలు మాట్లాడుతున్నారు. ప్రయివేటీకరణ చేయబోమంటూనే కొత్త బ్లాకులను వేలం వేస్తున్నారు. ఇక్కడి గనులను ప్రయివేటీకరిస్తూ విద్యుత్ ఉత్పత్తి కోసం బొగ్గును విదేశాల నుంచి ఎక్కువ ధరకు దిగుమతి చేసుకోవాలని కేంద్రం చెప్తున్నది. రాష్ట్ర ప్రభుత్వం వేలంపాటకు వ్యతిరేకంగా ఉండాల్సిందిపోయి అందులో పాల్గొనడం సరైంది కాదు. ప్రజలను సమీకరించి కేంద్రంపై పోరాడాలి. సింగరేణిని కాపాడుకునేందుకు సమరశీల పోరాటాలను నిర్మిస్తాం. ఉద్యమాలే ఏకైక పరిష్కార మార్గం. కార్మికులు, రైతులు, ప్రజలు భాగస్వాములు కావాలి.

- డీజీ నరసింహారావు
సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్
బొగ్గు గనుల వేలం పాటను రద్దు చేయాలని వామపక్ష పార్టీలు కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశాయి. నేరుగా సింగరేణికే కేటాయించాలని కోరాయి. కార్పొరేట్ దొంగలతో ప్రధాని కుమ్మక్కయ్యారని విమర్శించాయి. దేశ సంపద, సహజ వనరులను ప్రయివేటు శక్తులకు కట్టబెడుతు న్నారని చెప్పాయి. ప్రభుత్వరంగంలోని సింగరేణి బొగ్గును ప్రయివేటీకరించే అధికారం మోడీకి ఎక్కడిదని ప్రశ్నించాయి. సింగరేణి బొగ్గు సింగరేణికే దక్కాలని డిమాండ్ చేశాయి. బొగ్గు గనుల వేలం పాటను రద్దు చేయాలంటూ కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తూ శుక్రవారం రాష్ట్రవ్యాప్తంగా కలెక్టరేట్ల వద్ద వామపక్ష పార్టీలు నిరసన కార్యక్రమాలు నిర్వహించాయి. హైదరాబాద్‌లోని సింగరేణి భవన్ వద్ద ధర్నా నిర్వహించాయి.

కేంద్రంపై రాష్ట్ర ప్రభుత్వం ఒత్తిడి పెంచాలి : కూనంనేని

ఈ సందర్భంగా సీపీఐ రాష్ట్ర కార్యదర్శి, ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు మాట్లాడుతూ ప్రత్యక్షంగా, పరోక్షంగా లక్షన్నర మందికి ఉపాధి కల్పించే సింగరేణిని మోడీ ప్రభుత్వం ప్రయివేటుపరం చేయడం దుర్మార్గమన్నారు. ప్రయివేటుపరమైతే ...3లో

తక్షణం గనుల వేలం ఆపాలి

సింగరేణికే బొగ్గు గనులు కేటాయించాలి
రాష్ట్ర వ్యాప్తంగా వామపక్ష పార్టీలు, ప్రజాసంఘాల ధర్నాలు 3లో..

బ్రిటన్‌లో 'లేబర్' ఘన విజయం

కొత్త ప్రధానిగా కీర్ స్టార్మర్
14 ఏండ్ల టోరీల పాలనకు తెర



లండన్: బ్రిటన్ పార్లమెంటు ఎన్నికల్లో కీర్ స్టార్మర్ నేతృత్వంలోని లేబర్ పార్టీ అఖండ విజయం సాధించింది. బకింగ్ హామ్ ప్యాలెస్‌లో రాజు చార్లెస్-3తో శుక్రవారం భేటీ అనంతరం నూతన ప్రధానిగా స్టార్మర్‌ను అధికారికంగా ప్రకటించారు. ఆ వెంటనే ఆయన ప్రధాని అధికారిక నివాసమైన టెన్ డౌన్ స్ట్రీట్‌లో అడుగుపెట్టారు. ఈ సందర్భంగా ఆయన తొలి ప్రసంగం చేస్తూ, 'మన దేశం నిర్ణయాత్మక మార్పుకు ఓటేసింది. రాజకీయాల నుంచి ప్రజా సేవకు తిరిగొద్దాం' అని పిలుపునిచ్చారు. మార్పు అంటే ఒకరి చేతిలోంచి అధికారం మరొకరి చేతికి మారడం కాదని స్టార్మర్ అన్నారు. ప్రపంచం అంతకంతకూ అస్థిరంగా మారుతోంది. మార్పు కోసం ఇప్పటి నుంచే కృషి ప్రారంభిద్దామని తెలిపారు. తనలాంటి కార్మికవర్గ కుటుంబాలు తమ జీవితాలను తీర్చిదిద్దుకోగలిగే పరిస్థితిని తీసుకు రావడంపై దృష్టి కేంద్రీకరిస్తానన్నారు. అస్తవ్యస్తమైన జాతీయ ఆరోగ్య వ్యవస్థను తిరిగి పట్టాలపైకి ఎక్కిస్తానని, దేశ సరిహద్దులను పదిలంగా కాపాడతానని, పాఠశాలల అవసరాలు తీర్చుతానని, అందరికీ అందుబాటులో ఇండ్ల ధరలు ఉండేలా చూస్తానని హామీ ఇచ్చారు.

'మీ పిల్లలకు బ్రిటన్ మెరుగైన భవిష్యత్ ఇస్తుందని నమ్ముతున్నారా అని మిమ్మల్ని నేనడిగితే మీలో చాలా మంది లేదు అని చెబుతారు. ఆ విషయం నాకు తెలుసు. మీరు తిరిగి నమ్మేంతవరకు మా ప్రభుత్వం పోరాడుతుంది' అని ఆయన చెప్పారు. ఈ ఎన్నికల్లో కన్సర్వేటివ్ పార్టీ ఘోర పరాజయానికి నైతిక బాధ్యత వహిస్తూ రిషి సునాక్ తన ప్రధానమంత్రి పదవికి రాజీనామా చేశారు. అలాగే కన్సర్వేటివ్ పార్టీ నాయకత్వ స్థానం నుంచి కూడా తప్పుకున్నారు. 650 స్థానాలున్న బ్రిటన్ పార్లమెంటు దిగువ సభ (హౌస్ ఆఫ్ కామన్స్) ఎన్నికల తుది ఫలితాలు వెల్లడి ...11లో



బాబు-రేవంత్‌ల భేటీ

నేడు సాయంత్రం ఆరు గంటలకు ప్రజా భవన్‌లో సమావేశం

- విభజన సమస్యలపై చర్చ
- ఏర్పాట్లు పూర్తి చేసిన అధికారులు

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్
రాష్ట్ర విభజన సమస్యలపై చర్చించేందుకు తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఆంధ్రప్రదేశ్ సీఎం చంద్రబాబు శనివారం హైదరాబాద్‌లో భేటీ కానున్నారు. సాయంత్రం ఆరు గంటలకు బేగంపేటలోని ప్రజా భవన్ వీరి సమావేశానికి వేదిక కానుంది. సీఎంల సమావేశానికి కావాల్సిన ఏర్పాట్లన్నింటినీ అధికారులు పూర్తి చేశారు. చంద్రబాబుతో కీలకమైన సమావేశం నిర్వహిస్తున్న నేపథ్యంలో మంత్రులు, ఉన్నతాధికారులందరూ విధిగా అందుబాటులో ఉండాలంటూ సీఎం రేవంత్ ఆదేశాలు జారీ చేశారు. రాష్ట్ర విభజన సమస్యలపై ఇరు రాష్ట్రాల ముఖ్యమంత్రులు భేటీ కావటం ఇదే తొలిసారి కావటంతో ఈ సమావేశం అత్యంత ప్రాధాన్యత సంతరించుకున్నది.

సీఎంల సమావేశంలో ప్రధానంగా తొమ్మిది, పదో షెడ్యూళ్లలోని సంస్థల విభజనపై చర్చించనున్నారు. విద్యుత్ సంస్థలకు సంబంధించి రెండు రాష్ట్రాల మధ్యనున్న బకాయిలపై వారు చర్చించే అవకాశముంది. ఏపీ ప్రభుత్వం దాదాపు రూ.24 వేల కోట్లను తమకు చెల్లించాల్సి ఉందంటూ తెలంగాణ సర్కారు చెబుతుండగా, ఆ లెక్క సరికాదంటూ ఆంధ్రా వాదిస్తోంది. తాము తెలంగాణకు కేవలం రూ.7 వేల కోట్లనే చెల్లించాల్సి ఉందంటూ ఏపీ ప్రభుత్వం చెబుతోంది. మరోవైపు రాష్ట్రంలో కాంగ్రెస్ సర్కారు కొలువుదీరిన తర్వాత విభజనకు సంబంధించి పెండింగ్‌లో ఉన్న పలు అంశాలపై ముఖ్యమంత్రి రేవంత్ దృష్టి సారించారు. ఆ క్రమంలో ఢిల్లీలో ఉన్న ఏపీ భవన్ విభజన పంచాయితీ ముగిసింది. మైనింగ్ కార్పొరేషన్‌కు సంబంధించిన నిధుల పంపిణీ తేలింది. ఇప్పటి ...11లో

11లో.. **హైదరాబాద్‌కు ఏపీ సీఎం చంద్రబాబు**
టీడీపీ శ్రేణుల ఘన స్వాగతం

కరెంటు బిల్లులపై క్యూఆర్ కోడ్



నవతెలంగాణ-హైదరాబాద్‌బ్యూరో
కరెంటు బిల్లుల చెల్లింపును మరింత సులభతరం చేయాలని తెలంగాణ రాష్ట్ర దక్షిణ ప్రాంత విద్యుత్ పంపిణీ సంస్థ (టీజీఎస్పీడీసీఎల్) నిర్ణయించినట్టు సమాచారం. అందుకోసం ఇకపై ప్రతినెలా వినియోగదారులకు ఇచ్చే కరెంటు బిల్లులపై క్యూఆర్ కోడ్ ముద్రించాలని అధికారులు భావిస్తున్నారు. ఇటీవల క్రెడిట్ కార్డులు, బ్యాంకుల మొబైల్ యాప్‌ల ద్వారా బిల్లు చెల్లింపులను నిలిపివేసిన విషయం తెలిసిందే. రిజర్వుబ్యాంకు కొత్త నియమ నిబంధనల ప్రకారం డిస్కంలు ఈ నిర్ణయం తీసుకున్నాయి. కరెంటు బిల్లుల్ని ఈనెల నుంచి సంస్థ వెబ్‌సైట్ లేదా టీ-వాలెట్ ద్వారా మాత్రమే స్వీకరిస్తామని డిస్కంలు తెలిపాయి. మొబైల్ యాప్‌లు, క్రెడిట్ కార్డులు వంటి థర్డ్‌పార్టీ పేమెంట్స్ ...11లో

ఐదెకరాలకే కటాఫ్!

రైతు భరోసాపై అభిప్రాయ సేకరణ
ఈనెల 11 నుంచి 16వరకు
మంత్రివర్గ ఉపసంఘం నిర్ణయం



నవతెలంగాణబ్యూరో-హైదరాబాద్
బీఆర్ఎస్ ప్రభుత్వం అమలు చేసిన రైతు బంధు నిధులు చాలా మంది అనర్హులకు లబ్దిచేకూర్చిందనీ, అందువల్ల దాన్ని కట్టడి చేయాలని సర్కారు నిర్ణయించింది. ఈమేరకు శుక్రవారం సచివాలయంలో రైతు బంధు అమలు తీరుతెన్నులపై ...11లో

కవితకు మళ్లీ నిరాశే

జులై 18 వరకు పొడిగింపు



న్యూ ఢిల్లీ: ఢిల్లీ లిక్కర్ స్కామ్, సీబీఐ కేసులో బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవితకు మళ్లీ నిరాశే ఎదురైంది. రౌస్ అవెన్యూ కోర్టు ఆమె జ్యుడీషియల్ కస్టడీని జులై 18 వరకు పొడిగించింది. శుక్రవారం నాటితో కవిత కస్టడీ ముగియగా వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ఆమెను రౌస్ అవెన్యూ కోర్టు ముందు అధికారులు హాజరుపరిచారు. కాగా ఏప్రిల్ 11న కవితను సీబీఐ అరెస్ట్ చేసింది. ప్రస్తుతం ఆమె తీహార్ జైలులో ఉన్నారు. అలాగే ఆమె దాఖలు చేసిన బెయిల్ పిటిషన్లను ఢిల్లీ హైకోర్టు కొట్టివేసింది. కవితకు బెయిల్ దక్కకపోవడంపై బీఆర్ఎస్ వర్గాలు తీవ్ర నిరాశకు గురవుతున్నాయి. పార్టీ కష్టకాలంలో ఉన్న సమయంలో కవిత జైలులో ఉండాల్సి వస్తోందని వాపోతున్నారు.

బెయిల్ కోసం సుప్రీం కోర్టుకు కవిత 11లో..
న్యాయ నిపుణులతో చర్చిస్తున్న కేటీఆర్, హరీశ్‌రావు

హథ్రాస్‌కు రాహుల్

మృతుల కుటుంబాలకు పరామర్శ



లక్నో : యూపీలోని హథ్రాస్‌లో తొక్కిసలాట ఘటనలో ప్రాణాలు కోల్పోయిన వారి కుటుంబ సభ్యులను కాంగ్రెస్ నాయకుడు రాహుల్ గాంధీ పరామర్శించారు. వారిని ఓదార్చి.. మరిన్ని విషయాలను అడిగి తెలుసుకున్నారు. మంగళవారం జరిగిన ఈ ఘటనలో 121 మందికిపైగా మరణించిన విషయం విదితమే. ఇందులో ఎక్కువగా మహిళలు మరణించారు. ఈ నేపథ్యంలో హథ్రాస్‌లో బాధిత కుటుంబ సభ్యులను కలవడానికి ముందు.. రాహుల్ గాంధీ అలీఘర్‌లో ఆగి, ఆ జిల్లా నుంచి ఉన్న బాధితుల బంధువులను కలుసుకున్నారు. శుక్రవారం తెల్లవారుజామున ఢిల్లీ నుంచి రోడ్డు మార్గంలో రాహుల్ హథ్రాస్‌కు బయలుదేరారు. యూపీ రాష్ట్ర కాంగ్రెస్ ...11లో

బీఆర్ఎస్ లెక్కే చేస్తే.. నోటిఫికేషన్లు రద్దయ్యే ప్రమాదం

పార్టీలు, స్వార్థపూరిత శక్తుల కుట్రలకు నిరుద్యోగులు బలి కావొద్దు : ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి

- 1:50 ప్రకారమే గ్రూప్-1 మెయిన్స్‌కు ఎంపిక
- నిబంధనలు మార్చితే న్యాయపరమైన సమస్యలు
- విద్యాశాఖ, టీజీపీఎస్సీతో మాట్లాడి డీఎస్సీ, గ్రూప్-2 వాయిదాపై నిర్ణయం
- అసెంబ్లీ బడ్జెట్ సమావేశాల్లో జాబ్ క్యాలెండర్ విడుదల
- గ్రూప్-2,3 పోస్టులు పెంచే వెసులుబాటు లేదు

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్
ఉద్యోగాల భర్తీ విషయంలో రాష్ట్ర ప్రభుత్వం కృతనిశ్చయంతో ఉందనీ, తప్పకుండా నిరుద్యోగులకు మేలు జరిగే నిర్ణయాలు తీసుకుంటుందని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి స్పష్టం చేశారు. కొన్ని రాజకీయ పార్టీలు, స్వార్థపూరిత శక్తుల కుట్రలకు నిరుద్యోగులు బలి కాకొద్దని నిరుద్యోగులకు సూచించారు. పరీక్షలు జరుగుతున్న సమయంలో ఇష్టమొచ్చినట్టు నిబంధనలు మార్చితే తలెత్తే చట్ట పరమైన అంశాలను పరిగణనలోకి తీసుకుని ప్రభుత్వం తగు నిర్ణయం తీసుకుంటుందని తెలిపారు. గతంలో బీఆర్ఎస్ తరహాలో తప్పుడు నిర్ణయాలు తీసుకుంటే నిరుద్యోగులకు న్యాయం జరగకపోగా, ఇప్పుడున్న నోటిఫికేషన్లు కూడా రద్దయ్యే ప్రమాదముందని ఆందోళన వ్యక్తం చేశారు. నిరుద్యోగుల ఆందోళనల దృష్ట్యా శుక్రవారం ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి తన నివాసంలో సమావేశాన్ని నిర్వహించారు. భువనగిరి ఎంపీ చామల కిరణ్‌రెడ్డి, ఎమ్మెల్సీ బల్మూరి వెంకట్, యూత్ కాంగ్రెస్ రాష్ట్ర అధ్యక్షుడు శివసేనారెడ్డి, ...11లో



గ్రేటర్ గులాబీకి గండం..

బీఆర్ఎస్‌కు బైబై చెప్పనున్న పలువురు ఎమ్మెల్యేలు

కీలక సమావేశానికి నేతలు డుమ్మా
నేడు హస్తం గూటికి మరికొంత మంది?
కారు పార్టీలో మిగిలేది కేసీఆర్ పరివారమేనా...?

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్
బీఆర్ఎస్‌ను వీడి కాంగ్రెస్ గూటికి చేరుకుంటున్న ఎమ్మెల్యేల సంఖ్య క్రమక్రమంగా పెరుగుతోంది. గురువారం అర్ధరాత్రి దాటాక ప్రధాన ప్రతిపక్షానికి చెందిన ఆరుగురు ఎమ్మెల్సీలు సీఎం రేవంత్ సమక్షంలో అధికార పార్టీలో చేరగా... అదే కోవలో గ్రేటర్ హైదరాబాద్‌కు చెందిన కొంతమంది ఎమ్మెల్యేలు శనివారం కాంగ్రెస్ కండువా కప్పుకునేందుకు రంగం సిద్ధం చేసుకుంటున్నారు. శేరిలింగంపల్లి, కూకట్‌పల్లి, ఉప్పల్, మల్కాజ్‌గిరి, కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యేలు అరికెపూడి గాంధీ, మాధవరం కృష్ణారావు, లక్ష్మారెడ్డి, మర్రి రాజశేఖరరెడ్డి, కేపీ వివేకానంద అధికార పార్టీలో చేరనున్నారని సమాచారం. మాజీ మంత్రి, సనత్‌నగర్ ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస యాదవ్ అధ్యక్షతన శుక్రవారం హైదరాబాద్‌లోని తెలంగాణ భవన్‌లో నిర్వహించిన సమావేశానికి వీరు డుమ్మా కొట్టటం గమనార్హం. వీరితోపాటు పది మంది కార్పొరేటర్లు కూడా గైర్హాజరయ్యారు. దీన్నిబట్టి వీరందరూ పార్టీ మారటం ఖాయంగా కనబడుతోంది.

హైదరాబాద్ మేయర్ గద్వాల విజయలక్ష్మి కొద్ది నెలల కిందే బీఆర్ఎస్‌ను వీడి కాంగ్రెస్‌లో చేరారు. ఈ నేపథ్యంలో ఆమెపై అవిశ్వాస తీర్మానం పెట్టేందుకు బీఆర్ఎస్ నిర్ణయించింది. ఇందుకనుగుణంగా గ్రేటర్ పరిధిలోని పార్టీ కార్పొరేటర్లు, ఎమ్మెల్యేలతో శుక్రవారం సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ముందస్తు సమాచారం కూడా ఇచ్చారు. అయినా ఐదుగురు ఎమ్మెల్యేలతోపాటు పది మంది కార్పొరేటర్లు డుమ్మా కొట్టటం పరిస్థితి తీవ్రతకు అద్దం పడుతోంది. వాస్తవానికి వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అధ్యక్షతన ఈ భేటీ జరగాల్సి ఉండగా... కవితతో ములాఖత్ కోసం ఆయన ఢిల్లీకి వెళ్లాల్సి రావటంతో తలసాని నేతృత్వంలో దాన్ని కొనసాగించారు. అత్యంత కీలకమైన ఈ మీటింగుకు రావాలంటూ వారికి ఫోన్లు చేసినా స్పందించలేదంటూ కొందరు నేతలు వాపోయారు.

మరోవైపు మహబూబ్‌నగర్, ఆదిలాబాద్ జిల్లాలకు చెందిన బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు కూడా పార్టీ మారనున్నారని సమాచారం. ఆయా జిల్లాల నుంచి ఇద్దరు చొప్పున మొత్తం నలుగురు ...11లో

భోలే బాబాకు రూ.100 కోట్ల ఆస్తులు

24 ఆశ్రమాలు, లగ్జరీ కార్లు
పేపర్ లీక్ కేసులో నిందితుడి ఇంట్లో బాబా ఆశ్రయం



హథ్రాస్: ఉత్తర్‌ప్రదేశ్‌లోని హథ్రాస్ జిల్లాలో జరిగిన తొక్కిసలాటలో అనేక మంది మృతికి కారణమైన భోలే బాబా ఆచూకీ ఇప్పటికీ లభించలేదు. అయితే ఆయన జెన్ పేపర్ లీక్ కేసులో ఓ నిందితుడి ఇంట్లో ఆశ్రయం పొందుతున్నట్టు కథనాలు వస్తున్నాయి. భోలే బాబాకు దాదాపు రూ.100 కోట్ల వరకు ఆస్తులు ఉన్నాయని విశ్వసనీయ వర్గాలు తెలిపాయి. దేశవ్యాప్తంగా 24 ఆశ్రమాలు ఉన్నట్టు సమాచారం. వీటిలో అత్యధికంగా యూపీలోనే ఉన్నాయి. ఆయన ఆస్తుల విలువ కూడా శ్రీ నారాయణ్ హరి సాకార్ ఛారిటబుల్ ట్రస్ట్ పేరిట ...11లో

ఉల్లి, టమాటా ఘాటు

క్రిసిల్ రిపోర్ట్



న్యూఢిల్లీ: శాఖహారం భోజనం మరింత ఖరీదు అయ్యింది. ఉల్లి, టమోటా, బంగాళ దుంపల రేట్లు పెరిగిపోవడం వల్ల ఈ ఏడాది జూన్‌లో శాఖహార భోజనం ప్లేట్ 'వెజ్ థాలీ' వ్యయం 10 శాతం పెరిగిందని క్రిసిల్ ఓ రిపోర్ట్‌లో వెల్లడించింది. మరోవైపు చికెన్ రేట్లు తగ్గడం వల్ల మాంసహార ప్లేట్ ధర 4 శాతం దిగివచ్చిందని పేర్కొంది. క్రిసిల్ రిపోర్ట్ ప్రకారం.. గతేడాది జూన్‌లో మాంసహార థాలీ ధర రూ.60.5గా ఉండగా.. గడిచిన నెలలో రూ.58కి తగ్గింది. బ్రాయిలర్ చికెన్ ధరలు 14 శాతం క్షీణించడంతో నాన్ వెజ్ థాలీ ధర తగ్గినట్లు నివేదిక తెలిపింది. రోటీ, కూరగాయలు, అన్నం, పప్పు, పెరుగు, సలాడ్‌లతో కూడిన వెజ్ థాలీ ధర గడిచిన జూన్ నెలలో రూ.29.4కి పెరిగింది. 2023 ఇదే నెలలో పెరిగిన రూ.26.7తో పోలిస్తే ఎక్కువ. గడిచిన జూన్‌లో టమాటా ధరలు 30 శాతం, బంగాళదుంపలు 59 శాతం, ఉల్లి ధరలు 46 శాతం పెరగడమే వెజ్‌థాలీ ధర పెరగుదలకు కారణం.

భౌ.. భౌ..

వీధుల్లో గుంపులుగా సంచారం

- పిల్లల్ని, పెద్దల్ని కరుస్తున్న వైనం
- చివరికి జంతువులను సైతం.. బండిపై వెళ్తున్నా ఎగబడి వెంటాడుతున్న శునకాలు
- అందుబాటులో యాంటీ రాబీస్ ఇంజక్షన్స్ డీఎంహెచ్ఓ

నవతెలంగాణ-మెదక్ ప్రాంతీయ ప్రతినిధి

కుక్కలు భయపెడుతున్నాయి. వీధుల్లో గుంపులు గుంపులుగా సంచారం చేస్తూ జనాలను హడలెత్తిస్తున్నాయి. చిన్నా పెద్దా అందరినీ కరుస్తుండడంతో వారు గాయాల పాలవుతున్నారు. చివరికి జంతువులనూ సైతం వదలడం లేదు. రాష్ట్రవ్యాప్తంగా ఇదే పరిస్థితి నెలకొంది. కుక్కల నివారణ గురించి అధికార యంత్రాంగం అంతగా పట్టించుకోవడంలేదు. కుక్కల స్వైర విహారంపై హైకోర్టు కూడా సీరియస్ అయింది. ఈ విషయంలో ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని గతంలోనే ఆదేశించింది. ఆ సమయంలో కొన్ని చోట్ల మున్సిపల్ యంత్రాంగం కొన్ని కుక్కలను పట్టుకొని ఊరిచివరన విడిచిపెట్టేశారు. అయినా మార్పు రావడం లేదు. అయితే కుక్కకాటుకు సంబంధించిన యాంటీ రాబిస్ ఇంజక్షన్స్ అందుబాటులో ఉన్నాయని డీఎంహెచ్ఓ పేర్కొంటున్నారు.

ఉమ్మడి మెదక్ జిల్లాలో కుక్క కాటు

పగలే కాదు రాత్రి పూట సైతం కుక్కలు దాడి చేస్తున్నాయి.



వీధుల్లో నడిచే వాళ్లపైకి ఎగబడి ముకూమ్మడిగా కాటు వేస్తున్నాయి. మరో పక్క రాత్రి పూట నిద్రిస్తున్న వాళ్లను సైతం వదలకుండా దాడి చేసి కరుస్తున్నాయి. ఉద్యోగాలు, వృత్తులు, ఊరి ప్రయాణాలకు పోయి చీకట్లో ఇంటికి వచ్చే వాళ్లను కాపుకాచి దాడి చేస్తున్నాయి. ఇటీవల మెదక్ జిల్లా కౌడిపల్లి మండలంలోని నాగసాన్‌పల్లి గ్రామానికి చెందిన చెర్ల శంకరయ్య వేసవికాలం ఉక్కపోత కారణంగా తన ఇంటి వాకిట్లో నిద్రపోయాడు. రాత్రి 11 గంటల సమయంలో ఊర కుక్క అతనిపై దాడి చేసి కరిచింది. ముక్కు భాగం ఎముకతో పాటు కంటిరెప్పల మాంసం ఊడిపోయింది. దాంతో హైదరాబాద్ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నాడు. చికిత్స, సర్జరీ కోసం రూ.2 లక్షలు ఖర్చవుతాయని వైద్యులు చెప్పడంతో బాధితుడి కుటుంబానికి ఏడుపే మిగిలింది. ఇదే గ్రామంలో ఐదేండ్ల కుమ్మరి అర్జున్ అనే చిన్నారిపై ఊర కుక్కలు దాడి చేసి గాయపరచడంతో కాలు, ముఖంపై తీవ్రంగా గాయాలయ్యాయి. నర్సాపూర్ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నాడు. సంగారెడ్డి జిల్లాలోని తెల్లాపూర్ మున్సిపాలిటీ పరిధిలో కుక్కల దాడికి ప్రజలు భయాందోళనకు గురవుతున్నారు. ఒక్క రోజులోనే సుమారు 18 మందిని కరిచాయి. నారాయణఖేడ్ మున్సిపల్ పట్టణంలోనూ వీధి కుక్కలు విరుచుకుపడుతున్నాయి. ముఖ్యంగా పట్టణాల్లో చెత్త వేసే ప్రాంతాలు, చికెన్, మటన్, హోటల్స్ వ్యర్థ పదార్థాలు పడేసే ప్రాంతాల్లో కుక్కలు గుంపులుగా ఉంటున్నాయి. మున్సిపాలిటీల్లో కుక్కల్ని పట్టి ఇతర ప్రాంతాలకు తరలించాలని ప్రజలు కోరుతున్నారు. మున్సిపల్ కమిషనర్లు చూస్తం చేస్తం అంటూ దాటవేస్తున్నారని స్థానికులు పేర్కొంటున్నారు.

కుక్కల దాడిలో చిన్నారుల మృతి

జూన్ 28వ తేదీన ఒకే రోజు వేర్వేరు ప్రాంతాల్లో ఇద్దరు చిన్నారులపై కుక్కలు దాడి చేశాయి. కుక్కల దాడిలో ఒక బాలుడు అక్కడికక్కడే మృతి చెందగా మరో పసికందు తీవ్ర గాయాలపాలైంది. సంగారెడ్డి జిల్లా పటాన్‌చెరు పోలీస్ స్టేషన్ పరిధిలోని ఇస్నాపూర్‌లో విశాల్ అనే ఎనిమిదేండ్ల బాలునిపై కుక్కలు దాడి చేయగా అక్కడికక్కడే మృతి చెందాడు.

గొర్రెమేకలపైనా దాడి..

ఈ నెల 2న సిద్దిపేట జిల్లా కొండపాక మండలం దుద్దెడ గ్రామానికి చెందిన గొర్రెల కాపరి గుర్రాల యాదయ్యకు చెందిన మేకలు, గొర్రెలపై కుక్కలు దాడి చేయగా.. 15 గొర్రెలు అక్కడిక్కడే మృతి చెందాయి. మరికొన్ని తీవ్ర గాయాలపాలయ్యాయి. ఇటీవల సంగారెడ్డి, మెదక్ జిల్లాలో కూడా గొర్రెమేకలపై కుక్కలు దాడి చేయడంతో పది గొర్రెల వరకు చనిపోయాయి.



కుక్కల్ని చంపొద్దంటూ సీపీకి ఫిర్యాదు

ఇటీవల వీధి కుక్కలు మనుషులు, మేకలు, కోళ్లపై దాడి చేసి కరుస్తున్నాయి. సమస్య తీవ్రమవ్వడంతో కుక్కల్ని నివారించాలని ప్రజలు అధికారులు, ప్రజా ప్రతినిధుల్ని కోరారు. సిద్దిపేట జిల్లా దుబ్బాక ప్రాంతంలో కుక్క కాటుకు గురై చాలా మంది ఇబ్బంది పడటంతో అక్కడ 70 వరకు కుక్కల్ని చంపేసినట్టుగా సోషల్ మీడియాలో ప్రచారం సాగింది. దాంతో వీధి జంతువుల సంరక్షణ సంస్థ హైదరాబాద్‌కు చెందిన ఏదులాపురం గౌతం అనే వ్యక్తి సిద్దిపేట పోలీస్ కమిషనర్ అనురాధకు బుధవారం ఫిర్యాదు చేశారు.

పార్థీ గ్యాంగ్‌పై పోలీసుల పంజా

- కొంత కాలంగా దోపిడీలకు పాల్పడుతున్న ముఠా
- ఛేజ్ చేసి పట్టుకున్న పోలీసులు
- నల్లగొండకు తరలింపు
- పట్టుకునే క్రమంలో కత్తులతో దాడికి దుండగుల యత్నం
- గాల్లోకి పోలీసుల కాల్పులు



నవతెలంగాణ - పెద్ద అంబర్‌పేట్

కొంతకాలంగా దోపిడీలకు పాల్పడుతున్న పార్థీ గ్యాంగ్‌పై పోలీసులు పంజా విసిరారు. ప్రజలను భయభ్రాంతులకు గురిచేస్తూ పోలీసులకు సవాలు విసురుతూ కంటిమీద కునుకు లేకుండా చేస్తున్న ఆ గ్యాంగ్‌లోని నలుగురిని నల్లగొండ, రాచకొండ పోలీసులు కలిసి ఎట్టకేలకు పట్టుకు న్నారు. వారిని పట్టుకునే క్రమంలో పోలీసులు గాల్లోకి కాల్పులు జరిపారు. ఈ ఘటన హైదరా బాద్ పెద్ద అంబర్‌పేట పరిసరాలలో శుక్రవారం జరిగింది. పోలీసులు, స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. కొన్ని రోజులుగా జాతీయ రహదారిపై పార్కింగ్ వాహనాలే లక్ష్యంగా వరుస చోరీలు జరుగుతున్నాయి. దాంతో నల్లగొండ జిల్లా పోలీసులు అప్రమత్తమై నిఘా పెట్టారు. ఆ జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవర్ నాలుగు స్పెషల్ టీంలను ఏర్పాటు చేశారు. విశ్వసనీయ సమాచారం మేరకు శుక్రవారం తెల్లవారుజామున రంగారెడ్డి జిల్లా అబ్దుల్లాపూర్‌మెట్, పెద్ద అంబర్‌పేట, ఔటర్ రింగ్ రోడ్, టోల్ ప్లాజా వద్ద పోలీసు బృందాలు తనిఖీలు చేపట్టాయి. ఈ క్రమంలో పార్థీ గ్యాంగ్‌ను గుర్తించిన పోలీసులు పట్టుకునేందుకు ప్రయత్నించారు. దాంతో దొంగల ముఠా పారిపోతుండగా పోలీసులు వెంబడించారు.

దొంగలు రాచకొండ కమిషనరేట్ పరిధిలోకి వచ్చాక స్థానిక పోలీసులను అప్రమత్తం చేశారు. పెద్ద అంబర్‌పేట సమీపంలోని ఓఆర్ఆర్ వద్దకు గ్యాంగ్ సభ్యులు రాగానే రాచకొండ, నల్లగొండ పోలీసులు వారిని పట్టుకునేందుకు యత్నించారు. ఈ క్రమంలో దుండగులు కత్తులతో ఎదురుదాడి చేశారు. దాంతో పోలీసులు గాల్లోకి కాల్పులు జరిపారు. గ్యాంగ్‌లోని కొంతమంది పరారు కాగా.. నలుగురిని పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. వారిని ప్రత్యేక పోలీసు వాహనంలో నల్లగొండకు తరలించారు. తప్పించుకున్న ముఠా సభ్యుల కోసం సెర్చ్ ఆపరేషన్ కొనసాగుతోంది.

నేడు, రేపు మళయాళీల జాతీయ సమ్మేళనం

- కేరళం మంత్రి వాసవన్ హాజరు
- తొలిసారిగా హైదరాబాద్‌లో నిర్వహణ
- భారీగా సన్నాహాలు

నవతెలంగాణ ప్రత్యేక ప్రతినిధి-హైదరాబాద్

మళయాళీల జాతీయ సమ్మేళనం శని, ఆదివారాల్లో తెలంగాణలో జరగనుంది. తొలిసారిగా హైదరాబాద్‌లో నిర్వహించనున్న ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేసేందుకు భారీగా సన్నాహాలు చేస్తున్నారు. 17వ జాతీయ సమ్మేళనానికి కేరళం రాష్ట్ర మంత్రి వాసవన్‌తోపాటు ఆలిండియా మళయాళీ అసోసియేషన్ జాతీయ అధ్యక్షులు గోకులం గోపాలన్ వస్తున్నారు. వందలాది మంది హాజరయ్యే ఈ కార్యక్రమాన్ని నగరంలోని శ్రీనగర్‌లో ఉన్న సత్యసాయి నిగమానిగంలో నిర్వహించనున్నారు. తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ శాఖలు సంయుక్తంగా హైదరాబాద్‌లో నిర్వహించనున్న ఈ కార్యక్రమం సందర్భంగా బహిరంగసభ సైతం ఏర్పాటు చేశారు. దేశవ్యాప్తంగా ఉన్న మళయాళీలు ఎదుర్కొంటున్న సమస్యలు, ఇతర అంశాలపై చర్చించి తీర్మానాలు చేయనున్నారు. శనివారం చిన్న, మధ్య తరహా పరిశ్రమల ఎంటర్‌ప్రైజెస్(ఎంఎస్ఎంఈ) నగరంలోని యూసుఫ్‌గూడలో మొదటి కార్యక్రమం చేపట్టనున్నారు. ఈనెల ఏడున ఆలిండియా మళయాళీల జాతీయ కమిటీని సైతం ఎన్నుకోనున్నారు. ఇదిలావుండగా ఏడున జరిగిన బహిరంగసభలో నిరుపమ్ క్రియేషన్స్ సంస్థ మ్యూజికల్ నైట్ నిర్వహించనుంది.

జర్నలిస్టుల కుటుంబాలకు మీడియా అకాడమీ ఆర్థిక సాయం

నవతెలంగాణ-హైదరాబాద్

రాష్ట్రంలో గత కొద్ది కాలం క్రితం మరణించిన 34 మంది జర్నలిస్టుల కుటుంబాలకు ఒక్కొక్కరికి రూ.లక్ష చొప్పున ఆర్థిక సహాయం అందించనున్నట్టు మీడియా అకాడమీ చైర్మెన్ కె.శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. అంతేగాక ఐదేండ్ల పాటు ప్రతి కుటుంబానికి నెలకు రూ.3000 పెన్షన్, ఎల్కేజీ నుంచి పదవ తరగతి వరకు చదివే ఇద్దరు పిల్లలకు నెలకు రూ. 2000 ట్యూషన్ ఫీజు జర్నలిస్టుల సంక్షేమ నిధి నుండి మంజూరు చేసినట్టు చెప్పారు. ప్రాణాంతక వ్యాధులతో బాధపడుతున్న, ప్రమాదానికి గురై భతిని కోల్పోయిన జర్నలిస్టులు, ఇతర వ్యాధులకు గురైన వారికి తీవ్రతను బట్టి రూ. లక్ష చొప్పున, ఇద్దరికి రూ. 50 వేల చొప్పున మొత్తం ఐదుగురికి ఆర్థిక సాయం అందజేసినట్టు తెలియజేశారు. శుక్రవారం జరిగిన జర్నలిస్టుల సంక్షేమ నిధి సమావేశంలో సమాచార పౌర సంబంధాల కమిషనర్ పక్షాన జాయింట్ డైరెక్టర్ జగన్, మీడియా అకాడమీ కార్యదర్శి నాగులపల్లి వెంకటేశ్వరరావు, మేనేజర్ పీసీ వెంకటేశం, అకౌంట్స్ ఆఫీసర్ పూర్ణచంద్రరావు తదితరులు పాల్గొన్నారు.

మియాపూర్‌లో దారుణం

- అడగకుండా నీళ్లుతాగాడని ఓ వ్యక్తిని కొట్టి చంపిన హోటల్ సిబ్బంది



నవతెలంగాణ- మియాపూర్

రంగారెడ్డి జిల్లా మియాపూర్‌లో దారుణం జరిగింది. శుక్రవారం ఓ హోటల్‌లో అడగకుండా నీళ్లు తాగాడని ఓ వ్యక్తిని సిబ్బంది కొట్టి చంపారు. సీఐ రామలింగరాజు తెలిపిన వివరాల ప్రకారం.. మెదక్ జిల్లా టెక్మాల్ మండలం బోడ గట్టుకు చెందిన చాకలి సాయిలు(30), మీనా దంపతులు బీరంగూడలో ఉంటున్నారు. మియాపూర్‌లో ఇసుక లారీలను అన్ లోడ్ చేస్తూ జీవనం కొనసాగిస్తున్నారు. శుక్రవారం కూడా ఇసుక ఖాళీ చేయడానికి వచ్చిన సాయిలు.. పక్కనే ఉన్న హోటల్‌లో నీరు తాగేందుకు వెళ్లాడు. అడగకుండా నీరు తాగాడని సాయిలుతో హోటల్ సిబ్బంది ఘర్షణకు దిగారు. ఆగ్రహంతో వారంతా సాయిలుపై దాడి చేశారు. గొంతుకు టవల్ బిగించడంతో సాయిలు అక్కడికక్కడే మృతి చెందాడు. స్థానికులు డయల్ 100కు ఫోన్ చేయగా.. పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని పరిశీలించారు. కేసు దర్యాప్తు చేస్తున్నట్టు సీఐ తెలిపారు.

నేనూ, మా అమ్మా పార్టీ మారే ప్రసక్తే లేదు

- రాష్ట్రంలో బీజేపీ, కాంగ్రెస్ మధ్య అక్రమ పొత్తు : పటోళ్ల కార్తీక్‌రెడ్డి

నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

'నేనూ, మా అమ్మ ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి పార్టీ మారే ప్రసక్తే లేదు' అని బీఆర్ఎస్ నేత పటోళ్ల కార్తీక్‌రెడ్డి స్పష్టం చేశారు. శుక్రవారం హైదరాబాద్‌లోని తెలంగాణ భవన్‌లో ఆయన మీడియాతో మాట్లాడారు. రాష్ట్ర రాజకీయాల్లో చిత్రవిచిత్రాలు జరుగుతున్నాయనీ, బీజేపీ, కాంగ్రెస్ మధ్య అక్రమ పొత్తు కొనసాగుతున్నదని విమర్శించారు. ఆ రెండు పార్టీలూ కలిసి తెలంగాణ సంపదను అమ్మేస్తున్నాయనీ, సింగరేణి గనులను వేలం వేస్తున్నాయని ఆరోపించారు. కాంగ్రెస్ పార్టీ వేసిన విద్యుత్ కమిషన్‌ను బీజేపీ సపోర్టు చేస్తూ కేసీఆర్‌ను టార్గెట్ చేస్తున్నదన్నారు. కాంగ్రెస్ పార్టీ బీ ఫామ్‌పై గెలిచిన మంత్రి తుమ్మల నాగేశ్వర్‌రావు ఖమ్మం తెలుగుదేశం కార్యాలయంలో సంబురాలు చేసుకోవడమేంటని నిలదీశారు. కాంగ్రెస్, బీజేపీ కలిసి పనిచేస్తున్నాయని చెప్పడానికి ఇంతకంటే ఏం నిదర్శనం కావాలని ప్రశ్నించారు. తెలంగాణలో కాంగ్రెస్, టీడీపీ, బీజేపీ కలిసి పనిచేయాలని రాహుల్‌గాంధీ సూచించినట్టుందని ఎద్దేవా చేశారు. తెలంగాణకు కవచం లాంటి పార్టీ బీఆర్ఎస్ అనీ, రాష్ట్ర ప్రయోజనాల కోసం కొట్లాడుతున్నదని చెప్పారు. రాజ్యాంగాన్ని పరిరక్షిస్తామంటున్న రాహుల్‌గాంధీకి అందులోని పదో షెడ్యూల్ ప్రకారం పార్టీ ఫిరాయింపులను ప్రోత్సహించొద్దని తెలియదా? అని ప్రశ్నించారు. కాంగ్రెస్ పార్టీని ప్రతిపక్షంలో కూర్చోబెట్టడం ఖాయమన్నారు.

భూకబ్జాతో బీఆర్ఎస్ కార్యాలయ నిర్మాణం

- ఆ స్థలాన్ని కేటాయించలేదు.. తప్పనిసరిగా దాన్ని కూలగొడతాం
- ఎలాంటి అనుమతుల్లేవు
- విలేకరుల సమావేశంలో వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే రాజేందర్‌రెడ్డి

నవతెలంగాణ-హనుమకొండ చౌరస్తా

హన్మకొండ బాలసముద్రంలో అక్రమంగా నిర్మించిన బీఆర్ఎస్ పార్టీ జిల్లా కార్యాలయాన్ని కచ్చితంగా కూలగొడతామని, ఎలాంటి అనుమతుల్లేకుండా నిర్మించారని వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్‌రెడ్డి అన్నారు. శుక్రవారం హన్మకొండలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. బీఆర్ఎస్ నాయకులకు మతి భ్రమించిందని, వారు చేసిన అక్రమాలను నెగించుకునేందుకు పిచ్చిగా మాట్లాడుతున్నారని విమర్శించారు. బీఆర్ఎస్ భవనం ఇటుక తీస్తే గాంధీ భవన్ కూలుస్తామని కారు కూతలు కూసిన వారు.. మొనగాళ్లయితే గాంధీ భవన్‌ను టచ్ చేయాలని సవాల్ విసిరారు. మాజీ ఎమ్మెల్యే దాస్యం వినయ్ భాస్కర్ అక్రమాలన్నీ ఒక్కొక్కటిగా బయట పడుతున్నాయన్నారు. నర్సంపేటలో ఏం చేయలేని పెద్ది సుదర్శన్‌రెడ్డి ఇక్కడికి వచ్చి ఏం చేస్తారని, ఎన్నికల్లో ప్రజలు బుద్ధిచెప్పినా ఇంకా బుద్ధి రాలేదని అన్నారు. తాను వాళ్లలా గాలి మాటలు మాట్లాడటం లేదని, అన్ని ఆధారాలూ ఉన్నాయని అన్నారు. బీఆర్ఎస్‌కు ఆ స్థలాన్ని కేటాయించలేదని, ప్రెస్‌క్లబ్ వెనకాల ఉన్న స్థలం ఇస్తే వారు మార్పు కోసం లెటర్ పెట్టారని తెలిపారు. గత ప్రభుత్వం కేవలం బీఆర్ఎస్ పార్టీ కార్యాలయాలకు మాత్రమే స్థలం కేటాయించుకుందని, హన్మకొండలో ప్రెస్‌క్లబ్ వెనకాల ప్రభుత్వం కేటాయిస్తే అక్కడ వాస్తు లేదని ప్రారంభోత్సవానికి ఒకరోజు ముందే వదిలేశారని తెలిపారు. క్యాంప్ ఆఫీసు పక్కనే ఉన్న ప్రభుత్వ స్థలాన్ని కబ్జా చేసి ఆ భూమిలో ఎలాంటి అనుమతి లేకుండా బీఆర్ఎస్ పార్టీ కార్యాలయాన్ని నిర్మించారని చెప్పారు. ఇప్పటి వరకు ఆ కార్యాలయ భవనానికి ఎలాంటి అనుమతీ లేదని, విద్యుత్ బిల్లు, ఇంటి నెంబర్ ఏదీ లేదని వివరించారు. జీడబ్ల్యూఎంసీ అధికారులు కార్యాలయానికి నోటీసులు జారీ చేస్తే ఎందుకు అనుమతి పత్రాలు చూపడం లేదని ప్రశ్నించారు. ఈ సమా వేశంలో వరంగల్ జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు, మాజీ మేయర్ ఎర్రబెల్లి స్వర్ణ, తెలంగాణ ఉద్యమకారులు రహిమున్నీసా బేగం, టీపీసీసీ ప్రధాన కార్యదర్శి కూచన రవళి, పీసీసీ సభ్యులు నమిండ్ల శ్రీనివాస్, మాజీ మార్కెట్ డైరెక్టర్ వీసం సురేందర్‌రెడ్డి, బంక సరళ, పల్లకొండ సతీష్, గుంటి స్వప్న ఉన్నారు.

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వము-దేవాదాయ ధర్మాదాయ శాఖ
శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి వారి దేవస్థానం మన్నెంకొండ
మహబూబ్‌నగర్ జిల్లా

ఇ-ప్రొక్యూర్‌మెంట్ టెండర్‌నోటీసు

కొబ్బరికాయల టెండర్ ఐడి. 525607 తేది : 05-07-2024

కొబ్బరికాయల అమ్మకం లైసెన్స్ హక్కు కొరకు www.tender.telangana.gov.in వెబ్ సైట్ నందు చూసుకొనగలరు. వివరములకు : 9989784032, 9985558918

ఫౌండర్ ట్రస్టీ

సం/- కమీషనర్ & ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్

DIPR. R.O.No. 1523-PP/CL/ADVT/1/2024-25, Dt. 05-07-2024

Chola Enter a better life

చోళమండలం ఇన్వెస్ట్‌మెంట్ అండ్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్

కార్పొరేట్ ఆఫీసు: "చోళా క్రెస్ట్", సి54 & 55, సూపర్ బి-4, తిరు విక ఇండస్ట్రియల్ ఎస్టేట్, గిండీ, చెన్నై-600032.

బ్రాంచ్ చిరునామా: 2-1-1275, 3వ అంతస్తు, రిలయన్స్ ట్రెండ్స్ పైన, లోపాముద్ర ఆర్కేడ్, నైమనగర్ మెయిన్ రోడ్ హనమకొండ, వరంగల్, తెలంగాణ-506 001/ గ్రౌండ్ ఫ్లోర్, ఇ.నెం.5-6-53, ఎఫ్‌సిఐ × రోడ్, ఎన్‌టిపిసి, రామగుండం, జిల్లా-పెద్దపల్లి-505208& షాప్ నెం.1-7, ఇ.నెం.1-5-130, ఫార్చ్యూన్ మాల్, కమాన్ రోడ్, భరత్ టాకీస్ దగ్గర, బోల్వాడ, కరీంనగర్, తెలంగాణ-505 001.

(రూల్ 8(1) స్వాధీనతా ప్రకటన (స్థిరాస్తి కొరకు)

ఏదైతే, క్రింది సంతకందారులు మెసర్స్ చోళమండలం ఇన్వెస్ట్‌మెంట్ అండ్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్ యొక్క అధీకృత అధికారిగా, సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ & ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 క్రింద మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 యొక్క రూల్ 9తో చదువగల సెక్షన్ 13(12) క్రింద సంక్రమించిన అధికారాలను వినియోగిస్తూ సదరు నోటీసు స్వీకరణ తేది నుండి 60 రోజుల్లోగా కాలమ్ (డి)లో పేర్కొనబడిన మొత్తాలను దిగువ వడ్డీతో తిరిగి చెల్లించవలసిందిగా కాలమ్ (సి)లో పేర్కొన్న తేదీలపై కాలమ్ (బి) లో పేర్కొన్న పేర్లుగల రుణగ్రహీత లను కోరుతూ డిమాండ్ నోటీసులు జారీచేయబడినవి.

రుణగ్రహీతలు మొత్తంను తిరిగిచెల్లించుటలో విఫలం చెందిన కారణంగా, ఇందుమూలంగా రుణగ్రహీతలు మరియు సాధారణ ప్రజలకు నోటీసు ఇవ్వడమేమనగా, క్రింది సంతకందారు సదరు రూల్స్ యొక్క రూల్ 9తో చదువగల సదరు చట్టంలోని సెక్షన్13(4) క్రింద అతనికి సంక్రమించిన అధికారాలను వినియోగిస్తూ కాలమ్ (ఎఫ్)లో పేర్కొన్న సంబంధిత దిగువ కాలమ్(ఇ)లో వివరించిన కంపెనీతో తాకట్టుపెట్టిన ఆస్తులను **స్వాధీనంలోకి తీసుకున్నారు.**

ప్రధానంగా రుణగ్రహీతలు మరియు సాధారణ ప్రజలను ఇందుమూలంగా హెచ్చరించడమేమనగా, కాలమ్ (ఇ)లో పేర్కొన్న ఆస్తులతో ఏవిధమైన లావాదేవీలు జరుపరాదని మరియు సదరు ఆస్తులతో ఎవరైనా ఏవేని లావాదేవీలు జరుపదలచిన వారు **మెసర్స్ చోళమండలం ఇన్వెస్ట్‌మెంట్ అండ్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్** వారికి వడ్డీ & ఇతర చార్జీలతోసహా కాలమ్ (డి)లో పేర్కొన్న మొత్తాలను చెల్లించుటకు లోబడి ఉంటుంది.

సెక్యూరిటైజేషన్ చట్టంలోని 13(8) క్రింద, అమ్మకపు నోటీసుకు ముందు అన్ని ఖర్చులు, చార్జీలు మరియు వ్యయాలతోసహా పూర్తి బాకీపడిన మొత్తాలను చెల్లించుటచే సెక్యూర్డు అసెట్‌ను రుణగ్రహీతలు విమోచనం చేసుకోవచ్చును.

క్ర. సం. [A]	రుణగ్రహీత పేరు & చిరునామా & రుణ ఖాతా నెంబరు [B]	డిమాండ్ నోటీసు తేది [C]	బాకీపడిన మొత్తం [D]	స్వాధీనత తేది [E]
1	రుణ ఖాతా నెం.లు: HE01WGO00000010843 HE01WGO00000022342 1) అజీమ్ అహ్మద్ సయ్యద్, తండ్రి నజీర్ అహ్మద్ (దరఖాస్తుదారు), 2) నదీమ్ సయ్యద్, తండ్రి నజీర్ అహ్మద్ (సహ-దరఖాస్తుదారు), 3) నసీమ్ సుల్తానా, భర్త సయ్యద్ నజీర్ (సహ-దరఖాస్తుదారు), 4) ఎంఎస్ఎస్ ట్రేడర్స్ ఇండస్ట్రీ (సహ-దరఖాస్తుదారు), అందరి నివాసం: 24-3-78/25, ప్రకాష్ రెడ్డి పేట్, సుబేదారి, హన్మకొండ, వరంగల్, తెలంగాణ 506001	15-04-2024	15.04.2024 నాటికి రూ.75,60,481/- మరియు దానిపై వడ్డీ	03-07-2024
	స్థిరాస్తి యొక్క వివరణ: గొడంగడ్డ, (శాంతినగర్) కరీంనగర్ నగరం యొక్క ప్రాంతం, సిటీ మున్సిపల్ కార్పొరేషన్, కరీంనగర్ లిమిట్స్‌లోపు మరియు సబ్-జిల్లా &జిల్లా రిజిస్ట్రేషన్ కరీంనగర్ పరిధిలోని సర్వే నెం.971లోని 385.00చ.గ.లు లేదా 323.40చ.మీ.ల విస్తీర్ణపు ఇ.నెం.8-3-444/2 కలిగిన ఖాళీ స్థలంతో ఇల్లు. **యూనిట్ సరిహద్దులు: తూర్పు:** 15 అ.ల వెడల్పు రోడ్డు, **పడమర:** మైయూజ్ ఇ.నెం.8-3-422/5, **ఉత్తరం:** ఫైమిదా యొక్క ఓపెన్ ప్లాట్, **దక్షిణం:** శ్రీమతి మెహరున్నీసా బేగం ఖాళీ స్థలం మరియు ఇతరుల ఇ.నెం.8-3-444/1.			
2	రుణ ఖాతా నెం.లు : HE01VAH00000035142 1) సుప్రియ బందం (దరఖాస్తుదారు), 2) మెసర్స్ లక్ష్మి మ్యాచింగ్ సెంటర్ మరియు లేడీస్ టైలర్, దీని ప్రొప్రైటర్: సుప్రియ బందం (సహ-దరఖాస్తుదారు), 3) బందం చంద్ర శేఖర్, తండ్రి గణపతి (సహ-దరఖాస్తుదారు), అందరి నివాసం: 7-52/2, సుభాష్ నగర్, మంథని, కరీంనగర్, తెలంగాణ-505184.	15-04-2024	15.04.2024 నాటికి రూ.50,98,101/- మరియు దానిపై వడ్డీ	03-07-2024
	స్థిరాస్తి యొక్క వివరణ: మంథని రెవెన్యూ గ్రామం, సూరయ్యపల్లి జిపి, మండలం: మంథని జిల్లా: పెద్దపెల్లి రిజిస్ట్రేషన్ జిల్లా, కరీంనగర్ లిమిట్స్‌లోపు 253.61చ.గ.ల విస్తీర్ణపు ఖాళీ స్థలం, మంథని రెవెన్యూ గ్రామం, సూరయ్యపల్లి జిపిలోని సర్వే నెం.420ఏ, 420బి మరియు 420సి లోని ఓపెన్ ప్లాట్ ఇంటి మొత్తం భాగం. **సరిహద్దులు: తూర్పు:** 12 అ.ల వెడల్పు మార్గం, **పడమర:** నల్లగొండ సూరయ్య స్థలం, **ఉత్తరం:** మిట్ట మహేష్ ఖాళీ స్థలం, **దక్షిణం:** తాటి శంకరయ్య ఖాళీ స్థలం.			
3	రుణ ఖాతా నెం.లు : ML01RIM00000040380 1) షాదుల్‌మహ్మద్ (దర-ఖాస్తుదారుడు), 2) ఇమాం బీ మహమ్మద్ (సహ-దర-ఖాస్తుదారుడు), 3) వలీ మహమ్మద్ (సహ-దరఖాస్తుదారుడు), అందరి నివాసం: ఇ.నెం.7-61, అంబేద్కర్ నగర్, రేకుర్తి, కరీంనగర్, తెలంగాణ-505451. 3) షాదుల్ మున్నా ట్రావెల్స్ అండ్ సెల్ఫ్ డ్రైవ్, ప్రతినిధియైన దీని ప్రొప్రైటర్: షాదుల్ మొహమ్మద్ (సహ-దరఖాస్తుదారుడు), 10-2-388/3/5, విద్యా నగర్, కరీంనగర్, తెలంగాణ-505001	15-04-2024	15.04.2024 నాటికి రూ. 25,09,289/- మరియు దానిపై వడ్డీ.	03-07-2024
	స్థిరాస్తి యొక్క వివరణ: రేకుర్తి, కరీంనగర్ టౌన్, కరీంనగర్ మున్సిపల్ కార్పొరేషన్ కొత్తపల్లి (హెచ్) మండలం, కరీంనగర్ జిల్లా మరియు ఉప-జిల్లా మరియు జిల్లా రిజిస్ట్రేషన్, కరీంనగర్ అధికార పరిధిలోని 242 చ.గ.లు లేదా 203.28చ.మీ.ల విస్తీర్ణపు స్థలంలోని 200.00చ.అ.ల ప్లింత్ ఏరియా కలిగియున్న ఇ.నెం.7-73 కలిగిన ఆర్‌సిసి బిల్డింగ్. **సరిహద్దులు: తూర్పు:** 18 అ.ల వెడల్పు రోడ్డు, **పడమర:** 15 అ.ల వెడల్పు రోడ్డు, **ఉత్తరం:** ఎం.డి వలియోద్దీన్ ఇల్లు, **దక్షిణం:** కట్టుపెల్లి మల్లయ్య ఇల్లు.			

తేది: 03-07-2024 సం/- అధీకృత అధికారి,
ప్రదేశం: కరీంనగర్ మెసర్స్ చోళమండలం ఇన్వెస్ట్‌మెంట్ అండ్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్

HINDUJA HOUSING FINANCE

హిందుజా హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్

కార్పొరేట్ ఆఫీసు: 167-169, 2వ అంతస్తు, అన్నాసలై, సైదాపేట్, చెన్నై-600015, తమిళనాడు, ఇండియా, రీజినల్ ఆఫీసు: 2వ అంతస్తు, టి19 టవర్స్, కర్బాల మైదాన్, రాణిగంజ్, సికింద్రాబాద్, హైదరాబాద్-తెలంగాణ-500003. www.hindujahousingfinanace.com

డిమాండ్ నోటీసు

మీరు దిగువ రుణగ్రహీతలు, సహ-రుణగ్రహీతలు మరియు హామీదారులు, HHFL నుండి మీ స్థిరాస్తు/ల తాకట్టుపెట్టుట ద్వారా ఆస్తి వసతు(ల)పై హోమ్ లోన్స్/ లోనును పొందియున్నారు. మీరు తిరిగిచెల్లించుటలో డీఫాల్ట్ చెందినారు; మీ రుణా/లు నాన్ పర్ఫార్మింగ్ అసెట్స్‌గా వర్గీకరించబడినవి. చివరిగా తెలిసిన చిరునామాలకు బాకీపడిన బకాయిల రికవరీ కొరకు సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్ 2002 క్రింద డిమాండ్ నోటీసు పంపబడినది అయితే అది చేరకుండానే వెనుదిరిగింది. కావున మీకు ప్రత్యామ్నాయ సర్వీసుగా మీకు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 యొక్క రూల్ 3(1)తో చదువగల చట్టం యొక్క సెక్షన్ 13(2) ప్రకారం వివరాలను ప్రచురించబడుతున్నది. రుణగ్రహీతలు, సహ రుణగ్రహీతలు, హామీదారు, సెక్యూరిటీస్, బాకీపడిన బకాయిలు, సెక్షన్ 13(2) క్రింద పంపిన డిమాండ్ నోటీసు మరియు క్లెయించేసిన మొత్తం దిగువ ఇవ్వబడినవి.

క్ర. సం.	రుణగ్రహీత/ సహ-రుణగ్రహీత/ హామీదారు పేరు /LAN/LAN మొత్తం	ఎన్‌పిఏ తేది	డిమాండ్ నోటీసు తేది & బాకీపడిన మొత్తం
1	1) ఐలేని సంతోష్ రెడ్డి (రుణగ్రహీత), 2) ఎం. రామచంద్ర రెడ్డి ఇలవాని (సహ-రుణగ్రహీత) LAN AP/WGL/KRNR/A000000041 రూ.25,50,000/- (రూపాయలు ఇరవైఐదు లక్షల యాభైవేలు మాత్రమే)	31-03-2021	05.06.2024 & రూ.22,55,552/- (రూపాయలు ఇరవైరెండు లక్షల యాభైఐదువేల ఐదువందల యాభైరెండు మాత్రమే) 04.06.2024న వడ్డీతోసహా
	క్రియేట్‌చేసిన ఇంట్రెస్ట్‌కు సంబంధించి సెక్యూర్డు అసెట్ వివరణ: మల్కాపూర్ జిపి, కొత్తపల్లి (హెచ్) మండలం, కరీంనగర్ జిల్లా మరియు సబ్-జిల్లా గంగాధర పరిధి మరియు జిల్లా రిజిస్ట్రేషన్ కరీంనగర్-505451లోని సర్వే నెం.155లోని ప్లాట్‌నెం.3 పార్ట్‌లోని 121.00చ.గ.లు లేదా 101.64చ.మీ.ల పూర్తి విస్తీర్ణపు 992.18చ.అ.ల ప్లింత్ ఏరియా కలిగియున్న ఆర్‌సిసి సెమీ-ఫినిష్ ఇల్లు (ప్రస్తుతం ఇ.నెం.కేటాయించలేదు). సరిహద్దులు: తూర్పు: 50అ.ల వెడల్పు రోడ్డు, పడమర: ఇ.ప్రవీణ్‌కు విక్రయించిన వెండర్ యొక్క ప్లాట్ నెం.3లోని క్రొత్తగా నిర్మించిన అసంపూర్తి ఇల్లు (నెం ఇంకా కేటాయించలేదు), ఉత్తరం: ప్లాట్ నెం.2, దక్షిణం: 30అ.ల వెడల్పు రోడ్డు.		
2	1) శ్రీ జమున బొళ్ళన (రుణగ్రహీత) 2) శ్రీ ప్రకాష్‌రావు బొళ్ళన (సహ-రుణగ్రహీత) LAN NO: AP/KRM/JGTL/A000000005 రూ.10,00,000/- (రూపాయలు పదిలక్షలు మాత్రమే)	31-03-2021	05.06.2024 & రూ.14,59,221/- (రూపాయలు పద్నాలుగు లక్షల యాభైతొమ్మిదివేల రెండువందల ఇరవైఒకటి మాత్రమే) 04.06.2024న వడ్డీతోసహా
	క్రియేట్‌చేసిన ఇంట్రెస్ట్‌కు సంబంధించి సెక్యూర్డు అసెట్ వివరణ: శీవారు జగిత్యాల్ టౌన్ & మండలం, ఆర్.ఎస్.టి.నగర్ లోకాలిటీ, జగిత్యాల్ మున్సిపాలిటీ పరిధి, రిజిస్ట్రేషన్ ఉప-జిల్లా జగిత్యాల్ పరిధి మరియు రిజిస్ట్రేషన్ జిల్లా కరీంనగర్-505327 వద్దగల ఆస్తికి సంబంధించి సర్వే నెం.147/ఆర్‌లోని 224.50చ.గ.లు లేదా 204.42చ.మీ.ల పూర్తి విస్తీర్ణంతో ఇంటి నెం.1-5-197/35. సరిహద్దులు: తూర్పు: 4అ.ల వెడల్పు దారి, పడమర: 16అ.ల వెడల్పు రోడ్డు, ఉత్తరం: రాజేందర్ స్థలం (ఇ.నెం.1-5-198/1), దక్షిణం: రాజ వెంకట మోహనరావు స్థలం.		
3	1) శ్రీ తిరుపతి ఎ (రుణగ్రహీత) 2) శ్రీమతి శోభారాణి ఎ (సహ-రుణగ్రహీత) LAN NO: AP/WGL/KRNR/A000000062 రూ.10,50,000/- (రూపాయలు పది లక్షల యాభై వేలు మాత్రమే)	28-02-2020	05.06.2024&రూ.14,37,112/- (రూపాయలు పద్నాలుగు లక్షల ముప్పైఏడువేల ఒకవందపన్నెండు మాత్రమే) 04.06.2024న వడ్డీతోసహా
	క్రియేట్‌చేసిన ఇంట్రెస్ట్‌కు సంబంధించి సెక్యూర్డు అసెట్ వివరణ: హసన్‌పర్తి గ్రామం &మండలం, వరంగల్ అర్బన్ జిల్లా, గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ లిమిట్స్‌లోపు మరియు సబ్-రిజిస్ట్రేషన్ జిల్లా & ఉమ్మడి సబ్-రిజిస్ట్రార్, వరంగల్ అర్బన్-506173 వద్దగల 100చ.గ.లు లేదా 83.61చ.మీ.ల విస్తీర్ణపు ప్లాట్ నెం.లో హసన్‌పర్తిలోని సర్వే నెం.లు 158, 159, 166& 167లోని గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ ఇల్లు నెం.27-11-35 (పార్ట్), 27-11-35, న్యూ 11-24/1 జిపి (ఇ.నెం.) కలిగిన ఆర్‌సిసిరూఫ్ ఇంటి యొక్క సంపూర్ణ యజమాని. సరిహద్దులు: తూర్పు: ఇ.నెం.27-11-365 (పార్ట్) వెండర్, పడమర: కేశవపూర్‌కు 60అ.ల వెడల్పు రోడ్డు, ఉత్తరం: సత్యనారాయణ ఇల్లు, దక్షిణం: 40అ.ల వెడల్పు రోడ్డు.		
4	1) శ్రీ. ప్రభాకర్ రెడ్డి (రుణగ్రహీత), 2) శ్రీమతి సుధా అగ్రం (సహ-రుణగ్రహీత) LAN NO:AP/WGL/KRNR/A000000004 రూ.50,00,000/- (రూపాయలు యాభై లక్షలు మాత్రమే)	31-03-2021	03.06.2024 & రూ.46,60,506/- (రూపాయలు నలభైఆరు లక్షల అరవైవేల ఐదువందల ఆరు మాత్రమే) 04.06.2023న వడ్డీతోసహా
	క్రియేట్‌చేసిన ఇంట్రెస్ట్‌కు సంబంధించి సెక్యూర్డు అసెట్ వివరణ: వావిలాలా లోకాలిటీ కరీంనగర్ సిటీ, సిటీ మున్సిపల్ కార్పొరేషన్ కరీంనగర్ లిమిట్స్‌లోపు, ఉప-జిల్లా పరిధి మరియు జిల్లా రిజిస్ట్రేషన్ కరీంనగర్-505001, ఇ.నెం.10-4-46/2 దగ్గరలోని సర్వే నెం.1325లోని 210.56చ.గ.ల విస్తీర్ణపు ప్లాట్‌లో క్రొత్తగా నిర్మించిన ఇల్లు (ఇంకా నెంబరు కేటాయించలేదు). సరిహద్దులు: తూర్పు: డి.మహిపాల్ రెడ్డి ఇ.నెం.10-4-4612, పడమర: ఓడేల ఉమారాణి ఖాళీ స్థలం, ఉత్తరం: సురభికొండరావు ఖాళీ స్థలం, దక్షిణం: 30'-0' వెడల్పు దారి.		
5	1) శ్రీమతి గంగిశేని సుధ (రుణగ్రహీత), 2) శ్రీ సుధాకర్ గంగిశేతి (సహ-రుణగ్రహీత) LAN NO: AP/WGL/KRNR/A000000029 రూ.11,50,000/- (రూపాయలు పదకొండులక్షల యాభై వేలు మాత్రమే)	28-02-2020	05.06.2024 & రూ.10,05,963/- (రూపాయలు పదిలక్షల ఐదువేల తొమ్మిది వందల అరవైమూడు మాత్రమే) 04.06.2024న వడ్డీతోసహా
	క్రియేట్‌చేసిన ఇంట్రెస్ట్‌కు సంబంధించి సెక్యూర్డు అసెట్ వివరణ: గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ మరియు రిజిస్ట్రేషన్ జిల్లా వరంగల్ మరియు జాయింట్ సబ్-రిజిస్ట్రార్ వరంగల్ అర్బన్ జిల్లా-506001 పరిధిలోని 42.50చ.గ.లు లేదా 35.53చ.మీ.ల విస్తీర్ణపు జిడబ్ల్యుఎంసి లేటెస్ట్ ఇంటి నెం.5-4-107 & 5-4-108/1 కలిగిన నివాసిత ఇంటి ఆస్తి మొత్తం భాగం. సరిహద్దులు: తూర్పు: 12.08 ప్యాసేజ్, పడమర: ఎండి ఖాజా ఇనాయత్‌అలికు విక్రయించిన వెండర్ యొక్క ఇ.నెం.5-4-108, ఉత్తరం: యాకుబ్ మల్లయ్య ఇల్లు, దక్షిణం:30-0 వెడల్పు రోడ్డు.		
6	1) శ్రీ ఎడగటి రవీందర్ (రుణగ్రహీత), 2) శ్రీ ఎడగోటి సురేందర్ (సహ-రుణగ్రహీత), 3) శ్రీ ఎడగోటి గంగవ్వ (సహ-రుణగ్రహీత 2) LANNO:AP/KRM/JGTL/A000000073 రూ.13,00,000/- (రూపాయిలు పదమూడు లక్షలు మాత్రమే)	30-09-2023	05.06.2024 & రూ.16,32,532/- (రూపాయలు పదహారు లక్షల ముప్పైరెండువేల ఐదువందల ముప్పైరెండు మాత్రమే) 04.06.2024న వడ్డీతోసహా
	క్రియేట్‌చేసిన ఇంట్రెస్ట్‌కు సంబంధించి సెక్యూర్డు అసెట్ వివరణ: రిజిస్ట్రేషన్ ఉప-జిల్లా మరియు రిజిస్ట్రేషన్ మల్లియల్ జిల్లా జగిత్యాల్-505532 పరిధిలోని గొల్లపల్లి గ్రామం, గొల్లపల్లి గ్రామపంచాయతీ గొల్లపల్లి మండలం జగిత్యాల & జిల్లా, తెలంగాణ రాష్ట్రంలోని 303.50చ.మీ.లకు సమానమైన 363.00చ.గ.ల విస్తీర్ణపు సర్వే నెం.545లోని క్రొత్తగా నిర్మించిన ఇల్లు (ఇ.నెం.ఇంకా కేటాయించలేదు), సరిహద్దులు: తూర్పు: అలకుంట అంజయ్య ఖాళీ స్థలం, పడమర: ముస్కు నారాయణ రెడ్డి ఖాళీ స్థలం, ఉత్తరం: అనంతుల భూమయ్య ఖాళీ స్థలం, దక్షిణం: 30 వెడల్పు రోడ్డు.		
7	1) శ్రీ జాతంగి కుమార్ (రుణగ్రహీత) 2) శ్రీమతి జాతంగి అనూష (సహ-రుణగ్రహీత) LAN NO: AP/WGL/KRNR/A000000229 రూ.10,00,000/- (రూపాయలు పది లక్షల రూపాయలు)	30-09-2023	05.06.2024 & రూ.11,11,536/- (రూపాయలు పదకొండు లక్షల పదకొండువేల ఐదువందల ముప్పైఆరు మాత్రమే) 04.06.2024న వడ్డీతోసహా
	క్రియేట్‌చేసిన ఇంట్రెస్ట్‌కు సంబంధించి సెక్యూర్డు అసెట్ వివరణ: జూబ్లీనగర్ గ్రామం& గ్రామపంచాయతీ, కరీంనగర్ రూరల్ మండలం మరియు కరీంనగర్ జిల్లా-505415 లోని 467 చ.గ.లు లేదా 392.70 చ.మీ.ల పూర్తి విస్తీర్ణపు ఇంటి నెం.1/53/2 మొత్తం. సరిహద్దులు: తూర్పు: 12అ.ల వెడల్పు రోడ్డు, పడమర: వెల్పుల మల్లయ్య ఇల్లు, ఉత్తరం: సుద్దాల రాజయ్య ఇల్లు, దక్షిణం: లక్ష్మణ్ యొక్క ఇ.నెం.1-53/1కు చెందిన స్థలపు మిగతా భాగం.		
8	1) శ్రీ సునీత సింగారపు (రుణగ్రహీత) 2) శ్రీ సుధాకర్ సింగారపు (సహ రుణగ్రహీత) LANNO: AP/WGL/WRNG/A000000258 రూ.10,50,000/- (రూపాయలు పదిలక్షల యాభైవేలు మాత్రమే)	30/10/2023	07.06.2024 & రూ.9,69,686/- (రూపాయలు తొమ్మిది లక్షల అరవైతొమ్మిది వేల ఆరువందల ఎనభైఆరు మాత్రమే) 04.06.2024న వడ్డీతోసహా.
	క్రియేట్‌చేసిన ఇంట్రెస్ట్‌కు సంబంధించి సెక్యూర్డు అసెట్ వివరణ: వర్ధన్నపేట్ గ్రామం & మండలం, వరంగల్ జిల్లా. రిజిస్ట్రేషన్ జిల్లా వరంగల్‌లో మరియు జాయింట్ సబ్-రిజిస్ట్రార్, వర్ధన్నపేట అధికార పరిధిలోని 67.00చ.గ.లు లేదా 56.00చ.మీ.ల విస్తీర్ణపు ఇ.నెం.6-49/1 (న్యూ) 5-4 (పాతది) కలిగిన ఖాళీ స్థలంతోఇల్లు. కింది సరిహద్దులు: ఆస్తి షెడ్యూల్: తూర్పు: బరిగల మల్లయ్య ఇల్లు, పడమర: గద్దంఅరుణ ఇల్లు, ఉత్తరం: వర్ధన్నపేట నుండి జఫర్‌ఘడ్ మెయిన్ రోడ్, దక్షిణం: కొండేటి బాబు ఇల్లు.		
9	1) శ్రీ సంతోష్ కుమార్ కుచన (రుణగ్రహీత), 2) శ్రీమతి భవాని కుచన (సహ-రుణగ్రహీత) LANNO:AP/WGL/WRNG/A000000077 రూ.10,00,000/- (రూపాయలు పదిలక్షల మాత్రమే)	30/10/2023	07.06.2024 & రూ.10,33,436/- (రూపాయలు పది లక్షల ముప్పైమూడు వేల నాలుగువందల ముప్పైఆరు మాత్రమే) 04.06.2024న వడ్డీతోసహా.
	క్రియేట్‌చేసిన ఇంట్రెస్ట్‌కు సంబంధించి సెక్యూర్డు అసెట్ వివరణ: గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో, రిజిస్ట్రేషన్ జిల్లా వరంగల్, సబ్ రిజిస్ట్రార్ ఆఫీస్, వరంగల్ (కోట) అధికార పరిధిలోని ఏ.సి.షీట్ రూఫ్ నిర్మాణం యొక్క 560.00చ.అ.ల ప్లింత్ ఏరియా మరియు 114.00చ.గ.లు లేదా 95.31చ.మీ.లకు సమానమైన విస్తీర్ణంతో గుండు బావి, కరీమాబాద్, వరంగల్ సిటీ & (అర్బన్) జిల్లాలోని జి.డబ్ల్యు.ఎం.సి. ఇ.నెం.18-7-1 కలిగిన ఖాళీ స్థలపు ఆస్తితో ప్రస్తుతమున్న ఏ.సి.షీట్ రూఫ్ ఇల్లు మొత్తం మరియు సరిహద్దులు: తూర్పు: 30-0" వెడల్పు రోడ్డు, పడమర: వి.శ్రీనివాస్ ఇల్లు మరియు ఖాళీ స్థలం, ఉత్తరం: 18-0" వెడల్పు రోడ్, దక్షిణం: కె.సదానందం యొక్క ఇ.నెం.18-7-2.		
10	1) శ్రీ మహమ్మద్ ముస్తాక్ (రుణగ్రహీత) 2) శ్రీమతి రేష్మా తబస్సుమ్ మొహమ్మద్ (సహ-రుణగ్రహీత) 3) శ్రీ ఇషాక్ అలీ మహమ్మద్ (సహ-రుణగ్రహీత) LAN NO:AP/WGL/WRNG/A000000299 రూ.10,50,000/- (రూపాయలు పదిలక్షలయాభై వేలు మాత్రమే)	06-03-2024	07.06.2024 & రూ.10,68,740/- (రూపాయలు పది లక్షల అరవైఎనిమిది వేల ఏడువందల నలభై మాత్రమే) 04.06.2024న వడ్డీతోసహా.
	క్రియేట్‌చేసిన ఇంట్రెస్ట్‌కు సంబంధించి సెక్యూర్డు అసెట్ వివరణ: ఎస్ఆర్‌టి, మహబూబాబాద్ లిమిట్స్‌లోపు డోర్ నెం.5-1-40/1 మరియు 5-1-40/1/ఏ, లక్ష్మీ కళామందిర్ టాకీస్ ఎదురుగా, మహబూబాబాద్ టౌన్ మరియు జిల్లా, తెలంగాణ-506101, ఆధార్ నెం.301278561356 లోని ల్యాండ్ రెవెన్యూయొక్క 78.75చ.గ.ల స్థలంలోనిర్మించిన గ్రౌండ్ ఫ్లోర్ & రెండవ అంతస్తుతో ఆర్‌సిసి బిల్డింగ్& స్థలం మొత్తం భాగం. సరిహద్దులు ఉన్నాయి: తూర్పు: కొండమీది బుచ్చయ్య ఇల్లు నెం.5-1-40, పడమర: సుతారపు వీరన్న ఇల్లు నెం.5-1-39, ఉత్తరం: ఉప్పలయ్య ఓపెన్ ప్లాట్, దక్షిణం: 40' వెడల్పు రోడ్డు.		
11	1) శ్రీ నూనుగొండ నరేష్ కుమార్ (రుణగ్రహీత) 2) శ్రీమతి నూనుగొండ లత (సహ-రుణగ్రహీత) LAN NO: AP/KRM/VMLD/A000000030 రూ.25,00,000/- (రూపాయలు ఇరవై ఐదు లక్షలు మాత్రమే)	30-06-2022	07.06.2024 & రూ.20,57,523/- (రూపాయలు ఇరవైలక్షల యాభైఏడువేల ఐదువందల ఇరవైమూడు మాత్రమే) 06.06.2024న వడ్డీతోసహా.
	క్రియేట్‌చేసిన ఇంట్రెస్ట్‌కు సంబంధించి సెక్యూర్డు అసెట్ వివరణ: మెట్‌పల్లి టౌన్ మరియు మండలం, జిల్లా: జగిత్యాల్, మరియు రిజిస్ట్రేషన్ సబ్-జిల్లా మెట్‌పల్లి మరియు రిజిస్ట్రేషన్ జిల్లా కరీంనగర్-505325 అధికార పరిధిలోని 140చ.గ.లు (117.05చ.మీ.లు) ప్లింత్ ఏరియా జి.ఎఫ్.ఆర్‌సిసి1460చ.అ.లు, ఎఫ్ఎఫ్ఆర్‌సిసి 485చ.అ.ల విస్తీర్ణంతో ఇంటి నెం.1-10-63 కలిగిన ఆస్తి. సరిహద్దులు: తూర్పు: నూనుగొండ జయలక్ష్మి ఖాళీ స్థలం, పడమర: కోటగిరి నర్సయ్య ఇల్లు, ఇ.నెం.1-10-64, ఉత్తరం: 18 అ.ల వెడల్పు రోడ్డు, దక్షిణం: నునుగొండ జయలక్ష్మి యొక్క మిగిలిన ఇంటి భాగం, ఇ.నెం.1-10-63		
12	1) శ్రీ. కమలాకర్ యంజాల (రుణగ్రహీత) 2) శ్రీ నాగలక్ష్మి యంజాల (సహ-రుణగ్రహీత), 3) శ్రీ మోక్ష యంజాల (సహ-రుణగ్రహీతలు) LAN NO: AP/WGL/WRNG/A000000043, రూ.13,00,000/- (రూపాయలు పదమూడు లక్షలు మాత్రమే)	31-03-2021	07.06.2024 & రూ.13,71,042/- (రూపాయలు పదమూడు లక్షల డెబ్బైఒకవేల నలభైరెండు మాత్రమే) 07.06.2024న వడ్డీతోసహా.
	క్రియేట్‌చేసిన ఇంట్రెస్ట్‌కు సంబంధించి సెక్యూర్డు అసెట్ వివరణ: ఘన్‌పూర్(స్టేషన్) గ్రామం మరియుమండలం, జనగామ జిల్లాలోని ఆర్‌సిసి 970చ.అ.ల హైవే రోడ్, 87.5చ.గ.ల సైజు, ఇ.నెం.5-1/-బి-1 మొత్తం భాగం మరియు ఈ క్రింది విధంగా సరిహద్దులు: సరిహద్దు: తూర్పు: 100అ.ల హైవే రోడ్డు, పడమర: నేల కొమురమ్మ ప్లాట్, ఉత్తరం: భద్రయ్య ప్లాట్, దక్షిణం: కె.నాగరాజు ప్లాట్.		

పై పేర్కొన్న రుణగ్రహీతలను సెక్షన్ 13(2) క్రింద నోటీసు జారీ తేది నుండి 60రోజుల్లోపు బాకీపడిన మొత్తాలను చెల్లించమని కోరుతున్నారు, విఫలం చెందితే సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్ 2002 నియమాల ప్రకారం పై పేర్కొన్న తేదిన సెక్షన్ 13(2) క్రింద నోటీసు జారీ తేది నుండి 60 రోజుల గడువు ముగిసిన తరువాత తదుపరి చర్యలు చేపట్టబడును.

తేది: 06-07-2024, ప్రదేశం: కరీంనగర్ సం/- అధీకృత అధికారి, హిందుజా హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్



కొత్తగూడెంలో...



కరీంనగర్‌లో...



నిజామాబాద్‌లో...



సంగారెడ్డిలో...

తక్షణం గనుల వేలం ఆపాలి

సింగరేణికే బొగ్గు గనులు కేటాయించాలి

రాష్ట్ర వ్యాప్తంగా వామపక్ష పార్టీలు, ప్రజాసంఘాల ధర్నాలు

బొగ్గు గనుల వేలాన్ని రద్దు చేయాలి.. రాష్ట్రంలోని గనులను సింగరేణి సంస్థకే కేటాయించాలి.. అని డిమాండ్ చేస్తూ వామపక్ష పార్టీలు, ప్రజాసంఘాల ఆధ్వర్యంలో శుక్రవారం రాష్ట్ర వ్యాప్తంగా ధర్నాలు చేశారు. బొగ్గు బ్లాక్‌ల ప్రయివేటీకరణకు వ్యతిరేకంగా నినాదాలు చేశారు. శ్రావణపల్లి బొగ్గు బ్లాక్‌ను సింగరేణికే ఇవ్వాలని డిమాండ్ చేశారు. అధికారులకు వినతిపత్రాలు అందజేశారు.

నవతెలంగాణ- మొఫసిల్ యంత్రాంగం

సీపీఐ(ఎం), సీపీఐ, సీపీఐ(ఎంఎల్) మాస్‌లైన్, సింగరేణి కాలరీస్ ఎంప్లాయిస్ యూనియన్ ఆధ్వర్యంలో ఖమ్మం, కొత్తగూడెం జిల్లాల కలెక్టరేట్ల ఎదుట ధర్నా నిర్వహించారు. కొత్తగూడెంలో కార్యాలయానికి వెళ్లనీయకపోవడంతో గేట్ ఎదుట బైటాయించారు. ఈ సందర్భంగా సీఐటీయూ రాష్ట్ర కార్యదర్శి బి.మధు, సింగరేణి కాలరీస్ ఎంప్లాయిస్ యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మంద నర్సింహారావు మాట్లాడుతూ.. బీజేపీ ప్రభుత్వం దేశవ్యాప్తంగా వేలం వేస్తున్న 60 బొగ్గు బ్లాక్‌లలో రాష్ట్రంలోని శ్రావణపల్లి మెగా ప్రాజెక్ట్ కూడా ఉందని తెలిపారు. ఈ వేలానికి వ్యతిరేకంగా సింగరేణి వ్యాప్తంగా అన్ని గనుల్లో, డిపార్ట్‌మెంట్లలో కార్మికులు నిరసన వ్యక్తం చేస్తున్నారని చెప్పారు. అన్ని కార్మిక సంఘాలు కూడా వ్యతిరేకించాలని, ఐక్య పోరాటాలకు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. సీపీఐ(ఎం) భద్రాద్రి జిల్లా కార్యదర్శి అన్నవరపు కనకయ్య ప్రసంగిస్తూ.. గని కార్మికులు కేంద్ర ప్రభుత్వ విధానాలకు వ్యతిరేకంగా ఉద్యమాలు చేయాలన్నారు.

ఖమ్మం కలెక్టరేట్ ఎదుట జరిగిన ధర్నాలో సీపీఐ, సీపీఐ(ఎం), సీపీఐ(ఎంఎల్) మాస్‌లైన్ పార్టీల జిల్లా నేతలు మాట్లాడారు. కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం ప్రభుత్వ రంగ సంస్థలను ప్రయివేటీకరించేందుకు ఉవ్విళ్లు ఊరుతోందన్నారు. ఇప్పటికే ఖ్యాతిగడించిన సంస్థలను కార్పొరేట్ శక్తులకు అప్పగించిందని, ఇప్పుడు ఖనిజ సంపదను అప్పగించేందుకు పూనుకుందని ఆగ్రహం వ్యక్తం చేశారు. తెలంగాణ పరిధిలోని బొగ్గు నిక్షేపాల వెలికితీతను సింగరేణికే అప్పగించాలని డిమాండ్ చేశారు.

కరీంనగర్ జిల్లాకలెక్టరేట్ ఎదుట ధర్నా నిర్వహించారు. సీపీఐ జాతీయ కార్యవర్గ సభ్యులు చాడ వెంకటరెడ్డి, సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి మిల్కూరి వాసుదేవరెడ్డి మాట్లాడారు. సింగరేణికి చెందాల్సిన బొగ్గు బ్లాక్‌లను వేలం వేయడం అంటే తెలంగాణ తలను నరికేసి మొండాన్ని మిగిల్చడమేనని ఆవేదన వ్యక్తం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం వినతిపత్రాలకు పరిమితం కాకుండా బొగ్గుగనుల వేలాన్ని రద్దు చేయాలని అసెంబ్లీలో తీర్మానం చేసి, అఖిలపక్ష పార్టీలను ఆహ్వానించి పోరాటానికి సిద్ధం కావాలని డిమాండ్ చేశారు. పెద్దపల్లి జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్ ఎదుట సీపీఐ(ఎం), సీపీఐ, సీపీఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ పార్టీలు, సీఐటీయూ, ఏఐటీయూసీ, హెచ్ఎంఎస్, ఐఎఫ్‌టీయూ సంఘాల ఆధ్వర్యంలో ధర్నా చేశారు. గోదావరిఖని నుంచి పెద్దపల్లి కలెక్టరేట్ వరకు బైక్ ర్యాలీ తీశారు. సూర్యాపేట జిల్లా కలెక్టరేట్ ఎదుట ధర్నా చేశారు.

భూపాలపల్లి జిల్లా కేంద్రంలో సీపీఐ, సీపీఐ(ఎం), ఏఐటీయూసీ, సీఐటీయూ ఆధ్వర్యంలో కార్మికులు అంబేద్కర్ సెంటర్ వరకు భారీ ర్యాలీగా వెళ్లి మానవహారంగా ఏర్పడ్డారు. మహబూబాబాద్ జిల్లా కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయం, హనుమకొండలోని జిల్లా కలెక్టరేట్ ఎదుట ధర్నా చేశారు. వరంగల్ జిల్లా కలెక్టరేట్ ఏవో శ్రీకాంత్‌కు వినతిపత్రం అందజేశారు.

సంగారెడ్డి, సిద్దిపేట, వనపర్తి, నాగర్‌కర్నూల్ కలెక్టరేట్ల ఎదుట ధర్నా చేశారు. మెదక్ పట్టణంలో ధర్నా అనంతరం కలెక్టరేట్ ఏఓకు వినతిపత్రం అందజేశారు. ఆసిఫాబాద్ కలెక్టరేట్ ఎదుట ధర్నా నిర్వహించారు. ఆదిలాబాద్ కలెక్టరేట్ వరకు ర్యాలీగా వెళ్లి, అక్కడ నిరసన తెలిపారు. నిర్మల్ జిల్లా కలెక్టరేట్ ఎదుట వామపక్షాల ఆధ్వర్యంలో ధర్నా చేశారు. మంచిర్యాల జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్ ఎదుట కేంద్ర బీజేపీ ప్రభుత్వ దిష్టిబొమ్మ దహనం చేశారు. సీపీఐ, ఏఐటీయూసీ ఆధ్వర్యంలో కలెక్టరేట్ ఎదుట నిరసన తెలిపి ఏఓకు వినతిపత్రం అందజేశారు. నిజామాబాద్ జిల్లా కేంద్రంలోని ధర్నా చౌక్‌లో ధర్నా చేశారు. మేడ్చల్-మల్కాజిగిరి జిల్లాలో ర్యాలీగా వెళ్లి కలెక్టరేట్ ఎదుట ధర్నా నిర్వహించారు. అనంతరం కలెక్టర్ విజయేందర్‌రెడ్డికి వినతిపత్రం అందజేశారు.





సిద్దిపేటలో...

బొగ్గువేలం రద్దు చేయాలి..

(మొదటి పేజీ తరువాయి)

ప్రజలపై తీవ్రమైన భారం పడుతుందని ఆందోళన వ్యక్తం చేశారు. సింగరేణి పరిరక్షణ కోసం ఐక్య ఉద్యమాలను నిర్మిస్తామని చెప్పారు. అవసరమైతే రాష్ట్రబంద్‌కు పిలుపునిస్తామన్నారు. ఎంఎంఆర్‌డీఏ చట్టాన్ని 2015లో కేంద్రం తెచ్చినపుడు కేసీఆర్ సమర్థించారని గుర్తు చేశారు. ఇప్పుడు సింగరేణికి నష్టం కలుగుతుందంటూ గుండెలు బాదుకుంటు న్నారని అన్నారు. బొగ్గుబ్లాకులను సింగరేణికే ఇవ్వాలంటూ మోడీకి సీఎం రేవంత్‌రెడ్డి వినతిపత్రం అందజేశారని, దరఖాస్తులతో మోడీ లొంగబోడనీ, కేంద్రంపై ఒత్తిడి పెంచేందుకు ఉద్యమించాలని సూచించారు. వేలం పాటలో పాల్గొనొద్దనీ, గనుల వద్దకు ప్రయివేటు వ్యక్తులు ఎవరొస్తారో చూద్దామనీ, అడ్డుకుందామని అన్నారు. సింగరేణిని కాపాడే వరకు పోరాటాన్ని ఉధృతం చేస్తామని చెప్పారు.

వేలంలో సింగరేణి పాల్గొనొద్దు : గుమ్మడి నర్సయ్య

బొగ్గు గనుల వేలంలో సింగరేణి సంస్థ పాల్గొనొద్దని సీపీఐ(ఎంఎల్) మాస్‌లైన్ నాయకులు, మాజీ ఎమ్మెల్యే గుమ్మడి నర్సయ్య కోరారు. సింగరేణి గనులను ప్రయివేటీకరించి ఆ సంస్థ మనుగడ లేకుండా చేయాలని కేంద్రం కుట్ర పన్నుతోందని విమర్శించారు. సీపీఐ(ఎంఎల్) న్యూడెమోక్రసీ రాష్ట్ర నాయకులు జెవి చలపతిరావు, సాదినేని వెంకటేశ్వరరావు, ఎస్‌యూసీఐ(సీ) నాయకులు ధర్మతేజ మాట్లాడుతూ మోడీ ప్రభుత్వం కార్పొరేట్ అనుకూల విధానాలను అనుసరిస్తున్నదని విమర్శించారు. అందులో భాగంగానే సింగరేణి బొగ్గుగనులను ప్రయివేటీకరిస్తున్నదని చెప్పారు. సింగరేణి పరిరక్షణకు ఐక్యంగా పోరాడాలనీ, ప్రజలు భాగస్వాములు కావాలని కోరారు. ఈ కార్యక్రమంలో టి సాగర్, పి ఆశయ్య, భూపాల్, ఎం శ్రీనివాస్ (సీపీఐఎం), పశ్యపద్మ, ఈటి నరసింహ, ఎండీ యూసుఫ్, చాయా దేవి (సీపీఐ), కెఎస్ ప్రదీప్, ఎస్ నాగేశ్వరరావు (మాస్‌లైన్), అరుణ, పి మహేష్, సంధ్య, అనురాధ (న్యూడెమోక్రసీ) తదితరులు పాల్గొన్నారు.

ముస్లిం యువకుల కుటుంబాలకు... రైతు, వ్యకాస చేయూత

- ఆర్ఎస్ఎస్, బీజేపీ గూండాల బరితెగింపునకు పరాకాష్ట
- వారి కుటుంబాలకు నేతల పరామర్శ
- రూ.లక్ష చొప్పున సహాయం



నవతెలంగాణ -న్యూఢిల్లీ బ్యూరోం

ఆర్ఎస్ఎస్, బీజేపీ గూండాల చేతిలో మృతి చెందిన ముస్లిం యువకుల కుటుంబాలకు రైతు, వ్యవసాయ కార్మిక సంఘాలు చేయూత అందించాయి. శుక్రవారం ఉత్తరప్రదేశ్‌లోని సహరాన్‌పూర్ షామ్లీ జిల్లాలకు చెందిన లఖ్‌నౌటి, బనాత్ గ్రామాలను ఏఐకేఎస్, ఏఐఏడబ్ల్యుయూ ప్రతినిధి బందం సందర్శించింది. ఛత్తీస్‌గఢ్‌లోని రాయ్‌పూర్ రూరల్ జిల్లాలో జూన్ 7న బీజేపీ, ఆర్ఎస్ఎస్ గో రక్షకుల చేతుల్లో హత్యకు గురైన ముగ్గురు ముస్లిం యువకుల కుటుంబాలను ప్రతినిధి బందం పరామర్శించింది. బాధిత కుటుంబాలను ఓదార్చింది. ఈ సందర్భంగా ప్రతి కుటుంబానికి రూ. లక్ష సహాయం అందించింది. పశ్చిమ ఉత్తరప్రదేశ్‌కు చెందిన హత్యకు గురైన ముగ్గురు యువకులు చాంద్ మియాన్ ఖాన్ (డ్రైవర్), కూలీలు సద్దాం ఖురేషీ, తెహ్సీమ్ ఖురేషీల తల్లిదండ్రులు, తోబుట్టువులు పిల్లలను ప్రతినిధి బందం కలుసుకుని ఓదార్చింది. ఈ సందర్భంగా ఏఐకేఎస్, ఏఐఏడబ్ల్యుయూ నేతలు మాట్లాడుతూ జూన్ 4న వెలువడిన లోక్‌సభ ఎన్నికల ఫలితాల్లో మోడీ ప్రభుత్వం మూడోసారి అధికారంలోకి వచ్చిన మూడ్రోజుల తరువాత ఈ ఘటన జరిగిందని అన్నారు. దీని తరువాత పలు రాష్ట్రాల్లో ముస్లింలపై అనేక దాడులు జరిగాయని తెలిపారు. ఈ ఘటనలో చాలా రోజుల తరువాత పోలీసులు నలుగురిని అరెస్టు చేశారని, వారిలో ఒకరు రాజా అగర్వాల్ (బీజేపీ అనుబంధ యువజన సంఘం బీజేవైఎం) జిల్లా ప్రచార చీఫ్‌గా ఉన్నారని తెలిపారు. దాదాపు నెల రోజులు గడిచినా, బీజేపీ ఆధ్వర్యంలో నడుస్తున్న ఛత్తీస్‌గఢ్, ఉత్తరప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వాల నుండి ఏ అధికారి కూడా మృతుల కుటుంబాలను పరామర్శించలేదని, ఎటువంటి సహాయమూ, పరిహారమూ అందించలేదని అన్నారు. ప్రభుత్వం ఈ ఘటనకు పాల్పడిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని, కుటుంబానికి రూ.50 లక్షల చొప్పున పరిహారం ఇవ్వాలని, బాధితురాలి బంధువులకు పర్మినెంట్ ఉద్యోగం ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ బృందంలో ఏఐకేఎస్ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు అశోక్ ధావలే, విజూ కృష్ణన్, ఆర్థిక కార్యదర్శి పి. కృష్ణ ప్రసాద్, ఏఐఏడబ్ల్యుయూ ప్రధాన కార్యదర్శి బి. వెంకట్, సంయుక్త కార్యదర్శులు వి. శివదాసన్ (రాజ్యసభ ఎంపీ), విక్రమ్ సింగ్, ఏఐకేఎస్ సీకేసీ సభ్యులు పుష్పేంద్ర త్యాగి, మనోజ్ కుమార్ ఉన్నారు. యూపీ కిసాన్ సభ నాయకులు దౌద్ ఖాన్, సుశీల్ కుమార్ రాణా, ధర్మేందర్ సింగ్, వీరేందర్ సింగ్ కూడా పాల్గొన్నారు.

అభ్యర్థులకు శాపంగా పేపర్ లీక్‌లు

- నీట్ నుంచి పలు పోటీ పరీక్షల దాకా ఇదే సమస్య
- ఉద్యోగ నియామకాలు, ప్రవేశ పరీక్షల్లో బహిర్గతం
- విఫలమవుతున్న కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు
- లోపభూయిష్టంగా ప్రభుత్వాల వ్యవస్థలు
- పలు పరీక్షల్లో పోస్టులు, సీట్ల కంటే ఆశావహులే ఎక్కువ



న్యూఢిల్లీ : మోడీ పదేండ్ల పాలనలో నిరుద్యోగ యువత తీవ్ర నిరాశలో కూరుకుపోయింది. ఉద్యోగ, ఉపాధి అవకాశాలు లేక నిరుద్యోగులుగానే మిగిలిపోవాల్సిన పరిస్థితులు ఏర్పడ్డాయి. ఒక వేళ ప్రయివేటు రంగంలోనూ తీవ్రంగా కష్టపడి ఉద్యోగం సాధించినా.. తగిన జీతం, ఉద్యోగ భద్రత ఉండటం లేదు. ఇలాంటి తరుణంలో.. దేశంలో ప్రభుత్వ ఉద్యోగం పట్ల యువతకు ఉన్న క్రేజ్ అంతా ఇంతా కాదు. సర్కారు కొలువును సంపాదించటం కోసం రేయింబవళ్లు పుస్తకాలతో కుస్తీ పడుతుంటారు. కుటుంబాలకు దూరంగా ఉంటూ, తిండి, నిద్రను సైతం పక్కనబెట్టి మరీ పోటీ పరీక్షలకు సిద్ధమవుతుంటారు.

అయితే, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల పని తీరు మాత్రం అభ్యర్థులకు శాపంగా మారుతున్నది. సర్కారు కొలువుల నియామకాల కోసం పరీక్షలు నిర్వహించటమే గగనంగా తయారైంది. ఒకవేళ నియామకాల కోసం నోటిఫికేషన్ జారీ చేసినా.. అది కూడా ఖాళీ పోస్టుల సంఖ్య వందల సంఖ్యలో ఉంటాయి. అయితే, అభ్యర్థుల సంఖ్య మాత్రం లక్షలకు పైగానే ఉంటుంది. అన్నిటికి మించి ప్రధాన సమస్య.. పేపర్ లీక్. అభ్యర్థులు తీవ్రంగా కష్టపడి.. పరీక్షలు రాయటానికి ముందు కానీ, రాసిన తర్వాత కానీ పేపర్ లీక్ అనే వార్తలు బయటపడుతుండటం గత కొంత కాలంగా వినిపిస్తున్నదే. ఈ పేపర్ లీక్ సమస్య ఉద్యోగార్థులు, ప్రవేశ పరీక్షలకు హాజరయ్యేవారిని తీవ్ర మనోవేదనకు గురి చేస్తున్నదని విద్యావేత్తలు, నిపుణులు అంటున్నారు. ముఖ్యంగా, బీజేపీ పాలిత ప్రభుత్వాలలో ఇది తీవ్రమైందని చెప్తున్నారు. బీహార్, యూపీ, ఎంపీ, రాజస్థాన్ వంటి ఎన్డీఏ పాలిత రాష్ట్రాల్లో పేపర్ లీక్ సమస్య వినిపిస్తున్నదని విశ్లేషకులు అంటున్నారు.

'ప్రభుత్వ ఖాళీలున్నా.. సరిగ్గా జరగని నియామకాలు'

ప్రభుత్వ శాఖల్లో అనేక ఖాళీలు ఉన్నప్పటికీ నియామక ప్రక్రియలు సరిగ్గా జరగటం లేవని ఆర్థికవేత్తలు, ప్రతిపక్ష నాయకులు ఆందోళనలు లేవనెత్తుతున్నారు. "దేశంలోని దక్షిణ, పశ్చిమ ప్రాంత రాష్ట్రాలతో పోల్చితే ఈ రాష్ట్రాల్లో(పైన పేర్కొన్నవి) పారిశ్రామిక రంగం అభివృద్ధి చెందటం లేదు. ఇక్కడ ఉపాధి కల్పించడంలో ప్రయివేట్ రంగం ముందుకు వస్తుంది. ఈ రాష్ట్రాల్లో ఈ పేపర్ లీకేజీల మూలంగా స్తబ్ధుగా ఉన్న ఆర్థిక వ్యవస్థ, తగినంత నాణ్యమైన ఉపాధి అవకాశాలను సృష్టించడంలో విఫలమవటంతో ప్రభుత్వ ఉద్యోగాల కోసం డిమాండ్‌లు పెరుగుతున్నాయి" అని నిపుణులు అంటున్నారు.

బీజేపీ పాలిత రాష్ట్రాల్లో పేపర్ లీక్‌లు

గత ఐదేండ్లలో పలు రాష్ట్రాలలో పోటీ పరీక్షల పేపర్ లీక్‌లు సంభవించాయి. ముఖ్యంగా, బీజేపీ పాలిత రాష్ట్రాలే ఈ జాబితాలో ప్రధానంగా కనిపించాయి. కానిస్టేబుల్, టీచర్ రిక్రూట్‌మెంట్ పరీక్షలతో సహా యూపీ నుంచి ఎనిమిది పేపర్ లీక్‌లు జరిగాయి. రాజస్థాన్, మహారాష్ట్రల నుంచి ఏడు చొప్పున, బీహార్ నుంచి ఆరు పేపర్లు లీక్ అయినట్టు మీడియా నివేదికలు వచ్చాయి. గుజరాత్, మధ్యప్రదేశ్‌లలో నాలుగు చొప్పున కేసులు నమోదయ్యాయి. ఈ రాష్ట్రాలు కలిపి దేశ యువత జనాభాలో 52 శాతం ఉన్నారు. కాగా, ప్రభుత్వ వెబ్‌సైట్‌లు, వార్తా నివేదికల నుంచి సేకరించిన డేటాను చూపుతూ.. లక్షలాది మంది ఆశావహులు సంవత్సరాలుగా ఇటువంటి పేపర్ లీక్‌ల వల్ల ప్రభావితమయ్యారని మేధావులు, నిపుణులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

బీహార్, యూపీలలో ఇలా..

బీహార్‌లో.. ఈ సంవత్సరం పబ్లిక్ సర్వీస్ కమిషన్(పీఎస్సీ) ఉపాధ్యాయుల నియామక పరీక్ష లీక్ 3.75 లక్షల మంది అభ్యర్థులను ప్రభావితం చేసింది. గతేడాది కానిస్టేబుల్ రిక్రూట్‌మెంట్ పరీక్ష లీక్ 18 లక్షల మందిని షాక్‌లోకి నెట్టేసింది. యూపీలో గతేడాది కానిస్టేబుల్ పేపర్ లీక్ 46 లక్షల మంది అభ్యర్థులను ప్రభావితం చేసింది. అలాగే, రివ్యూ ఆఫీసర్, అసిస్టెంట్ రివ్యూ ఆఫీసర్ పరీక్ష లీక్ 10 లక్షల మంది అభ్యర్థులను ఆందోళనలోకి నెట్టేసింది. 2021లో గుజరాత్ హెడ్ క్లర్క్ పరీక్ష లీక్ 88,000 మంది అభ్యర్థులపై ప్రభావం చూపింది.

నీట్ అభ్యర్థులకు పరిమిత సీట్లు

ప్రభుత్వ కళాశాలల్లో ఎంబీబీఎస్ సీట్లకు గతంలో ఎన్నడూ లేని విధంగా డిమాండ్ ఏర్పడింది. దీంతో, పేపర్ లీక్ సమస్య వెలువడినప్పుడు.. భారత్‌లో వైద్య విద్య ఎదుర్కొంటున్న సవాళ్లు, ఎన్‌టీఏలోని సమస్యలపై చర్చ జరిగింది. ప్రభుత్వ డేటా గత దశాబ్దంలో వైద్య కళాశాలల సంఖ్య, ఎంబీబీఎస్ సీట్లు రెండింటిలో గణనీయమైన వృద్ధిని చూపుతున్నది. మెడికల్ కాలేజీలు 2014కి ముందు 387 నుండి 706కి పెరిగాయి. ఎంబీబీఎస్ సీట్లు 51,348 నుంచి 1,08,940కి పెరిగాయి. అయితే, దరఖాస్తుదారుల సంఖ్య మాత్రం అందుబాటులో ఉన్న సీట్ల సంఖ్యను మించిపోయింది. దరఖాస్తుదారులు 2021లో 16.14 లక్షల నుంచి ఈ సంవత్సరం 23.33 లక్షలకు పెరిగారు. ఇది డిమాండ్ మరియు సరఫరా మధ్య నిరంతర అంతరాన్ని సూచిస్తున్నదని విద్యావేత్తలు, నిపుణులు అంటున్నారు. పేపర్ లీక్‌లతో పాటు అన్ని సమస్యలకు ప్రభుత్వ లోపభూయిష్టమైన వ్యవస్థలే కారణమని వారు చెప్తున్నారు. ఇలాంటి సమస్యలను పరిష్కరించి విద్యార్థులు, నిరుద్యోగులు, యువతకు ప్రభుత్వాలు న్యాయం చేయాలని వారు సూచిస్తున్నారు.

గత కొన్ని సంవత్సరాలుగా, 1,08,915 ఎంబీబీఎస్ సీట్ల కోసం పోటీపడుతున్న దాదాపు 23.33 లక్షల మంది అభ్యర్థులు.. నీట్-2024లో పేపర్ లీక్‌లు జరిగినట్టు ఆరోపణలు రావటంతో తీవ్ర నిరాశలో కూరుకుపోయారు. నీట్-2021లో ఇది 16.14

లక్షలాది మంది 'నీట్' అభ్యర్థులపై తీవ్ర ప్రభావం

లక్షల మంది అభ్యర్థులను ప్రభావితం చేసింది. రాజస్థాన్‌లో జూనియర్ ఇంజనీర్ పరీక్ష లీక్ 31,752 మంది అభ్యర్థులను షాక్‌కు గురి చేసింది. అలాగే, సబ్-ఇన్‌స్పెక్టర్, ప్లాటూన్ కమాండర్ల పరీక్ష లీక్ 8 లక్షల మంది అభ్యర్థులను, రాజస్థాన్ రెండో తరగతి ఉపాధ్యాయ పరీక్ష లీక్ 12.50 లక్షల మంది అభ్యర్థులపై ప్రభావం చూపింది.



నూతన చట్టాలపై సంసిద్ధతేది?

పూర్తి అవగాహన, శిక్షణ కల్పించలేదు

- ఆదరాబాదరాగా క్రిమినల్ చట్టాల అమలు
- అవరోధాలు, సమస్యలెదురయ్యే అవకాశం

న్యూఢిల్లీ : ఈ నెల 1న న్యూఢిల్లీ రైల్వే స్టేషన్ సమీపంలో ఓ వీధి వ్యాపారిపై భారతీయ న్యాయ సంహిత (బీఎన్ఎస్)లోని సెక్షన్ 285 కింద కేసు నమోదైంది. ప్రజలకు ఇబ్బంది కలుగుతోందన్న ఆరోపణపై ఈ కేసును నమోదు చేశారు. అదే రోజు దేశవ్యాప్తంగా మూడు క్రిమినల్ చట్టాలు... బీఎస్ఎస్, బీఎన్ఎస్ఎస్, బీఎస్ఏ అమలులోకి వచ్చిన విషయం తెలిసిందే. ఆ రోజే దేశంలోని పలు ప్రాంతాలలో కూడా ఈ చట్టాల కింద ఎఫ్ఐఆర్ లు దాఖలు చేశారు. వలసవాదుల కాలం నాటి న్యాయ వ్యవస్థకు స్వస్తి చెప్పి, ప్రజలకు వేగవంతంగా న్యాయమందించే లక్ష్యంతో నూతన క్రిమినల్ చట్టాలను తీసుకొస్తున్నామని గత సంవత్సరం ఆగస్ట్ 11న కేంద్ర హోం మంత్రి అమిత్ షా లోక్‌సభకు తెలియజేశారు.

అయితే నూతన చట్టాలను పరిశీలిస్తే పాత చట్టాలలోని పలు నిబంధనలనే కొత్త క్రిమినల్ చట్టాలలో కూడా కొనసాగించారు. చట్టపరమైన మార్పుల ద్వారా వలస పాలకుల కాలం నాటి నిబంధనలను మార్చడం సాధ్యమయ్యే పనికాదు. ముందుగా మన క్రిమినల్ న్యాయ వ్యవస్థలో విస్తృతమైన నిర్మాణాత్మక సంస్కరణలు చేపట్టాల్సిన అవసరం ఉంది.

బీఎన్ఎస్‌లో 358 నిబంధనలు

ఐపీసీలో 511 నిబంధనలు ఉండగా దాని స్థానంలో తీసుకొచ్చిన బీఎన్ఎస్‌లో 358 ఉన్నాయి. అందులో అదనంగా 20 కొత్త నేరాలను చేర్చారు. 33 నేరాలకు సంబంధించిన శిక్షల తీవ్రతను పెంచారు. బీఎన్ఎస్‌లో పొందుపరచిన కొత్త ఛాప్టర్‌లో మహిళలు, పిల్లలపై నేరాలను చేర్చారు. ఉగ్రవాదం, వ్యవస్థీకృత నేరాలు, మూకుమ్మడి దాడులు, కిడ్నాప్‌లతో పాటు జాతి, మతం, కులం ప్రాతిపదికన హత్యలను కూడా అందులో చేర్చారు.

అవి తిరోగమన చర్యలే

నూతన చట్టాలలో చేర్చిన అనేక సెక్షన్లు తిరోగమనాన్ని సూచిస్తున్నాయి. కోర్టుకు హాజరు కాకపోయినా నిందితుడి పరోక్షంలో విచారణ జరపడం, పోలీస్ కస్టడీ కాలాన్ని పొడిగించడం, పోలీసులకు విశేషాధికారాలు కట్టబెట్టడం వంటివి తిరోగమన చర్యలే. ఈ చట్టాలు సంస్కరణలకు ఊతమివ్వాల్సింది పోయి పోలీసులకు మరిన్ని అధికారాలు ఇవ్వడానికే రూపొందించినట్లు కన్పిస్తోంది. సీఆర్‌పీసీలోని పదిహేను రోజుల గరిష్ట పోలీస్ కస్టడీ కాలాన్ని 90 రోజులకు పెంచడం బీఎన్ఎస్ఎస్‌లోని కీలక నిబంధన. నిందితుడిని జ్యుడీషియల్ కస్టడీకి లేదా జైలుకు పంపడానికి ముందు పదిహేను రోజుల పాటు పోలీస్ కస్టడీలో ఉంచుకోవచ్చునని సీఆర్‌పీసీలోని సెక్షన్ 167 (2) చెబుతోంది. అయితే బీఎన్ఎస్‌లో చెప్పిన ఏ నేరానికైనా పోలీసులు నిందితుడిని తమ వద్ద గరిష్ఠంగా 90 రోజుల పాటు కస్టడీలో ఉంచుకోవచ్చు.

బెయిల్ నిబంధనలు ఇవే

బెయిల్‌పై విడుదలకు సంబంధించి బీఎన్ఎస్ఎస్‌లోని సెక్షన్ 480 (1) నిందితులకు మూడు వెసులుబాట్లు మాత్రమే కల్పించింది. ఆ పరిస్థితులలో తప్ప నిందితుడు బెయిల్ కోరేందుకు మార్గదర్శకాలేవీ రూపొందించలేదు. అంతేకాక ముందస్తు బెయిల్‌కు సంబంధించి బీఎన్ఎస్ఎస్‌లో ఎలాంటి నిబంధనలు లేవు. ముందస్తు బెయిల్ మంజూరుకు సంబంధించిన ప్రమాణాల విషయంలో ఈ క్లాజు ఎలాంటి మార్గదర్శకాన్నీ ఇవ్వలేదు.

దీంతో పిటిషన్‌ను విచారించే బెంచ్ తన విచక్షణను ఉపయోగించి నిర్ణయం తీసుకుంటుంది. కాగా ఐపీసీలోని 124-ఏ సెక్షన్‌ను సుప్రీంకోర్టు పక్కన పెట్టినప్పటికీ అది సెక్షన్ 153గా బీఎన్ఎస్‌లో కన్పిస్తోంది.

ఏం చేయాలి?

చట్టాలు చేయడంతోనే సరిపోదు. వాటి అమలులో ఎదురయ్యే అవరోధాలు, సమస్యలను ఎలా నివారించాలన్న విషయంపై ప్రభుత్వం, అధికారులు దృష్టి సారించాల్సి ఉంటుంది. ఇప్పటికే క్రిమినల్ న్యాయ వ్యవస్థపై పెను భారం పడుతోంది. ఇప్పుడు తాజాగా చేసిన సర్దుబాట్ల నేపథ్యంలో నూతన చట్టాలను అభివృద్ధి చేసుకోవడానికి కొన్ని సంవత్సరాల కాలం పట్టవచ్చు. చట్టాన్ని అమలు చేసే అధికారులు, కోర్టు సిబ్బందికి పూర్తి స్థాయిలో శిక్షణ ఇచ్చి నూతన నిబంధనలపై అవగాహన కల్పించాలి.

నూతన చట్టాల కింద ఎఫ్ఐఆర్‌ల నమోదుపై కూడా పోలీసులకు అవగాహన ఉండాలి. వివిధ రాష్ట్రాలకు చెందిన క్రిమినల్ న్యాయ వ్యవస్థ సంస్థలు సైతం నూతన చట్టాలను అవగాహన చేసుకొని వాటి అమలుకు సంసిద్ధంగా ఉండాలి. దేశవ్యాప్తంగా ఉన్న క్రిమినల్ న్యాయ సంస్థలు నూతన నిబంధనలను సమగ్రంగా అధ్యయనం చేసి, నిష్పాక్షికంగా మదింపు చేసి, పూర్తి సంసిద్ధత వ్యక్తం చేసిన తర్వాతే వాటిని అమలులోకి తెచ్చి ఉంటే సబబుగా ఉండేది.

సంపాదకీయం

ఫ్రెంచి ఫాసిస్టులకు ఐక్య ప్రతిఘటన

చరిత్ర పునరావృతం అవుతోంది. అది ఒకే మూసలో ఉండనవసరం లేదు. ఫ్రాన్సులో సరికొత్త రాజకీయాలకు తాజా పార్లమెంటు ఎన్నికలు తెరలేపాయి. గతంలో అనేక దేశాలకు సామ్రాజ్యవాదుల ఆక్రమణ, నియంతల ముప్పు వచ్చినపుడు సిద్ధాంతాలతో నిమిత్తం లేకుండా వాటికి వ్యతిరేకంగా ఉన్న శక్తులన్నీ ఏకం కావటం తెలిసిందే. రామాయణంలో రావణుడనే రాక్షసుడిని అంతం చేసేందుకు విభీషణుడనే మరొక రాక్షసుడి సహకారాన్ని రాముడు తీసుకున్నాడు. జపాన్ ఆక్రమణకు వ్యతిరేకంగా చైనా కమ్యూనిస్టులు తమను అణచివేసిన నాటి చాంగ్‌కై షేక్‌తో కలసి పోరాడిన చరిత్ర మన కళ్ల ముందే ఉంది. ఫ్రాన్సులో పచ్చి మితవాద శక్తులకు వ్యతిరేకంగా వామపక్షాలు మితవాద అధికారపక్షంతో ఒక ఒడంబడికకు రావటం శుభపరిణామం. రెండవ ప్రపంచ యుద్ధ సమయంలో ఫ్రాన్సులో ఏర్పడిన నిరంకుశ ప్రభుత్వం అన్ని పౌరహక్కులను హరించింది, కార్మికవర్గం మీద దాడి చేసింది. ఇప్పుడు మరోసారి అదే ముప్పు కనిపిస్తోంది.

ఇప్పటికే అనేక దేశాల్లో రెండవ ప్రపంచ యుద్ధం తరువాత తొలిసారిగా ఫాసిస్టు, నయా నాజీ, పచ్చిమితవాదులు మోరలెత్తి ముందుకు వస్తున్నారు.అలాంటి ముప్పును తప్పించేందుకు విధానపరంగా ఎన్ని విబేధాలు ఉన్నప్పటికీ వామపక్ష కూటమి, అధికార పార్టీ ఒక అవగాహనకు వచ్చాయి. అదేమంటే ఆర్‌ఎన్ పార్టీ ఆధిక్యత ఉన్న చోట రెండవ స్థానంలో ఉన్న అభ్యర్థికి అనుకూలంగా మూడవ అభ్యర్థి ఉపసంహరించుకొని మద్దతు ఇవ్వాలి. ఆ మేరకు ఉపసంహారణలు కూడా జరిగాయి. దీంతో అంతిమ ఫలితాలు ఆసక్తికరంగా మారాయి.



గత ఆదివారం నాడు జరిగిన ఫ్రెంచి పార్లమెంటు ఎన్నికల్లో పచ్చి మితవాద నేషనల్ రాలీ-ఆర్ఎన్ (గతంలో నేషనల్ ఫ్రంట్) పెద్ద పార్టీగా అవతరించింది. ఇటీవల జరిగిన ఐరోపా పార్లమెంటు ఎన్నికల్లో 31శాతం ఓట్లతో ఆ పార్టీ విసిరిన సవాలుతో అధ్యక్షుడు మక్రాన్ పార్లమెంటును రద్దు చేసి మధ్యంతర ఎన్నికలకు తెరతీశాడు. ఈ ఎన్నికల తొలిరౌండులో కూడా నేషనల్ పార్టీ అదే బలాన్ని నిలుపుకుంది. వామపక్షాలతో కూడిన న్యూ పాపులర్ ఫ్రంట్(ఎన్ఎఫ్ఇ) 28శాతం, అధికారపక్షమైన టుగెదర్ పార్టీ 21శాతం తెచ్చుకుంది. అక్కడి ఎన్నికల విధానం ప్రకారం తొలి రౌండ్‌లో నియోజకవర్గంలో 50శాతం పైగా ఓట్లు తెచ్చుకున్న పార్టీ అభ్యర్థి విజేత. అలా స్పష్టమైన మెజారిటీ లేని చోట్ల వారం తరువాత రెండవ దఫా ఎన్నిక జరిపి అంతిమంగా విజేతను ప్రకటిస్తారు. తొలి రౌండులో 12.5 శాతం పైగా ఓట్లు తెచ్చు కున్న అభ్యర్థు లందరూ మలి దఫా పోటీకి అర్హులే. ఇద్దరు ఉంటే సరే అంతకంటే ఎక్కువ మంది పోటీలో ఉన్నపుడు 50శాతం నిబంధనను పక్కన పెట్టి అధిక ఓట్లు తెచ్చుకున్న వారిని విజేతగా ప్రకటిస్తారు.

పార్లమెంటులోని 577 స్థానాలకు గాను జూన్ 30న జరిగిన ఎన్నికల్లో 76 నియోజక వర్గాలలో ఫలితాలు తేలాయి. ఎక్కువ మంది ఆర్ఎన్ పార్టీ సభ్యులున్నారు. మిగిలిన స్థానాలకు ఏడవ తేదీన పోలింగ్ జరగనుంది. ప్రభుత్వ ఏర్పాటుకు 289 సీట్లు కావాలి. తొలి దశలో గెలిచిన వాటితో సహా 297 చోట్ల నేషనల్ రాలీ అభ్యర్థులు మొదటి స్థానంలో ఉన్నారు. మలి దశలో త్రిముఖ పోటీ జరిగితే దేశ చరిత్రలో తొలిసారిగా పచ్చిమితవాదులు అధికారాన్ని కైవసం చేసుకుంటారన్నది స్పష్టం. పోలింగ్ పెరిగినపుడల్లా వపచ్చి మితవాద శక్తుల బలం కూడా పెరుగుతోంది. ఈ ఎన్నికల్లో కూడా అదే జరిగే తీరు కనిపించింది. ఇది మొత్తం ఐరోపా మీదనే ప్రభావం చూపే అవకాశం ఉంటుంది. ఇప్పటికే అనేక దేశాల్లో రెండవ ప్రపంచ యుద్ధం తరువాత తొలిసారిగా ఫాసిస్టు, నయా నాజీ, పచ్చిమితవాదులు మోరలెత్తి ముందుకు వస్తున్నారు.అలాంటి ముప్పును తప్పించేందుకు విధానపరంగా ఎన్ని విబేధాలు ఉన్నప్పటికీ వామపక్ష కూటమి, అధికార పార్టీ ఒక అవగాహనకు వచ్చాయి. అదేమంటే ఆర్ఎన్ పార్టీ ఆధిక్యత ఉన్న చోట రెండవ స్థానంలో ఉన్న అభ్యర్థికి అనుకూలంగా మూడవ అభ్యర్థి ఉపసంహరించుకొని మద్దతు ఇవ్వాలి. ఆ మేరకు ఉపసం హరణలు కూడా జరిగాయి. దీంతో అంతిమ ఫలితాలు ఆసక్తికరంగా మారాయి.

దాదాపు అన్ని ఐరోపా దేశాల్లో ఆర్థిక పరిస్థితి దిగజారటం, నిరుద్యోగం, ధరల పెరుగుదల వంటి పరిణామాలతో జన జీవితాలు అతలాకుతలం అవుతున్నాయి. వీటన్నింటికీ కారణం విదేశాల నుంచి వచ్చే వలసజీవులు, ప్రత్యేకించి అరబ్బు, ముస్లింలే కారణమంటూ పచ్చిమితవాద శక్తులు జనాన్ని రెచ్చగొడుతున్నాయి, ఆదరణ పొందుతున్నాయి. పర్యావరణ రక్షణ పేరుతో తీసుకుంటున్న చర్యలు వ్యవసాయ రంగం మీద కూడా ప్రతికూల ప్రభావం చూపటంతో పెద్ద ఎత్తున రైతాంగం ఆందోళనలు జరుపుతున్నది. కార్పొరేట్ శక్తులు భారాన్ని కార్మికవర్గం మీద మోపేందుకు ఒత్తిడి తెస్తున్నాయి.ప్రస్తుత అధ్యక్షుడు మక్రాన్ అనుసరిస్తున్న విధానాలతో వామపక్షాలకు ఏకీభావం లేదన్నది వాస్తవం. అయినప్పటికీ పరిస్థితి మరింత దిగజారకుండా, ఫాసిస్టు, నిరంకుశత్వ ముప్పు నివారణకు అవి మక్రాన్‌తో తాత్కాలిక రాజీకి వచ్చాయి.ఇది అనివార్యం. దీని అర్థం కార్మికవర్గ పోరాటాలను పక్కన పెట్టినట్లు కాదు.

బక్తియార్ ఖిల్జీ నలందాను నాశనం చేశాడా?



రామ్ పునియానీ

జూన్ 19వ తేదీన ప్రధాని నరేంద్రమోడీ నలందా విశ్వ విద్యాలయ నూతన ప్రాంగణానికి ప్రారంభోత్సవం చేశాడు. మయన్మార్, శ్రీలంక, వియత్నాం, జపాన్, కొరియా లాంటి అనేక దేశాల రాయబారులు ఈ కార్యక్రమానికి హాజరయ్యారు. ఈ దేశాలలో చాలావరకు చక్రవర్తి అశోకుడు పంపిన బోధకులు బౌద్ధమతాన్ని వ్యాప్తి చేశారు.

మన మాజీ రాష్ట్రపతి ఏపీజే అబ్దుల్ కలాం 2006లో నలందాను ఒక ప్రముఖమైన ప్రపంచ విశ్వవిద్యాలయంగా పునరుద్ధరించాలనే ఆలోచనకు పథకాన్ని ప్రారంభించారు. దానిని తరువాత బీహార్ రాష్ట్ర శాసనసభ, యూపీఏ ప్రభుత్వం ఆమోదించాయి. ఈ విశ్వవిద్యాలయాన్ని 12వ శతాబ్దంలో విదేశీ దురాక్రమణదారులు తగులబెట్టారని ఈ ప్రారంభోత్సవ కార్యక్రమంలో మోడీ అన్నారు. మహమ్మద్ ఘోరీ సభలోని రాజసేవకుడైన బక్తియార్ ఖిల్జీనే నలందా విశ్వవిద్యాలయాన్ని తగులబెట్టాడనే ప్రజాదరణ పొందిన అభిప్రాయాన్ని ఎలాంటి ఆలోచన లేకుండా ఆయన పదేపదే చెబుతున్నాడు.

ముస్లిం దురాక్రమణదారులు హిందూ దేవాలయాలను ధ్వంసం చేసి, ఇస్లాం మతాన్ని బలవంతంగా వ్యాప్తి చేసారనే "సామాజిక లోకజ్ఞానానికి" ఈ భావన ఒక అనుబంధం. యాదృచ్ఛికంగా, ఈ అవగాహనల ప్రచారం బ్రిటీష్ వారు ప్రవేశపెట్టిన మతతత్వ చరిత్ర రచనా శాస్త్రంతో మొదలైంది. ఆ తరువాత హిందూ, ముస్లిం మత స్రవంతులు, దానిని అత్యుత్సాహంతో స్వీకరించాయి.

ముస్లిం లీగ్, హిందువులకు వ్యతిరేకంగా చేసిన కాల్పనిక ప్రచారం పాకిస్థాన్‌లో విధ్వంసానికి కారణమయింది. భారతదేశంలో ముస్లిం లీగ్‌కు వ్యతిరేకంగా మతోన్మాద మంటలను సృష్టించి, ముస్లిం వ్యతిరేక ద్వేషాన్ని వ్యాపింపచేసిన రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్ గురించి సర్దార్ వల్లభ్‌భాయ్ పటేల్ ఇలా వ్యాఖ్యానించాల్సి వచ్చింది.

"వారి ప్రసంగాలు మొత్తం మతోన్మాద విషంతో నిండి ఉన్నాయి. హిందువులను ఉత్సాహపరిచేందుకు, వారి రక్షణ నిమిత్తం అందరినీ సంఘటితం చేసేందుకు విషాన్ని వ్యాప్తి చేయాల్సిన అవసరం లేదు. ఆ విష వ్యాప్తి అంతిమ ఫలితంగానే దేశం, వెలకట్ట లేని గాంధీజీ జీవితాన్ని త్యాగం చేయాల్సి వచ్చింది."

నలందా విశ్వవిద్యాలయాన్ని విదేశీ దురాక్రమణదారులే దహనం చేశారనే మోడీ ఆరోపణలు, ముస్లింలకు వ్యతిరేకంగా ద్వేషాన్ని వ్యాప్తి చేయడానికి ఉపయోగించే అబద్ధాల లాంటివే. ఆరవ శతాబ్దంలో బీహార్ రాష్ట్రంలోని రాజ్‌గిర్ అనే విశాలమైన ప్రాంతంలో గుప్తులు నిర్మించిన నలందా, ఒక అద్భుతమైన గురుకుల విశ్వవిద్యాలయం. ఇది ఒక బౌద్ధ కేంద్రం అని పురావస్తు రుజువులు తెలియజేస్తున్నాయి. ఇక్కడ బౌద్ధతత్వశాస్త్రమే కాకుండా, బ్రాహ్మణీయ భావజాల మత గ్రంథాలు, గణితం, తర్కం, ఆరోగ్య శాస్త్రాలను కూడా బోధించారు. బహిరంగంగా చర్చించడం, తర్కం లాంటి సాంప్రదాయాలు బాగా ప్రజాదరణ పొందాయి. ఇవి అనేక ప్రాంతాలు, రంగాలకు చెందిన విద్యార్థులను, పండితులను ఆకర్షించాయి. ఈ విశ్వవిద్యాలయానికి రాజులు కూడా మద్దతు పలికారు. కానీ పాల, సేన రాజ వంశాల రాకతో విశ్వవిద్యాలయానికి ఆదరణ తగ్గి, చివరికి నూతన విశ్వవిద్యాలయాలు ముఖ్యంగా ఓదాంతపురి, విక్రంశిల విశ్వవిద్యాలయాలకు దారి మళ్లించబడింది. ఇదే నలందా విశ్వవిద్యాలయ పతనానికి నాంది అయింది.



నలందా విశ్వవిద్యాలయాన్ని విదేశీ దురాక్రమణదారులే దహనం చేశారనే మోడీ ఆరోపణలు, ముస్లింలకు వ్యతిరేకంగా ద్వేషాన్ని వ్యాప్తి చేయడానికి ఉపయోగించే అబద్ధాల లాంటివే. ఆరవ శతాబ్దంలో బీహార్ రాష్టంలోని రాజ్‌గిర్ అనే విశాలమైన ప్రాంతంలో గుప్తులు నిర్మించిన నలందా, ఒక అద్భుతమైన గురుకుల విశ్వవిద్యాలయం. ఇది ఒక బౌద్ధ కేంద్రం అని పురావస్తు రుజువులు తెలియజేస్తున్నాయి. ఇక్కడ బౌద్ధతత్వశాస్త్రమే కాకుండా, బ్రాహ్మణీయ భావజాల మత గ్రంథాలు, గణితం, తర్కం, ఆరోగ్య శాస్త్రాలను కూడా బోధించారు. బహిరంగంగా చర్చించడం, తర్కం లాంటి సాంప్రదాయాలు బాగా ప్రజాదరణ పొందాయి. ఇవి అనేక ప్రాంతాలు, రంగాలకు చెందిన విద్యార్థులను, పండితులను ఆకర్షించాయి.

మిలియన్ల సంఖ్యలో ఉన్న పుస్తకాలు, రాత ప్రతులు, అరుదైన సేకరణలు కలిగిన గొప్ప గ్రంథాలయానికి ఎవరు నిప్పు పెట్టారు? ఈ పని చేసింది ఖిల్జీ అని తరచుగా అతనికి ఆపాదిస్తున్నప్పటికీ, దీనిని ధ్రువీకరించే ప్రాథమికమైన వనరులు ఏమీ లేవు. లూటీ చెయ్యడం, బలవంతంగా దోచుకోవడమే ఖిల్జీ ప్రధాన లక్ష్యం. ఖిల్జీ, అయోధ్య నుంచి బెంగాల్‌కు వెళ్లే మార్గంలో, కిలా-ఇ-బిహార్‌ను సంపద గల కోట అని తప్పుగా భావించి దానిపై దాడి చేశాడు. కానీ నలందా విశ్వవిద్యాలయం ఈ మార్గంలో లేదు. వాస్తవానికి, ఇది చాలా దూరంగా ఉంది, కాబట్టి విశ్వవిద్యాలయంపై ఖిల్జీ దాడి చేశాడనడానికి ఎలాంటి కారణం లేదు.

మిలియన్ల సంఖ్యలో ఉన్న పుస్తకాలు, రాత ప్రతులు, అరుదైన సేకరణలు కలిగిన గొప్ప గ్రంథాలయానికి ఎవరు నిప్పు పెట్టారు? ఈ పని చేసింది ఖిల్జీ అని తరచుగా అతనికి ఆపాదిస్తున్నప్పటికీ, దీనిని ధ్రువీకరించే ప్రాథమికమైన వనరులు ఏమీ లేవు. లూటీ చెయ్యడం, బలవంతంగా దోచుకోవడమే ఖిల్జీ ప్రధాన లక్ష్యం. ఖిల్జీ, అయోధ్య నుంచి బెంగాల్‌కు వెళ్లే మార్గంలో, కిలా-ఇ-బిహార్‌ను సంపద గల కోట అని తప్పుగా భావించి దానిపై దాడి చేశాడు. కానీ నలందా విశ్వవిద్యాలయం ఈ మార్గంలో లేదు. వాస్తవానికి, ఇది చాలా దూరంగా ఉంది, కాబట్టి విశ్వవిద్యాలయంపై ఖిల్జీ దాడి చేశాడనడానికి ఎలాంటి కారణం లేదు.

ఆ కాలంనాటి చరిత్రకు సంబంధించిన చాలా ప్రాథమిక ఆధారాలు కూడా ఖిల్జీ, నలందా విశ్వవిద్యాలయానికి వెళ్ళినట్లు ప్రస్తావించ లేదు. మిన్హాజ్-ఈ-సిరాజ్ రచించిన తబకత్-ఆ-నాసిరి కూడా ఈ విషయాన్ని ఎక్కడా ప్రస్తావించలేదు. భారతదేశ చరిత్రను ముఖ్యంగా బౌద్ధ మతానికి చెందిన చరిత్రను ఎంతో లోతుగా అధ్యయనం చేసిన ఇద్దరు టిబెట్ స్కాలర్లు అయిన ధర్మస్వామిన్, సుంపాలు కూడా ఖిల్జీ నలందాకు వెళ్ళాడని గానీ, దానిని తగులబెట్టాడని గానీ ఎక్కడా ప్రస్తావన చేయలేదు. టిబెట్‌కు చెందిన మరొక ప్రముఖ బౌద్ధ స్కాలర్ అయిన తారానాథ్ అంతకు ముందు అలాంటి వాస్తవాన్ని ప్రస్తావించ లేదు. ఆసక్తికరమైన విషయం ఏమిటంటే, అజంతా, ఎల్లోరా, సాంచీ లాంటి ఇతర ముఖ్యమైన బౌద్ధ నిర్మాణాలు కూడా "దురాక్రమణ దారుల" ఆగ్రహానికి గురికాలేదు. జాదూనాథ్ సర్కార్, ఆర్.సీ.మజుందార్ లాంటి భారతీయ చరిత్రకారులు కూడా నలందా విశ్వవిద్యాలయాన్ని ఖిల్జీ ధ్వంసం చేశాడనే విషయాన్ని ఆమోదించడం లేదు.

ప్రాచీన భారతదేశ చరిత్రపై నిపుణుడైన డీ.ఎన్.ఝా, తారానాథ్ అనే టిబెట్ కు చెందిన సన్యాసి రచించిన 'భారతదేశంలో బౌద్ధ మతం'లో సంబంధిత విభాగంలోని అద్భుతమైన సారాంశాన్ని 'రెస్పాండింగ్ టు ఎ కమ్యూనలిస్ట్' అనే తన వ్యాసంలో పేర్కొన్నాడు. "నలేంద్ర (నలందా) వద్ద కాకుత్సిద్ధ నిర్మించిన దేవాలయ ప్రతిష్టాపన కార్యక్రమంలో యువకులైన అల్లరిచిల్లర శ్యామనులు తీర్థిక బిచ్చగాళ్ళపై మురికి నీటిని చల్లడంతో, ఆగ్రహించిన వారిలో ఒకడు జీవనోపాధిని ఏర్పాటు చేసుకోవడానికి వెళ్ళగా, మరొకడు లోతుగా ఉన్న గోతిలో కూర్చొని 'సూర్య సాధన' లో నిమగ్నమై, ఒక యాగాన్ని నిర్వహించి, చుట్టూ బూడిదను చల్లిన ఫలితంగా అద్భుతమైన అగ్ని వచ్చింది."

'ద యాంటీక్వేరియన్ రిమెయిన్స్ ఇన్ బీహార్' లో డీ.ఆర్.పాటిల్ ఉదాహరించిన హిస్టరీ ఆఫ్ ఇండియన్ లాజిక్, ఇది బౌద్ధులు, బ్రాహ్మణ మతవాదుల మధ్య జరిగిన గొడవను సూచిస్తుందని చెపుతుంది. బ్రాహ్మణులు సూర్య భగవానుని శాంతింపజేసి, ఒక యాగాన్ని నిర్వహించి, బలి గోతి నుండి బౌద్ధ దేవాలయాల వైపు బూడిదను విసిరారు. ఇదే నాటి గొప్ప పుస్తకాల సేకరణ దగ్ధం కావడానికి దారితీసింది.

బ్రాహ్మణ మతం పునరుద్ధరణ జరిగిన కారణంగా బౌద్ధ మతానికి వ్యతిరేకంగా దాడులు పెద్దఎత్తున పెరిగిపోతున్న కాలం అది అనే విషయాన్ని కూడా మనం గుర్తుంచుకోవాల్సిన అవసరం ఉంది. అశోకుని కాలం తరువాత బౌద్ధ మతం భారతదేశంలో విస్తృతమైన రీతిలో వ్యాప్తి చెందినప్పుడు సమానత్వ భావనలు గణనీయంగా ప్రాధాన్యతను సంతరించుకున్నాయి. దాని ఫలితంగా బ్రాహ్మణ ఆచార వ్యవహారాలు బాగా క్షీణించడంతో బ్రాహ్మణ సమాజంలో అసంతృప్తి బాగా పెరిగిపోయింది. తరువాత అశోకుని మనవడైన బృహద్రథ్ అధికారంలో ఉన్నప్పుడు అతని సర్వసైన్యాధిపతి అయిన పుష్యమిత్ర శుంగ అతనిని హత్య చేసి, బౌద్ధులను వేధింపులకు గురి చేశాడు.

పగ, ప్రతీకారాలతో బ్రాహ్మణులే గ్రంథాలయాన్ని తగులబెట్టారనే వాస్తవాన్ని అన్ని విశ్వసనీయ వర్గాలు తెలియజేస్తున్నాయి. నలందా విధ్వంసంలోకి ఖిల్జీని లాగడం అనేది ముస్లింలకు వ్యతిరేకంగా ప్రచారం చేయడానికి, అదే సమయంలో ఆ కాలంలో బౌద్ధులను వేధించిన వాస్తవ గాథలను దాచి ఉంచడానికి సరిపోతుంది.

విద్య యొక్క అంతర్లీన పునాదిగా స్వేచ్ఛాయుతమైన చర్చ, తర్కంలను మనం బౌద్ధ కాలం నుంచి కాపాడవలసిన అవసరం ఉంది. ముఖ్యంగా విద్యా సంబంధిత విషయాలలో విధేయత, అధీనత సంస్కృతిని విధించి మన యూనివర్సిటీలు ఊపిరాడకుండా ఉంటున్న సమయంలో కాపాడుకోవాలి. అలాంటి పరిస్థితుల్లో జ్ఞానాన్ని సముపార్జించడం లేదా అభివృద్ధి చేయడం సాధ్యం కాని విషయం. భారతదేశంలో బ్రాహ్మణ మతం, బౌద్ధ మతం మధ్య జరిగిన పోరాటం యొక్క విషాదకరమైన చరిత్ర నుంచి మనం దీనిని నేర్చుకోగలిగినట్లైతే, ఇది దేశంలో విద్యారంగం అభివృద్ధి చెందడానికి కీలకమైన అంశంగా ఉంటుందని చెప్పవచ్చు.

("ద వైర్" సౌజన్యంతో)

అనువాదం: బోడపట్ల రవీందర్, 9848412451

మూఢభక్తికి అంతం ఉండదా?

ఏమిటీ వికృతం.మూఢభక్తికి అంతం ఉండదా? రాజేసిన కొలిమిమంటలకు ఎదురెళ్లే శలభాలు ఆహుతైనట్లు ఈ ప్రజాచావులకు భరతవాక్యం పలుకలేమా?

ఉత్తరప్రదేశ్ హత్రాస్ జిల్లా పూల్‌రాయ్ వద్ద ఇటీవల జరిగిన ధార్మికసభ తొక్కిసలాటలో 121మంది అమాయకుల ప్రాణాలు చాలా తేలిగ్గా గాలిలో కలిసిపోయాయి. చనిపోయిన వారిలో 112 మంది మహిళలే.

పాలకుల వ్యవహారం షరా మామూలే. ఘోర విషాదానికి దిగ్భ్రాంతిని ప్రకటించడం, చనిపోయిన వారికి నివాళులర్పించడం, బంధుమిత్రులకు సంతాపం తెలుపడం యధావిధిగా జరిగిపోతుంది. అలాగే నష్టపరిహారమూ ప్రకటించారు. సిట్ దర్యాప్తుకూ ఆదేశించారు.

అసలు ప్రశ్న ఏమిటంటే ఇలాంటి ప్రమాదాలు ఇకముందు జరగకుండా ఉండేందుకు తీసుకునే చర్యలేమిటి? గుణపాఠాలేమిటి? అది కదా పౌర సమాజం ఎదురు చూసేది.దానికి సరైన సమాధానం లభించడం లేదు.



కాగా, పాద దూళితో, పంపునీళ్లతో భక్తుల సకల సమస్యలకు పరిష్కారం లభిస్తుందనే వెర్రిమొర్రి ప్రచారానికి అంతమెక్కడ?

స్వయం ప్రకటిత దైవదూత నారాయణ్ సాకార్ హరి అలియాస్ బోలే బాబా ఈ ఘోరకలికి కేంద్రబిందువు. ఆయన అసలు పేరు సూరజ్ పాల్. ఆధ్యాత్మిక గురువుగా అవతారం ఎత్తకముందు యు.పి. పోలీసుల స్థానిక ఇంటలిజెన్స్ విభాగంలో ఓ సాధారణ కానిస్టేబుల్. ఉద్యోగంలో ఉండగానే తనకు దైవభావం ఆవహించిందని కనుకనే 1990 నుండే ఉద్యోగానికి తిలోదకాలిచ్చి పూర్తి బాబా అవతారం ఎత్తినట్లు ఆయన చెప్పుకుటున్న స్వీయ కథనం. నిజాయితీయే ప్రశ్నార్థకం?

ఓ సాధారణ రైతు కుటుంబంలో పుట్టిన ఈ వ్యక్తి దవళవస్త్రాలతో చలువ కళ్లద్దాలతో బాబాగా మెరిసి పోవడం వెనుక ఆంతర్యం కేవలం దైవభక్తేనా? అనే అనుమానం కలుగక మానదు ఎవరికైనా. ఏం చేస్తాం? ఎవరి నమ్మకం వారిది. అని సరిపుచ్చుకోవచ్చు. మరైతే ఆ బాబా ఎందుకు పారిపోయినట్టు. ఈ ఘటనపై కఠినచర్యలు చేపడతామని యు.పి. ముఖ్యమంత్రి యోగిఆదిత్యనాథ్ గర్జిస్తున్నారు. అలాగైతే ఎఫ్.ఐ.ఆర్‌లో బాబా పేరు ఎందుకు పెట్టలేదు. ఇందులో ఏమైనా కపట నాటకం ఉన్నదా? అనే సందేహాలు సహజంగానే వస్తున్నాయి.

యు.పి.,రాజస్థాన్, ఢిల్లీ, హర్యానా తదితర ఉత్తరాది రాష్ట్రాల్లో ఈ బాబాకు అద్భుతమైన నెట్‌వర్క్ ఉన్నట్టు వార్తలు చెప్తున్నాయి. లక్షలాది భక్తులు పోగుబడటానికి ఈ నెట్‌వర్కే కారణం. గతంలో చనిపోయిన బిడ్డల్ని కూడా బతికిస్తానని కూడా ఈ బాబా చెప్పాడట.

నాలుగేళ్ల క్రితం షాజహాన్‌పూర్‌లో ప్రసాద వితరణ వేళలో మంటలు చెలరేగి ఇలాగే తొక్కిసలాట జరిగిందట. సమయానికి అగ్నిమాపకదళాలు రావడంతో ఆ ప్రమాదం తప్పిందట. అలాగే అత్యాచార, రాసలీలల కథనాలు కూడా అప్పుడప్పుడు వెలుగు చూసాయట.

మరి ఇంత చరిత్ర ఉన్న బాబా నిర్వాకం పట్ల ఈ ఉపేక్ష ఏమిటి?

ఈ సత్సంగానికి కేవలం 80 వేల మందికే అనుమతి తీసుకుంటే రెండున్నర లక్షల మందిని ఎలా రానిచ్చారు. సరైన ప్రవేశ నిష్క్రమణ మార్గాలు లేని ఆ ఏర్పాటు లేమిటి?

నా పాదదూళి ఇంటికి తీసుకెళ్ళి రాస్తే అన్ని సమస్యలు పరిష్కారమవుతాయనే పిచ్చి ప్రేలాపనల మాటేమిటి? ఇవన్నీ అమాయకపు భక్తుల బలహీనతలతోను, వారి జీవితాలతోను చెలగాటమాడుకోవడం కాదా? ఇవన్ని ఇప్పుడు ఉదయిస్తున్న ప్రశ్నలు. ప్రజల పట్ల రాజకీయ చిత్తశుద్ధి, శాస్త్రీయత లోపించినపుడు ఈ ప్రమాదాలు ఇలానే జరుగుతుంటాయి.

పాలకపక్షమైనా, ప్రతిపక్షమైనా లేక ఏ రాజకీయ పక్షమైనా అంబేద్కర్ చెప్పిన విషయాన్ని గమనంలోకి తీసుకోవాలి. ప్రతివారు రాజ్యాంగమే శిరోధార్యం అన్నట్టు అభినయిస్తున్నారు. అభివక్తీకరిస్తున్నారు, కానీ రాజ్యాంగ స్ఫూర్తిని అమలు పరచడంలో వెనకడుగు వేస్తున్నారు. రాజ్యాంగ ముసాయిదా పూర్తయిన సందర్భంగా 1949 నవంబరు 25 అంబేద్కర్ పార్లమెంటులో మాట్లాడుతూ 'మనం వైరుధ్యాల జీవితాల్లోకి అడుగుపెడ్తున్నాం' అని అన్నారు.

'భారతీయులు తన దేశంకంటే తన కులమతాలను అధికంగా గౌరవిస్తాడా? లేక కులమతాల కంటే దేశాన్ని అధికంగా గౌరవిస్తాడా? ఏమో నాకు తెలియదు. కానీ రాజకీయ పార్టీలు దేశం కంటే తమ కుల మతాలనే అధికంగా గౌరవిస్తే మన దేశ స్వాతంత్ర్యం చిక్కుల్లో పడి రెండోసారి, బహుశా ఎప్పటికీ తన స్వాతంత్ర్యాన్ని కోల్పోడం మాత్రం ఖాయం. ఈ పరిస్థితి రాకుండా మనం నిరంతరం జాగురుకతతో వ్యవహరించాలి. చివరి రక్తపు బొట్టు ధారపోసైనా సరే మనం మన స్వాతంత్ర్యాన్ని పరిరక్షించుకోవాలి' అని హెచ్చరించారు.

కానీ ఈ పరిణామాల వలన కుల మతాల విశ్వాసాల పట్ల అర్థం పర్థం లేని మూఢభక్తి విశ్వాసాలపట్ల ప్రధాన రాజకీయ పార్టీలు చాలా చాలా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నట్టు తేటతెల్లమవుతున్నాయి. అజ్ఞాన అంధ విశ్వాసాలను పోగొట్టేందుకు ఏ మాత్రం కృషి చేయడం లేదు సరికదా స్వార్థ ప్రయోజనాల కోసం దట్టంగా వాటిని పెంచి పోషించేందుకు ప్రయత్నించడమే పెను విషాదం.

'హేతు వాదము లేనిదే నీతి జనతకు రాదురా. నీతి జనతకు రానిదే జాతి ప్రగతికి పోదురా' అన్న కవిరాజు పల్కులు ఇప్పటికే కాదు, ఎప్పటికీ మేల్కొల్పులే.

- కె.శాంతారావు, 9959745723

కౌలురైతుకి 'భరోసా' ఉందా! లేదా?



యలమంచి వంశీకృష్ణ
9908997969

తెలంగాణ ప్రత్యేక రాష్ట్రంగా ఏర్పడిన తర్వాత దశాబ్దకాలం పాటు పాలించిన బీ(టీ)ఆర్‌ఎస్‌ను ప్రజలు ఓడించారు. ఎందుకు? ప్రజలు మార్పు కోరుకున్నారు. కారణం, కేసీఆర్ ఒంటెద్దు పోకడలు, అప్రజాస్వామిక విధానాలు. 'కారు' బోల్తా పడిందంటే ప్రధాన కారణం రైతులు, నిరుద్యోగులు. దాంతో పాటు కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాకముందు ఇచ్చిన హామీలు. అనేక అంశాలు మేనిఫెస్టోలో పెట్టినప్పటికీ వాటిలో కొన్నింటిని అమలు చేయడంతో ప్రజలు ఆసక్తిగా ఉన్నమాట వాస్తవం. అయితే కాంగ్రెస్ గెలవడంలో రైతుల పాత్ర కీలకం. గత ప్రభుత్వం విస్మరించిన కౌలురైతుల్ని గుర్తించి వారికి భరోసా కల్పిస్తామని ప్రకటించడం. అయితే ఈ హామీ హామీగానే ఉండకూడదు.

కొత్త సర్కార్ అధికారంలోకి వచ్చి ఏడునెలలవుతోంది. యాసంగి పంటకు పాత పద్ధతిలోనే రైతు భరోసా చెల్లించింది. కానీ పెంచి ఇస్తామన్న హామీ నెరవేర్చలేదు.ఖరీఫ్ సీజన్ వచ్చింది. రైతులు వ్యవసాయ పనుల్లో నిమగ్నమై ఉన్నారు. వ్యవసాయ భూమి లేని వారు ధనిక రైతుల వద్ద కౌలుకు తీసుకుంటారు. ఇంకా కొంతమంది రైతులు తమకున్న కొద్దిపాటి భూమితో పాటు ఇతర రైతుల దగ్గర కొంత భూమి తీసుకుని సాగు చేస్తారు. ఇలా రెండు రకాలుగా కౌలు రైతులు ఉంటారు. ఒకరు భూమి ఉన్న కౌలు రైతయితే, ఇంకొకరు భూమిలేని వారు.రాష్ట్రంలో సుమారు 70 లక్షల మంది రైతులు ఉండగా ఇందులో సుమారు 21 లక్షల మంది కౌలు రైతులు ఉంటారని అంచనా. సెంటు భూములు లేని వారు 14 లక్షలు, సొంతభూమి కొంత ఉండి కౌలుకు తీసుకుని సాగుచేసేవారు దాదాపు ఏడు లక్షల మంది రైతులు ఉన్నట్టు పలు అధ్యయనాల్లో తేలింది. ఎన్నికల ముందు కౌలు రైతు చట్టం - 2011 ప్రకారం కౌలు రైతులను గుర్తిస్తామని, వారికి అన్ని రకాల భరోసా కల్పిస్తామని అప్పటి పీసీసీ అధ్యక్షుడు, ఇప్పుడు ముఖ్యమంత్రి అయిన రేవంత్ రెడ్డి చెప్పారు. ప్రభుత్వం ఆదుకుంటుం దని ఎదురు చూస్తున్న వారికి కలవరపాటే ఎదురైంది. కాంగ్రెస్ ప్రభుత్వం నలుగురు మంత్రులతో ఉప సంఘాన్ని ఏర్పాటు చేసి దీనిపై ఈ నెల 15 వరకు నివేదిక ఇవ్వాలని కోరింది. అయితే రైతు సంఘాలు, వ్యవసాయరంగ నిపుణులతో సబ్ కమిటీ సమావేశం ఉంటుందని తెలిపింది. మంచిదే, కానీ కౌలు రైతుల్ని ఎంపిక ఎలా చేస్తారనేది ఇప్పుడు చర్చనీయాంశంగా మారింది. చట్టం ప్రకారం చూస్తే కౌలు రైతులకు అనేక అధికారాలు సంక్రమించాయి. కానీ అసలు రైతులు కౌలుపై అధికారికంగా ఒప్పందం చేసుకుంటారా? అనే సందేహం ఇప్పుడు రైతుల్ని వేధిస్తున్నది. కౌలు రైతు కోసం అసలు భూ యజమానులు రైతుబంధు సాయాన్ని కోల్పో యేందుకు సిద్ధంగా ఉంటారా? అన్నది అసలు ప్రశ్న. దీనిపై ఉప సంఘం తమ వైఖరిని వెల్లడించాల్సి ఉంది.

దేశానికి స్వాతంత్ర్యం వచ్చి 75 ఏండ్లు పూర్తయినా కౌలు రైతుల పరిస్థితి త్రిశంకు స్వర్గంలో ఉన్నట్టుగా ఉంది. కౌలు రైతుల్లో ఎక్కువ శాతం బీసీ, దళిత, గిరిజన కుటుంబాలకు చెందిన వారే. ఈ సామాజిక కోణాన్ని ప్రభుత్వం విశాల దృక్పథంతో అర్థం చేసుకోవాలి. మొత్తం పట్టాభూమిలో సగ భాగం వారే కౌలుకు చేస్తున్నారు. స్వాతంత్ర్యం వచ్చిన తొలినాళ్లలో కౌలు రైతులకు రక్షణ కల్పించడానికి అన్ని రాష్ట్రాలు కౌలు చట్టాలు చేశాయి.అప్పటికి దేశ గ్రామీణ జనాభాలో 35శాతం కౌలు రైతులే. వారెదుర్కొన్న ప్రధాన సమస్య కౌలు కాలానికి భద్రత లేకపోవడం. కొన్ని షరతులతో కౌలుకి అనుమతించాయి.1950లో అమల్లోకి వచ్చిన కౌలు వ్యవసాయ భూముల చట్టం భూములు కౌలుకు ఇవ్వడాన్ని నిషేధించింది. మహిళలు, వికలాంగులు, సైనికులు ప్రభుత్వం నిర్దేశించిన దానికంటే తక్కువ భూమి కలిగిన వారు మాత్రమే తమ భూములను చట్టం నిర్దేశించిన షరతులకు లోబడి కౌలుకు ఇవ్వవచ్చు. కౌలు కనీసం ఐదేండ్లకు ఇవ్వాలి. కౌలు రేటు భూమి శిస్తుకు మూడు నుంచి ఐదు రెట్లు మించకూడదు. కౌలు ఒప్పందాన్ని తహశీల్దార్ కార్యాల యంలో చేయాలి. నిర్దేశితకాలంలో కౌలుదార్లుగా ఉన్న వారిని రక్షిత కౌలుదార్లుగా గుర్తించి వారికి ఆ భూమిపై పట్టా హక్కుల్ని కల్పించింది.

తెలంగాణ, ఆంధ్రప్రాంతంలోనూ కౌలు చట్టం అమలు చేసేందుకు ప్రయత్నం జరగ్గా రక్షిత కౌలుదారి చట్టం (టేనేన్సీ అండ్ అగ్రికల్చరల్ యాక్ట్ 1950)ను పట్టాలున్న భూ యజమానులు తీవ్రంగా వ్యతిరేకించారు. అధికార పార్టీల్లో వారే ఎక్కువగా ఉండటంతో ఆ చట్టం పూర్తిస్థాయిలో అమలు రాకుండా పోయింది. అప్పటినుంచి కౌలుదార్లు తమ హక్కుల కోసం పోరాడుతూనే ఉన్నారు. ఉమ్మడి రాష్ట్రంలో ల్యాండ్ లైసెన్సుడు కల్టివేటర్స్ యాక్ట్ -2011 తీసుకొచ్చారు. 1950లో తెచ్చిన చట్టంలోని భూమిపై కౌలుదారులకు ఉండే హక్కులు, ఇతర కొన్ని సౌకర్యాలను ఇందులో తొలగించారు. 2011 చట్ట ప్రకారం కౌలుదారులకి గుర్తింపు కార్డులు (లోన్ ఎలిజిబులిటీ కార్డ్స్)ఇచ్చారు. ఆక ఆ కార్డు పొందిన రైతులకు నాలుగు ప్రయోజనాలు కల్పించారు. 1.పంట రుణం 2.పంటల బీమా 3. పంట నష్టపరిహారం 4.సబ్సిడీ.కానీ ఇది ఎక్కడా అమలు కావడం లేదు.ఈ చట్టం ప్రకారం రెవెన్యూ శాఖ, గ్రామీణ అభివృద్ధి శాఖలు గ్రామ సభలు నిర్వహించి కౌలు రైతుల నుంచి దరఖాస్తులు స్వీకరించాలి.గ్రామ రెవెన్యూ అధికారి ఫీల్డ్ ఎంక్వయిరీ చేసి రైతులకు గుర్తింపు కార్డులతో పాటు పంట రుణాలివ్వాలి. ఇది ఎక్కడా అమలైంది లేదు. వ్యవసాయ రుణంలో కౌలు రైతులకు అందేది కేవలం మూడు శాతం మాత్రమే. ఎటువంటి డాక్యుమెంటరీ ఆధారాలు లేని కారణంగా ప్రధానమంత్రి ఫసల్ బీమా యోజన, పంట బీమాతో సహా అన్ని కేంద్ర, రాష్ట్ర వ్యవసాయ పథకాలకు వారు అనర్హులు. పంట ఖర్చులతో పాటు అదనంగా భూమి కౌలు చెల్లించాల్సి రావటంతో వారికి పెట్టుబడి పెరుగుతున్నది. అనేక ఏండ్లుగా కౌలు రైతులకు పంట రుణాలందిస్తామని చెప్పినా ఆచరణలో అడుగు ముందుకు వేసింది లేదు. కౌలు పత్రాలుంటేనే బ్యాంకులో వాళ్లకి రుణాలిస్తామంటున్నారు. 90 శాతం మంది రైతులకు అలాంటి పత్రాలు లేవు. కౌలుదారి రుణ పరపతి ఆర్డినెన్స్ ద్వారా రుణ పరిమితి కార్డులిచ్చినా కూడా బ్యాంకులు రుణాలివ్వడం లేదు.



గత ప్రభుత్వం భూ యజమానుల గురించి తప్పితే కౌలుదారుల గురించి ఆలోచించలేదు. రైతుబంధు కేవలం భూస్వాములు, ధనిక రైతులకు మాత్రమే ఇచ్చింది. రైతు బీమా కూడా సాగు చేసే రైతులు కాకుండా భూ యజమానకులకు వర్తింపజేసింది. ఈ లెక్కన చూస్తే పొలంలో పాము కరిచి మరణించిన కౌలు రైతుకి బీమా రాదు. అదే భూమికి చెందిన భూ యజమాని ప్రమాదంలో మరణిస్తే అతనికి బీమా వర్తిస్తుంది. అందుకే ఏడాదంతా కష్టపడి వ్యవసాయం చేస్తే కౌలు రైతులకు నోటికి... చేతికి దూరం తగ్గటం లేదు. ఇప్పటికైనా ప్రభుత్వం కౌలు రైతుల పట్ల ఏమాత్రం చిత్తశుద్ధి ఉన్న కౌలు రైతులకు కొండంత అండగా నిలబడాలి.

కొత్త ప్రభుత్వం, మంత్రి వర్గ ఉప సంఘం పైన చెప్పిన అన్ని అంశాల్ని పరిగణన లోకి తీసుకోవాలి. ఐదవ షెడ్యూల్ ఏరియాలో, 1/70 చట్టం ఉన్నచోట కౌలు రైతులకు ఏ విధంగా హక్కు పత్రాలు ఇప్పిస్తారో వివరించాలి. టేనేన్సీ యాక్ట్ 1956 ప్రకారం భూ యజమాని భూమి అమ్మితే కొనుగోలుకు కౌలు రైతులకి ప్రథమ హక్కును కల్పించింది. కౌలు కింద పన్నెండ్ల పాటు భూములు సాగుచేస్తే కౌలుదారులకు భూమిపై పూర్తి యాజమాన్య హక్కులిచ్చింది. కాబట్టి భూ యజమానులు హక్కు పత్రాలివ్వడానికి భయపడున్నారు. వీటి మీద ప్రభుత్వం దృష్టి పెట్టాలి. భూ యజమానులకు ఇబ్బంది లేకుండా గుర్తింపు కార్డులివ్వాలి. స్కేల్ ఆఫ్ ఫైనాన్స్ ప్రకారం పంట రుణాలు అందివ్వాలి. కౌలు రైతులు కుటుంబాలను గుర్తించి వారికి రైతు బీమా వర్తింపజేయాలి. పూర్తిస్థాయిలోని కౌలుదార్ల(ఏ మాత్రం భూమి లేని వారు), తరువాత పాక్షిక కౌలుదారులు(సొంత భూమితోపాటు కొంత కౌలు తీసుకుని చేసే రైతులు)ను కూడా పరిగణనలో తీసుకుని రైతు భరోసా ఇవ్వాలి. పంట రాయితీలు కూడా కౌలుదార్లకు అందివ్వాలి.

ప్రస్తుతం కష్టం, నష్టం అంతా కౌలురైతుకే అన్న పరిస్థితి ఉంది. ప్రత్యేక రాష్ట్రంలో కౌలు రైతుల పరిస్థితి బాగుపడుతుందని ఆశించినా వారిని పాలకులు పట్టించుకున్న పాపాన పోలేదు. గత ప్రభుత్వం భూ యజమానుల గురించి తప్పితే కౌలుదారుల గురించి ఆలోచించలేదు. రైతుబంధు కేవలం భూస్వాములు, ధనిక రైతులకు మాత్రమే ఇచ్చింది. రైతు బీమా కూడా సాగు చేసే రైతులు కాకుండా భూ యజమానకులకు వర్తింపజేసింది. ఈ లెక్కన చూస్తే పొలంలో పాము కరిచి మరణించిన కౌలు రైతుకి బీమా రాదు. అదే భూమికి చెందిన భూ యజమాని ప్రమాదంలో మరణిస్తే అతనికి బీమా వర్తిస్తుంది. అందుకే ఏడాదంతా కష్టపడి వ్యవసాయం చేస్తే కౌలు రైతులకు నోటికి... చేతికి దూరం తగ్గటం లేదు. ఇప్పటికైనా ప్రభుత్వం కౌలు రైతుల పట్ల ఏమాత్రం చిత్తశుద్ధి ఉన్న కౌలు రైతులకు కొండంత అండగా నిలబడాలి. అసలు రైతుల మాదిరిగా కౌలు రైతులను అన్ని విధాలా ఆదుకుంటామని ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీని నిలబెట్టుకోవాలి. లేదంటే కేంద్రం తీసుకొచ్చిన నల్లచట్టాల్ని తిప్పికొట్టేందుకు రైతులు ఏ విధంగా పోరాడాల్సి వచ్చిందో, అలాగే కౌలు రైతుల భరోసాకు, వారి హక్కుల సాధనకు మరో ఉద్యమాన్ని తలపెట్టక తప్పదు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
5
కరీంనగర్
శనివారం జులై 06, 2024 www.navatelangana.com



బొగ్గు బ్లాకుల వేలాన్ని రద్దు చేయాలి

- సింగరేణి సంస్థకే కేటాయించాలి
- పోరాటాన్ని ఉధృతం చేస్తాం
- సీపీఐ జాతీయ కార్యవర్గ సభ్యుడు చాడ వెంకటరెడ్డి, సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి మిల్కూరి వాసుదేవరెడ్డి
- కలెక్టరేట్ ఎదుట పెద్ద ఎత్తున ధర్నా

నవతెలంగాణ - కరీంనగర్

బొగ్గు గనుల వేలాన్ని వెంటనే రద్దు చేయాలని, సింగరేణి సంస్థకే కేటాయించాలని సీపీఐ జాతీయ కార్యవర్గ సభ్యుడు చాడ వెంకటరెడ్డి, సీపీఐ(ఎం) కరీంనగర్ జిల్లా కార్యదర్శి మిల్కూరి వాసుదేవరెడ్డి అన్నారు. బొగ్గు బ్లాక్‌లా వేలాన్ని నిరసిస్తూ శుక్రవారం కలెక్టరేట్ ముందు వామపక్షా పార్టీల ఆధ్వర్యంలో భారీ ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. తెలంగాణకు తలమానికమైన సింగరేణి బొగ్గు బ్లాక్‌లను వేలం వేయడం అంటే తెలంగాణ తలను నరికివేసి మొండాన్ని మిగిల్చడమేనని ఆందోళన వ్యక్తం చేశారు. ప్రధానమంత్రి హోదాలో నరేంద్ర మోడీ రామగుండం పర్యటన చేసిన సందర్భంగా బొగ్గు బ్లాక్‌లు వేలం వేయబోమని హామీ ఇచ్చి ఎన్నికల్లో గెలిచాక తెలంగాణ సంపదను కార్పొరేట్ శక్తులకు అమ్ముకుంటున్నాడని ఆగ్రహం వ్యక్తం చేశారు. తెలంగాణ రాష్ట్రంలో బొగ్గు నిక్షేపాలు అధికంగా ఉన్నాయని గుర్తించిన కేంద్ర ప్రభుత్వం తెలంగాణ సంపదను దోచుకోవడానికే తెలంగాణ ప్రాంతానికి చెందిన కిషన్‌రెడ్డికి బొగ్గు గనుల కేంద్రమంత్రి పదవి ఇచ్చారా అని ప్రశ్నించారు. రాష్ట్రంలో అధికారంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం వినతిపత్రాలకు పరిమితం కాకుండా బొగ్గు గనుల వేలాన్ని రద్దు చేయాలని అసెంబ్లీలో తీర్మానం చేసి, అఖిలపక్ష పార్టీలను ఆహ్వానించి పోరాటానికి సిద్ధం కావాలని అన్నారు. తెలంగాణ ఉపముఖ్యమంత్రి బట్టి విక్రమార్క, కిషన్‌రెడ్డి వేలంపాటలో స్వయంగా పాల్గొనడం వెనక ఆంతర్యం ఏంటని ప్రశ్నించారు. తెలంగాణ ప్రజలకు పోరాటం కొత్త కాదని, నాడు వీర తెలంగాణ సాయుధ పోరాటం, నిన్న ప్రత్యేక తెలంగాణ పోరాటం చేసి అధికారుల మెడలు వంచిన ఘన చరిత్ర తెలంగాణ ప్రజలకు ఉందని గుర్తు చేశారు. మందబలం ఉంది కదా అని పార్లమెంటులో చట్టాలు చేస్తే ప్రజలు ఆహ్వానించరని, ఢిల్లీలో జరిగిన రైతు ఉద్యమంతో నరేంద్రమోడీ మెడలు వంచి నల్లచట్టాలను రద్దు చేసుకున్న ఘటన చూశామని అన్నారు. రైతు ఉద్యమ స్ఫూర్తితో బొగ్గు బ్లాక్‌ల వేలాన్ని రద్దు చేసేంతవరకు ఐక్యంగా పోరాడాలని పిలుపునిచ్చారు. అత్యధికంగా లాభాలతో నడుస్తున్న బీఎస్ఎన్ఎల్‌ను తొక్కిపెట్టి, జియో రూపంలో అంబానీ జేబులు నింపారని.. అదే విధంగా సింగరేణి ప్రయివేటీకరణ చేసి కార్పొరేట్ కంపెనీలకు ఊడిగం చేసే విధంగా నరేంద్ర మోడీ వ్యవహరిస్తున్నారని అన్నారు. బొగ్గు గనులను వేలం వేస్తే వేలాదిమంది సింగరేణి కార్మికులు జీవితాలు ఆగం అవుతాయని, తెలంగాణ ఆర్థిక సంపదను అదాని, అంబానీ లాంటి కార్పొరేట్ కంపెనీలకు అమ్ముకొని తెలంగాణ ప్రజల జీవితాలతో చెలగాటం ఆడుతున్న నరేంద్ర మోడీకి ప్రజలు తగిన గుణపాఠం చెప్పాలని అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో 8మంది బీజేపీ ఎంపీలు పార్లమెంట్‌లో బొగ్గు బ్లాక్‌ల రద్దు చేయాలని పోరాడాలని లేదంటే తెలంగాణలో తిరగనివ్వబోమని హెచ్చరించారు. వామపక్ష పార్టీలు, అన్ని ట్రేడ్ యూనియన్‌లను ఇతర పార్టీలను కలుపుకొని లోపల పార్లమెంటులో, బయట ప్రత్యక్ష ఆందోళన పోరాటాలను ఉధృతం చేస్తామన్నారు. ఇది ఆరంభం మాత్రమే ముందుముందు మరింత ఉధృతంగా పోరాడుతామని హెచ్చరించారు. కార్యక్రమంలో సీపీఐ జిల్లా కార్యదర్శి మర్రి వెంకటస్వామి, రాష్ట్ర కమిటీ సభ్యుడు మంద పవన్, సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు గీట్ల ముకుందరెడ్డి, గుడికందుల సత్యం, సీపీఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ జిల్లా కార్యదర్శి జిందం ప్రసాద్, తెలుగుదేశం పార్టీ నగర అధ్యక్షుడు కళ్యాడపు ఆగయ్య, సీపీఐ రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు పొన్నగంటి కేదారి, జిల్లా కార్యవర్గ సభ్యులు కొయ్యడ సృజన్ కుమార్, కసిరెడ్డి సురేందర్‌రెడ్డి, బోయని అశోక్, సీపీఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యులు సుంకరి సంపత్, డి.నరేష్ పటేల్, వామపక్ష పార్టీల నాయకులు టేకుమల్ల సమ్మయ్య పైడిపల్లి రాజు, పున్నం రవి, వడ్ల రాజు, రాయికంటి శ్రీనివాస్, గాజుల కనకరాజు, గూడెం లక్ష్మి, బత్తుల బాబు, బుచ్చన్న యాదవ్, బీర్ల పద్మ, గజ్జల శ్రీకాంత్, కాంపెల్లి అరవింద్, నలువాల సదానందం, రోహిత్, కిష్టాపురం లక్ష్మణ్, సాయివేణి రాజమల్లు, నరసింహ రాజు, తెలుగుదేశం నాయకులు పెందవేన రాజేశం, ఇట్ట మల్లేశం పాల్గొన్నారు.

నిధులు కేటాయించాలి

మంత్రి సీతక్కకు ఎమ్మెల్యే కవ్వంపల్లి వినతి



నవతెలంగాణ - మానకొండూర్ : రాష్ట్ర పంచాయతీ రాజ్, గ్రామీణ అభివృద్ధి శాఖ మంత్రి ధనసరి అనసూయ (సీతక్క)కు మానకొండూర్ శాసనసభ్యుడు కవ్వంపల్లి సత్యనారాయణ శుక్రవారం హైదరాబాద్‌లోని డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ సచివాలయంలోని మంత్రి చాంబర్‌లో కలిశారు. వినతిపత్రం అందజేసి పంచాయత్‌రాజ్ శాఖ ఆధ్వర్యంలో మానకొండూర్ నియోజకవర్గంలో చేపట్టాల్సిన పనులకు నిధులు మంజూరు చేయాలని విన్నవించారు. అలాగే నియోజకవర్గ అభివృద్ధిపై చర్చించారు. ఇందుకు మంత్రి సానుకూలంగా స్పందించినట్లు ఎమ్మెల్యే పేర్కొన్నారు.

సీఎంఆర్‌లో మిల్లర్ల ఇష్టారాజ్యం..

- 6ఏ కేసులు అయినా సీఎంఆర్ కేటాయింపు
- అక్రమాలతో ప్రభుత్వాదాయానికి గండి
- అధికారుల తీరుపై సర్వత్రా ఆగ్రహం

నవతెలంగాణ - జమ్మికుంట

రైతుల నుండి సేకరించిన వడ్లు మరాడించి ప్రభుత్వానికి అప్పగించాల్సిన రైసు మిల్లర్లు ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నారు. దీంతో ప్రభుత్వ ఆదాయానికి గండిపెడుతున్నారు. నాటి వైయస్సార్ ప్రభుత్వం ప్రారంభించిన సీఎంఆర్ నేటికీ కొనసాగుతోంది. జిల్లా పౌరసరఫరాల అధికారి (డీఎస్ఓ) పౌరసరఫరాల మేనేజర్, జిల్లా జాయింట్ కలెక్టర్ సమన్వయంతో సీఎంఆర్ ప్రక్రియను ఎప్పటికప్పుడు పర్యవేక్షించాల్సి ఉంటుంది. కానీ అది క్షేత్రస్థాయిలో జరగడం లేదని విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. మండలస్థాయిలో డిప్యూటీ తహసీల్దార్, ఫుడ్ ఇన్‌స్పెక్టర్ ఎప్పటికప్పుడు మిల్లుల్లో తనిఖీలు చేస్తూ, ప్రభుత్వానికి సంబంధించిన సీఎంఆర్ వడ్లు ఉన్నాయా, అమ్ముకుంటున్నారా అనే విషయాన్ని చూడాల్సి ఉంటుంది. అంతేకాదు కాపాడాల్సిన బాధ్యత కూడా ఉంటుంది. మిల్లర్లతో అధికారులు కుమ్మక్కై తనిఖీలు చేయకుండా ఉండడం వలన మిల్లుల్లో ఉన్న సీఎంఆర్ వడ్లు సంబంధిత మిల్లు యజమానులు ఇష్టారాజ్యంగా అమ్మకొని ఇతర వ్యాపారులకు పెట్టుబడులు పెడుతూ కోట్లాది రూపాయలు అక్రమంగా సంపాదించుకుంటున్నారని బహిరంగ విమర్శలు వస్తున్నాయి. ఒకసారి ఒక మిల్లులో ఇలాంటివి బయటపడ్డ తర్వాత కూడా అదే మిల్లు యజమానికి మళ్లీ సీఎంఆర్ ఇవ్వడం ఏంటని రైతు సంఘం నాయకులు ప్రశ్నిస్తున్నారు. ఇంత జరుగుతున్నా అధికారులకు మాత్రం చీమ కుట్టినట్లు కూడా లేదని రైతు సంఘం నాయకులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

2024 వరకు జిల్లాలో 81మిల్లులకు ఇచ్చిన ధాన్యాన్ని జమ చేయలేదు. జమ చేయని వారిపై ఎందుకు కేసులు పెట్టలేదని, ఇందులో అధికారులకు తెలిసే చేస్తున్నారా అనేది అనుమానాలకు తావిస్తోంది. ఈ ప్రభుత్వ సొమ్మును దొడ్డిదారిన అమ్ముకొని ఇతర వ్యాపారాలు చేస్తున్నారనేది అధికారులకు తెలియని విషయమా అని రైతు సంఘ నాయకులు ప్రశ్నిస్తున్నారు. కొంతమంది గతంలో సీఎంఆర్ ఇవ్వకుండా ఉన్నటువంటి వారికి కూడా మళ్లీ ఇచ్చారనే ఆరోపణలు ఉన్నాయి. ఇప్పుడు సీఎంఆర్ ప్రభుత్వానికి సంబంధించిన వడ్లను మిల్లు నుండి ఇతర రాష్ట్రాలకు అమ్ముకొని టాస్క్‌ఫోర్స్ వారికి దొరికినటువంటి మిల్లర్లపై కేసులతో సరిపెడుతారా లేదా వారికి ఏమైనా ఫైన్, పనిష్‌మెంట్ ఏమైనా ఇస్తారా అనేది జమ్మికుంట ప్రజలకు ఉన్నటువంటి సందేహం. మిల్లుల్లో స్థలంలేని వారికి కూడా వేల క్వింటాళ్ల ధాన్యం ఎలా కేటాయిస్తున్నారని, కొత్త వారికి ఎందుకు కేటాయిస్తున్నారని, గతంలో 6ఏ కేసులు అయిన వారికి కూడా ఎలా కేటాయించారు. ఒక సంవత్సరం ప్రభుత్వానికి బకాయి పడితే మరొక సంవత్సరంలో ఎలా కేటాయిస్తారనేది పలు అనుమానాలకు తావిస్తోంది. ఇందులో అధికారుల ప్రమేయం లేకుండానే జరుగుతోందా అనేది ఆలోచించాల్సి ఉంటుంది. ఇదంతా అధికారుల కనుసన్నల్లో నడుస్తుందనేది సర్వత్ర విమర్శ ఉంది. డీటీ దగ్గర నుండి జిల్లా అధికారుల వరకు చేతులు మారుతున్నాయి అనేది విమర్శ ఉంది.

రూ.130.20కోట్ల సీఎంఆర్ బియ్యం పక్కదారి

రాష్ట్ర ప్రభుత్వం రైతుల నుండి కొనుగోలు చేసిన వరి ధాన్యాన్ని బియ్యంగా మరాడించి ప్రభుత్వానికి అప్పగించేందుకు రైస్ మిల్లులకు ధాన్యాన్ని కేటాయించగా సదరు రైస్ మిల్లు యజమానులు ఏకంగా రూ.130.20 కోట్ల విలువ గల ధాన్యాన్ని పక్కదారి పట్టించిన వైనం జమ్మికుంట, ఇల్లందకుంట మండలాలలో చోటుచేసుకుంది. జమ్మికుంట మండలం వెంకటేశ్వర్లపల్లి గ్రామపంచాయతీ పరిధిలోని మహాశక్తి ఆగ్రో ఇండస్ట్రీస్, ఇల్లందకుంట మండలం శ్రీరాములపల్లి గ్రామపంచాయతీ పరిధిలోని శ్రీ సీతారామ ఆగ్రో ఇండస్ట్రీస్ యజమానులు ప్రభుత్వానికి సీఎంఆర్ బియ్యాన్ని ఇవ్వకుండా రూ.130.20 కోట్లు ఎగనామం పెట్టిన విషయం ఐదు రోజుల క్రితం టాస్క్‌ఫోర్స్ హైదరాబాద్ సివిల్ సప్లై ఓఎస్‌డి ప్రభాకర్, పౌరసరఫరాల సంస్థ జిల్లా మేనేజర్ రజనీకాంత్, టాస్క్‌ఫోర్స్ ప్రత్యేకాధికారి లక్ష్మారెడ్డి, జగిత్యాల డీఎస్‌ఐ వెంకటేశ్వర్లు, డిడి వసంతరావు, ఫుడ్ ఇన్‌స్పెక్టర్ వినోద్ సంయుక్తంగా నిర్వహించిన దాడులలో బట్టబయలు అయింది.

జమ్మికుంట మండలం వెంకటేశ్వర్లపల్లి గ్రామపంచాయతీ పరిధిలోని మహాశక్తి ఆగ్రో ఇండస్ట్రీస్‌కు 2022-23 యాసంగి, 2023-24 వానాకాలం సీజన్లలో మొత్తం 1,96,620 క్వింటాళ్ల ధాన్యం కేటాయించగా అందులో ఒక్క క్వింటా బియ్యాన్ని కూడా ప్రభుత్వానికి తిరిగి అప్పగించలేదు. ఆ బియ్యం విలువ రూ.62.30 కోట్లు పైగానే ఉంటుంది.

ఇల్లందకుంట మండలం శ్రీరాములపల్లి గ్రామపంచాయతీ పరిధిలోని శ్రీ సీతారామ ఆగ్రో ఇండస్ట్రీస్‌కు 2022-23 యాసంగి, 2023- 24 వానాకాలం సీజన్లకు మొత్తం 2.19 లక్షల క్వింటాళ్ల ధాన్యం కేటాయించగా ఒక్క క్వింటా బియ్యాన్ని కూడా తిరిగి ప్రభుత్వానికి అప్పగించకుండా మొత్తం పక్కదారి పట్టించారు. ఆ బియ్యం విలువ సుమారు రూ.68 కోట్లు ఉంటుంది. ఈ రెండు మిల్లులకు కూడా కరీంనగర్ నగర పాలక సంస్థ పరిధిలోని రేకుర్తికి చెందిన రైస్ మిల్లరు బండారి మారుతి, అతని భార్య శారధ యజమానులు ఉన్నారు.



మిల్లులో తనిఖీలు చేస్తున్న టాస్క్‌ఫోర్స్ అధికారులు (ఫైల్)

పలు మిల్లులో టాస్క్‌ఫోర్స్ అధికారుల తనిఖీలు

జమ్మికుంటలోని పలు రైస్ మిల్లులో టాస్కోర్స్ అధికారులు సీఎంఆర్ రైస్ తనిఖీ చేయగా ఏ మిల్లులో కూడా ప్రభుత్వం నిలువపెట్టిన వడ్లు లేకపోవడం గమనార్హం. దీన్ని బట్టి చూస్తే కొంతమంది రైస్ మిల్లర్స్ ఎంత బరితెగించారో అర్థమవుతుంది.

2022-23 యాసంగి సీజన్లకు సంబంధించిన సీఎంఆర్ బియ్యాన్ని అప్పగించకున్నా ఈ రెండు మిల్లులకు సంబంధించిన యజమానులను డిపాల్టర్ కింద గుర్తించకుండా 2023-24 వానాకాలం సీజన్లకు తిరిగి దాన్యం ఎందుకు కేటాయించాలని పలువురు ప్రశ్నిస్తున్నారు. సకాలంలో బియ్యాన్ని తిరిగి ప్రభుత్వానికి అందజేయాలని జిల్లా వ్యాప్తంగా పలు మిల్లులకు నోటీసులతోనే పౌరసరఫరాల శాఖ అధికారులు చేతులు దులుపుకుంటున్నారు. జిల్లా వ్యాప్తంగా సివిల్ సప్లై అధికారులు విస్తత తనిఖీలు చేపడితే మిల్లుల యజమానులలో కొంత భయం నెలకొని సకాలంలో బియ్యాన్ని ప్రభుత్వానికి అందించేందుకు అవకాశం ఉంటుంది.

కఠిన చర్యలు తీసుకోవాలి



సంవత్సరాల తరబడి ప్రభుత్వానికి బకాయి ఉన్న బియ్యాన్ని వెంటనే రైస్ మిల్లర్ల నుండి ప్రభుత్వం తీసుకోవాలి. మిల్లులో ప్రభుత్వం కేటాయించిన ధాన్యం లేని, బయటికి అమ్ముకున్న మిల్లు యజమానులపై కఠినమైన చర్యలు తీసుకోవాలి. గతంలో నోటీసులు జారీ చేసినా స్పందించని మిల్లర్లపై ఏం చర్యలు తీసుకున్నారో అధికారులు బహిరంగ ప్రకటన చేయాలి. ధాన్యం పక్కదారి పట్టడానికి అధికారుల పరోక్ష సహకారం కూడా ఉంది. ధాన్యాన్ని ఎక్కువ ధరకు అమ్ముకుంటూ పెద్ద ఎత్తున సొమ్ము చేసుకున్నారు. ఆ డబ్బులతో పెద్ద ఎత్తున రియల్ ఎస్టేట్ వ్యాపారాలు, నిర్వహిస్తున్నారు. ఐదు సంవత్సరాల కాలం నుండి సీఎంఆర్ విధానంలో జరిగిన అవకతవకలపై పూర్తి సమగ్ర విచారణ జరిపి అవకతవకలు, అక్రమాలకు పాల్పడ్డ వారిపై కఠిన చర్యలు తీసుకోవాలి.

మిల్కూరి వాసుదేవరెడ్డి, సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి

అన్ని మిల్లులో తనిఖీలు చేపట్టాలి



అన్ని సీఎంఆర్ రైస్ మిల్లులో టాస్క్‌ఫోర్స్ అధికారులు తనిఖీలు చేపట్టాలి. అసోసియేషన్ మాట వినని మిల్లర్లపై దాడులు చేయిస్తున్నారనే బహిరంగ విమర్శలు ఉన్నాయి. ప్రభుత్వానికి ధాన్యం బకాయి ఉన్న మిల్లులు అనేకం ఉన్నప్పటికీ కేవలం ఒకరిద్దరిపై మాత్రమే దాడులు నిర్వహిస్తున్నారు. ప్రభుత్వానికి బకాయి ఉన్న ప్రతి మిల్లులో తనిఖీలు నిర్వహించి అవినీతి అక్రమాలకు పాల్పడ్డ రైస్ మిల్ యజమానులపై కఠిన చర్యలు తీసుకోవాలి.

ఆకుల రాజేందర్,
ఓబీసీ మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి

ఆస్పత్రులకు రిజిస్ట్రేషన్ తప్పనిసరి

డీఎంహెచ్‌ఓ డాక్టర్ సుజాత

నవతెలంగాణ - కరీంనగర్



జిల్లాలోని ప్రయివేట్ ఆస్పత్రులు (అల్లోపతీ, అయూష్, యూనాని, సిద్ధ) తప్పనిసరిగా రిజిస్ట్రేషన్ చేయించుకోవాలని జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డాక్టర్ సుజాత అన్నారు. జిల్లాలోని ప్రయివేట్ హాస్పిటల్స్‌ను జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డాక్టర్ సుజాత, వైద్య బృందం శుక్రవారం తనిఖీ చేశారు. డిస్ట్రిక్ట్ రిజిస్ట్రేషన్ ఆక్ట్ ప్రకారం, బయోమెడికల్ వెస్ట్ మేనేజ్మెంట్, ఇతర పత్రాలను పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. తెలంగాణ క్లినికల్ ఎస్టాబ్లిష్మెంట్ యాక్ట్ 2010 నిబంధనలకు లోబడి రిజిస్ట్రేషన్ చేసుకోవాలని సూచించారు. జిల్లాలోని ప్రయివేట్ హాస్పిటల్స్, స్కానింగ్, ఇమేజింగ్ సెంటర్లు తప్పనిసరిగా తెలుగు, ఇంగ్లీష్ భాషల్లో ధరల పట్టిక బోర్డులను ప్రదర్శించాలన్నారు. ఆస్పత్రిలో డాక్టర్ల వివరాలు, సిబ్బంది వివరాల్ని ప్రదర్శించాలని తెలిపారు. రిజిస్ట్రేషన్‌కు ఫైర్ సేఫ్టీ, పొల్యూషన్ నో అబ్జెక్షన్ సెర్టిఫికట్, బయో మెడికల్ వెస్ట్ మేనేజ్మెంట్, మున్సిపాలిటీ రూల్స్ నియమ నిబంధనలను పాటించాలని తెలిపారు. అన్నీ ఆస్పత్రులు వ్యర్థాలను బయోమెడికల్ వెస్ట్ మేనేజ్మెంట్ నిబంధనల ప్రకారం, జిల్లాలో ప్రభుత్వంతో ఒప్పందమైన ఇన్సినేటర్స్ వాళ్లకి ఇచ్చినట్లయితే ఒప్పందం ప్రకారం, శాస్త్రీయ పద్ధతిలో వ్యర్థాలను తొలగిస్తారని చెప్పారు. అలాగే నిబంధనల ప్రకారం లేని ప్రయివేట్ హాస్పిటల్స్, స్కానింగ్, ఇమేజింగ్ సెంటర్లపై తెలంగాణ క్లినికల్ ఎస్టాబ్లిష్మెంట్ యాక్ట్ 2010 ప్రకారం చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. గుర్తింపులేని ఆస్పత్రులను గుర్తించి, వారికి నోటీసులు జారీ చేస్తామని తెలిపారు.

5 హుజురాబాద్ 1 : మాట్లాడుతున్న జిల్లా అధ్యక్షుడు చందుపట్ల జనార్ధన్

నూతన పీఆర్‌సీ అమలు చేయాలి

నవతెలంగాణ - హుజురాబాద్

నూతన పీఆర్‌సీని వెంటనే ప్రకటించి అమలు చేయాలని కరీంనగర్ జిల్లా ఆల్ పెన్షనర్స్ అండ్ రిటైర్డ్ పర్సన్స్ అసోసియేషన్ అధ్యక్షుడు చందుపట్ల జనార్ధన్ అన్నారు. శుక్రవారం సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. 2022 జులై నుండి 2024 జనవరి వరకు పెండింగ్‌లో ఉన్న నాలుగు డీఏలను, నూతన పీఆర్‌సీని వెంటనే ప్రకటించి 2002 జులై 3 నుండి పెన్షనర్లకు, ఉద్యోగులకు అమలు చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. ప్రతి జిల్లాలో రెండు వెల్‌నెస్ సెంటర్లను ఏర్పాటు చేస్తూ ఈహెచ్ఎస్ స్కీంను అమలుపరుస్తూ పెన్షనర్లకు ప్రత్యేక డైరెక్టరేట్‌ను వెంటనే ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో గౌరవ అధ్యక్షుడు కట్ట నాగభూషణచారి, జిల్లా ఉపాధ్యక్షులు బొంగోని వెంకటయ్య, సయ్యద్ మునీరుద్దీన్, హుజురాబాద్ శాఖ ప్రధాన కార్యదర్శి చీకట్ల సమ్మయ్య, కోశాధికారి మండల వీరస్వామి, జమ్మికుంట శాఖ అధ్యక్షుడు గరిగే చంద్రయ్య, కార్యవర్గ సభ్యులు రామకృష్ణయ్య, పరంకుశం సనత్ కుమార్, గాజే గంగయ్య, దొంత హరికిషన్, ఎన్.రాజిరెడ్డి, టి.రామకృష్ణ పాల్గొన్నారు.

అర్విన్‌ట్రీ పాఠశాలలో ఎన్నికల కోలాహలం

నవతెలంగాణ - కరీంనగర్



కరీంనగర్ వాసుదేవ కాలనీలో గల అర్విన్‌ట్రీ ఉన్నత పాఠశాలలో క్యాబినెట్ ఎన్నికలు శుక్రవారం నిర్వహించారు. పాఠశాలలో ఉన్న గ్రూపులు ఎలిక్సిర్, కాస్మోస్, వోవైసీస్ నుంచి ఒక్కో గ్రూపులో నుంచి ఒక అబ్బాయిని, అమ్మాయిని పరోక్ష పద్ధతిలో నాయకులుగా ఎన్నుకొని పాఠశాల హెడ్‌బాయ్, హెడ్ గర్ల్ లను ప్రత్యక్ష ఎన్నికల ద్వారా ఎన్నుకున్నారు. ఈ ఎన్నికల్లో ఆరో తరగతి నుంచి పదో తరగతి వరకు గల విద్యార్థులు, ఉపాధ్యాయులు ఓటు ద్వారా ఎన్నుకున్నారు. అనంతరం పాఠశాలల చైర్మెన్ బి.రమణరావు మాట్లాడుతూ..ఎన్నికల సరళి ఏ విధంగా ఉంటుందో విద్యార్థులలో అవగాహన కల్పించడానికి ప్రతి సంవత్సరం ఎన్నికలను నిర్వహిస్తున్నామని తెలిపారు. నాయకుడిని ఎన్నుకోవడానికి వారిలో ఏ ఏ అంశాలను పరిశీలనలోకి తీసుకోవాలో విద్యార్థులను ఎన్నికల ద్వారా తెలుస్తుందని వివరించారు. ఓట్ల లెక్కింపు ప్రక్రియ చేపట్టి అత్యధిక ఓట్లను సాధించిన విద్యార్థిని హెడ్‌బాయ్‌గా, హెడ్ గర్ల్‌గా ప్రకటిస్తారు.

వెలిచాల రాజేందర్‌రావును కలిసిన యువ పారిశ్రామికవేత్తలు

నవతెలంగాణ - భగత్‌నగర్



సిరిసిల్ల వస్త్రపరిశ్రమకు చెందిన యువ పారిశ్రామికవేత్తలు కాంగ్రెస్ పార్టీ కరీంనగర్ పార్లమెంటరీ ఇన్‌చార్జి వెలిచాల రాజేందర్‌రావుతో శుక్రవారం సమావేశం అయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సిరిసిల్ల వస్త్ర పరిశ్రమ ఎదుర్కొంటున్న సవాళ్లను పరిష్కరించే దిశగా తమిళనాడులోని వస్త్ర పరిశ్రమకు ప్రసిద్ధి చెందిన తిర్పూర్, కోయంబత్తూర్, సేలం లాంటి ప్రాంతాలను సందర్శించామని తెలిపారు. దీనిపై రాజేందర్‌రావు ఆధ్వర్యంలో విజన్ డాక్యుమెంట్ తయారు చేసి రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి అందిస్తామని అన్నారు.

అక్రమ అరెస్టులు సిగ్గుచేటు

- డీవైఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు నరేష్ పటేల్

నవతెలంగాణ - కరీంనగర్



మాట్లాడుతున్న డీవైఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు నరేష్ పటేల్

ఎన్నికలలో అధికారంలో వస్తే ఉద్యోగ ఉపాధి కల్పిస్తాం, విద్యారంగ అభివృద్ధికి కృషి చేస్తామని హామీలు ఇచ్చి.. అధికారంలో వచ్చి పోలీసులతో అక్రమ అరెస్టులు చేయించడం సిగ్గుచేటు అని డీవైఎఫ్ఐ జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు నరేష్ పటేల్, తిరుపతి అన్నారు. తమతోపాటు గ్రంథాలయ మాజీ చైర్మెన్ ఏనుగు రవీందర్ రెడ్డి, కొత్తపల్లి మాజీ వైస్ ఎంపీపీ భూక్యా తిరుపతి నాయక్ తదితరులను శుక్రవారం కరీంనగర్ రెండో పట్టణ పోలీస్ స్టేషన్‌లో పోలీసులు అరెస్ట్ చేశారని తెలిపారు. అనంతరం వారు మాట్లాడుతూ.. వివిధ శాఖలో ఖాళీగా ఉన్న ఉద్యోగాలను భర్తీ చేయక ఇన్‌చార్జి అధికారులతో పాలన కొనసాగించడం వల్ల ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని అన్నారు. ఉద్యోగ నోటిఫికేషన్ లేకపోవడం వల్ల నిరుద్యోగులు కోచింగ్ సెంటర్‌లో లక్షల రూపాయలు ఆర్థికంగా నష్టపోయి ఉద్యోగాలు రాక కుటుంబ పోషణ భారం కావడంతో రాష్ట్రంలో నిరుద్యోగ యువత ఆత్మ బలిదానాలు చేసుకుంటున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా అరెస్టులు చేయకుండా ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అరెస్టులతో ఉద్యమాలను ఆపలేరని తెలిపారు.

డీజీపీని ఆశ్రయించిన ఎస్సై బాధితుడు

నవతెలంగాణ - కరీంనగర్



ఫిర్యాదుతో బాధితుడు

రామడుగు పోలీస్ స్టేషన్లో ఎస్సై పెట్టిన చిత్రహింసలకు గురైన బాధితుడు కుతాడి కనకయ్య శుక్రవారం హైదరాబాద్‌లోని రాష్ట్ర మానవ హక్కుల కమిషన్‌ను డిపార్ట్మెంట్ ఆఫ్ జనరల్ పోలీస్ (డీజీపీ)ని ఆశ్రయించాడు. చేయని దొంగతనం కేసులో తనను అన్యాయంగా ఇరికించడానికి నేరాన్ని ఒప్పుకోమంటూ చిత్రహింసలకు గురిచేసిన ఎస్సై మామిడాల సురేందర్‌పై చర్యలు తీసుకోవాలని, తనకు రామడుగు ఎస్సైతో ప్రాణహాని ఉందని ఫిర్యాదులో తెలిపారు. ఏప్రిల్ నెలలో జరిగిన గొర్రెల దొంగతనం కేసులో ఎవరో చేసిన దొంగతనాన్ని నేను చేసినట్టు ఒప్పుకొమ్మని కొడుతూ, ఒప్పుకోకపోతే చంపివేస్తామని, భయపెట్టి ఒప్పుకోమన్నారని కానీ ఆ నేరం చేయలేదని ఫిర్యాదులో వివరించారు..అతని వెంట ఆల్ ఇండియా లాయర్స్ యూనియన్ రాష్ట్ర కార్యదర్శి పార్థ సారథి, కేవీపీఎస్ కరీంనగర్ జిల్లా కార్యదర్శి తిప్పారపు సురేష్‌తో కలిసి ఫిర్యాదు చేశారు.

గ్రోమోర్ ఎరువుల దుకాణంలో చోరీ

నవతెలంగాణ - శంకరపట్నం



శంకరపట్నం మండల కేంద్రంలోని కేశపట్నం గ్రామం కరీంనగర్-వరంగల్ రహదారి పక్కన మన గ్రోమోర్ పెస్టిసైడ్ షాపులో చోరీ జరిగింది. షాప్ మేనేజర్ తెలిపిన వివరాల ప్రకారం.. గురువారం రాత్రి మేనేజర్ షాప్ షట్టర్లకు తాళం వేసి వెళ్లారు. శుక్రవారం వచ్చి దుకాణం తెరిచాక తాళం పగలగొట్టి ఉన్నదని మేనేజర్ రాయిని సతీష్ తెలిపారు. గురువారం ఎరువులు అమ్మిన నగదు రూ.38వేలా 476 దుండగులు ఎత్తుకెళ్లారని కేశవపట్నం పోలీసులకు సమాచారం అందించారు. పోలీసులు క్లూస్ టీంను రప్పించి నమూనాలను సేకరించారు. 46వేల 217 రూపాయల విలువచేసే క్రిమిసంహారక మందులను దొంగలు దోచుకెళ్లారు. దుకాణంలో దాచిన లాకర్‌నుఎ దుకాణం సమీపంలోని పొలాల వద్దకు ఎత్తుకెళ్లిన దుండగులు పగలగొట్టి అందులో దాచిన 38వేలా 478 రూపాయల నగదును దోచుకెళ్లారు. కేశవపట్నం పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేసినట్లు తెలిపారు.

అరెస్టులకు భయపడే ప్రసక్తే లేదు

నవతెలంగాణ - జమ్మికుంట



ఉద్యోగ భర్తీకి పోరాటాలు చేస్తామని, అరెస్టులకు భయపడే ప్రసక్తే లేదని పలు సంఘాల నాయకులు అన్నారు. జమ్మికుంట పట్టణంలోని వివిధ ఆర్గనైజేషన్ల నాయకులను గురువారం అర్ధరాత్రి అక్రమంగా అరెస్టులు చేశారని, ఈ అరెస్టులను ఖండిస్తున్నామని తెలిపారు. శుక్రవారం అరెస్టు అయిన వారు మాట్లాడారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే నిరుద్యోగులకు ఉద్యోగాలు ఇస్తామని హామీ ఇచ్చి, ఇప్పటివరకు కూడా జాబ్ క్యాలెండర్ విడుదల చేయకపోవడం సిగ్గుచేటు అని విమర్శించారు. ఉద్యోగ నోటిఫికేషన్లు విడుదల చేయకపోవడమే కాకుండా నిరుద్యోగులు, వివిధ ఆర్గనైజేషన్ల నాయకులు కలిసి ప్రశ్నించడానికి హైదరాబాద్‌కు వెళ్తుంటే జమ్మికుంట పోలీసులు అరెస్టు చేయడం దారుణం అన్నారు. ప్రభుత్వానికి వణుకు పుట్టేలా ఉద్యమాలు కొనసాగిస్తామని హెచ్చరించారు. అరెస్ట్ అయిన వారిలో తెలంగాణ రైతు సంఘం జిల్లా కమిటీ సభ్యుడు చేలుపూరి రాము, బీఆర్ఎస్వీ టౌన్ అధ్యక్షుడు కొమ్ము నరేష్, సామాజిక కార్యకర్త గట్టు సాయిరాం, పసునూటి వెంకటేష్ కెన్ని, కొత్త గణపతిరెడ్డి, డీవైఎఫ్ఐ జమ్మికుంట అధ్యక్షుడు కరంకొండ శ్రావణ్ కుమార్ ఉన్నారు.

అక్రమంగా తరలిస్తున్న రేషన్ బియ్యం పట్టివేత

నవతెలంగాణ - మానకొండూర్



అక్రమంగా తరలిస్తున్న 299 క్వింటాళ్ల రేషన్ బియ్యం పట్టుకుని కేసు నమోదు చేసినట్లు మానకొండూర్ సీఐ రాజ్ కుమార్ తెలిపారు. శుక్రవారం మండలకేంద్రంలో కరీంనగర్ - వరంగల్ ప్రధాన రహదారిపై వాహనాలు తనిఖీ చేస్తుండగా లారీ (హెచ్ పి38 హెచ్ 1389)లో 299 క్వింటాళ్ల బియ్యం లభ్యమయ్యాయి. వరంగల్ జిల్లా కరీమాబాద్ కు చెందిన తడక సతీష్, జమీల్ సయ్యద్ హైమద్, విఠల్ కుషాల్ రావు లను అదుపులోకి తీసుకొని వారితో పాటు బియ్యం, లారీని స్టేషన్ కు తరలించారు. అలాగే వరంగల్ పోచమ్మ మైదాన్ కు చెందిన అక్రమ బియ్యం ఆర్గనైజర్ జన్ను అనిల్ తో పాటు పీడి ఎస్ బియ్యం తరలిస్తు పట్టుబడిన వారిపై కేసు నమోదు చేసినట్లు సీఐ తెలిపారు.

విద్యార్థిని ఆత్మహత్య



నవతెలంగాణ - చందుర్తి : మండలంలోని కొత్తపేట గ్రామంలో తొమ్మిదో తరగతి విద్యార్థిని ఉరడి మహేశ్వరి శుక్రవారం ఇంట్లో దూలనికి చీరతో ఉరేసుకుని ఆత్మహత్య చేసుకుంది. ఈ ఘటనపై ఎస్సై కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు. వివరాలు తెలియాల్సి ఉంది. కాగా ఇటీవలే మండలంలోని బండపల్లిలో 9వతరగతి విద్యార్థిని కుమ్మరి శ్రీవాణి ఉరేసుకుని ఆత్మహత్య చేసుకుంది. ఆ ఘటన మరువకముందే మండలంలో మరో విద్యార్థిని ఆత్మహత్య చేసుకోవడం కలకలం రేపింది.

విధులు బహిష్కరించిన గోదావరిఖని న్యాయవాదులు



నవతెలంగాణ-గోదావరిఖని

3 నూతన చట్టాల అమలును వ్యతిరేకిస్తూ గోదావరిఖని బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో శుక్రవారం న్యాయవాదులు విధులను బహిష్కరించారు. ఈ సందర్భంగా గోదావరిఖని బార్ అసోసియేషన్ నాయకులు మాట్లాడుతూ.. నూతన చట్టాలు పూర్తిగా సామాన్యునికి వ్యతిరేకంగా ఉన్నాయన్నారు. వాటిని వెంటనే రద్దు చేసి కొత్త చట్టాలను ఏర్పాటు చేయాలని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలను న్యాయవాదులు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ అధ్యక్ష కార్యదర్శులు తౌటం సతీష్, జవాజి శ్రీనివాస్, రాంటెంకి శ్రీనివాస్, గుజ్జేటి సత్యనారాయణ, వరలక్ష్మి, ఆరె మధు, సీతకారి చంద్రశేఖర్, మేడ చక్రపాణి, శ్రీధర్, బోయిన శ్రీనివాస్, నడపల్లి కిషన్ రావు, మహిళా న్యాయవాదులు, సీనియర్, జూనియర్ న్యాయవాదులు అధిక సంఖ్యలో పాల్గొని పాల్గొన్నారు.

ఫొటో, వీడియో గ్రాఫర్స్ మండల అధ్యక్షుడిగా ఏసు రత్నం



మండల ఫోటోగ్రాఫర్లు



నవతెలంగాణ-ఇబ్రహీంపట్నం

ఇబ్రహీంపట్నం మండల ఫొటో, అండ్ వీడియో గ్రాఫర్స్ మండల అధ్యక్షుడిగా డబ్బా గ్రామానికి చెందిన నేమూరి యేసు రత్నం శుక్రవారం ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు, ఉపాధ్యక్షులుగా వర్ష కొండ గ్రామానికి చెందిన బొబ్బిలి అక్షయ్, కార్యదర్శిగా సతక్కపల్లి గ్రామానికి చెందిన మగ్రిపల్లి మురళి, క్యాషియర్‌గా తిమ్మాపూర్ గ్రామానికి చెందిన బండారి రాఘవేంద్రలను ఎన్నుకున్నారు. ఇబ్రహీంపట్నం మండల కేంద్రంలోని ధర్మసాగర్ కాలనీ ఫంక్షన్ హాల్లో ఫోటో గ్రాఫర్ల సమావేశం జరిగింది.

గుడుంబా స్థావరాలపై పోలీసుల దాడులు



నవతెలంగాణ-ఇబ్రహీంపట్నం

ఇబ్రహీంపట్నం పోలీస్ స్టేషన్ పరిధిలోని తిమ్మాపూర్ తండాలో గుడుంబా స్థావరాలపై పోలీసులు, ఎక్సైజ్‌శాఖ అధికారులు దాడులు నిర్వహించారు. ఈ దాడిలో 6 లీటర్ల గుడుంబాను, 90 లీటర్‌ల బెల్లం పానకం స్వాధీనం చేసుకొని గుడుంబా స్థావరాని ధ్వంసం చేశారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతు ఎవరైనా అక్రమంగా గుడుంబా తయారీ చేసినట్లయితే వారిని బైండోవర్ చేసి కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు. ఈ తనిఖీల్లో ఎక్సైజ్ ఇన్స్పెక్టర్ వినోద్‌రాథోడ్, ఇబ్రహీంపట్నం ఎస్ఐ అనిల్ సిబ్బంది పాల్గొన్నారు

ఎమ్మెల్యే పరామర్శ

నవతెలంగాణ-జగిత్యాలటౌన్

జగిత్యాలరూరల్ మండలం హన్మాజీపేట గ్రామానికి చెందిన నారావేని రాయలింగు అనారోగ్యంతో మరణించగా వారి కుటుంబ సభ్యులను ఎమ్మెల్యే సంజయ్‌కుమార్ పరామర్శించారు.

ఎమ్మెల్యేను కలిసిన ఫైర్ ఎస్సై

నవతెలంగాణ-జగిత్యాలటౌన్

జగిత్యాల (అగ్నిమాపక కేంద్రం) ఫైర్ స్టేషన్‌కు నూతనంగా వచ్చిన ఎస్సై కృష్ణకాంత్ తన సిబ్బందితో కలసి ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్‌ను మర్యాదపూర్వకంగా కలిసి పూల మొక్కను అందజేశారు.

ఆర్జీ-2 జీఎం కార్యాలయ ప్రాంగణంలో కుక్కల బెడద



నవతెలంగాణ-యైటింక్లయిన్ కాలనీ

ఆర్జీ-2 జీఎం కార్యాలయ ప్రాంగణంలో కుక్కల బెడదతో అధికారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కుంటున్నారు. కార్యాలయం లోని తాగునీరు, ప్రజలు వేచి ఉండే కుర్చీల వద్ద, ప్లాట్ఫారంపై కొన్ని కుక్కలు సంచరిస్తూ కార్యాలయ ముఖ ద్వారం వద్ద నిత్యం నిద్రిస్తూ వివిధ పనుల నిమిత్తం కార్యాలయానికి వచ్చి పోయే ప్రజలను తీవ్ర ఇబ్బందులకు గురి చేస్తున్నాయి.ఆర్జీ-2 జీఎం స్పందించి చర్యలు తీసుకోవాలని ప్రజలు,అధికారులు కోరుతున్నారు.

'స్నేహితురాలికి అండగా మేమున్నాం'



డిపాజిట్ పేపర్లు అందజేస్తున్న మిత్రులు

నవతెలంగాణ-వెల్గటూర్

వెల్గటూర్ మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 2008-2009 పదో తరగతి బ్యాచ్ మిత్రురాలు లలిత వెంకటాపూర్ గ్రామం. కొద్దీ రోజుల క్రితం ఆమె భర్తను కోల్పోయింది. ఆమెకు అండగా నిలువాలని అప్పటి ఉపాధ్యాయులు, తోటి మిత్రులు డబ్బులు సేకరించి మిత్రురాలి కూతురు పేరు మీద రూ.35వేలు డిపాజిట్ చేసి, ఆ మొత్తానికి సంబంధించిన బాండ్‌ను స్నేహితురాలికి అందించారు. ఈ చిన్న సహాయం లలిత కుటుంబానికి కొంత ఊరటనిచ్చింది. ఈ కష్ట సమయంలో వారికి అండగా నిలబడినందుకు అప్పటి ఉపాధ్యాయులు, తోటి మిత్రులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో లక్ష్మి, లావణ్య, జుబేదా, చంద్రకళ, తరల అతిక్, కుశనపెల్లి రాజేందర్, రామిల్ల గంగాధర్, ఉపారపు నాగరాజు, కొండవేని రాజకుమార్, కోర్రి సతీష్,శ్రీను పాల్గొన్నారు.

మొక్కల సంరక్షణ అందరి బాధ్యత

ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే అడ్లూరి లక్ష్మణ్ కుమార్



మొక్కలు నాటుతున్న ప్రభుత్వ విప్ లక్ష్మణ్ కుమార్.

నవతెలంగాణ-పెగడపల్లి

మొక్కల సంరక్షణ మనందరి బాధ్యత అని ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే అడ్లూరి లక్ష్మణ్ కుమార్ అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన 75వ వన మహోత్సవ కార్యక్రమాన్ని మండల పరిధిలోని లింగాపూర్ గ్రామంలో మొక్కలు నాటి ప్రారంభించారు. మొక్కలు నాటి వదిలేయకుండా వాటిని పెంచే బాధ్యత కూడా ప్రతి ఒక్కరూ తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో శ్రీనివాస్‌రెడ్డి, ఎంపీవో మహేందర్, మాజీ ఎంపీటీసీ పూసాల శోభ తిరుపతి, పార్టీ మండల అధ్యక్షుడు రాములు గౌడ్, మాజీ మార్కెట్ చైర్మన్ శ్రీనివాస్, కడారి తిరుపతి పాల్గొన్నారు.

తాజా మాజీ ఎంపిటిసికి సన్మానం

నవతెలంగాణ-ముత్తారం

పదవీ విరమణ పొందిన ముత్తారం మండలం అడవీ శ్రీరాంపూర్ ఎంపిటిసి దొడ్డ గీతారాణి బాలాజీ దంపతులను కాంగ్రెస్ జిల్లా ఎస్సీ సెల్ ఉపాధ్యక్షుడు మద్దెల రాజయ్య వెంకట లక్ష్మితోపాటు అడవీ శ్రీరాంపూర్ గ్రామస్తులు శుక్రవారం ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో అడవీ శ్రీరాంపూర్ గ్రామస్తులు, మాజీ వార్డు సభ్యుడు ఆకోజు అశోక్, కాంగ్రెస్ సీనియర్ నాయకులు పాల్గొన్నారు.

సింగరేణికి శ్రావణపల్లి బొగ్గు బ్లాకు కేటాయించాలి

వామపక్ష పార్టీలు, కార్మిక సంఘాల సంఘాల ఆధ్వర్యంలో ధర్నా, అదనపు కలెక్టర్‌కు వినతి



అదనపు కలెక్టర్‌కు వినతి పత్రం అందజేస్తున్న వామపక్ష పార్టీల నాయకులు

నవతెలంగాణ-పెద్దపల్లి

కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం తలపెట్టిన బొగ్గు బ్లాకుల వేలంను రద్దు చేయాలని, రాష్ట్రంలోని శ్రావణపల్లి బొగ్గు బ్లాకు సింగరేణికి కేటాయించాలని సీపీఐ(ఎం) సిపిఐ,సిపిఐ (ఎంఎల్),న్యూ డెమోక్రసి, కేంద్ర, రాష్ట్ర కార్మిక సంఘాలు ఐఎన్టియూసి, ఏఐటియూసి, సిఐటియూ,' హెచ్ఎంఎస్ ,ఐఎఫ్టియూ, బిఆర్టియూ,టిఎన్టియూసి, ఏఐయూటియూసి సంఘాలు డిమాండ్ చేశాయి. శుక్రవారం పెద్దపల్లి జిల్లా కలెక్టరేట్ ఎదుట ధర్నా చేసి, అదనపు కలెక్టర్ జె.అరుణ శ్రీకి వినతిపత్రం ఇచ్చారు. ఈ సందర్భంగా వామపక్ష పార్టీలు, కార్మిక సంఘాల నాయకులు మాట్లాడుతూ.. సింగరేణి సంస్థ బ్రిటిష్ కాలంలోనే హైదరాబాద్ స్టేట్‌లో ప్రభుత్వ రంగ సంస్థగా ఉందని అన్నారు. నాటి నుండి నేటి వరకు ప్రభుత్వ రంగంలో కొనసాగుతున్న సింగరేణ, కార్మికుల కష్టార్జితంతో లాభాల్లో కొనసాగుతోందన్నారు. సింగరేణి కేంద్ర, రాష్ట్రాలకు డివిడెంట్స్, పన్నుల రూపంలో ప్రతి సంవత్సరం సుమారు రూ.8,000 కోట్లు చెల్లిస్తుందన్నారు. ఇలాంటి సంస్థను ప్రయివేట్ పరం చేయాలని కేంద్ర ప్రభుత్వం చూస్తోందని, మైన్స్ మినరల్ (డెవలప్మెంట్ అండ్ రెగ్యులేషన్స్) యాక్టోని సెక్షన్ 17(ఏ) ప్రకారంగా కేంద్ర ప్రభుత్వం రాష్ట్ర ప్రభుత్వ సంస్థలకు బొగ్గు బ్లాకులు కేటాయించాలని అన్నారు. సింగరేణి డబ్బులతో కొత్తగూడెం నుండి సత్తుపల్లికి రూ.1,000 కోట్లతో రైల్వే ట్రాక్ కోసం, ఎక్స్ ప్లోరేషన్ కోసం ఖర్చు పెట్టి సింగరేణికి కేటాయించకుండా వేలంలో పెట్టారని అన్నారు. కోయగూడెం ఓసి త్రీ బ్లాకు, సత్తుపల్లి ఓసి త్రీ బ్లాకులను మైనింగ్ అనుభవం లేని అరబిందో కంపెనీకి కట్టబెట్టారని, గతంలో 15 బ్లాకులు సింగరేణికి పర్మిషన్ ఇవ్వకుండా వేలంలో పెట్టి బిజెపి తెలంగాణ రాష్ట్రానికి తీరని అన్యాయం చేసిందని అన్నారు. 1/70 పరిధిలో ఉన్న కోయగూడెం బ్లాక్ త్రీ ని ప్రైవేట్ వారికి ఇవ్వడం చట్ట వ్యతిరేకం అని అన్నారు. తెలంగాణకు సింగరేణి బొగ్గు బంగారంగా ఉందని, ఒకనాడు లక్ష మందికి పైగా ప్రత్యక్ష ఉపాధి కల్పించిందని గుర్తు చేశారు. కాంట్రాక్ట్ పద్ధతిని అమలు చేశాక నేటికీ 40 వేల మంది పర్మినెంట్ ఉద్యోగులు, 26 వేల మంది కాంట్రాక్టు ఉద్యోగులకు ప్రత్యక్షంగా ఉపాధి లభిస్తుందని అన్నారు. కోల్ బెల్టు పరిధిలోని ఆరు జిల్లాలోని లక్షలాదిమందికి పరోక్షంగా ఉపాధిని ఇస్తూ నిరుద్యోగ సమస్య పరిష్కారంలో సింగరేణి కీలక పాత్ర పోషిస్తుందని, కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం బొగ్గు బావుల ప్రైవేటీకరణ వల్ల సింగరేణికి, తెలంగాణ రాష్ట్రానికి తీవ్ర అన్యాయం చేస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గసభ్యులు ఎర్రవెల్లి ముత్యంరావు, మహేశ్వరి,జిల్లా కమిటీ సభ్యులు సీపెల్లి రవీందర్,కల్లెపల్లి అశోక్ ,జిల్లాల ప్రశాంత్,ఆర్ల సందీప్,సిపిఐ జిల్లా కార్యదర్శి తాండ్ర సదానందం, నాయకులు లెనిన్,సిఐటియూ జిల్లా కార్యదర్శి వేల్పుల కుమారస్వామి, మెండే,శ్రీనివాస్,భిక్షపతి,డి. కొమురయ్య,విజయ్ కుమార్ రెడ్డి, లరవీన్, ఖాజా, నాగమణి, ఎల్లయ్య,రాజకుమార్ విశ్వనాధం ,అశోక్, రమేష్, ఏఐటీయూసి కడారి సునీల్,వైవీ రావు,వామపక్ష పార్టీలు కార్మికసంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

కలెక్టరేట్‌కు సిఐటియు నాయకుల బైక్ ర్యాలీ



ర్యాలీగా వెళ్తున్న సిఐటియు నాయకులు

నవతెలంగాణ-గోదావరిఖని

తెలంగాణ బొగ్గు బ్లాక్‌లను సింగరేణికే కేటాయించాలని సిఐటియు అనుబంధ సింగరేణి కాలరీస్ ఎంప్లాయీస్ యూనియన్ రాష్ట్ర ప్రచార కార్యదర్శి మెండే శ్రీనివాస్ డిమాండ్ చేశారు. తెలంగాణ కేంద్ర, రాష్ట్ర కార్మిక సంఘాల పిలుపు మేరకు తెలంగాణలోని బొగ్గు బ్లాక్‌లను సింగరేణి కేటాయించాలని డిమాండ్ చేస్తూ మోడీ ప్రభుత్వ కార్మిక వ్యతిరేక విధానాలను నిరసిస్తూ ఛలో పెద్దపల్లి జిల్లా కలెక్టరేట్ ధర్నా విజయవంతం కోసం, రామగుండం రీజియన్‌లోని మూడు బ్రాంచిల కార్యకర్తలు బైక్ ర్యాలీగా బయలు దేరి వెళ్లారు. అనంతరం కలెక్టరేట్ ముందు ధర్నా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రామగుండం రీజియన్‌లోని మూడు బ్రాంచిల అధ్యక్ష కార్యదర్శులు ఆరేపల్లి రాజమౌళి, మెండె శ్రీనివాస్, వినయ్, కుంటా ప్రవీణ్ కుమార్, విజయ్ కుమార్ రెడ్డి, డి.కొమరయ్య, ఈ.కుమార్, రాష్ట్ర నాయకులు తోట నరహరి రావు, ఎస్.వెంకన్న, ఆసరి మహేష్, సానం రవి, దాసరి సురేష్, పి.శ్రీనివాస్, వంగల శివరాంరెడ్డి, శంకరన్న, శివరామకష్టారెడ్డి, జంగాపల్లి మల్లేష్, నవీన్ కుమార్, చాగంటి యాదగిరి తదితరులున్నారు.

ఎమ్మెల్యే నిర్లక్ష్యపు వైఖరితోనే కూలిన ఓడేడు బ్రిడ్జీ గర్డర్లు

- అప్పుడు చర్యలు తీసుకొనుంటే ఇప్పుడు మళ్లీ జరిగేది కాదు
- పెద్దపల్లి జడ్పీ చైర్మెన్ పుట్ట మధూకర్



మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్

నవతెలంగాణ-ముత్తారం:

ఎమ్మెల్యే నిర్లక్ష్యపు వైఖరితోనే ఓడేడు బ్రిడ్జీ గర్డర్లు కూలాయని పెద్దపల్లి జడ్పీ చైర్మెన్, మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్ ఆరోపించారు. ఎంపీ ఎన్నికల సమయంలో ఓడేడు మానేరు వంతెనకు సంబంధించిన మూడు గర్డర్లు గాలిబీభత్సానికి కూలితే అప్పుడు పరిశీలించిన మంత్రి శ్రీధర్‌బాబు తగిన చర్యలు తీసుకోకుండా నిర్లక్ష్యంగా వ్యవహరించడంతోనే మళ్లీ గర్డర్లు నేలకూలయన్నారు. ముత్తారం మండలం ఓడేడ్ బ్రిడ్జికి సంబంధించి కూలిన గర్డర్లను శుక్రవారం ఆయన పరిశీలించారు. అనంతరం విలేకరులతో మాట్లాడారు. ఆనాడు కూలిన గర్డర్లను పరిశీలించిన ఎమ్మెల్యే, బ్రిడ్జి నిర్మాణంలో అవినీతి జరిగిందని, మొత్తం బయటకు తీస్తానంటూ మాట్లాడాడని, మళ్లీ అటువైపు కన్నెత్తి కూడా చూడలేదన్నారు. ఆనాడే మూడు గర్డర్లు కూలిపోతే మిగితావి ఎలా ఉన్నాయని, వాటి పరిస్థితి ఏంటని పరిశీలన చేసి తదుపరి చర్యలు తీసుకుంటే ఈనాడు ఈ పరిస్థితి వచ్చి ఉండేది కాదన్నారు. ఎమ్మెల్యేగా, మంత్రిగా దోచుకోవడంపై ఉన్న శ్రద్ధ ప్రజా సమస్యలపై లేదని విమర్శించారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వంలో తాను ఎమ్మెల్యేగా ఉన్న సమయంలో బ్రిడ్జి నిర్మాణానికి రూ.50కోట్ల నిధులు తీసుకు వచ్చామని, అయితే త్రీ పర్సంట్ లెస్‌తో టెండర్ దక్కించుకున్న కాంట్రాక్టర్ అలసత్వం వల్ల మధ్యలోనే పనులు నిలిచిపోయాయని అన్నారు. అయితే అటు తర్వాత ఎమ్మెల్యేగా గెలిచిన శ్రీధర్ బాబు ఓడేడ్ బ్రిడ్జి గురించి ఆలోచన చేయలేదని, కనీసం పర్యవేక్షణ కూడా చేయలేదన్నారు. ఓట్లపై ఉన్న శ్రద్ధ ప్రజాసమస్యలపై లేని ఎమ్మెల్యే మళ్లీ ఎమ్మెల్యేగా గెలిచి మంత్రి అయ్యారని, మంత్రి అయ్యాక దోపిడి పెరిగిందన్నారు. వారి వెంట మాజీ ఎంపిపి జక్కుల ముత్తయ్య, మాజీ వైస్ఎంపిపి సుదాటి రవీందర్ రావు, మాజీ సింగల్ విండో చైర్మన్ గుజ్జుల రాజిరెడ్డి, మాజీ సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షులు నూనె కుమార్ ఉన్నారు.

అరెస్టులతో పోరాటాలను ఆపలేరు



నవతెలంగాణ-గోదావరిఖని:

ఎన్నికల ముందు ఇచ్చిన హామీని నిలబెట్టుకోవాలని నిరుద్యోగులు డిమాండ్ చేస్తుంటే రాష్ట్రంలోని రేవంత్ రెడ్డి ప్రభుత్వం అరెస్టులు చేస్తూ పోలీస్ స్టేషన్‌లలో బంధిస్తున్నారని, అరెస్టులతో ఉద్యమాలను, ధర్నాలను ఆపలేరని రామగుండం మాజీ ఎమ్మెల్యే, బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు కోరుకంటి చందర్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. రాష్ట్రంలో ప్రజా పాలన కాదు అరాచక పాలన నడుస్తోందని అన్నారు. నక్స లైట్లను అరెస్ట్ చేసినట్లు అర్ధరాత్రి ఇండ్లలోకి వచ్చి విద్యార్థి నాయకులను అరెస్ట్ చేయడం అప్రజాస్వామికమని అన్నారు

వివేకానంద వర్ధంతి

నవతెలంగాణ-కోరుట్ల

పట్టణంలోని కల్లూరు రోడ్డులో గల స్వామి వివేకానంద విగ్రహానికి లయన్స్ క్లబ్ లయన్ శ్రీగద్దె నరేందర్ ఆధ్వర్యంలో పూల మాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. యువత స్వామి వివేకానంద మార్గదర్శకంలో నడవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కోశాధికారి కొమ్ముల జగపతిరెడ్డి, రీజియన్ చైర్మన్ పోతని ప్రవీణ్, జోన్ చైర్మన్ ఆడెపు కమల, క్లబ్ జిల్లా నాయకులు గుంటుక చంద్ర ప్రకాష్, ఆడెపు మధు, వనపర్తి చంద్రమోహన్ ,చౌకీ రమేష్ మున్సిపల్ వార్డు కౌన్సిలర్ మోర్తాడ్ లక్ష్మీనారాయణ, మార్గం నరేష్, గోనెమురళి తదితరులు పాల్గొన్నారు.

పర్యావరణ పరిరక్షణ మనందరి బాధ్యత

కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షుడు చొప్పరి సదానందం



మొక్క నాటుతున్న కాంగ్రెస్ నాయకులు

నవతెలంగాణ-ముత్తారం

పర్యావరణ పరిరక్షణ మనందరి బాధ్యతని కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షుడు చొప్పరి సదానందం, మండల అధ్యక్షుడు దొడ్డ బాలాజీ అన్నారు. మంత్రి శ్రీధర్‌బాబు ఆదేశాల మేరకు కాంగ్రెస్ ముత్తారం మండల శాఖ ఆధ్వర్యంలో స్థానిక జడ్పిహెచ్ఎస్ పాఠశాలలో 75వ వనమహోత్స కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ మహిళా మండల అధ్యక్షురాలు గోవిందుల పద్మ ఆనంద్, కిసాన్ సెల్ మండల అధ్యక్షుడు గాదం శ్రీనివాస్, గ్రామ శాఖ అధ్యక్షుడు అనుము సమ్మయ్య పాల్గొన్నారు.

చీడపీడలపై అవగాహన



రైతుతో మాట్లాడుతున్న వ్యవసాయాధికారి

నవతెలంగాణ-మేడిపల్లి

భీమారం మండలంలోని ఈదుల లింగంపేట్ గ్రామంలో వ్యవసాయ విస్తరణ అధికారి బి.సురేందర్ నాయక్ పంట పొలాల క్షేత్ర పర్యటన చేశారు. వివిధ రకాల పంటల నమోదు, సర్వే నెంబర్ వారీగా, రైతు వారిగా సర్వే చేపట్టారు. మొక్కజొన్నకు ఆశించే చీడపీడల గురించి రైతులకు వివరించారు. ప్రతి రైతు సమయానుకూలంగా పంటలకు సంబంధించి పనులు చేపట్టడం వల్ల అధిక దిగుబడిని పొందవచ్చునని సూచించారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి చంద్ర దీపక్, రైతులు వెల్మల శ్రీ పాల్‌రెడ్డి, అశోక్, కత్తెరపాక గంగారం పాల్గొన్నారు.

అలరించిన ఫేర్వెల్ పార్టీ



డ్యాన్స్‌లు చేస్తున్న విద్యార్థులు

నవతెలంగాణ-గోదావరిఖని

యూనివర్సిటీ పిజి కళాశాల గోదావరిఖనిలో డిపార్ట్మెంట్ ఆఫ్ కామర్స్ అండ్ బిజినెస్ విభాగంలో సీనియర్ విద్యార్థులకు జూనియర్ విద్యార్థులకు ఫేర్వెల్ పార్టీని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ ఎస్.రమాకాంత్ పాల్గొని మాట్లాడారు. కార్యక్రమంలో శాతవాహన యూనివర్సిటీ అదనపు పరీక్షల నియంత్రణ అధికారి డాక్టర్ సురేష్ కుమార్ మాట్లాడుతూ విద్యార్థులు మంచి పౌరులుగా రూపుదిద్దుకోవాలని క్రమశిక్షణ అలవర్చుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు డాక్టర్ రవి, డాక్టర్ ప్రసాద్, సావిత్రి, సల్మా, సుల్తానా, అజీజ్, డాక్టర్ రమేష్ రెడ్డి, అజయ్‌కుమార్, యాదయ్య, ఎంకామ్, ఎంబీఏ, ఎంఎస్సీ విద్యార్థులు పాల్గొన్నారు.

క్వార్టర్ కౌన్సెలింగ్

నవతెలంగాణ-గోదావరిఖని

సింగరేణి ఆర్జీ 1 ఏరియాలోని శివాజీ నగర్, హనుమాన్ నగర్, గాంధీ నగర్‌లలో నివాసం ఉంటున్న సింగరేణి ఉద్యోగులకు స్థానిక ఆర్‌సిఓఎ క్లబ్‌లో క్వార్టర్స్ అలాట్ మెంట్ కొరకు శుక్రవారం కౌన్సిలింగ్ నిర్వహించారు. ఈ క్వార్టర్ కౌన్సిలింగ్ రోడ్డు వెడల్పు కింద పోతున్న పలు క్వార్టర్‌లకు స్పెషల్ క్వార్టర్ కౌన్సిలింగ్ ద్వారా వారికి నచ్చిన క్వార్టర్‌లను కేటాయించారు. ఈ కార్యక్రమంలో హౌజ్ అలాట్ మెంట్ కమిటి ఎస్ఓటు జీఎం రాం మోహన్, పర్సనల్ ఎజీఎం సిహెచ్.లక్ష్మినారాయణ, సీనియర్ పిఒ హనుమంతరావు, మదన్, క్వార్టర్ సెక్షన్ సిబ్బంది,సెక్యూరిటీ సిబ్బంది పాల్గొన్నారు.

పరిసరాల పరిశుభ్రతతోనే వ్యాధుల నివారణ సాధ్యం

జిల్లా ఉప వైద్యాధికారి డాక్టర్ ఎన్. శ్రీనివాస్



నిల్వ ఉన్న నీటిని తొలగిస్తున్న ఆరోగ్య సిబ్బంది

నవతెలంగాణ-రాయికల్

పరిసరాల పరిశుభ్రతతోనే వ్యాధుల నివారణ సాధ్యమని జిల్లా ఉప వైద్యాధికారి డాక్టర్ ఎన్. శ్రీనివాస్ అన్నారు. మండలంలోని వడ్డే లింగాపూర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఆరోగ్య సిబ్బంది, ఆశ కార్యకర్తలతో సీజనల్ వ్యాధుల నివారణ, ప్రత్యామ్నాయ చర్యలు తదితర అంశాలపై సమీక్ష నిర్వహించారు.లోక్య నాయక్, మంగ్యానాయక్ తండాలో పరిశీలించి గ్రామస్తులకు అవగాహన కల్పించారు.ఇంటి ఆరు బయట ఇళ్లలో వర్షాకాలం నీరు నిలవకుండా చూడాలని, నీరు నిలిస్తే దోమలు వ్యాప్తి చెంది తద్వారా రోగాలు ప్రబలే అవకాశాలు ఉన్నాయని అన్నారు.నీరు నిలవకుండా చూడడంతో పాటు ఆహార పదార్థాలపై మూతలు ఉంచుకోవాలని, సాయంత్రం వేళలో దోమలు రాకుండా ఇంట్లో దోమ తెరలు వాడాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మండల వైద్యాధికారి కస్తూరి సతీష్,అసిస్టెంట్ మలేరియా అధికారి సత్యనారాయణ, సబ్ యూనిట్ అధికారి ఎ.శ్రీధర్,హెచ్.ఈ.ఓ శ్రీనివాస్, సి.హెచ్.ఓ ప్రమీల,ఎం.పి.హెచ్. ఏ భూమయ్య ఫార్మసిస్ట్ దీపిక,స్టాఫ్ నర్సు మౌనిక,ల్యాబ్ టెక్నీషియన్ రాజమణి పాల్గొన్నారు.

మొక్కజొన్న పంటలను పరిశీలించిన వ్యవసాయ అధికారి



మొక్కజొన్న పంటను పరిశీలిస్తున్న ఏ.ఓ

నవతెలంగాణ-రాయికల్

మండలంలోని ఇటిక్యాల గ్రామంలో మండల వ్యవసాయ అధికారి ముక్తేశ్వర్ శుక్రవారం మొక్కజొన్న పంటలను పరిశీలించారు.ప్రస్తుత వాతావరణ పరిస్థితుల నేపథ్యంలో మొక్కజొన్న పంటలలో కత్తెర పురుగు,సుక్ష్మధాతు లోపాన్ని గమనించి తగిన చర్యలను గురించి రైతులకు అవగాహన కల్పించడం జరిగింది.ఈ కార్యక్రమంలో ఎఈఓ రాజేష్, రైతులు అనంత స్వామి, శంకర్, సోమయ్య తదితరులు పాల్గొన్నారు.

పాఠశాలలో మౌలిక వసతులు పరిశీలన

నవతెలంగాణ జూలపల్లి/ఎలిగేడు

ఎలిగేడు మండలం శివపల్లి, నర్సాపూర్, సుల్తాన్ పూర్ గ్రామాల్లోని అమ్మ ఆదర్శ పాఠశాలల్లో మౌలిక వసతులతో పాటు నిర్మాణ పనులను పెద్దపెల్లి డిఆర్డిఓ రవీందర్ శుక్రవారం పరిశీలించారు. మహిళా సంఘాల కుట్టు మిషన్ కేంద్రంలో విద్యార్థుల ఏకరూప దుస్తులు కుట్టే విధానాన్ని పరిశీలించారు. అనంతరం సుల్తాన్ పూర్ గ్రామంలో వన మహోత్సవంలో భాగంగా మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో భాస్కరరావు ఎంపీఓ అనిల్, ఏపీవో సదానందం గ్రామ పంచాయతీ కార్యదర్శులు, అమ్మ ఆదర్శ కమిటీ సభ్యులు ఉన్నారు.

నాటిన మొక్కలను సంరక్షించాలి

మండల ప్రత్యేక అధికారి ప్రవీణ్ కుమార్‌రెడ్డి



పాల్గొన్న మండల ప్రత్యేక అధికారి ప్రవీణ్ కుమార్‌రెడ్డి

నవతెలంగాణ-ఓదెల

ఓదెల మండలం కనగర్తి గ్రామంలోని దాసరి పద్మ హనుమయ్య జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణలో వన మహోత్సవంలో భాగంగా మండల ప్రత్యేక అధికారి ప్రవీణ్‌కుమార్‌రెడ్డి (జిల్లా మార్కెటింగ్ అధికారి) మొక్కలు నాటారు. అనంతరం పాఠశాలలోని అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ చేసిన పనులను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో తిరుపతి, ఎంపీఓ భాస్కర్, ఏపీఎం లతా మంగేశ్వరి, పంచాయతీ కార్యదర్శి ముత్యాల సందీప్, ప్రధానోపాధ్యాయులు ఎర్ర రమేష్, ఇన్‌చార్జి ఏపీవో శ్వేత, టెక్నికల్ అసిస్టెంట్ జనార్ధన్, పిడి విష్ణు, గ్రామ పంచాయతీ సిబ్బంది, పాఠశాల విద్యార్థులు పాల్గొన్నారు.

బోనాల జాతరలో పాల్గొన్న ఎమ్మెల్యే మక్కాన్ సింగ్



బోనాల ఊరేగింపులో పాల్గొన్న ఎమ్మెల్యే దంపతులు

నవతెలంగాణ-యైటింక్లైన్‌కాలనీ

ఓసిపి-3 కృషి భవన్ కార్మికుల ఆహ్వానం మేరకు శుక్రవారం నిర్వహించిన బోనాల జాతరలో రామగుండం ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ మక్కాన్ సింగ్ దంపతులు పాల్గొన్నారు. జీఎం ఎల్‌వీ సూర్య నారాయణతో కలిసి బోనం ఎత్తుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు మారెల్లి రాజిరెడ్డి, పట్టణ అధ్యక్షుడు గుండెటి రాజేశ్, నాయకులు శంకర్ నాయక్, సత్యనారాయణరెడ్డి, మార్కరాజు, దేవనపల్లి చక్రపాణి, హరి హరన్, అప్సర్ పాల్గొన్నారు.

ఉచిత ఓల్వో డంప్ ట్రక్ ఆపరేటర్ శిక్షణను సద్వినియోగం చేసుకోవాలి

నవతెలంగాణ-యైటింక్లైన్ కాలనీ

ఆర్జీ-2 ఏరియాలోని పరిసర, ప్రభావిత ప్రాంత గ్రామాల నిరుద్యోగ యువకులకు ఉచిత ఓల్వో డంప్ ట్రక్ ఆపరేటర్ శిక్షణ ఇస్తున్నట్టు ఏరియా జనరల్ మేనేజర్ ఎల్.వి. సూర్యనారాయణ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. పదో తరగతి పాసై, హెవీ గూడ్స్ వెహికల్ డ్రైవింగ్ లైసెన్స్ కలిగి ఉండి మూడేళ్ల అనుభవం ఉన్న యువకులకు ఉచిత వోల్వో డంప్ ట్రక్ ఆపరేటర్ శిక్షణ ఇవ్వడం జరుగుతుందన్నారు. ఈ శిక్షణకు 18 నుంచి 35 ఏళ్ల వయసు మధ్య ఉన్నవారు అర్హులని వారు తెలిపారు. ఎస్సీ,ఎస్టీ అభ్యర్థులకు వయోపరిమితి సడలింపులో ప్రభుత్వ నిబంధనలు వర్తిస్తాయని అన్నారు. ఆసక్తి గల అభ్యర్థులు ఈనెల 10వ తేదీ లోపు ఆర్జీ -2 ఏరియా ఎంవిటిసి కార్యాలయంలో స్వయంగా హాజరై దరఖాస్తుల అందజేయాలని సూచించారు.

రైతులు రసాయన ఎరువుల వాడకం తగ్గించుకోవాలి

వ్యవసాయ అధికారి దీపిక



పంటను పరిశీలిస్తున్న వ్యవసాయ అధికారి

నవతెలంగాణ-ఇబ్రహీంపట్నం

రైతులు రసాయన ఎరువుల వాడకం తగ్గించుకొని అధిక దిగుబడులు సాధించవచ్చని మండల వ్యవసాయ అధికారి దీపిక అన్నారు. ఇబ్రహీంపట్నం మండల కేంద్రంలో వివిధ పంటలను పరిశీలించారు. పంటలకు ఉపయోగించే రసాయన ఎరువుల వాడకం తగ్గించుకోవచ్చు అన్నారు. ఈ కార్యక్రమంలో రైతులు పాల్గొన్నారు

సబ్‌స్టేషన్ ఎదుట రైతుల ధర్నా



సబ్ స్టేషన్ ముందు ధర్నా చేస్తున్న రైతులు

నవతెలంగాణ-ఇబ్రహీంపట్నం

మండలంలోని అమ్మకపేట గ్రామానికి చెందిన రైతులు అమ్మకపేట సబ్ స్టేషన్ ఎదుట బైటాయించి ధర్నా చేశారు. కరెంటు కోతల వల్ల ఇబ్బందులు పడుతున్నామని రైతులు వాపోయారు. హెల్పర్ దగ్గుల అరవింద్ విద్యుత్ సమస్య పరిష్కారం చేయడం లేదని హెల్పర్ మార్చాలని కోరారు. అనంతరం ఏఈ సతీష్‌కు వినతిపత్రాన్ని అందజేశారు. మాజీ సింగిల్ విండో చైర్మన్ రఘుపతిరెడ్డి, మాజీ ఉపసర్పంచ్ అవినాష్‌రెడ్డి, శేఖర్ రెడ్డి, మహేష్, తదితరులు పాల్గొన్నారు.

రాజన్నను దర్శించుకున్న అదనపు ఎస్పీ

నవతెలంగాణ - వేములవాడ :


స్వామి వారికి కోడె ముక్కు చెల్లించుకుంటున్న అడిషనల్ ఎస్పీ

దక్షిణ కాశీ ప్రసిద్ధిగాంచిన వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి వారిని వేములవాడ డివిజన్ అడిషనల్ ఎస్పీ శేషాద్రిని రెడ్డి శుక్రవారం రాజన్నను కుటుంబ సమేతంగా దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ అర్చకులు సాదర స్వాగతం పలుకుతూ ఆహ్వానించారు, స్వామివారిక కోడె మొక్కును చెల్లించుకొని దర్శించుకున్నారు. స్వామివారి వేద పారాయణ మండపంలో అర్చకులు ఆశీర్వచనం చేసి న అనంతరం ఆలయ పర్యవేక్షకులు బి.తిరుపతిరావు లడ్డు ప్రసాదం అందజేశారు. రాజన్న ఆలయ ఉద్యోగుల సంఘం గౌరవాధ్యక్షులు సీరిగిరి శ్రీరాములు, అడిషనల్ ఎస్పీ శేషాద్రి రెడ్డికి పూల మొక్క అందజేశారు. ఆమె వెంట పట్టణ, రూరల్ సీఐలు, దేవాలయ సిబ్బంది ఉన్నారు.

జిల్లా పరిషత్ ప్రత్యేక అధికారిగా కలెక్టర్ బాధ్యతలు స్వీకరణ

నవతెలంగాణ - సిరిసిల్ల :



రాజన్న సిరిసిల్ల జిల్లా ప్రజా పరిషత్ ప్రత్యేక అధికారిగా జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ గురువారం బాధ్యతలు స్వీకరించారు. జిల్లా పరిషత్ అధ్యక్షురాలిగా అరుణ పదవీకాలం బుధవారంతో ముగియగా ప్రభుత్వం జిల్లా పరిషత్ ప్రత్యేక అధికారిగా కలెక్టర్‌ను నియమించింది. అలాగే మండలాల్లో ఎంపీపీల పదవీకాలం ముగియడంతో జిల్లా అధికారులను మండలానికి ఒకరిని ప్రత్యేక అధికారులుగా నియమించింది.

ప్రభుత్వం ఉద్యమాలను అణచివేస్తోంది

నవతెలంగాణ - ఎల్లారెడ్డిపేట :

మండల పోలీస్ స్టేషన్‌లో ఏబీవీపీ రాష్ట్ర హాస్టల్స్ కన్వీనర్ మారవేణి రంజిత్ కుమార్‌ను శుక్రవారం తెల్లవారుజామున పోలీసులు అరెస్ట్ చేసి అదుపులోకి తీసుకున్నారు. ఈ సందర్భంగా ఏబీవీపీ రాష్ట్ర హాస్టల్స్ కన్వీనర్ మారవేణి రంజిత్ కుమార్ మాట్లాడుతూ ప్రభుత్వాలు మారినా నిరుద్యోగుల, విద్యార్థుల బతుకులు మారడం లేదన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వం పోలీస్ బలగాలను వాడుకొని ఉద్యమాన్ని బొంద పెట్టాలని చూసిందని, ఈ ప్రభుత్వం కూడా కేసులు, అరెస్టులు చేస్తున్నదన్నారు. నిరుద్యోగుల డిమాండ్లు ఖాళీగా ఉన్న 25వేల పోస్టులతో మోగా డీఎస్సీ వెంటనే ప్రకటించాలన్నారు. ఖాళీగా ఉన్న 2లక్షల ఉద్యోగాలకు వెంటనే నోటిఫికేషన్ విడుదల చేయాలని, గ్రూప్-1 ప్రిలిమ్స్‌లో 1:100 అభ్యర్థులను షార్ట్‌లిస్ట్ చేయాలని, యూపీఎస్ తరహాలో జాబ్ క్యాలెండర్‌ను విడుదల చేయాలన్నారు. గ్రూప్-2, గ్రూప్-3 పోస్టులను పెంచాలని డిమాండ్లతో నిరుద్యోగులు పోరుబాట పట్టారు. హైదరాబాద్‌లోని టీజీపీఎస్సీ కార్యాలయం ముట్టడికి పిలుపునిచ్చారు. 30లక్షల మందితో నిరుద్యోగ మార్చ్ నిర్వహించేదుకు పిలుపునివ్వగా ప్రభుత్వం ఎక్కడికక్కడ నాయకులను నిర్బంధించిందని ఇది సరికాదన్నారు.

కార్యకర్తకు నాయకుల ఆర్థిక సాయం

నవతెలంగాణ - ఎల్లారెడ్డిపేట :


బాధిత కుటుంబాన్ని పరామర్శిస్తున్న జెడ్పీటీసీ

మండలంలోని బొప్పాపూర్ గ్రామంలో అనారోగ్యంతో బాధపడుతున్న బీఆర్ఎస్ కార్యకర్త షేక్ జులేఖకు మాజీ జెడ్పీటీసీ చీటి లక్ష్మణ్‌రావు, ఎల్లారెడ్డిపేట సింగిల్ విండో చైర్మన్ గుండారపు కృష్ణారెడ్డి శుక్రవారం ఆర్థిక సాయం అందించారు. షేక్ జులేఖ గత కొద్ది రోజులుగా అనారోగ్యంతో బాధపడుతున్నట్లు జెడ్పీటీసీ చీటి లక్ష్మణ్‌రావు దృష్టికి రాగా బొప్పాపూర్ డబుల్ బెడ్‌రూంలో నివసిస్తున్న జులేఖ నివాసానికి కార్యకర్తలతో చేరుకుని ఆరోగ్య పరిస్థితి తెలుసుకొని ప్రస్తుతం ఖర్చుల కోసం రూ.5వేలు అందించారు. మెరుగైన వైద్యం కోసం ఎమ్మెల్యే కేటీఆర్‌తో మాట్లాడి అన్ని విధాలా అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. ఎల్లారెడ్డిపేట ప్యాక్స్ చైర్మెన్ గుండారపు కృష్ణారెడ్డి రూ.2వేల ఆర్థిక సహాయాన్ని అందించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ మాజీ చైర్మన్‌లు కొండ రమేష్, గుల్లపల్లి నరసింహారెడ్డి, నాయకులు ఎలగందుల నర్సింహరెడ్డి, ఇల్లెందుల శ్రీనివాస్‌రెడ్డి, ల్యాగల సతీష్, ముత్యాల చంద్రంలు పాల్గొన్నారు.

విద్యార్థులకు నాణ్యమైన ఆహారం అందించాలి

జిల్లా విద్యాధికారి రమేష్

నవతెలంగాణ - చందుర్తి :


కస్తూర్బా పాఠశాల లో బియ్యం ను పరిశీలిస్తున్న జిల్లా విద్యాధికారి

విద్యార్థులకు నాణ్యమైన ఆహారం అందించాలని జిల్లా విద్యాధికారి రమేష్ అన్నారు. శుక్రవారం స్థానిక కస్తూర్బా పాఠశాలను ఆయన ఆకస్మిక తనిఖీ చేశారు. ముందుగా వంట గదిలోకి వెళ్లి పరిశీలించారు. నాణ్యమైన బియ్యం వండుతున్నారా అని పరిశీలించారు. అదేవిధంగా విద్యాబోధనపై దృష్టి పెట్టాలని ప్రత్యేక అధికారిని కల్పనకు సూచించారు. ఎప్పటికప్పుడు విద్యార్థుల ఆరోగ్య పరీక్షలు జరిపించాలని పేర్కొన్నారు. అంతకు ముందు కిష్టంపేట జిల్లా పరిషత్ పాఠశాలను ఆయన సందర్శించారు. ఇద్దరు విద్యార్థులకు ఆరుగు ఉపాధ్యాయులు ఉండగా విద్యార్థులను జోగాపూర్ అప్‌గ్రేడ్ చేసి ఉపాధ్యాయులను మానాల, రుద్రంగి, ఆశిరెడ్డిపల్లికి డిప్టేషన్‌కు పంపించాలని స్థానిక ఎంఈవో శ్రీనివాస్ దీక్షిత్‌కు సూచించారు.

జిల్లా గణాంక దర్శన పుస్తకం ఆవిష్కరణ


ఆవిష్కరిస్తున్న కలెక్టర్ సందీప్ కుమార్

నవతెలంగాణ - సిరిసిల్ల :

ముఖ్య ప్రణాళికశాఖ తయారు చేసిన జిల్లా గణాంక దర్శని రాజన్న సిరిసిల్ల జిల్లా హ్యాండ్ బుక్ అఫ్ స్టాటిస్టిక్స్-2022-23ను విడుదల చేశారు. శుక్రవారం ఐడీఓసీ కార్యాలయంలో జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్రంను ప్రగతి ప్రథంలో నడిపించుటకు గణాంకాలు అయువు పట్టు అని, ఈ సమాచారం అందరికి ఉపయుక్తముగా ఉంటుందని తెలుపుతూ గణాంకశాఖ జీఎస్‌డీపీ, తలసరి ఆదాయం లెక్కింపు చేసి రాష్ట్ర ఆర్థిక స్థితిగతులను ప్రపంచానికి తెలిపేందుకు తోడ్పడుతుందన్నారు. ఈ గణాంకదర్శిని పుస్తకం ద్వారా గణాంకలు రూప కల్పన, డాటా ఆధారంగా పలు నిర్ణయాలు తీసుకోవటంలో చాలా ఉపయోగకరంగా ఉంటుందని, పలు అంశంపై డాటా సేకరణ, విశ్లేషణ వలన జిల్లా అభివృద్ధికి తోడ్పడుతున్నదన్నారు. ఈ కార్యక్రమంలో ఈ కార్యక్రమంలో ముఖ్య ప్రణాళిక అధికారి పూర్ణ చందర్‌రావు, ఉప గణాంక అధికారులు బి.చంద్రమౌళి, ఎస్.శ్యాంసుందర్, సీనియర్ సహాయకులు, ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

మెనూ ప్రకారం భోజనం వడ్డించాలి

నవతెలంగాణ - గంభీరావుపేట :


కేజీబీవీ పాఠశాలను ఆకస్మిక తనిఖీ చేసిన మండల కాంగ్రెస్ అధ్యక్షుడు హమీద్

మెనూ ప్రకారం భోజనం వడ్డించాలని కాంగ్రెస్ మండల అధ్యక్షుడు హమీద్ అన్నారు. శుక్రవారం గంభీరావుపేట మండల కేంద్రంలోని కేజీబీవీ పాఠశాలను ఆకస్మిక తనిఖీ చేసి విద్యార్థులతో మాట్లాడి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా హమీద్ మాట్లాడుతూ విద్యార్థులు రుచికరమైన భోజనం వడ్డించడం లేదని మెనూ ప్రకారం ఇవ్వాల్సిన నాన్‌వెజ్, ఫ్రూట్స్, స్నాక్స్ క్రమంగా ఇవ్వడం లేదని భోజనం సరిగా పెట్టడం లేదని విద్యార్థులు ఆవేదన వ్యక్తం చేశారు. విద్యార్థులతో పాఠశాలలో పనులను చేయిస్తున్నారని, విద్యార్థులకు వచ్చే కిట్లను ఇవ్వడం లేదని వాపోయారు. ఇప్పటికైనా మెనూ ప్రకారం భోజనం వడ్డించాలని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షుడు గంగి స్వామి పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు పాపగారి రాజుగౌడ్, ఎన్ఎస్‌యూఐ మండల అధ్యక్షుడు గౌతమ్‌గౌడ్, నాయకులు పాల్గొన్నారు.

కరెంట్ కష్టాలు

ముదిరిపోతున్న నారు మడులు

ఆగమైతున్న రైతులు.. పట్టించుకోని అధికారులు


సబ్ స్టేషన్ 33/11కెవి


ముదిరి పోతున్న వరి నారు

నవతెలంగాణ - వీర్నపల్లి :

జులై మాసం మొదలైనా మోస్తరు వర్షాలు కురువక పోవడం. ఎండలు దంచికోట్టడతంతో నీటి జాడలు అడుగంటాయి. వ్యవసాయానికి బోరు బావులే దిక్కయ్యాయి. వీర్నపల్లిలో సాగులో కరెంటే ఆధారంగా మారింది. వీర్నపల్లిలో 33/11కేవి సబ్ స్టేషన్ పిటిఆర్ పడిపోవడంతో వారం రోజులుగా మరమ్మత్తులకు గురికావడంతో కరెంట్ కష్టాలు వేధిస్తున్నాయి. కరెంట్ ఎప్పుడు పోతుందో.. ఎప్పుడు ఉంటుందో తెలియకుండగా.. ఇప్పటికే పోసిన నారుమడులకు నీళ్ల పెట్టే దారి లేక ఎండిపోయే దుస్థితి వచ్చింది. నారు ముదిరి పోతున్నాయనీ అన్నదాతలు ఆందోళనకు గురవుతున్నారు.

ఇప్పటికే అరుద్ర కార్తే పూర్తయినా వన జాడలేకుండా పోయింది. జూలై5 వరకు మండలంలో 149.0 మిల్లీ మీటర్ల వర్షపాతం కురిసింది. జూన్ మాసంలో పంటల సాగు కోసం మే మాసం నుంచి నారు మళ్ల సిద్ధం చేసుకున్నారు. వర్షాలు జోరందుకుంటేనే సాగు ముందుకు సాగేట్లు కనిపిస్తోంది. రైతులు కరెంట్ ఎందుకు పోతుందని విద్యుత్ అధికారులకు ఫోన్ చేసి సమస్యను అడిగితే మమ్మలిని ఏం చేయమంటారు. పిటిఆర్ పోతుంది 25ఏండ్ల కిందట పిటిఆర్ పెట్టరు అని హెల్పర్లు చెబుతున్నారు.

గత ప్రభుత్వ హయాంలోనే కరెంట్ పోలేదు



కరెంట్ ఎప్పుడూ వస్తుందో ఎప్పుడూ పోతుందో తెలియడం లేదు. తరుచూ కరెంట్ పోతూ రావడంతో నాటు వేయడానికి దున్నాలి అంటే నీరు మడి పట్టడం లేదు. కరెంట్ కోతలతో బోరు మోటార్‌లు కాలిపోతున్నాయి. అధికారులు పట్టించుకోవడం లేదు. గత ప్రభుత్వం హయంలో కరెంట్ పోలేదు.

- బొడ పృధ్వీ, యువ రైతు

మళ్లీ కరెంట్ పోకుండా చూస్తాం

సబ్ స్టేషన్‌లో హెడ్ ఫీజ్ వైర్ పోవడం వలన కరెంట్ సమస్య ఏర్పడింది. నిన్న అందుబాటులో లేము. ఇకపై కరెంట్ పోదు. హెడ్ ఫీజ్ వైర్ కోరకు సిరిసిల్ల పంపించాం. రాగానే సమస్య పరిష్కారం అవుతుంది. మళ్లీ కరెంట్ పోకుండా చూస్తాం.

- పద్మలత, బోర్డు ఏఈ

అక్రమ అరెస్టులు అప్రజాస్వామికం

- గ్రూప్ పోస్టుల సంఖ్య పెంచాలి
- నిరుద్యోగులకు న్యాయం చేయాలి
- ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి మల్లారపు ప్రశాంత్

నవతెలంగాణ - సిరిసిల్ల టౌన్ :



అంబేద్కర్ చౌక్ వద్ద నిరసన వ్యక్తం చేస్తున్న ఎస్ఎఫ్ఐ నాయకులు

గ్రూప్స్ పోస్టుల సంఖ్య పెంపు, నిరుద్యోగుల సమస్యలను పరిష్కరించాలని కోరుతూ టీజీపీఎస్సీ ముట్టడికి తరలి వెళ్తున్న ఎస్ఎఫ్ఐ నాయకులను పోలీసుల అక్రమ అరెస్టు పట్ల ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి మల్లారం ప్రశాంత్ ఆగ్రహం వ్యక్తం చేశారు. శుక్రవారం స్థానిక అంబేద్కర్ చౌక్ వద్ద నిరసన వ్యక్తం చేసి అనంతరం మాట్లాడారు. కాంగ్రెస్ ఎన్నికల సమయంలో నిరుద్యోగులకు ఇచ్చిన హామీలను నెరవేర్చకుండా కాలయాపన చేస్తుందన్నారు. నిరుద్యోగుల సమస్యలను పరిష్కరించాలని కోరుతూ టీజీపీఎస్సీ ముట్టడికి తరలి వెళ్తున్న విద్యార్థి సంఘాల నాయకులను అరెస్టు చేయడం సరికాదన్నారు. అక్రమ అరెస్టులతో ఉద్యమాన్ని ఆపలేరని హెచ్చరించారు. ప్రభుత్వం స్పందించి గ్రూప్ పోస్టుల సంఖ్యను పెంచి, జాబ్ క్యాలెండర్ ప్రకటించాలన్నారు. సీఎం రేవంత్ రెడ్డి నిరుద్యోగుల సమస్యలపై న్యాయం చేయాలని, లేనియెడల రాష్ట్రవ్యాప్తంగా ఆందోళన చేపడుతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ నాయకులు, గ్రూప్స్ అభ్యర్థులు నిశాల్, దినేష్, రాంజే, రాజశేఖర్,రవి వర్మ, ఆదిత్య, అజయ్, రాజు, అభిలాష్, రాణు పాల్గొన్నారు.

ఇండియన్ గ్యాస్ ఏజెన్సీని రద్దు చేయండి

ఏజెన్సీ ఎదుట వినియోగదారులు ఆందోళన ధర్నా

నవతెలంగాణ - ముస్తాబాద్ :



గ్యాస్ ఆఫీస్ ఎదుట ధర్నా చేస్తున్న ఇండియన్ గ్యాస్ కస్టమర్లు

మండల కేంద్రంలో గల సరోజ ఇండియన్ గ్యాస్ ఏజెన్సీని వెంటనే రద్దు చేసి అక్రమముగా వసూలు చేసిన డబ్బులు వెంటనే తిరిగి ఇవ్వాలంటూ పోతుగల్ ఇండియన్ గ్యాస్ వినియోగదారులు, కాంగ్రెస్ నాయకుడు తోట ధర్మేందర్, బీజేపీ నాయకుడు కోళ్ల కృష్ణ సరోజా డిమాండ్ చేశారు. ఈ మేరకు శుక్రవారం ఇండియన్ గ్యాస్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. సరోజ ఇండియన్ గ్యాస్ కార్యాలయం సిబ్బంది అంటూ ఇద్దరూ వ్యక్తులు ఇంట్లో గ్యాస్ కనెక్షన్ ఉన్నదా ఉంటే రూ.240చెల్లించాలని చెల్లించకపోతే ప్రభుత్వం ఇచ్చే సబ్సిడీ మీకు రాదు అంటూ ఆ డబ్బులు మీ బ్యాంక్ అకౌంట్‌లో జమ కాదని చెప్పుతూ బలవంతంగా డబ్బులు వసూలు చేశారన్నారు. డబ్బులు కట్టినందుకు రిసిప్ట్ కూడా ఇచ్చారన్నారు. ఇలా డబ్బులు వసూలుచేస్తున్న విషయాన్ని కొంతమంది యువకులు డీఎస్‌వో దృష్టికి తీసుకెళ్లడంతో ఏలాంటి డబ్బులు వినియోగదారుడు చెల్లించనవసరం లేదని చెప్పడంతో అవాక్కయ్యారు. మా దగ్గర సరోజ ఇండియన్ గ్యాస్ ఏజెన్సీవారే అన్యాయంగా వసూలు చేస్తున్నారంటూ పోలీస్ స్టేషన్‌కు వినియోగదారులంతా వెళ్లారు. ఎస్సై లేకపోవడంతో ఆ పక్కనే ఉన్న సరోజ ఇండియా గ్యాస్ కార్యాలయం ఎదుట ఆందోళనకు దిగారు. సరోజ ఇండియన్ గ్యాస్ ఏజెన్సీని రద్దు చేయాలంటూ అక్రమంగా వసూలు చేసిన డబ్బులను తిరిగి ఇవ్వాలంటూ నినాదాలు చేశారు. విషయం తెలుసుకున్న సీఐ మొగలి చేరుకొని వినియోగదారులను శాంతపరిచారు. ఘటన స్థలానికి సివిల్ సప్లై డీటీ నవీన్ వచ్చి గ్యాస్ ఏజెన్సీ నిర్వాహకుల వ్యవహారంపై వినియోగదారులను అడిగి తెలుసుకున్నారు. వినియోగదారుల తరవున దామోదర్, కృష్ణ సివిల్ సప్లై డీటీకి ఫిర్యాదు చేశారు. సుమారుగా 18వేలకు పైగా గ్యాస్ కనెక్షన్లు ఉన్నాయని ఇలా అక్రమంగా వసూలు చేస్తే ఎలా అని మండిపడ్డారు. వినియోగ దారుల నుంచి వసూలు చేసిన డబ్బులు సరోజా ఇండియన్ గ్యాస్ ఏజెన్సీ నిర్వాహకులు తిరిగి ఇవ్వడంతో ఆందోళన విరమించారు.


వినియోగదారులను శాంతింప చేస్తున్న సీఐ

నిరుద్యోగులకు న్యాయం చేయాలి


ఎస్ఎఫ్ఐ కార్యకర్తలను అరెస్ట్ చేసి పోలీసు స్టేషన్ కు తరలించిన దశ్యం

నవతెలంగాణ - గంభీరావుపేట :

నిరుద్యోగులకు న్యాయం చేసి గ్రూప్స్ పోస్టులను పెంచాలని గ్రూప్స్ అభ్యర్థులు తలపెట్టిన టీజీ పీఎస్సి ముట్టడిలో భాగంగా అర్ధరాత్రి నుండి రాష్ట్ర వ్యాప్తంగా ఎస్ఎఫ్ఐ నాయకులను, నిరుద్యోగలను అరెస్టు చేయటం ఖండిస్తున్నామన్నారు. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ రాజన్న సిరిసిల్ల జిల్లా సహాయ కార్యదర్శి కళ్యాణ్ కుమార్ మాట్లాడుతూ అరెస్టలతో ఉద్యమాన్ని ఆపలేరని, గ్రూప్-1 పోస్టులకు మెయిన్స్ పరీక్ష రాయటం కోసం 1:100 గా అభ్యర్థులకు అవకాశం కల్పించాలన్నారు. గ్రూప్ 2,3 పోస్టులను పెంచి పరీక్షలకు సమయాన్ని పొడగించాలన్నారు. రాష్ట్రంలోని ఖాళీలపై శ్వేత పత్రాన్ని విడుదల చేసి జాబ్ క్యాలెండర్‌ను ప్రకటించాలని డిమాండ్ చేశారు. నిరుద్యోగుల సమస్యలపై స్పందించాలి లేని పక్షంలో ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో రాష్ట్ర వ్యాప్తంగా ఆందోళనలు చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో గ్రూప్స్ అభ్యర్థులు భరత్ కుమార్, సుతారి రాజు, శనిగరపు వెంకటేష్, సాయి కుమార్, రంజిత్ పాల్గొన్నారు.

కార్యకర్త కుటుంబాలకు అండగా ఉంటాం

నవతెలంగాణ - వీర్నపల్లి :


చెక్కు అందిస్తున్న నాయకులు

కార్యకర్తల కుటుంబాలకు అండగా ఉంటామని బీఆర్ఎస్ మండల అధ్యక్షులు గుజ్జుల రాజిరెడ్డి అన్నారు. వీర్నపల్లి మండలం గర్జనపల్లి గ్రామంలో న్యాత పెద్ద రాములు ఇటీవల ప్రమాదవశాత్తు మరణించడంతో ప్రమాద భీమా 2లక్షల చెక్కను బీఆర్ఎస్ మండల అధ్యక్షులు రాజిరెడ్డి మండల నాయకులతో కలసి కుటుంబ సభ్యులకు అందజేసి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో గ్రామశాఖ అధ్యక్షులు రాజు, ఎస్టీ సెల్ మండల అధ్యక్షుడు దర్సింగ్, మండల నాయకులు సురేష్ నాయక్, సంతోష్ నాయక్, చాంద్ పాషా, రంజిత్, రవి, ఉస్మాన్, చంద్రం, రామ స్వామి, సుధీర్, మల్లేశం, దేవ రాజు, దేవయ్య, శేఖర్, వినోద్ పాల్గొన్నారు.

అక్రమ అరెస్టులు సరికాదు

నవతెలంగాణ - వీర్నపల్లి :


గజ్జెల ప్రశాంత్

మండలం కేంద్రంలో శుక్రవారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో బీఎస్పీ మండల అధ్యక్షులు గజ్జెల ప్రశాంత్ మాట్లాడారు. నిరుద్యోగ యువత ఉద్యోగ కల్పనలో భాగంగా జాబ్ క్యాలెండర్‌ను ప్రభుత్వం విడుదల చేయాలన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా తలపెట్టిన తెలంగాణ పబ్లిక్ సర్వీసు కమిషన్ ముట్టడి కార్యక్రమాన్ని నిర్వీర్యం చేసి నిరుద్యోగ యువత కోసం ఉద్యమిస్తున్న విద్యార్థి సంఘాల నాయకులను, ప్రజాసంఘాల నాయకులను అరెస్టు చేయడం నిరుద్యోగుల గొంతు నొక్కడమేనన్నారు. గత పాలకుల వలె ప్రస్తుత పాలకులు కూడా అదే ధోరణిని అవలంభిస్తే చూస్తూ ఊరుకోబోమని హెచ్చరించారు. ప్రభుత్వం జాబ్ క్యాలెండర్ విడుదల చేసి, ఖాళీలను భర్తీ చేయాలన్నారు. అక్రమ అరెస్టులు చేసిన వారిని బేషరతుగా విడుదల చేయాలని డిమాండ్ చేశారు.

అక్రమ అరెస్టులతో పోరాటాలను ఆపలేరు

నవతెలంగాణ - సిరిసిల్ల టౌన్ :


పోలీస్ స్టేషన్‌లో నిరసన చేస్తున్న బీఆర్ఎస్‌వీ నాయకులు

అక్రమ అరెస్టులతో పోరాటాలను ఆపలేరని బీఆర్ఎస్వీ రాష్ట్ర నాయకులు కంచర్ల రవిగౌడ్ అన్నారు. నిరుద్యోగ సమస్యల పరిష్కరించాలని కోరుతూ టీజీపీఎస్సీ ముట్టడికి హైదరాబాద్ వెళ్తున్న బీఆర్ఎస్వీ నాయకులను పోలీసులు ముందస్తు అరెస్టు చేసి స్టేషన్‌కు తరలించారు. ఈ సందర్భంగా కంచర్ల రవి గౌడ్ మాట్లాడుతూ పోలీసులు అక్రమ అరెస్టుతో పోరాటాన్ని ఆపలేరన్నారు. గ్రూపు పోస్టులు సంఖ్యల పెంచి, జాబ్ క్యాలెండర్, మెగా డీఎస్సీ ప్రకటించి, జీవో 46రద్దు చేయాలని, నిరుద్యోగ భృతి వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు. అక్రమ అరెస్టులు ఎన్ని చేసినా విద్యార్థులు నిరుద్యోగుల పక్షాన బీఆర్ఎస్వీ అండగా ఉంటుందన్నారు. అరెస్టు అయినా వారిలో సబ్బనీ హరీష్, మట్టే శ్రీనివాస్, ఒగ్గు అరవింద్, వావిలాల సాయి, శ్రీనివాస్, చోటు, సాయి దీపక్, వెంకట రమణ, తదితరులు ఉన్నారు.

క్రీడలు మానసిక ఉల్లాసాన్నిస్తాయి

నవతెలంగాణ - కొనరావుపేట :


క్రీడా దుస్తులు పంపిణీ చేస్తున్న దశ్యం

క్రీడలు మానసిక ఉల్లాసాన్ని కలిగిస్తాయని బీజేవైఎం జిల్లా నాయకులు మిరియాల్ కర్ బాలాజీ అన్నారు. శుక్రవారం మండలంలోని వెంకట్రావు పేట గ్రామంలో జిల్లాస్థాయి క్రికెట్ పోటీల ప్రారంభంలో ఆయన పాల్గొన్నారు. అనంతరం కేపీఎల్ సీజన్-2 నైట్ రైడర్స్ టిం కి జెర్సీలు అందజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ యువత ఫోన్లు, డ్రగ్స్, గంజాయి బారిన పడకుండా చదువుల్లో క్రీడల్లో రాణించాలన్నారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు పాల్గొన్నారు.

ప్రజలకు సేవ చేస్తే గుర్తింపు


ఎంపిటిసిని సత్కరిస్తున్న గ్రామస్తులు

నవతెలంగాణ - కొనరావుపేట :

ప్రజలకు సేవ చేస్తే ప్రజా ప్రతినిధులకుగుర్తింపు ఉంటుందని ఎంపీటీసీ యాస్మిన్ పాషా అన్నారు. శుక్రవారం మండలంలోని బావుసాయిపేట గ్రామంలో ఎంపీటీసీ పదవి ముగింపు సందర్భంగా ఆమెకు గ్రామస్తులు ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ నాయకులను ప్రజలు గుర్తిస్తేనే నాయకులకు పదవులు వస్తాయని, పదవి ఉన్నా లేకున్నా ప్రజలతో ఉండి ప్రజా సమస్యల పరిష్కరిస్తేనే నాయకునికి గుర్తింపు వస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షులు ఈరోజు పాషా గ్రామస్తులు నాయకులు పాల్గొన్నారు

బాధిత కుటుంబానికి బియ్యం వితరణ

నవతెలంగాణ - సిరిసిల్ల టౌన్ :

సిరిసిల్ల పట్టణం సుందరయ్య నగర్‌లో నిరుపేద కుటుంబానికి చెందిన బీమనాతిని దేవమ్మ ఇటీవలే మృతి చెందగా, బాధిత కుటుంబానికి కౌన్సిలర్ కల్లూరి రాజు ఆధ్వర్యంలో 50కిలోల బియ్యం వితరణ చేశారు. ఆయనతో పాటు గడ్డం వెంకటేష్, ఎర్రం మల్లయ్య కొక్కుల నర్సయ్య,ఎర్రం రాజు, ఎర్రం మల్లయ్య,కోడూరి మల్లేశం, బింగి శ్రీధర్, గోక లక్ష్మీరాజాం, బొల్లి అంబదాస్, లింగంపెల్లి దేవయ్య, గూడెపు ఆంజనేయులు, బోయిని శ్రీనివాస్, గోక సురేష్ ఉన్నారు.

మనుమయ సంఘం కార్యవర్గం ఎన్నిక


నూతన కార్యవర్గంను సన్మానం చేస్తున్న సంఘు సభ్యులు

నవతెలంగాణ - గంభీరావుపేట :

మండల కేంద్రంలో మనుమయ సంఘం గౌరవ సలహాదారులు జోగయ్య, లక్ష్మీనారాయణ చారి, ముత్తయ్య, బాలకృష్ణయ్యాచారి ఆధ్వర్యంలో నూతన కార్యవర్గాన్ని శుక్రవారం ఎన్నుకున్నారు. గంభీరావుపేట మండల మనుమయ సంఘం అధ్యక్షుడుగా మిట్టపల్లి రాజాచారి, ఉపాధ్యక్షుడు చేపూరి అంజయ్యాచారి, ప్రధాన కార్యదర్శి మిట్టపల్లి ఆంజనేయులు చారి, జాయిన్ సెక్రటరీ మిట్టపల్లి బాలరాజ్ చారి, కోశాధికారి మిట్టపల్లి శ్రీనివాస్‌చారి ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా సంఘం అధ్యక్షులు మిట్టపల్లి రాజు మాట్లాడుతూ సంఘ అభివృద్ధికి తన వంతు కృషి చేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో మనుమయ సంఘం సభ్యులు పాల్గొన్నారు.

ప్రజా సంబంధాలతోనే గుర్తింపు


జెడ్పీటీసీకి సన్మానం

నవతెలంగాణ - చందుర్తి :

ప్రజా సంబంధాలతో మంచి గుర్తింపు ఉంటుందని జెడ్పీటీసీ నాగం కుమార్ అన్నారు. శుక్రవారంతో అయన పదవీ కాలం ముగియడంతో ఆయనను స్థానిక రైతు వేదిక వద్ద కాంగ్రెస్ కార్యకర్తలు ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గడిచిన ఐదేండ్లలో మండల ప్రజల్లో మంచి గుర్తింపు లభించిందని ఆదరించినవారికి కృతజ్ఞతతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

ప్రతి ఒక్కరూ బాధ్యత తీసుకొని చెట్లు నాటాలి

నవతెలంగాణ-జగిత్యాల



ప్రతి ఒక్కరూ బాధ్యత తీసుకొని చెట్లు నాటాలని జిల్లా కలెక్టర్ సత్య ప్రసాద్ అన్నారు. శుక్రవారం జగిత్యాల మండలం కల్లెడ గ్రామంలో ఫారెస్ట్ ఏరియాలో 75వ ఇందిరా వన మహోత్సవం కార్యక్రమం సందర్భంగా 45 లక్షల మొక్కలను జగిత్యాల జిల్లాకు టార్గెట్ చేయడం జరిగిందని కలెక్టర్ తెలిపారు. నేడు వెయ్యి మొక్కలు నాటడం జరిగిందన్నారు. ఆగస్టులోగా టార్గెట్‌ను పూర్తి చేసేందుకు ఏర్పాట్లు చేయడం జరిగిందని పేర్కొన్నారు. మొక్కలను నామ మాత్రం కాకుండా నాణ్యమైనవిగా, మొక్కలను రక్షించే విధంగా తగిన చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ (లోకల్ బాడీస్) రఘువరన్, జగిత్యాల ఆర్డీఓ మధు సుధన్, తదితరులు పాల్గొన్నారు.

పదవి విరమణ సన్మాన కార్యక్రమం

నవతెలంగాణ-సుల్తానాబాద్

ఎంపీపీ పొన్నమనేని బాలాజీ రావు పదవి విరమణ సన్మాన కార్యక్రమాన్ని శుక్రవారం కొదురుపాక గ్రామంలో నిర్వహించారు. ఈ సందర్భంగా బాలాజీ రావుకు శాలువాలతో సత్కరించి పూల బొకేలు అందించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ సెక్రెటరీ అఖిల, మాజీ ఎంపీటీసీ సటు ఉత్తం కుమారి, మండల నాయకులు పాల్గొన్నారు.

విద్యార్థులను ప్రోత్సహిస్తే అద్భుతాలు సృష్టిసారు

అల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత నరేందర్ రెడ్డి

నవతెలంగాణ- సుల్తానాబాద్



పాల్గొన్న నరేందర్‌రెడ్డి

విద్యార్థుల్లో దాగివున్న సృజనాత్మకతను వెలికితీస్తే అద్భుతాలు సృష్టిస్తారని అల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత నరేందర్‌రెడ్డి అన్నారు. శుక్రవారం సుల్తానాబాద్‌లోని అల్ఫోర్స్ పాఠశాలలో హౌస్ కెప్టెన్ వైస్ కెప్టెన్ల ప్రమాణ స్వీకార కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. విద్యార్థులను అన్ని రంగాల్లో తీర్చిదిద్దేందుకు నిష్ణాతులైన అధ్యాపకులచే విద్యాబోధనతో పాటు క్రీడరంగంలో కూడా అధిక ప్రాధాన్యతనిస్తున్నామన్నారు.

రెడ్డి సంఘం ఉమ్మడి మేడిపల్లి

మండల అధ్యక్షుడిగా నోముల నరసింహారెడ్డి

నవతెలంగాణ-మేడిపల్లి



ఉమ్మడి మేడిపల్లి మండల రెడ్డి సంఘం నూతన కార్యవర్గాన్ని కట్లకుంట అభ్యుదయరెడ్డి సంఘ భవనంలో శుక్రవారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా నోముల నరసింహారెడ్డి, ప్రధాన కార్యదర్శిగా మిట్టపల్లి రాజారెడ్డి, కోశాధికారిగా కాలగిరి రాజేందర్, కార్యవర్గ సభ్యులుగా ఏనుగు రమేష్ రెడ్డి,అన్నాడి జలపతిరెడ్డి, ఏనుగు నర్సింహారెడ్డి, కాటిపల్లి దశరథ రెడ్డి,అక్కిరెడ్డి తిరుపతిరెడ్డిలను ఎన్నుకున్నారు.

తెలంగాణ నిరుద్యోగులకు

మద్దతుగా దాసరి ఉష సత్యాగ్రహ దీక్ష

నవతెలంగాణ-పెద్దపల్లి

తెలంగాణ నిరుద్యోగులకు మద్దతుగా సత్యాగ్రహ దీక్ష చేపట్టినట్లు బీఆర్ఎస్ నాయకురాలు దాసరి ఉష తెలిపారు. నిరుద్యోగులకు ఉద్యోగాలు కావాలని కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ప్రశ్నించిన బిఆర్ఎస్ నాయకురాలు దాసరి ఉషాను శుక్రవారం అక్రమంగా హౌస్ అరెస్ట్ చేయడంతో ఇంట్లోనే సత్యాగ్రహ దీక్ష చేపట్టారు.

మంథని డివిజనల్ పంచాయతీ అధికారి సరెండర్

నవతెలంగాణ-పెద్దపల్లి

పెద్దపల్లి జిల్లా మంథని డివిజనల్ పంచాయతీ అధికారి ఎ.శంకర్‌ను కమిషనర్, పంచాయతీ రాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ, హైదరాబాద్ కార్యాలయానికి సరెండర్ చేస్తూ జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష ఉత్తర్వులు జారీ చేశారు. మంథని డివిజనల్ పంచాయతీ అధికారి ఎ.శంకర్ సేవలు సంతృప్తికరంగా లేవని భావించిన కలెక్టర్ ఆయనను సరెండర్ చేసి పెద్దపల్లి డివిజనల్ పంచాయతీ అధికారి వి. వేణు గోపాల్‌కు మంథని డివిజనల్ పంచాయతీ అధికారి పోస్టుకు ఇన్‌చార్జిగా నియమించారు.

నూతన చట్టాలపై విద్యార్థులకు అవగాహన

నవతెలంగాణ-కోరుట్ల

మహిళా సాధికారిత కేంద్రం ఆధ్వర్యంలో కోరుట పట్టణంలోని రామకృష్ణ కాలేజీలో మహిళా సాధికారిత (భారత న్యాయ సంహిత) నూతన చట్టాలపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా అడ్వకేట్ రాజేంద్ర ప్రసాద్ మాట్లాడుతూ.. చిన్న పిల్లలను, మహిళలను హింస చేస్తే వారికి కఠిన మైన శిక్షలు పడుతాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో మహిళా సాధికారిత సభ్యులు అశ్విని, లావణ్య, విద్యార్థులు పాల్గొన్నారు.

నీట్ పేపర్ లీకేజీపై సుప్రీంకోర్టు

న్యాయమూర్తితో విచారణ జరిపించాలి

పట్టభద్రుల ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి

నవతెలంగాణ-జగిత్యాలటౌన్



మాట్లాడుతున్న ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి

జిల్లా కేంద్రంలోని ఇందిరా భవన్‌లో నీట్ పరీక్ష పేపర్ లీకేజీపై ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ బీహార్‌లో ఒకే తరగతి గదిలో పరీక్ష రాసిన ఆరుగురు విద్యార్థులకు 720/720 మార్కులు రావడంతో పేపర్ లీకేజ్‌పై అనుమానాలు తలెత్తాయి అని అన్నారు. నీట్ పరీక్ష పేపర్ లీకేజీపై సుప్రీం కోర్ట్ న్యాయమూర్తితో విచారణ చేపట్టాలని డిమాండ్ చేశారు.

పార్కులను, పబ్లిక్ ప్రదేశాలను సుందరికరించాలి

మున్సిపల్ కమిషనర్ మోహన్

నవతెలంగాణ - మెట్‌పల్లి




అంబేద్కర్ పార్క్ సుందరికరణను పరిశీలిస్తున్న కమిషనర్

మెట్‌పల్లి మున్సిపాలిటిలోని పబ్లిక్ ప్రదేశలైన పార్కులు, నేషనల్ హైవే మధ్యగల చెట్లను సర్వాంగసుందరంగా తీర్చిదిద్ది ఆహ్లాదకరంగా ఉంచాలని మున్సిపల్ సిబ్బందికి సూచించారు. శుక్రవారం వనమహోత్సవంలో భాగంగా పట్టణంలోని అంబేద్కర్ పార్క్, కుబుసం కుంట, నేషనల్ హైవేపై నాటిన మొక్కలను పరిశీలించారు. నాటిన మొక్కలను సంరక్షిస్తూ, పార్కుల్లో, డివైడర్ మధ్యలో అందమైన మొక్కలను నాటాలన్నారు. కార్యక్రమంలో ఇన్‌చార్జి సానిటరీ ఇన్స్పెక్టర్ గుర్రం రత్నాకర్, ఎన్విరాన్మెంట్ ఇంజనీర్ విష్ణు, ముజీబ్ ,నిజాం, అశోక్, నరేష్, జనార్ధన్ పాల్గొన్నారు.

పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి

నవతెలంగాణ-మల్లాపూర్



సూచనలిస్తున్న ఎంపీ ఓ జగదీష్

గ్రామాలలో ప్రతి ఒక్కరూ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని మండల పంచాయతీ అధికారి తండా జగదీష్ అన్నారు. శుక్రవారం మండలంలోని వివి రావు పేట గ్రామంలో డ్రై డే కార్యక్రమంలో భాగంగా ఇంటింటికి తిరుగుతూ ప్రజలకు సూచనలు చేశారు. కార్యక్రమంలో గ్రామ కార్యదర్శి సురేష్, ఏఎన్ఎం కోమల, ఆశ వర్కర్ శారద, ఫీల్డ్ అసిస్టెంట్ లావణ్య పాల్గొన్నారు.

అవార్డు గ్రహీతకు ఘన సన్మానం

నవతెలంగాణ-మల్లాపూర్



సన్మానిస్తున్న అసోసియేషన్ సభ్యులు

మండలంలోని రేగుంట గ్రామానికి చెందిన ఆర్ఎంపీ గానవేణి మల్లేష్ ఇటీవల జాతీయ నంది అవార్డు స్వీకరించగా ఆర్ఎంపి, పిఎంపి అసోసియేషన్ మండల అధ్యక్షుడు లక్ష్మీ నరసయ్య శుక్రవారం ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో మండల కోశాధికారి గుండా నరేందర్, గౌరవ అధ్యక్షులు కాశినాథ్, క్రమ శిక్షణ కమిటీ చైర్మన్ చెట్పల్లి గంగాధర్, పళ్ళికొండ శ్రీనివాస్, కట్కామ్ శంకర్ రుద్ర రాంబాబు పాల్గొన్నారు.

అటవీ భూమి ఆక్రమణ?

- రాత్రికి రాత్రే యంత్రాలతో చదును
- పట్టించుకోని అటవీశాఖ అధికారులు

నవతెలంగాణ - మెట్‌పల్లి



అటవీ భూమిని చదును చేసిన ప్రదేశం

మెట్‌పల్లి మండలంలోని ఆత్మనగర్ ,రామ లచ్చక పేట గ్రామ శివారులోని చిన్నగుట్ట అటవీ ప్రాంతాన్ని కొందరు అక్రమార్కులు రాత్రికి రాత్రే చదును చేస్తూ అటవీ భూమిని దర్జాగా అక్రమిస్తున్నారు. ప్రభుత్వం అటవీశాఖ, ఉపాధిహామీ పథకాల ద్వారా నాటించిన చెట్లను సైతం తొలగించి మరి భూమిని చదును చేస్తున్నా సంబధిత అధికారులు పట్టించుకోవడం లేదు. ఆయా గ్రామాలకు చెందిన కొందరు భూ ఆక్రమణ దారులు అటవీ ప్రాంతాన్ని జేసిబి, ట్రాక్టర్ల సహాయంతో పచ్చని మొక్కలను తొలగించి మరీ అటవీ భూమిని చదును చేస్తున్నారు. భూ ఆక్రమణదారుల్లో కొందరికి రాజకీయ పలుకుబడి ఉండగా మరికొందరికి అటవీ శాఖ అధికారుల అండ దండలు ఉన్నాయని గ్రామస్తులు ఆరోపిస్తున్నారు. ఇలా చదును చేసిన భూమిని కొందరు అమాయకులకు కట్టబెట్టి అందినకాడికి దండుకుటున్నారనీ ఆయా గ్రామాల్లో చర్చ జరుగుతుంది. ఇటీవలే ఆత్మనగర్ గ్రామంలో అమత్ సరోవర్ వద్ద కొందరు చెట్లను తొలగించి చదును చేసిన అధికారులు వారి పట్ల కఠినంగా వ్యవహరించక పోవడంతో ,మళ్ళీ మరోచోట అటవీ భూమిని చదును చేశారని గ్రామస్తులు అంటున్నారు. ఇలాంటి వారిని కఠినంగా శిక్షించాలని అటవీ,రెవిన్యూ శాఖల ఉన్నతాధికారులను వేడుకుంటున్నారు.అటవీ భూమిని చదును చేసిన వారిని కఠినంగా శిక్షిస్తేనే మరొకరు అటవీ భూమి ఆక్రమణకు గురికాకుండా అరికట్టవచ్చంటున్నారు.

గుడిసెలు వేసుకున్న వారికి ఇండ్ల పట్టాలు ఇవ్వాలి

నవతెలంగాణ-కోరుట్ల



వినతి పత్రం అందజేస్తున్న నాయకులు

పట్టణంలోని జమ్మిగద్దె వద్ద గుడిసెలు వేసుకున్న ప్రతి ఒక్కరికీ ఇంటి స్థలం ఇవ్వాలని ఆర్‌డిఓకు సీపీఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యులు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా రాష్ట్ర కమిటీ సభ్యులు లెల్లెల బాలకృష్ణ మాట్లాడుతూ.. కోరుట్ల పట్టణ శివారు ప్రాంతమైన సంఘం రోడ్డు జమ్మి గద్దె వద్ద గల సర్వేనెంబర్ 923లోని 52 ఎకరాల ప్రభుత్వ భూమిలో గుడిసె వేసుకున్న ప్రతి ఒక్కరికి ఇంటి స్థలం ఇచ్చి పట్టాలు ఇవ్వాలని, ఇంటి నిర్మాణానికి ఇందిరమ్మ ఇల్లు పథకం ద్వారా రూ.10 లక్షల సాయం అందించాలన్నారు. 2024 ఫిబ్రవరి 16వ తేదీ తెల్లారి జామున 3గంటలకు పూలే అంబేద్కర్‌నగర్‌లో పోలీసులు, రెవిన్యూ సిబ్బంది పేదలు వేసుకున్న గుడిసెలు పక్కా గృహాలను దౌర్జన్యంగా బుల్డోజర్లు, ట్రాక్టర్లు ఒక ప్రోక్లైనర్లతో కూల్చి వేసిన దానిలో జరిగిన నష్టపరిహారాన్ని పేదలకు అందించాలన్నారు. ఇళ్ల స్థలాల పోరాట కమిటీ నాయకులపై అక్రమంగా పెట్టిన కేసులను ఎత్తివేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు తిరుపతి నాయక్, పోరాట కమిటీ కన్వీనర్ నదియా సుల్తానా నాయకులు కుంచెం శంకర్, కడకుంట్ల నాగరాకు, పూలే అంబేద్కర్ నగర్ ఇళ్లస్థలాల పోరాట కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

విశ్వభారతి విద్యార్థులకు బహుమతులు ప్రదానం

నవతెలంగాణ-రామగుండం



బహుమతి అందుకుంటున్న విద్యార్థులు

సెమ్స్ ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో జాతీయ, రాష్ట్ర స్థాయిలో నిర్వహించిన ఒలంపియాడ్ పరీక్షల్లో రామగుండం ఎన్టీపీసీలోని విశ్వభారతి విద్యాసంస్థల విద్యార్థులు తమ ప్రతిభ చాటారు. ఈ మేరకు గురువారం రాత్రి హైదరాబాద్ రవీంద్రభారతిలో నిర్వహించిన బహుమతి ప్రదానోత్సవంలో ఆ విద్యార్థులు జాతీయస్థాయి, రాష్ట్రస్థాయి బహుమతులను అందుకున్నారు. సెమ్స్ కన్వీనర్ అరకాల రామచంద్రారెడ్డి, కో కన్వీనర్ ఎస్ఎన్‌రెడ్డి, నటులు కే.వి ప్రదీప్ చిన్నారులకు బహుమతులను అందజేశారు. విశ్వభారతి 8 వతరగతి విద్యార్థులు జే. వెంకట నారాయణ జాతీయ స్థాయిలో మొదటి బహుమతి సాధించగా ఎం అక్షయ రెండో బహుమతి, పులి నిక్షిప్త స్టేట్ థర్డ్ బహుమతులు సాధించారు. 5వ తరగతి విద్యార్థి వివేష్ స్టేట్ ఫస్ట్, 7వ తరగతి అమ్రిన్ స్టేట్ సెకండ్, మూడో క్లాస్ విద్యార్థులు నూరుద్దీన్ స్టేట్ సెకండ్, అలీజా థర్డ్, నాలుగో తరగతి విద్యార్థి సారా ఫాతిమా స్టేట్ థర్డ్, తొమ్మిదో తరగతి సహిస్తామహావీన్ స్టేట్ ఎనిమిదో ర్యాంకులు సాధించారు. లక్షల మంది విద్యార్థులు పోటీపడిన జాతీయ, రాష్ట్ర స్థాయి పోటీల్లో ప్రతిభచాటిన విద్యార్థులను విశ్వభారతి విద్యాసంస్థల చైర్మన్ బందారపు యాదగిరి గౌడ్, హెడ్మాస్టర్ తిరుపతి గౌడ్ నోయల్ జోసెఫ్, ప్రిన్సిపాల్ ప్రవీణ్ కుమార్, ఇతర అధ్యాపకులు అభినందించారు.

స్టాప్ డయేరియా క్యాంపెయిన్‌ను విజయవంతంగా నిర్వహించాలి

స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ జే.అరుణశ్రీ

నవతెలంగాణ-పెద్దపల్లి




సమావేశంలో మాట్లాడుతున్న అదనపు కలెక్టర్

జిల్లాలో స్టాప్ డయేరియా క్యాంపెయిన్‌ను విజయవంతంగా నిర్వహించాలని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ జే.అరుణశ్రీ అన్నారు.శుక్రవారం స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ జే.అరుణశ్రీ సమీకత జిల్లా కలెక్టరేట్‌లో స్టాప్ డయేరియా క్యాంపెయిన్ నిర్వహణపై సంబంధిత అధికారులతో సమీక్షించారు. జిల్లాలో స్టాప్ డయేరియా నిర్వహణ ప్రణాళికను డిఎంహెచ్ఓ డాక్టర్ కె. ప్రమోద్‌కుమార్, డిప్యూటీ డిఎంహెచ్ఓ కృపా బాయిలిలు వివరించారు. జిల్లాలో 5 సంవత్సరాల లోపు ఉన్న 62,700 మంది పిల్లలకు ఓఆర్ఎస్ ప్యాకెట్లు పంపిణీ చేస్తామని, ఇందు కోసం జిల్లాలో 93,600 ఓఆర్ఎస్ ప్యాకెట్లు, అదే విధంగా డయేరియాతో బాధపడే వారికి జింక్ ట్యాబ్లెట్స్ అందించేందుకు గాను 13,300 జింక్ ట్యాబ్లెట్లు అందుబాటులో ఉంచామని తెలిపారు. ఈ సందర్భంగా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ జే.అరుణశ్రీ మాట్లాడుతూ, జూలై 1 నుంచి ఆగస్టు 31 వరకు స్టాప్ డయే రియా క్యాంపెయిన్ జిల్లాలో పకడ్బందీగా అమలు చేయాలని అన్నారు. ఈ కార్య క్రమంలో జిల్లా ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ రమాకాంత్, జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి రవీందర్ , జిల్లా పంచాయతీ అధికారి ఆశాలత, మున్సిపల్ కమీషనర్లు, డిప్యూటీ డెమో వెంకటేశ్వర్లు, సంబంధిత అధికారులు, పాల్గొన్నారు.

మంత్రి శ్రీధర్‌బాబును విమర్శించే స్థాయి మీకు లేదు

- మరోసారి విమర్శలు చేస్తే ఊరుకునేది లేదు
- కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షులు చొప్పరి సదానందం

నవతెలంగాణ-ముత్తారం:



మాట్లాడుతున్న కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షులు

రాష్ట్ర ఐటి, పరిశ్రమలు, శాసన సభ వ్యవహారాల శాఖ మంత్రి శ్రీధర్‌బాబును విమర్శించే హక్కు మాజీ ఎమ్మెల్యే మాజీ జడ్పి చైర్మన్ పుట్ట మధూకర్‌కు లేదని కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షులు చొప్పరి సదానందం, మండల అధ్యక్షుడు దొడ్డ బాలాజీ అన్నారు. ముత్తారం మండల కేంద్రంలో శుక్రవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. ఇటీవల కూలిన ఓడేడు బ్రిడ్జి గర్డర్లపై మాజీ జెడ్పీ చైర్మన్ పుట్ట మధుకర్ చేస్తున్నటువంటి వ్యాఖ్యలు సరైనవి కావని తెలిపారు. బిఆర్ఎస్ హయాంలో మీరు ఎమ్మెల్యేగా ఉన్నప్పుడు కొబ్బరికాయ కొట్టిన అనంతరమే సదరు కాంట్రాక్టుతో కమిషన్ కావాలని అతనిని బెదిరించినది మీరు కాదా అని ప్రశ్నించారు. మూడు నెలల క్రితం బ్రిడ్జి గర్డర్లు కూలిన అనంతరం మంత్రి శ్రీధర్ బాబు ముత్తారం మండల నాయకులు తెలియజేయగానే సంబంధిత అధికారులను పిలిపించి, బ్రిడ్జికి అయ్యే ఖర్చు ఎంత అని కొత్త ఎస్టిమేంట్ 63 కోట్లుగా తయారు చేశారని తెలిపారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చాక బ్రిడ్జి కూలిన నుండి ఇప్పటివరకు మేము ఒక్క మట్టి పెల్ల పని కూడా ఆ బ్రిడ్జిపైన చేయలేదని అన్నారు. ఏరోజు అయినా ఆ బ్రిడ్జి యొక్క నాసిరకం గురించి మీ వంతుగా ఏ ఒక్క రోజైనా సంబంధిత కాంట్రాక్టర్‌తో మాట్లాడవా అని పుట్ట మధూకర్‌ను ప్రశ్నించారు. సమావేశంలో ముత్తారం మండల మహిళా అధ్యక్షురాలు గోవిందుల పద్మా ఆనంద్, కిసాన్ సెల్ మండల అధ్యక్షుడు గాదం శ్రీనివాస్, గ్రామ శాఖ అధ్యక్షుడు అనుముసమ్మయ్య, ముత్తారం మండల సోషల్ మీడియా ఇన్‌చార్జ్ కోల విజయ్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పాల్గొన్నారు.

లయన్స్ క్లబ్ సేవలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలి

కాంగ్రెస్ పార్టీ కోరుట్ల నియోజకవర్గ ఇన్‌చార్జి జువ్వాడి నర్సింగారావు

నవతెలంగాణ-మల్లాపూర్



శిబిరాన్ని ప్రారంభిస్తున్న జువ్వాడి నర్సింగారావు

లయన్స్‌క్లబ్ సేవలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కాంగ్రెస్ పార్టీ కోరుట్ల నియోజకవర్గం ఇన్‌చార్జి జువ్వాడి నర్సింగరావు అన్నారు. శుక్రవారం మండలంలోని ముత్యంపేట గ్రామంలో ఏర్పాటు చేసిన లయన్స్ క్లబ్ ఉచిత కంటి వైద్య శిబిరాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మల్లాపూర్ లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ప్రజలకు విస్తృతంగా సేవలను అందిస్తున్నామన్నారు. ఈ శిబిరంలో సుమారు 100 మంది రోగులకు పరీక్షలు నిర్వహించి 80 మంది రోగులను కంటి శస్త్ర చికిత్స నిమిత్తం రేకుర్తి కంటి దావకానకు తరలించినట్లు పేర్కొన్నారు. ఇక్కడ లయన్స్ క్లబ్ అధ్యక్షుడు తోట రాజారాం, సెక్రటరీ సుతారి రాజేందర్, ట్రెజరర్ మార్గం రాజేశ్వర్, మాజీ అధ్యక్షుడు కనుక సంజీవ్, రుద్ర రాంప్రసాద్ తదితరులు ఉన్నారు.

విశ్వబ్రాహ్మణులకు ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటు చేయాలి

నవతెలంగాణ-ఓదెల



అధ్యక్షుడిని సన్మానిస్తున్న నాయకులు

మండల కేంద్రంలో ఓదెల మండల విశ్వబ్రాహ్మణ సంఘం అధ్యక్షుడు నాగవల్లి ఈశ్వర్, శ్రీమన్నారాయణ, నూతి శంకర్, బ్రాహ్మండ్లపల్లి రవీంద్రచారి ఆధ్వర్యంలో గ్రామ విశ్వబ్రాహ్మణ సంఘానికి ఎన్నికలు నిర్వహించారు. ఈ ఎన్నికల్లో అధ్యక్షుడిగా నూతి సత్యనారాయణను, ఉపాధ్యక్షుడిగా నాగుల మల్యాల రమేష్‌చారి, ప్రధాన కార్యదర్శిగా తాటికొండ వెంకటేశ్వర్లు, కోశాధికారిగా నాగుల మల్యాల లక్ష్మణచారిని ఓటింగ్ ద్వారా ఎన్నుకున్నారు. ఈ సంఘానికి సలహాదారులుగా పోలోజు రమేష్, బ్రాహ్మడ్లపల్లి భీమయ్యను నియమించారు. అనంతరం నూతనంగా ఎన్నికైన అధ్యక్షుడు మాట్లాడుతూ.. సంఘానికి ఎల్లప్పుడూ నా సహాయ సహకారాలు అందిస్తానన్నారు. అధ్యక్షుడ్ని సంఘ నాయకులు శాలువాతో ఘనంగా సన్మానించారు. విశ్వబ్రాహ్మణులకు ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటు చేసి 50 ఏళ్లు నిండిన ప్రతి విశ్వబ్రాహ్మణునికి పెన్షన్ మంజూరు చేసి,సబ్సిడీ కింద పనిముట్లు అందజేయాలని స్థానిక ఎమ్మెల్యే ను,రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో బి సత్యనారాయణ,ఎన్ శ్రీనివాస్, రమణాచారి, శ్రీరాముల శ్రీనివాస్, ప్రతాప్, రఘుపతి, మల్లయ్య, రాకేష్, రాజు,బాలకష్ణ,నూతి కష్ణ,రమేష్,ఏగ్రోజు నారాయణ, మహేందర్, ఈశ్వర్, వెంకటస్వామి, తాటికొండ శంకరయ్య, రామయ్య, దశరథం తదితరులు పాల్గొన్నారు.

పరిసరాల పరిశుభ్రత పాటించాలి

సుల్తానాబాద్ మున్సిపల్ చైర్మన్ గాజుల లక్ష్మీ రాజమల్లు

నవతెలంగాణ-సుల్తానాబాద్

పరిసరాల పరిశుభ్రతను ప్రతి ఒక్కరూ బాధ్యతగా స్వీకరించాలని సుల్తానాబాద్ మున్సిపల్ చైర్మన్ గాజుల లక్ష్మి రాజమల్లు అన్నారు. శుక్రవారం మున్సిపల్ పరిధిలో డ్రై డే - ఫ్రైడే సందర్భంగా పలు కాలనీల్లో తిరుగుతూ ఇంట్లో ఉన్న నిలువ నీరును తొలగించారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మెన్ బిరుదు సమత, స్థానిక కౌన్సిలర్లతో పాటు వార్డ్ ఆఫీసర్లు మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

రామగుండం నగరాన్ని సుందరంగా తీర్చిదిద్దేందుకు సహకరించాలి

ఎమ్మెల్యే మక్కాన్‌సింగ్ రాజ్‌ఠాకూర్

నవతెలంగాణ-గోదావరిఖని:



మొక్కలు పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే

రామగుండం సుందరమైన, పరిశుభ్ర నగరంగా తీర్చిదిద్దడానికి ప్రజలు, అధికారులు స్వచ్ఛందంగా సహకరించాలని ఎమ్మెల్యే మక్కాన్‌సింగ్ రాజ్‌ఠాకూర్ కోరారు. డివిజన్ సందర్శన కార్యక్రమంలో భాగంగా శుక్రవారం రామగుండం కార్పొరేషన్ 26వ డివిజన్ అడ్డగుంటపల్లి, సాధనా నగర్, దుర్గా నగర్, మార్కండేయ కాలనీ తదితర ప్రాంతాల్లో ఎమ్మెల్యే సందర్శించారు. ఈ కార్యక్రమంలో రామగుండం నగర మేయర్ బంగి అనిల్‌కుమార్, మున్సిపల్ కమిషనర్ సిహెచ్ శ్రీకాంత్, కార్పొరేటర్లు మంచికట్ల దయాకర్, మహంకాళి స్వామి, బొంతల రాజేష్, ముస్తాఫా, కో ఆప్షన్ సభ్యులు పాల్గొన్నారు.

గౌతమీ నగర్‌లో ఏక్ పేడ్ మా కే నామ్

నవతెలంగాణ-గోదావరిఖని:



మొక్క నాటుతున్న సొమారపు లావణ్య

భారతీయ జనసంఘ్ వ్యవస్థాపకులు, జాతీయవాది డాక్టర్ శ్యాంప్రసాద్ ముఖర్జీ జయంతి, వర్ధంతి కార్యక్రమాల్లో భాగంగా ప్రధాని నరేంద్ర మోడీ పిలుపు మేరకు గోదావరిఖని గౌతమీనగర్ బూత్‌లో బిజెపి రాష్ట్ర మహిళా మోర్చ కార్యవర్గ సభ్యురాలు సొమారపు లావణ్య అరుణ్‌కుమార్ ఆధ్వర్యంలో ఏక్ పేడ్ మా కే నామ్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా గౌతమీ నగర్ బూత్ పరిధిలో మొక్కలు నాటారు.

బిజెపి ఓబిసి మోర్చా మాజీ పెద్దపల్లి జిల్లా అధ్యక్షులు పిడుగు కృష్ణ ఆధ్వర్యంలో రామగుండం కార్పొరేషన్ 10వ డివిజన్ స్థానిక రాంమందిర్ ఏరియాలోని కోదండ రామాలయం టెంపుల్ ఆవరణలో, అదేవిధంగా 26వ డివిజన్ మార్కండేయకాలనీలో ఏక్ పేడ్ మా కే నామ్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బిజెపి రామగుండం ఇన్‌ఛార్జి కందుల సంధ్యారాణి హాజరై ఈ సందర్భంగా మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో పక్షోత్ర కార్యక్రమ పెద్దపల్లి జిల్లా ఇన్‌ఛార్జి క్యాతం వెంకటరమణ, మాజీ జిల్లా కార్యదర్శి జక్కుల నరహరి, జనగామ మండల అధ్యక్షులు గుండెబోయిన భూమయ్య పాల్గొన్నారు.

ప్రజాసేవకు పునరంకితం అవుతాం

జిల్లా పరిషత్ చైర్ పర్సన్ దావ వసంత

నవతెలంగాణ-జగిత్యాల



మాట్లాడుతున్న దావ వసంత

పదవులు ఉన్న లేకున్నా అంతకు మించిన రెట్టింపు ఉత్సాహంతో ప్రజాసేవకు పునరంకితం అవు తామనని జగిత్యాల జిల్లా పరిషత్ అధ్యక్షురాలు దావ వసంత సురేష్ అన్నారు. జగిత్యాల జిల్లా కేంద్రంలోని జెడ్పి క్యాంప్ కార్యాలయంలో జిల్లా పరిషత్ సభ్యులతో కలిసి శుక్రవారం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా దావ వసంతసురేష్ మాట్లాడుతూ.. బీఆర్ఎస్ పదేళ్ల తెలంగాణ పాలనలో సబ్బండా వర్గాలకు సుముచిత న్యాయం జరిగిందన్నారు. ఈ సమావేశంలో జెడ్పీటీసీలు మహేష్, రామ్మోహన్ రావు,భారతి రమేష్ తదితరులు పాల్గొన్నారు.

వాసవి క్లబ్ ఆధ్వర్యంలో ప్రభుత్వ స్కూల్లో నోట్ బుక్స్ వితరణ



నవతెలంగాణ -సుల్తానాబాద్

వాసవి క్లబ్ ద్వారా అనేక సేవా కార్యక్రమాలను చేపట్టడం జరుగుతుందని వాసవి క్లబ్ అధ్యక్షుడు అక్కినపల్లి సత్యనారాయణ అన్నారు. శుక్రవారం సుల్తానాబాద్ ప్రభుత్వ జిల్లా పరిషత్ హై స్కూల్‌లో వాసవి క్లబ్ ఆధ్వర్యంలో 120 మంది విద్యార్థులకు నోట్ బుక్స్ , పెన్నులు వితరణ చేశారు. ఈ కార్యక్రమంలో స్కూల్ ప్రధాన ఉపాధ్యాయురాలు శారదా, ఇంటర్నేషనల్ ప్రోగ్రాం కోఆర్డినేటర్ ఎల్లంకి రాజన్న పాల్గొన్నారు.

IN THE COURT OF HON'BLE II Addl. JUNIOR CIVIL JUDGE AT KARIMNAGAR
O.S.No.(492) of 2022

Between:-
Balmuri Ramana Rao ...Plaintiff
And
Erra Jeevan & others ...Defendants

To,
D-6]. Gangadi Sanjeeva Reddy, S/o. Thirupathi Reddy, age:- 33 years, occp:- Private employee, R/o. H.No. 19-1-73, Markendeya Colony, Godavarikhani village and mandal of Peddapally district.

Whereas the above named plaintiffs filed a suit for Declaration of Title and Perpetual Injunction in respect of land Ac. 0-36 guntas in **Sy.No. 58H/3/1/2** and Ac. 0- 10 guntas in **Sy.No. 58H/3/1/1** to the total extent of Ac. 1-06 guntas a compact block situated at Mogdumpur village of Karimnagar mandal and district against you.

Take notice that the above case is **posted to 11-7-2024** for your appearance. Therefore you are required to attend the above said Court on the said date at **10-30 a.m.** without fail. Otherwise the matter will be heard and decided according to law.

// By order of the Court //
Sd/-
B. HARSHAWARDHAN REDDY
ADVOCATE
3-7-276, Vavilalapally,
KARIMNAGAR.
Cell: 90597 20100, 81211 44616

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
9
కరీంనగర్
శనివారం | జులై 06, 2024 | www.navatelangana.com

స్కూల్ ఫీజులు తగ్గించాలి

సీఐటీయూ నాయకుడు మచ్చ నరేష్

నవతెలంగాణ - కరీంనగర్

ప్రయివేట్ స్కూల్ ఫీజులు తగ్గించాలని సీఐటీయూ నాయకులు మచ్చ నరేష్ అన్నారు. శుక్రవారం కరీంనగర్‌లో సీఐటీయూ ఆధ్వర్యంలో ముద్రించిన కరపత్రాలు విజయవంతంగా పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. టీచింగ్, నాన్ టీచింగ్ స్టాఫ్ ఉద్యోగులకు వేతనాలు పెంచాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ నాయకులు యాసర్ల రాకేష్ తదితరులున్నారు.



కరపత్రాలు పంపిణీ చేస్తున్న సీఐటీయూ నాయకుడు

హైలెవల్ బ్రిడ్జి నిర్మాణానికి మోక్షం ఎప్పుడో..

- రైల్వేగేట్ వద్ద పొంచి ఉన్న ప్రమాదం
- పట్టించుకోని రైల్వేశాఖ
- గేటు పడి అవస్థ పడుతున్న ప్రయాణికులు
- అండర్ గ్రౌండ్ బ్రిడ్జిల నిర్మాణంలోనూ నిర్లక్ష్యమే

నవతెలంగాణ - గంగాధర

రైల్వేలైన్ నిర్మాణం పనులు పూర్తయ్యి రెండు దశాబ్దాలు గడుస్తున్నా గంగాధర చౌరస్తా సమీపంలోని తుర్కాసినగర్ రైల్వేగేట్ వద్ద హైలెవల్ బ్రిడ్జి నిర్మాణానికి మాత్రం మోక్షం లభించడం లేదు. 20ఏండ్ల క్రితం కరీంనగర్ నుండి జగిత్యాలకు తొలుత రైల్వేలైన్ నిర్మాణం పనులు పూర్తి కాగా, ఆ తర్వాత జగిత్యాల నుండి నిజామాబాద్ వరకు మెల్లిమెల్లిగా పనులు పూర్తి అయ్యాయి. గతంలో కరీంనగర్ నుండి జగిత్యాల వరకు పుష్‌పుల్ రైలు మాత్రమే నడవగా, ప్రస్తుతం కరీంనగర్ నుండి నిజామాబాద్‌కు, నిజామాబాద్ నుండి



కరీంనగర్‌తోపాటు అనేక ప్రాంతాలకు గూడ్స్, ప్యాసింజర్ రైళ్లు పదుల సంఖ్యలో నడుస్తున్నాయి. దీంతో తుర్కాసినగర్ రైల్వేగేటు వద్ద రైలు వచ్చి వెళ్లే ప్రతిసారి గేట్ పడడంతో ఆర్టీసీ బస్సులు, లారీలు, పలు రకాల వాహనాలు గంటల కొద్ది నిలిచిపోతున్నాయి. ఈ రైల్వేగేటు జగిత్యాల-కరీంనగర్ ప్రధాన రహదారిపై ఉండడం వల్ల గేటు పడిన ప్రతిసారి ఆయా ప్రాంతాలకు వెళ్లే వాహనాలు పెద్ద ఎత్తున బారులు తీరి ప్రయాణికులు ఇబ్బంది పడుతున్నారు.



తుర్కాసినగర్ వద్ద గేట్ వేయడంతో బారులు తీరిన వాహనాలు

పెరిగిన రైళ్లు.. ప్రమాదంలో ప్రయాణికులు

ఒకటి, రెండు రైళ్లు వచ్చివెళ్లే ఈ రూట్లో రెండేండ్లుగా ప్యాసింజర్, గూడ్స్ రైళ్లు నడుస్తుండడం వల్ల తుర్కాసినగర్ రైల్వేగేట్ వద్ద ప్రజలు అవస్థ వర్ణాతీతంగా మారాయి. ప్రజల ఇబ్బందుల దృష్ట్యా ఇప్పటికే హైలెవల్ బ్రిడ్జి నిర్మాణం పనులు చేపట్టాల్సిన రైల్వేశాఖ అధికారులు పట్టింపు లేకుండా వ్యవహరిస్తున్నారనే ఆరోపణలు వస్తున్నాయి. తుర్కాసినగర్ రైల్వేగేటు వద్ద హైలెవల్ బ్రిడ్జి నిర్మాణం చేపట్టాలని ఎంపీ బండి సంజయ్‌కు ఈ ప్రాంత ప్రజలు, ప్రయాణికులు, నాయకులు అనేక వినతిపత్రాలు అందించారు. అయితే నిధులు మంజూరైనట్టు రైల్వేశాఖ అధికారులు చెపుతున్నా ఎన్ని నిధులు మంజూరయ్యాయి, ఎప్పుడు నిర్మాణం పనులు ప్రారంభం అవుతాయనే విషయంపై స్పష్టత లేదు.

అండర్ గ్రౌండ్ బ్రిడ్జిల నిర్మాణంలోనూ నిర్లక్ష్యమే

తుర్కాసినగర్ రైల్వేగేటు వద్ద హైలెవల్ బ్రిడ్జి నిర్మాణం చేపట్టాల్సి ఉండగా, కరీంనగర్ నుండి జగిత్యాల, నిజామాబాద్ వరకు గల అనేక గ్రామాల రైల్వేగేట్ల వద్ద నిర్మించాల్సిన అండర్ గ్రౌండ్ బ్రిడ్జి నిర్మాణాల్లోనూ రైల్వేశాఖ నిర్లక్ష్యంగానే వ్యవహరిస్తుంది. కరీంనగర్ నుండి జగిత్యాలకు వెళ్లే రైల్వేలైన్‌కు అనేక చోట్ల గేట్లను ఏర్పాటు చేశారు. ఈ గేట్ల వద్ద కూడా పెను ప్రమాదం చోటు చేసుకునే అవకాశాలు లేకపోలేదు. రామడుగు మండలం వెదిర, కరీంనగర్ మండలం కొత్తపల్లి, మల్యాల మండలం నమిలికొండ, కొండగట్టు, మల్యాలతోపాటు అనేక ప్రాంతాల్లోని రైల్వేగేట్ల వద్ద అండర్ గ్రౌండ్ బ్రిడ్జిలు నిర్మించాల్సి ఉంది. కాని రైల్వేశాఖ పట్టింపులేని దోరణిని అనుసరిస్తుండడంతో ఎప్పుడైన ఏదో ఓ సమయంలో ఆయా గేట్ల వద్ద ప్రమాదాలు చోటు చేసుకునే అవకాశాలు లేకపోలేదని ప్రజలు వాపోతున్నారు. కొండన్నపల్లి రైల్వేగేటు వద్ద నిర్మించినట్టుగా ప్రతి రైల్వేగేటు వద్ద అండర్ గ్రౌండ్ బ్రిడ్జిలు నిర్మించాలని ఆయా ప్రాంతాల ప్రజలు కోరుతున్నారు.

జిల్లా పరిషత్ ప్రత్యేక అధికారిగా కలెక్టర్‌కు అదనపు బాధ్యతలు



నవతెలంగాణ - కరీంనగర్

కరీంనగర్ జిల్లా పరిషత్ పాలకవర్గాలకు గురువారంతో గడువు ముగిసింది. దీంతో రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి జిల్లా పరిషత్ ప్రత్యేక అధికారిగా శుక్రవారం బాధ్యతలు స్వీకరించారు.

రన్నింగ్, లాంగ్ జంప్ పోటీలకు సిద్ధార్థ విద్యార్థులు

నవతెలంగాణ - కరీంనగర్



విద్యార్థులను అభినందిస్తున్న ప్రిన్సిపాల్

కరీంనగర్ జిల్లా అథ్లెటిక్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఈ నెల 4న స్థానిక స్పోర్ట్స్ స్కూల్‌లో సబ్ జూనియర్ విభాగంలో జిల్లా స్థాయిలో నిర్వహించిన రన్నింగ్ పోటీలలో భగత్‌నగర్‌లోని సిద్ధార్థ హైస్కూల్ విద్యార్థులు ఉత్తమ ప్రతిభ కనబరిచి రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికయ్యారు. అండర్-10 బాలికల విభాగంలో 300మీటర్ల రన్నింగ్ పోటీలలో 5వ తరగతి చదువుతున్న దేవాన్షి, జి.సాక్షర మొదటి స్థానం సాధించగా స్టాండింగ్ బ్రాడ్ జంప్ పోటీలో డి.అన్విత రెడ్డి మొదటి స్థానం సాధించి రాష్ట్రస్థాయిలో ఎంపికయ్యారు. వీరు జులై 7వ తేదీన హైదరాబాద్‌లో గచ్చిబౌలి పుల్లెల గోపిచంద్ అకాడమీలో జరగబోయే పోటీలలో పాల్గొననున్నారు. ఈ సందర్భంగా రాష్ట్రస్థాయిలో ఎంపికైన విద్యార్థులను చైర్మెన్ దాసరి శ్రీపాల్ రెడ్డి అభినందించారు. రాష్ట్రస్థాయిలో కూడా ఉత్తమ ప్రతిభను కనబరిచి పాఠశాలకు పేరు ప్రఖ్యాతలు తీసుకరావాలన్నారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ సంగీత, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

జాతీయ వాటర్ పోలో పోటీలకు ఎంపిక

నవతెలంగాణ - కరీంనగర్



అభినందిస్తున్న మేయర్ సునీల్‌రావు

మధ్యప్రదేశ్‌లోని ఇండోర్‌లో ఈ నెల 7వ తేదీ నుంచి 11వ తేదీ వరకు జరిగే జాతీయ స్థాయి వాటర్ పోలో పోటీలకు కరీంనగర్ జిల్లా నుంచి కంకణాల శ్రీవరు ఎంపికయ్యారు. ఇటీవల సికింద్రాబాద్‌లో జరిగిన రాష్ట్రస్థాయి వాటర్ పోలో పోటీల్లో రాణించిన కంకణాల శ్రీవరు జాతీయ పోటీలకు ఎంపికయ్యారు. ఈ సందర్భంగా కరీంనగర్ మేయర్ యాదగిరి సునీల్ రావు కంకణాల శ్రీవరును శాలువాతో సత్కరించి, అభినందించారు. జాతీయ స్థాయిలో సత్తా చాటి కరీంనగర్ జిల్లాకు పేరు తీసుకరావాలని మేయర్ కోరారు.

అల్ఫోర్స్ ఇ-టెక్నో పాఠశాలలో మెహందీ ఉత్సవ్

నవతెలంగాణ - కరీంనగర్

కరీంనగర్ కొత్తపల్లిలోని అల్ఫోర్స్ ఇ-టెక్నో పాఠశాలలో మెహెంది ఉత్సవ్‌ను అట్టహాసంగా ప్రారంభించారు. వేడుకలలో భాగంగా చిన్నారులు సాంప్రదాయ దుస్తులను ధరించి పండుగ వాతావరణాన్ని విస్తృతం చేశారు. చిన్నారులు ప్రదర్శించిన 'అమ్మమ్మ తెచ్చింది మైదాకు-నానమ్మ తెచ్చింది మైదాకు మేము పెట్టుకున్నాం మైదాకు', 'మా ఇంట్లో మొలిసింది ఆకు మైదాకు మెరిసింది ఆకు మైదాకు' పలు నృత్యాలు చాలా ఆకర్షణీయంగా నిలిచాయి. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

మంత్రి పొన్నంను కలిసిన బండి మల్లేశం

నవతెలంగాణ - మానకొండూర్

రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్‌ను కరీంనగర్ 7వ డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బండి మల్లేశంగౌడ్ శుక్రవారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఇటీవల కరీంనగర్ 7వ డివిజన్ అధ్యక్షుడిగా నియమితులైన సందర్భంగా మంత్రిని కలిసినట్లు మల్లేశం తెలిపారు. ఈ సందర్భంగా మంత్రి మల్లేశంను అభినందించి శాలువాతో సన్మానించారు. మంత్రిని కలిసిన వారిలో డీసీసీ ప్రధాన కార్యదర్శి తాళ్లపల్లి సంపత్ గౌడ్, జిల్లా కార్యదర్శి గసిగంటి సంపత్ తదితరులున్నారు.

మ్యారేజ్ బ్యూరో నిర్వాహకులకు అవార్డులు



నవతెలంగాణ - భగత్‌నగర్

మ్యారేజ్ బ్యూరో నిర్వహణలో అత్యుత్తమ ఫలితాలు సాధిస్తున్న వారికి ప్రదానం చేసే శ్రీ మహానంది అవార్డులను కరీంనగర్ మనతెలంగాణ మ్యారేజ్ బ్యూరో అసోసియేషన్‌కు చెందిన ఏడుగురు అందుకున్నారు. తెలంగాణ మ్యారేజ్ బ్యూరో మీడియేటర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షుడు బుర్ర శ్రీనివాస్ గౌడ్ ఈ అవార్డులను ఎంపిక చేసిన హైదరాబాద్ రవీంద్రభారతిరలో ప్రదానం చేశారు. మన తెలంగాణ మ్యారేజ్ బ్యూరో అసోసియేషన్ ప్రతినిధులు కొమ్మ శ్రీనివాస్, శీలం శ్రీనివాసరావు, గాలిపెల్లి రాజు, కె.సతీష్, వడ్ల సువర్ణ, ఎం.సాయి, అలేఖ్యరెడ్డి, చుక్క వెంకటయ్య అవార్డులు అందుకున్న వారిలో ఉన్నారు. ఈ సందర్భంగా శుక్రవారం స్థానిక టవర్ సర్కిల్‌లోని విశ్వనాథ కాంప్లెక్స్ లో జరిగిన కార్యక్రమంలో వారిని మనతెలంగాణ మ్యారేజ్ బ్యూరో అసోసియేషన్ ప్రతినిధులు సన్మానించారు.

అక్రమ అరెస్టులు సరికాదు..



మాట్లాడుతున్న చల్లా హరిశంకర్

నవతెలంగాణ - కరీంనగర్

కరీంనగర్‌లోని దాదాపు అన్ని పోలీసు స్టేషన్ల పరిధిలో గల బీఆర్ఎస్ ఉద్యమ విద్యార్థి యువజన నాయకులను టీజీపీఎస్సీ (తెలంగాణ రాష్ట్ర పబ్లిక్ సర్వీస్ కమిషన్) ముట్టడి సందర్భంగా ఎక్కడికక్కడ అడ్డుకుని అరెస్టులు చేసారు. ఈ సందర్భంగా టూ టౌన్ పోలీస్ స్టేషన్‌లో బీఆర్ఎస్వీ జిల్లా అధ్యక్షుడు, మాజీ గ్రంథాలయ సంస్థ చైర్మెన్ పొన్నం అనిల్ కుమార్ గౌడ్, మాజీ గ్రంథాలయ సంస్థ చైర్మెన్ ఏనుగు రవీందర్ రెడ్డి, తిరుపతి నాయక్, శాతవాహన బీఆర్ఎస్వీ ఇన్‌చార్జి చుక్క శ్రీనివాస్, పటేల్ శ్రవణ్ రెడ్డి, ఆరే రవి గౌడ్, పటేల్ సుధీర్ రెడ్డి, సోమిరెడ్డి రాజ నరేష్ రెడ్డి, కాటం సురేష్ తదితరులు అరెస్టు కాగా త్రీ టౌన్‌లో బీఆర్ఎస్వీ నగర అధ్యక్షుడు బొంకూరి మోహన్ తదితరులు, వన్ టౌన్‌లో బీఆర్ యూత్ అధ్యక్షులు దీకొండ కులదీప్, సాయికృష్ణ తదితరులు అరెస్టు అయ్యారు. ఈ సందర్భంగా విద్యార్థి నాయకులు మాట్లాడుతూ.. మమ్మల్ని అరెస్టులు చేయడానికి పెట్టిన శ్రద్ధ నిరుద్యోగులకు ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పించుటలో పెట్టి ఉద్యోగాలు కల్పించి నిరుద్యోగులకు బాసటగా నిలవాలని డిమాండ్ చేశారు. వీరికి బీఆర్ఎస్ నగర అధ్యక్షులు చల్లా హరిశంకర్, వారి బృందం మద్దతు తెలిపి పోలీసు స్టేషన్‌లో వారికి అండగా మేమున్నామని తెలిపారు. ఇలాంటి అక్రమ అరెస్టులు భవిష్యత్తులో పునరావృతమైతే ప్రత్యేక కార్యాచరణ ప్రకటిస్తామని, అరెస్టులతో ఉద్యమాన్ని ఆపలేరని హెచ్చరించారు.

పారమిత విద్యార్థుల క్షేత్ర పర్యటన

నవతెలంగాణ - కరీంనగర్



క్షేత్ర పర్యటనలో పారమిత విద్యార్థులు

కరీంనగర్ మంకమ్మతోటలోని పారమిత పాఠశాల 6, 7వ తరగతుల విద్యార్థులు క్షేత్ర పర్యటనలో భాగంగా సుల్తానాబాద్ మండలం గర్రెపల్లి గ్రామాన్ని శుక్రవారం సందర్శించారు. కో- ఆర్డినేటర్ మాళవిక ఆధ్వర్యంలో విద్యార్థులు క్షేత్రస్థాయిలో వివిధ ప్రభుత్వ కార్యాలయాలను సందర్శించారు. గ్రామ పంచాయతీ, ప్రాథమిక ఆరోగ్య కేంద్రం, గ్రామ పౌర గ్రంథాలయం, మిషన్ భగీరథ కేంద్రం, ఆయుష్ ఆరోగ్య మందిర్, ప్రభుత్వ పాఠశాల, విద్యుత్ కేంద్రాలను సందర్శించి, అక్కడ జరిగే కార్యకలాపాలను తెలుసుకుని వారికున్న సందేహాలను అడిగి నివృత్తి చేసుకున్నారు. అనంతరం గ్రామ పల్లె ప్రకృతి వనాన్ని పరిశీలించారు. అలాగే వివిధ కుల వృత్తులను నిర్వహిస్తున్న వడ్రంగి, కుమ్మరి, మంగలి తదితర వ్యక్తులను, వారి వృత్తి నైపుణ్యాలను గమనించారు. పాఠశాల చైర్మెన్ ఈ.ప్రసాదరావు మాట్లాడుతూ.. ఈ క్షేత్ర పర్యటన ద్వారా సమాజంలో అందరికీ అందుబాటులో ఉండే ఉద్యోగులు, కులవృత్తుల వారు వారందరి వివరాలను తెలుసుకోవడం ద్వారా విద్యార్థులకు అనుభవ పూర్వకంగా ప్రత్యక్ష అవగాహన ఏర్పడుతుందని అన్నారు. కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్లు వినోద్ రావ్, అనుకర్ రావ్, ప్రిన్సిపాల్ ప్రశాంత్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

గునుకుల కొండాపూర్ బ్యాంక్ మేనేజర్‌కు సన్మానం

నవతెలంగాణ - గన్నేరువరం



మండలంలోని గునుకుల కొండాపూర్ స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా శాఖకు బదిలీపై వచ్చిన బ్యాంక్ మేనేజర్ పాకాల వేణు మాధవ్, ఫీల్డ్ ఆఫీసర్ దేవేందర్‌ను బీజేపీ రాష్ట్ర నాయకులు, తెలంగాణ యువజన సంఘాల సమితి రాష్ట్ర అధ్యక్షుడు సొల్లు అజయ్ వర్మ శుక్రవారం కలిసి శాలువాలతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. ప్రజలకు మెరుగైన సేవలు అందించాలని కోరారు. నాయకులు బూట్ల సంపత్, బోయిని హరీష్, మద్దూరి మహేందర్ పాల్గొన్నారు.

రాజేందర్‌రెడ్డిని సన్మానించిన ఎంపీ డికె.అరుణ



నవతెలంగాణ - జమ్మికుంట : జమ్మికుంటకు చెందిన చదువు రాజేందర్‌రెడ్డిని మహబూబ్‌నగర్ ఎంపీ డికె.అరుణ సన్మానించారు. మహబూబ్‌నగర్‌లో జరిగిన పార్లమెంటు విజయోత్సవ కృతజ్ఞత సభలో మహబూబ్‌నగర్ అసెంబ్లీ ప్రభారీ అయిన చదువు రాజేందర్‌రెడ్డిని శాలువాతో సన్మానించారు.

మాజీ ఎంపీపీ కేతిరెడ్డి వనితదేవేందర్‌రెడ్డికి సన్మానం

నవతెలంగాణ - తిమ్మాపూర్



తిమ్మాపూర్ మండలాన్ని జాతీయస్థాయిలో నిలిపిన ఘనత తాజా మాజీ ఎంపీపీ కేతిరెడ్డి వనితదేవేందర్‌రెడ్డిదే అని బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు పొన్నాల సంపత్ అన్నారు. మండల ప్రజా పరిషత్ అధ్యక్షురాలుగా పదవి విరమణ పొందిన కేతిరెడ్డి వనితదేవేందర్‌రెడ్డిని శుక్రవారం పొన్నాల సంపత్, మహాత్మా నగర్ యూత్ నాయకులు శాలువా, మెమోంటోతో ఘనంగా సన్మానించారు. అలాగే తిమ్మాపూర్ గ్రామ మాజీ వార్డు సభ్యులు పుష్పగుచ్చం అందజేసి, శాలువాతో సత్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. తిమ్మాపూర్ మండల చరిత్రలో ఇంతవరకు ఎన్నడు లేని విధంగా జాతీయస్థాయిలో నానాజీ దేశ్ ముఖ్ సర్వోత్తమ్ పంచాయత్ సత్తత్ వికాస్, నేషనల్ బెస్ట్ మండల అవార్డును అందించినట్లు గుర్తు చేశారు. అలాగే 2 కోట్ల రూపాయలు ప్రైజ్‌మనీతో హైమాస్ట్ లైట్, వాటర్ ప్లాంట్లు, సీసీ రోడ్ల, జిమ్స్, నిర్మాణం వంటి అభివృద్ధి పనులకు ఉపయోగించి ఉత్తమ బ్లాక్ మండలానిగా రాష్ట్రస్థాయిలో అవార్డు సాధించడంలో కృషి చేశారని అన్నారు. మాజీ వార్డు సభ్యులు ఎడ్ల బుచ్చిరెడ్డి, తక్కిటి శ్రీనివాస్ రెడ్డి, నగునూరి బాపు, ప్రజా ప్రతినిధులు రామంచరామిరెడ్డి, మాదన వీరయ్య, నగునూరి రాజు, వేల్పుల అనిల్, అంజిరెడ్డి పాల్గొన్నారు.

గంజాయిపై అవగాహనా కార్యక్రమం



నవతెలంగాణ - హుజూరాబాద్ : మండలంలోని కందుగుల గ్రామంలో శుక్రవారం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల 8, 9, 10 తరగతుల విద్యార్థులకు డ్రగ్స్, గంజాయి నివారణపై అవగాహన కార్యక్రమాన్ని ప్రధానోపాధ్యాయుడు సారాబుడ్ల మహేందర్‌రెడ్డి అధ్యక్షతన నిర్వహించారు. ఎక్సైజ్ ఎస్ఐ తమ్మిశెట్టి వినోద్ కుమార్ హాజరై మాట్లాడుతూ.. డ్రగ్స్, గంజాయికి దూరంగా ఉండాలని చెప్పారు. వాటివల్ల కలిగే అనర్థాలను వివరించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు, ఎక్సైజ్ సిబ్బంది పాల్గొన్నారు.

క్రీడలతో మానసికోల్లాసం

నవతెలంగాణ - జమ్మికుంట : క్రీడలతో మానసిక ఉల్లాసంతో పాటు శారీరక ఆరోగ్యం పెరుగుతుందని కాంగ్రెస్ పార్టీ హుజురాబాద్ నియోజకవర్గ ఇన్‌చార్జి ప్రణవ్ అన్నారు. జమ్మికుంట పట్టణంలో నూతనంగా ఏర్పాటు చేసిన స్నూకర్ పాయింట్‌ను ప్రణవ్ శుక్రవారం ప్రారంభించారు. కార్యక్రమంలో పోనగంటి మల్లయ్య, సుంకరి రమేష్, మొలుగూరి సదయ్య, సలీం, నాగరాజు, కౌన్సిలర్ బొంగోని వీరన్న పాల్గొన్నారు.

వాకింగ్ ట్రాక్ ఏర్పాటు చేస్తాం

కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి ప్రణవ్‌బాబు

నవతెలంగాణ - హుజూరాబాద్ : పట్టణంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల మైదానంలో వాకర్స్ సౌకర్యార్థం ట్రాక్ ఏర్పాటు చేస్తామని కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జి ప్రణవ్‌బాబు అన్నారు. శుక్రవారం ప్రభుత్వ పాఠశాల మైదానాన్ని సందర్శించారు. వాకర్స్ గ్రౌండ్‌కు సంబంధించిన డ్రెయినేజీతో పాటు లైటింగ్ సమస్యలను ప్రణవ్‌బాబు దృష్టికి తీసుకువెళ్లగా ఆయన వెంటనే స్పందిస్తూ సమస్యలను పరిష్కరిస్తామని అన్నారు. ఆయనవెంట మాజీ మున్సిపల్ చైర్మన్ వడ్లూరి విజయకుమార్, నాయకులు సొల్లు బాబు, తాళ్లపల్లి రమేష్, కొలిపాక శంకర్, రమేష్, ఉప్పు శ్రీనివాస్ ఉన్నారు.

చిన్నారులకు ఆట వస్తువులు పంపిణీ



నవతెలంగాణ - తిమ్మాపూర్ : మండలంలోని రామకృష్ణ కాలనీ పరిధి సుభాష్ నగర్ ప్రైమరీ స్కూల్‌లో అంగన్వాడీ చిన్నారులకు రెడ్డి సంఘం గ్రామ అధ్యక్షుడు దావు సంపత్‌రెడ్డి ఆట వస్తువులు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. చిన్నారులకు ఆటలతో మానసిక ఉల్లాసం, ఆనందం కలుగుతుందన్నారు. ఆయన వెంట ఎడ్ల భూమిరెడ్డి, పిన్నింటి రాజిరెడ్డి, అంగన్వాడి టీచర్లు పాల్గొన్నారు.

కదులుతున్న రైలు నుండి కిందపడి వ్యక్తి మృతి

నవతెలంగాణ - జమ్మికుంట : కదులుతున్న రైలు ఎక్కుతు ఒక వ్యక్తి కింద పడి మరణించిన ఘటన జమ్మికుంట రైల్వేస్టేషన్‌లో జరిగింది. బంధువులు తెలిపిన వివరాల ప్రకారం.. శుక్రవారం మధ్యాహ్నం కాజీపేట నుండి మంచిర్యాల వైపు వెళ్లే దానాపూర్ ఎక్స్‌ప్రెస్ జమ్మికుంట రైల్వే స్టేషన్లో ఒకటో నెంబర్ ప్లాట్ ఫామ్‌పై వచ్చి కదులుతున్న సమయంలో జమ్మికుంట మండలం మాచనపల్లి గ్రామానికి చెందిన బండి శ్రీనివాస్ (50) రైలునుండి జారి కిందపడ్డాడు. విషయం గమనించిన స్టేషన్ మాస్టర్ జమ్మికుంట 108 అంబులెన్స్‌కు సమాచారం ఇచ్చారు. అక్కడికి చేరుకున్న జమ్మికుంట సిబ్బంది వెళ్లి చూడగా తలకు బలమైన గాయమై మరణించాడని డాక్టర్లు నిర్ధారించారు. అక్కడే ఉన్న ఆర్పీఎఫ్ పోలీస్ కానిస్టేబుల్ రైల్వే పోలీసులకు, మృతుడి కుటుంబ సభ్యులకు సమాచారం అందించారు.

గుండెపోటుతో ట్రాఫిక్ కానిస్టేబుల్ మృతి

నవతెలంగాణ - జమ్మికుంట : జమ్మికుంట మున్సిపల్ పరిధి హనుమాండ్లపల్లికి చెందిన ట్రాఫిక్ కానిస్టేబుల్ తుమ్మల కుమార్(40) గుండెపోటుతో శుక్రవారం మృతిచెందాడు. కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల ప్రకారం.. కుమార్ కరీంనగర్‌లో ట్రాఫిక్ కానిస్టేబుల్‌గా పనిచేస్తున్నాడు. రెండు రోజుల క్రితం కడుపులో నొప్పి ఉందని హైదరాబాద్ ఆస్పత్రికి తరలించారు. హైదరాబాద్ కిమ్స్ ఆస్పత్రిలో చికిత్స పొందుతు ఉదయం గుండెపోటుతో మృతిచెందాడు. మృతుడికి భార్య స్వర్ణ, ఇద్దరు కుమారులు ఉన్నారు. కరీంనగర్ ట్రాఫిక్ సీఐ కరిమిల్లా ఖాన్, జమ్మికుంట పట్టణ సీఐ రవి ఆయన మృతదేహంపై పూలమాలు వేసి నివాళులర్పించారు. ప్రభుత్వం తరఫున రూ.20వేల చెక్కును భార్యకు అందజేశారు.

కారు ఢీకొని మహిళకు తీవ్ర గాయాలు

నవతెలంగాణ - శంకరపట్నం : కారు ఢీకొని మహిళకు తీవ్రంగా గాయాలైన ఘటన మండలంలోని కొత్తగట్టు గ్రామంలో జరిగింది. స్థానికుల కథనం మేరకు.. శంకరపట్నం మండలంలోని కొత్తగట్టు గ్రామానికి చెందిన పల్లె రజిత శుక్రవారం తన వ్యవసాయ పనుల నిమిత్తం బావి వద్దకు వెళ్లింది. తిరిగి వస్తుండగా రోడ్డు పక్కన భర్త మహేందర్‌రెడ్డి కోసం నిలబడి ఉంది. కరీంనగర్ నుండి హుజురాబాద్‌కు వెళ్లే కారు ఢీకొట్టడంతో రజిత తలకు బలమైన గాయమైంది. పరిస్థితి విషమంగా ఉండడంతో స్థానికులు చూసి 108కు ఫోన్ చేయడంతో సిబ్బంది ఈఎంటి సతీష్‌రెడ్డి, పైలెట్ గోపికృష్ణ ఘటన స్థలానికి చేరుకొని అపస్మారక స్థితిలో ఉన్న రజితను అంబులెన్స్‌లోకి తీసుకొని ప్రథమ చికిత్స అందిస్తూ హుజురాబాద్ ఏరియా హాస్పిటల్‌కు తరలించారు.

3 ఇసుక ట్రాక్టర్లు పట్టివేత

నవతెలంగాణ - జమ్మికుంట : అక్రమంగా ఇసుకను రవాణా చేస్తున్న మూడు ట్రాక్టర్‌ను పట్టుకున్నట్లు పట్టణ సీఐ రవి తెలిపారు. సీఐ తెలిపిన వివరాల ప్రకారం.. శుక్రవారం ఉదయం 7.30గంటలకు ఏఎస్ఐ దామోదర్ బ్లూ కోర్టు సిబ్బందితో పెట్రోలింగ్ నిర్వహిస్తుండగా ధర్మారం గ్రామం ఒక ఇసుక ట్రాక్టర్ గంధ్రపల్లి గ్రామానికి చెందిన గాదె మల్లేష్, డ్రైవరు రావుల కుమార్, తనుగుల గ్రామానికి చెందిన దాసరి వెంకటేష్, పైడిపల్లి శ్రీనివాస్, ధనుష్, పైడిపల్లి అరవిందుకు సంబంధించిన రెండు ట్రాక్టర్లను పట్టుకున్నట్లు తెలిపారు. ఎటువంటి అనుమతి పత్రాలు లేనందున ట్రాక్టర్లనును పోలీస్ స్టేషన్‌కు తరలించి ఆరుగురిపై కేసు నమోదు చేసినట్లు పట్టణ సీఐ తెలిపారు.

మృతుల కుటుంబాలకు పరామర్శ

నవతెలంగాణ - మానకొండూర్ : మండలంలో ఇటీవల వివిధ కారణాలతో మృతిచెందిన బాధిత కుటుంబసభ్యులను శుక్రవారం బీఆర్ఎస్ పార్టీ కరీంనగర్ జిల్లా అధ్యక్షుడు జీవి.రామకృష్ణారావు పరామర్శించారు. మండలకేంద్రానికి చెందిన బీఆర్ఎస్వీ నాయకుడు గుర్రం కిరణ్ బావ వినోద్, గట్టుదుద్దెనపల్లి శ్రీ ప్రసన్నాంజనేయ స్వామి ఆలయ ధర్మకర్త గర్రెపల్లి శంకర్ లింగం మాతృమూర్తి రాజేశ్వరి, ముంజంపల్లి గ్రామానికి చెందిన దాసరి ఆంజనేయులు, కుమార్‌ల మాతృమూర్తి మల్లమ్మ ఇటీవల మృతిచెందారు. వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఆయనవెంట మాజీ జెడ్పీటీసీ తాళ్లపల్లి శేఖర్‌గౌడ్, బీఆర్ఎస్ పార్టీ నియోజకవర్గ అధికార ప్రతినిధి శాతరాజు యాదగిరి ఉన్నారు.

జమ్మికుంట మాజీ జెడ్పీటీసీకి సన్మానం

నవతెలంగాణ - జమ్మికుంట : జమ్మికుంట తాజా మాజీ జెడ్పీటీసీ డాక్టర్ శ్రీరామ్ శ్యామ్‌ను గురువారం రైతు సమన్వయ సమితి జిల్లా మెంబర్ కనపర్తి లింగారావు శుక్రవారం మండల కేంద్రంలో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. ఐదు సంవత్సరాలు మండలాన్ని అభివృద్ధి పథంలో తీసుకుపోయి, నిత్యం ప్రజలకు అందుబాటులో ఉండి, అధిక నిధులు కేటాయించారని అన్నారు.

బహిరంగ ప్రకటన

ఇందుమూలంగా సమస్త ప్రజలకు తెలియచేయునది ఏమనగా నా యొక్క క్లయింట్ అయిన చేపూరి అరుణ భర్త : రవి, నివాసము : రాంనగర్, కరీంనగర్ గారికి చిలివేరి గౌతమి భర్త: శంకరీ వెంకట రమణ, నివాసము : వావిలాలపల్లి, కరీంనగర్ గారు వ్రాసి ఇచ్చిన భూమి విక్రయ ఒప్పంద పత్రము ఏమనగా లోగడ కరీంనగర్ జిల్లా, కరీంనగర్ మున్సిపల్ పరిదిలోని రాంనగర్ రోడ్ నెం 7 సర్వే నెం 1064, ఇంటి నెం.9-6-60/3/ఎ (పాతది), 9-7-57 కొత్తది నెంబరుగల విస్తీర్ణం 367.50 చదరపు అడుగులు, 168.55 చదరపు గజాల ఖాళీ స్థలంతో సహ అమ్ముచున్నాము. దీనికి గాను ఖరీదు చేయుటకు విక్రయ ఒప్పందము కుదుర్చుకొని కొంత డబ్బు బయానాగా చెల్లించడమైనది. దీనికి హద్దులు ఉత్తరము 9 పీట్ల రోడ్, పడమట మైనోద్దిన్, దక్షిణమున డి.భీమా, తూర్పు ఇతరులు. ఈ యొక్క ఇంటి పైన మరియు స్థలము పైన ఎవరికైన అభ్యంతరములు ఉన్నచో తగిన ఆధారములతో వారం (7) రోజుల లోపల ఈ క్రింది చిరునామాను సంప్రదించగలరు. లేనిచో నా యొక్క క్లయింటు మిగిత డబ్బులు చెల్లించి ఇల్లు మరియు స్థలమును రిజిస్ట్రేషన్ చేయించుకోగలరు. తరవాత వచ్చిన ఎటువంటి అక్షేపణలు చెల్లవు.

తేది:05-07-2024

సం/-
ఐతు సృజన్ (అడ్వకేట్)
ఇ.నెం.4-47, వన్నారం, రామడుగు
కరీంనగర్. సెల్: 7893232373

భూ బ్యాంకు ఏర్పాటు చేయాలి..పేదలకు పంచాలి

- గృహవసతి లేని పేదలందరికీ ఇండ్లివ్వాలి
- నాలుగైదేండ్లలో ప్రభుత్వ, ప్రైమరీ స్కూళ్లు కనుమరుగయ్యే ప్రమాదం :వ్యవసాయ కార్మిక సంఘం రౌండ్ టేబుల్ సమావేశంలో ఎమ్మెల్సీ నర్సిరెడ్డి
- రోడ్లు, ప్రాజెక్టుల్లో పేదల భూములే ఎందుకు గుంజుకోవాలి?
- వందల ఎకరాలున్నవారివి, ప్రజాప్రతినిధులవి తీసుకోవాలి : సారంపల్లి మల్లారెడ్డి



భూమిని అమ్మి పాలనంటే లోపభూయిష్టమే

నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

రాష్ట్రంలోని ప్రభుత్వ, ఉపయోగంలో లేని భూములను గుర్తించి భూ బ్యాంకు ఏర్పాటు చేయాలనీ, అర్హతల ఆధారంగా గుంటెడు భూమి కూడా లేని పేదలకు పంచాలని ఎమ్మెల్సీ అలుగుబెల్లి నర్సిరెడ్డి రాష్ట్ర ప్రభుత్వానికి సూచించారు. వ్యవసాయ కార్మికులకు కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల సమయంలో ఇచ్చిన వాగ్దానాలను అమలు చేయాలని కోరారు. శుక్రవారం హైదరాబాద్‌లోని సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో 'వ్యవసాయ కార్మికులకు రాష్ట్ర ప్రభుత్వం చేసిన వాగ్దానాలు-అమలు తీరు' అనే అంశంపై రౌండ్ టేబుల్ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా నర్సిరెడ్డి మాట్లాడుతూ..ఎక్కడైనా భూములను అమ్మి పాలన చేస్తామంటే అంతకంటే లోపభూయిష్ట మైన పాలన మరొకటి ఉండదని విమర్శించారు. ప్రభుత్వ విద్యా వ్యవస్థ నిర్వీర్యం అవుతున్న కొద్దీ పేదలకు విద్య అందటం కష్టమవుతుందనీ, అది మరింత ఖరీదైపోతుందని హెచ్చరించారు. విద్యావ్యవస్థ ఇలాగే ఉంటే మరో నాలుగైదేండ్లలో రాష్ట్రంలో ప్రభుత్వ ప్రైమరీ స్కూళ్లు ఉండవేమో అన్న ఆందోళన కలుగుతున్నదన్నారు. ఉన్నతవిద్యాసంస్థలు కూడా ప్రయివేటు వర్సిటీల గుప్పిట్లోకి వెళ్తున్న తీరు పట్ల ఆందోళన వ్యక్తం చేశారు. చదువే సామాజిక, ఆర్థిక అంతరాలను తొలగించే ఆయుధమనీ, అలాంటి ఆయుధాన్నే లేకుండా చేయాలనే కుట్రలో భాగంగానే ఇది జరుగుతున్నదని వాపోయారు. పిల్లల మెదళ్లలోకి చదువు'కొనడం' మన స్తోమత కాదు అనే దాన్ని క్రమంగా ఈ సమాజం ఎక్కిస్తున్న తీరును వివరించారు. ప్రభుత్వ విద్యావ్యవస్థ పరిరక్షణ కోసం క్షేత్రస్థాయిలో వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో పోరాటాలు చేయాలనీ, ఆ సంఘం పోరాట కార్యాచరణలో ఇది ఒక ఎజెండాగా మారాలని చెప్పారు. వ్యవసాయ కార్మికుల హక్కుల కోసం జరుగుతున్న పోరాటాలకు తన మద్దతు ఎల్లప్పుడూ ఉంటుందని భరోసానిచ్చారు. రాష్ట్రంలో ఆయా ప్రాంతాల్లో గుడిసెలు వేసుకుని నివాసం ఉంటున్న పేదలందరికీ ఇండ్ల పట్టాలివ్వాలనీ, ఇంటి నిర్మాణం కోసం రూ.5 లక్షల సహాయం చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు. నివాసయోగ్య ప్రాంతాల్లో భూ బ్యాంకును ఏర్పాటు చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. ఏఐకేఎస్ జాతీయ ఉపాధ్యక్షులు సారంపల్లి మల్లారెడ్డి మాట్లాడుతూ..వ్యవసాయ కార్మికులకు ఎన్నికల సందర్భంగా ఇచ్చిన హామీలను కాంగ్రెస్ ప్రభుత్వం నెరవేర్చాలని కోరారు. తెలంగాణలోని 52 శాతం మందికి భూమి లేదనే విషయాన్ని ఎత్తిచూపారు. పదేండ్ల బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో పేదలకు గుంటెడు భూమి కూడా ఇవ్వలేదనీ, అసైన్డ్, ప్రభుత్వ భూములు పెద్ద ఎత్తున అన్యాక్రాంతం అయ్యాయని విమర్శించారు. ప్రజాప్రతినిధులు పెద్ద ఎత్తున ఫాంహౌజ్‌లు కట్టుకున్నారనీ, దాంట్లో చాలా వరకు ప్రభుత్వ, పేదల భూములే ఉన్నాయని వివరించారు.

రోడ్లు, ప్రాజెక్టులు, ఇతర అభివృద్ధి కార్యక్రమాల్లో ప్రజాప్రతినిధులు, రాజకీయ నాయకుల భూములు ఎందుకు పోవడం లేదు? పేదల భూములను ఎందుకు లాక్కుంటున్నారు? అన్న ధర్మసందేహాన్ని వ్యక్తం చేశారు. మంత్రులు, మాజీ మంత్రులు, ఎమ్మెల్యేలు, రాజకీయ నాయకులు ఆక్రమించిన భూములను గుర్తించి పేదలకు పంచాలనే డిమాండ్‌తో ముందుకెళ్లాలని వ్యవసాయ కార్మిక సంఘానికి సూచించారు. వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆర్.వెంకట్రాములు మాట్లాడుతూ..మహిళలకు ప్రతి నెలా రూ.2,500, రూ.500కే గ్యాస్ సిలిండర్, కొత్తరేషన్‌కార్డులిచ్చి మినీ సూపర్ మార్కెట్ల ద్వారా సన్నబియ్యం ఇస్తామన్న హామీలను నెరవేర్చాలని కోరారు. వ్యవసాయ కూలీలకు రూ.12 వేలు ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు. ఇండ్లు లేని పేదలకు ఇంటి స్థలంతో పాటు రూ.5 లక్షల సాయం, ఎస్సీ, ఎస్టీలకైతే అదనంగా మరో లక్ష రూపాయల హామీని నెరవేర్చాలని విన్నవించారు.

ఉపాధి హామీ పనులను 150 రోజులకు పెంచి రోజుకు రూ.400 వేతనం ఇవ్వాలనీ, పట్టణ ప్రాంతాల్లోనూ చట్టాన్ని వర్తింపజేయాలని డిమాండ్ చేశారు. పోడు, అసైన్డ్ భూములున్న వారికి పట్టాలివ్వాలనీ, ప్రభుత్వం గుంజుకున్న ఎస్సీ, ఎస్టీ, అసైన్డ్ భూములను తిరిగి అసైన్డ్ దారులకు అప్పగించాలని కోరారు.కోనేరు రంగారావు కమిటీ సిఫారసులను అమలు చేయాలని డిమాండ్ చేశారు. భూపోరాటాలు, గుడిసెల పోరాటాల్లో పేదలపై నమోదైన కేసులను ఎత్తేయాలని కోరారు.

ప్రభు త్వ వాగ్దానాల అమలు కోసం క్షేత్రస్థాయిలో పోరాటాలను ఉధృతం చేస్తామని చెప్పారు. వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు బుర్రి ప్రసాద్ అధ్యక్షత న జరిగిన రౌండ్ టేబుల్ సమావేశంలో వ్యవసాయ కార్మిక సంఘం జాతీయ కమిటీ సభ్యులు నారి ఐలయ్య, పొన్నం వెంకటేశ్వర్లు, రాష్ట్ర కార్యదర్శి జగన్, రాష్ట్ర నాయకులు అంజయ్య, గోపాల్, ఆంజనేయులు, సరోజ, లింగస్వామి, ప్రజా సంఘాల నాయకులు శ్రీరాంనాయక్ (గిరిజనసంఘం), కోటరమేశ్ (డీవైఎఫ్ఐ), వంగూరు రాములు (సీఐటీయూ), తదితరులు పాల్గొన్నారు.



ప్లీజ్ టీచర్.. మీరు వెళ్లొద్దు..

- బదిలీపై వెళ్తున్న టీచర్‌ను హత్తుకుని ఏడ్చిన విద్యార్థులు
- వారిని ఓదార్చుతూ

భావోద్వేగానికి గురైన ఉపాధ్యాయురాలు

నవతెలంగాణ-పెద్దవూర

ఓ టీచర్ విద్యార్థుల మనసు గెలుచుకున్నారు. ఆమె బదిలీపై వెళ్తుంటే బోరున ఏడ్చేశారు.. ప్లీజ్ టీచర్.. మీరు వెళ్లొద్దంటూ చుట్టేసుకున్నారు. ఈ ఘటన నల్లగొండ జిల్లాలో జరిగింది. నాగార్జునసాగర్ నియోజకవర్గం అనుముల మండలం ఇబ్రహీంపేట ప్రభుత్వ ప్రాథమికోన్నత పాఠశాలలో ఉపాధ్యాయురాలిగా ఓరుగాల సరిత 12 ఏండ్లు పని చేశారు. విద్యార్థుల, గ్రామస్తుల అభిమానం పొందారు. తన సొంత డబ్బులతో విద్యార్థులకు దుస్తులు, నోట్ పుస్తకాలు, పరీక్ష సామగ్రి, పెన్నులు పంపిణీ చేసి వారి చదువుకు ప్రోత్సాహాన్నిచ్చేవారు. జిల్లా, రాష్ట్రస్థాయిలో ఉత్తమ ఉపాధ్యాయురాలిగా, ఉత్తమ కవయిత్రిగా పలు అవార్డులు సైతం అందుకున్నారు. సరిత విద్యార్థుల పట్ల ఎంతో శ్రద్ధ తీసుకునేవారు. ఆమె శుక్రవారం బదిలీపై అనుముల మండలం కొత్తపల్లి పాఠశాలకు వెళుతుంటే.. వీడ్కోలు సమావేశం ఏర్పాటు చేశారు. ఈ క్రమంలో విద్యార్థులందరూ ఆ టీచర్‌ను చుట్టుముట్టి "మీరు వెళ్లొద్దు టీచర్.. ఇక్కడే ఉండండి.." అంటూ కన్నీట పర్యంతమయ్యారు. వారిని ఓదార్చుతూనే టీచర్ కూడా భావోద్వేగానికి గురయ్యారు. అదే క్రమంలో మిగతా ఉపాధ్యాయులు కూడా కంటతడి పెట్టారు.



కార్మికవర్గ పోరాటాలు ఉధృతం చేయాలి

- అంగన్‌వాడీలకు జీవో 10తో తీవ్ర నష్టం
- ప్రభుత్వ నిర్ణయాన్ని ఉపసంహరించుకోవాలి
- సీఎంల సమావేశంలో రాష్ట్ర విభజన హామీలపై చర్చించాలి : సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు ఎస్.వీరయ్య

నవతెలంగాణ -కేసముద్రం రూరల్

కార్మికవర్గ సమస్యల పరిష్కారానికి నిరంతరం పోరాటాలు చేయాలని సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు ఎస్.వీరయ్య అన్నారు. శుక్రవారం మహబూబాబాద్ జిల్లా కేసముద్రం మండల కేంద్రంలోని హరహర గార్డెన్‌లో సీపీఐ(ఎం) రాజకీయ శిక్షణా తరగతులను నాయకులు గునిగంటి రాజన్న అధ్యక్షతన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో సీపీఐ(ఎం) కేంద్ర కమిటీ సభ్యులు జి.నాగయ్యతో కలిసి ఎస్.వీరయ్య మాట్లాడారు. ఆశావర్కర్లకు పరీక్ష నిర్వహించాలనే నిర్ణయాన్ని మోడీ ప్రభుత్వం విరమించుకోవాలని డిమాండ్ చేశారు. పేదలకు పైసా ఖర్చు లేకుండా ఇంటి స్థలాల పట్టాలు ఇవ్వాలన్నారు. గుడిసె వాసులపై అక్రమ కేసులను రద్దు చేయాలని కోరారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అంగన్వాడీలు, ఆశాల సమస్యలపై నిర్లక్ష్యం వహిస్తోందన్నారు. ఎన్నికల ముందు అంగన్వాడీలు సమ్మె చేసిన విషయం కాంగ్రెస్‌కు తెలిసిందేనని, ఆ సమయంలో అంగన్‌వాడీల రిటైర్‌మెంట్ బెనిఫిట్స్‌పై గత ప్రభుత్వం కొన్ని వాగ్దానాలు చేసిందన్నారు. కానీ, అదే సమయంలో ఎన్నికలు రావడంతో అమలు కాలేదన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక.. అంగన్‌వాడీల సమ్మె డిమాండ్లను పక్కనబెట్టి.. జీవో 10ని అమలు చేస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. ఎన్నో ఏండ్లుగా పనిచేస్తున్న వారు.. రిటైర్‌మెంట్ తర్వాత కనీస భద్రత కోరుకుంటున్నారని చెప్పారు. కానీ, ప్రభుత్వం ఏమాత్రం పట్టించుకోవడం లేదన్నారు. ప్రభుత్వం అంగన్వాడీలతో చర్చించి నిర్ణయం మార్చుకోవాలని కోరారు.

గతంలో 19 జిల్లాల్లో వేలాది మంది పేదలు ప్రభుత్వ భూముల్లో గుడిసెలు వేసుకున్నారని, వారికి పట్టాలు ఇవ్వాలని అన్నారు. మహబూబాబాద్, హనుమకొండ, జనగామ, జగిత్యాల, చెన్నూరు ప్రాంతాల్లో వేలాది గుడిసెలను అధికారులు ధ్వంసం చేసి.. గుడిసెవాసులపై కేసులు పెట్టారని, వాటిని వెంటనే ఎత్తేయాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర విభజన అనంతరం పదేండ్ల తరువాత ఏపీ సీఎం చంద్రబాబు నాయుడు, తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి సమావేశమవుతున్నారని, విభజన హామీలపై చర్చించి అమలుకు కృషి చేయాలని కోరారు. భద్రాచలం ప్రాంతంలో గ్రామాల అభివృద్ధికి మార్గం చూపించాలన్నారు. బయ్యారం ఉక్కు కర్మాగారాన్ని ఏర్పాటు చేయాలని, గిరిజన యూనివర్సిటీని కేంద్ర ప్రభుత్వం నుంచి తీసుకురావాలని, కాజీపేట కోచ్ ఫ్యాక్టరీని ఏర్పాటు చేయాలని అన్నారు. ఇందుకు కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి తేవాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో సీపీఐ(ఎం) మహబూబాబాద్ జిల్లా కార్యదర్శి సాదెల శ్రీనివాస్, నాయకులు మార్తినేని పాపారావు, అల్వాల వీరయ్య, జిల్లా నాయకులు మండ రాజన్న, కందునూరు శ్రీనివాస్, సమ్మెట యాజమాల, కుంట ఉపేందర్, గాడిపెల్లి ప్రేమ, కుర్ర మహేష్, గునుగంటి మోహన్ హరినాయక్, భవన నిర్మాణ కార్మిక సంఘం నాయకులు తాడబోయిన శ్రీశైలం, భాగ్యమ్మ ఉన్నారు.

బొమ్మ తిరగబడుతోంది

సీఎల్పీలో బీఆర్ఎస్ఎల్పీ విలీనం దిశగా పావులు

- దశలవారీగా కారు దిగనున్న ఎమ్మెల్యేలు
- బడ్జెట్ సమావేశాల లోపే ప్రక్రియ పూర్తి

నవతెలంగాణబ్యూరో-హైదరాబాద్

బీఆర్ఎస్ అధికారంలో ఉండగా కాంగ్రెస్‌ను ఏ విధంగా దెబ్బకొట్టిందో, అలాంటి దెబ్బే ఇప్పుడు కాంగ్రెస్ కొట్టాలని ప్రయత్నిస్తోంది. కేసీఆర్ కండ్ల ముందటే కాంగ్రెస్ 'సీన్ రీ కన్‌స్ట్రక్షన్' చేయబోతున్నది. బీఆర్ఎస్ఎల్పీని సీఎల్పీలో విలీనం చేసే దిశగా పావులు కదుపుతున్నది. ఆ పార్టీ ఎమ్మెల్యేలు దశలవారీగా కారు దిగి హస్తం గూటికి చేరుకునేలా వ్యూహారచన చేసింది. అందుకనుగుణంగా ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క పావులు కదుపుతున్నట్టు విశ్వసనీయ సమాచారం. అసెంబ్లీ ఎన్నికల్లో కారు గుర్తుపై 39 మంది ఎమ్మెల్యేలు గెలిచారు. అందులో పోచారం శ్రీనివాసరెడ్డి (బాన్సువాడ), కడియం శ్రీహరి (స్టేషన్‌ఘన్‌పూర్), దానం నాగేందర్ (ఖైరతాబాద్), తెల్లం వెంకట్రావు (భద్రాచలం), సంజయ్‌కుమార్ (జగిత్యాల), కాలే యాదయ్య (వికారాబాద్) ఇప్పటికే హస్తం గూటికి చేరారు. ఇంకా 33 మంది ఎమ్మెల్యేలు ఆ పార్టీలో కొనసాగుతున్నారు. వారిలో మెజార్టీ సభ్యులను దశలవారీగా చేర్చుకునేలా కాంగ్రెస్ ప్రయత్ని స్తున్నది. ఈ ప్రక్రియను అసెంబ్లీ బడ్జెట్ సమావే శాలలోపే పూర్తి చేయాలని భావిస్తున్నట్టు తెలిసింది. ఈ లెక్క ప్రకారం 23 మంది ఎమ్మెల్యేలు హస్తం గూటికి చేరుకుంటే, ఇంకా పది మంది ఎమ్మెల్యేలు మాత్రమే ఆ పార్టీలో మిగిలిపోతారు. దీంతో బీఆర్ఎస్ ప్రతిపక్ష హోదా కోల్పోతుందని రాజకీయ విశ్లేషకులు భావిస్తున్నారు. 2018 అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ 19 స్థానాలను గెలుచు కుంది. డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క ...అప్పుడు ప్రధాన ప్రతిపక్ష నేతగా వ్యవహరిం చారు. కానీ లీడర్ ఆఫ్ ది హౌస్ కేసీఆర్ ఆయన్ను ఆ పదవిలో ఎంతో కాలం ఉండనీయ లేదు. 12 మంది ఎమ్మెల్యేలు గంపగుత్తగా బీఆర్ఎస్ఎల్పీలో విలీనమయ్యేలా పావులు కదిపి సక్సెస్ అయ్యారు. ఈ వ్యవహారం వెనుక కేసీఆర్‌పై అప్పట్లో అనేక విమర్శలొచ్చాయి. దళితుడు ప్రతిపక్ష నేతగా ఉండటం ఇష్టం లేని కేసీఆర్ సీఎల్పీని చీల్చారనే ఆరోపణలూ ఉన్నాయి. ఆ తర్వాత కాంగ్రెస్‌కు కనీసం ప్రతిపక్ష హోదా కూడా ఇవ్వకుండా ఎనిమిది సభ్యులున్న ఎంఐఎంకు ప్రతిపక్ష హోదాను కల్పించారు. అప్పుడు గులాబీ దళపతి వ్యవహ రించిన తీరే ఇప్పుడు ఆయన మెడకు చుట్టుకుంటు న్నది. హస్తం పార్టీ అధికారం లోకి వచ్చాక బీఆర్ఎస్ నుంచి కాంగ్రెస్‌కు వలసలు ప్రారంభమ య్యాయి. అసెంబ్లీలో 12 మంది ఎమ్మెల్యేలు ఉంటేనే ప్రతిపక్ష హోదా లభిస్తుంది. దశల వారీ చేరికల తో 39 ఎమ్మెల్యేల సంఖ్య పదికి తగ్గిపోయే ప్రమాదం బీఆర్ఎస్‌కు ముంచుకొస్తు న్నది. ప్రస్తుతం ప్రధాన ప్రతిపక్ష నేతగా కేసీఆర్ ఉన్నారు. తొలి శాసనసభ సమావేశాలకు ప్రతిపక్ష నేత హాజరు కాకుండానే ముగిశాయి. ఆ తర్వాత ఆయన ఒంటరిగా ప్రమాణ స్వీకారం చేసిన సంగతి తెలిసిందే. బడ్జెట్ సమావేశాల నాటికి ఆయనకు ప్రతిపక్ష నేత హోదా అయినా మిగులుతుందా అన్నది చర్చనీయాంశంగా మారింది.

సీఎం ఇంటి ముట్టడికి అంగన్‌వాడీల యత్నం

- కొడంగల్ బస్టాండ్‌లో పోలీసుల అడ్డగింపు
- రోడ్డుపై బైటాయింపు గంటపాటు రాస్తారోకో
- అంగన్‌వాడీలకు నష్టం కలిగించే జీవో 10ని రద్దు చేయాలి : అంగన్‌వాడీ టీచర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జయలక్ష్మి



నవతెలంగాణ-కొడంగల్

అంగన్‌వాడీలకు నష్టం చేకూర్చే జీవో 10ని వెంటనే రద్దు చేయాలని, రిటైర్మెంట్ బెనిఫిట్స్ కల్పించాలంటూ అంగన్‌వాడీలు పెద్దఎత్తున కొడంగల్‌లోని సీఎం రేవంత్‌రెడ్డి ఇంటి ముట్టడికి ప్రయత్నించగా.. ఉద్రిక్తతకు దారితీసింది. శుక్రవారం కొడంగల్‌లోని సీఎం ఇంటి ముట్టడికి తెలంగాణ అంగన్‌వాడీ టీచర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ (సీఐటీయూ) ఆధ్వర్యంలో పిలుపునివ్వగా.. కొడంగల్ నియోజకవర్గంతో పాటు, పరిగి, వికారాబాద్, తాండూర్, నారాయణపేట ప్రాంతాల నుంచి పెద్దఎత్తున అంగన్‌వాడీలు తరలివచ్చారు. వందలాది మంది అంగన్‌వాడీ టీచర్లు, హెల్పర్లు కొడంగల్ బస్టాండ్ నుంచి సీఎం ఇంటిని ముట్టడించేందుకు వెళుతుండగా.. పోలీసులు బస్టాండ్‌లోనే వారిని అడ్డగిం చారు. వారిని అరెస్టు చేసేందుకు ప్రయత్నించగా అంగన్వాడీలు, సీఐటీయూ నాయకులు పోలీసులను ప్రతిఘటించి బస్టాండ్ ఎదుట రోడ్డుపై బైటాయించారు. రాస్తారోకో చేపట్టారు. రాస్తారోకో విరమించాలని పోలీసులు కోరగా.. సమస్యలు పరిష్కారమయ్యే వరకు కదిలేదిలేదని తేల్చిచెప్పారు. 'కాడ' ప్రత్యేక అధికారి వెంకట్‌రెడ్డి అక్కడికి వచ్చి.. "మీ సమస్య చెప్పండి.. ముఖ్యమంత్రి దృష్టికి తీసుకువెళ్తాను.. రాస్తారోకో విరమించాలి" అని విజ్ఞప్తి చేశారు. వారు ఆయనకు వినతిపత్రం అందజేశారు. కానీ, ఆందోళన కొనసాగించడంతో పోలీసులు అంగన్‌వాడీ టీచర్లను అరెస్టు చేసేందుకు ప్రయత్నించగా.. తోపులాట జరిగింది. ఈ క్రమంలోనే అంగన్‌వాడీ టీచర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ (సీఐటీయూ) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జయలక్ష్మి, సీఐటీయూ వికారాబాద్ జిల్లా ప్రధాన కార్యదర్శి రామకృష్ణ, ఉపాధ్యక్షులు బుస చంద్రయ్య, శ్రీనివాస్, బుగ్గప్ప, నరసమ్మను అరెస్టు చేసి బోంరాస్‌పేట్ పోలీస్ స్టేషన్‌కు తరలించారు. తోపులాటలో జయలక్ష్మి, నర్సమ్మ తదితరులకు గాయాలయ్యాయి. అరెస్టు చేసిన వారిని వెంటనే విడుదల చేయాలంటూ అంగన్‌వాడీలు పోలీస్‌స్టేషన్ ఎదుట ధర్నా చేశారు. ఈ సందర్భంగా జయలక్ష్మి మాట్లాడుతూ.. అంగన్‌వాడీ టీచర్స్, హెల్పర్స్‌కు నష్టం కలిగించే జీఓ నెంబర్ 10ని రద్దు చేయాలని, రిటైర్మెంట్ బెనిఫిట్స్ టీచర్స్‌కు రూ.2 లక్షలు, హెల్పర్స్‌కు రూ.లక్ష పెంచుతూ కొత్త జీఓను జారీ చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. అంగన్‌వాడీ టీచర్స్, హెల్పర్స్‌కు అత్యంత తక్కువ డబ్బులు చెల్లించి, జులై 24 తర్వాత ఇంటికి పంపించే నిర్ణయాన్ని రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. గత ప్రభుత్వం ఇచ్చిన హామీల ప్రకారం టీచర్స్‌కు రూ.2లక్షలు, హెల్పర్స్‌కు రూ.లక్ష చెల్లించాలని, వీఆర్ఎస్ సౌకర్యం కల్పించాలన్నారు.

రాష్ట్రంలో 65 ఏండ్లు పూర్తయిన అంగన్‌వాడీ టీచర్స్, హెల్పర్స్ సుమారు 10 వేల మంది పని చేస్తున్నారన్నారు. సమస్యల పరిష్కారంతోపాటు రిటైర్‌మెంట్ బెనిఫిట్స్ పెంచాలని 2023 సెప్టెంబర్‌లో అంగన్‌వాడీ ఉద్యోగులు నిరవధిక సమ్మె చేశారని గుర్తు చేశారు. దాంతో గత బీఆర్ఎస్ ప్రభుత్వం అంగన్‌వాడీ టీచర్స్‌కు పెన్షన్, వీఆర్ఎస్ సౌకర్యం కల్పిస్తామని హామీ ఇచ్చిందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత అంగన్‌వాడీ ఉద్యోగుల స్థితిగతులు, గతంలో జరిగిన సమ్మె, ఆ సమ్మె సందర్భంగా గత ప్రభుత్వం ఇచ్చిన హామీలు, హామీల్లో ఒకటైన రిటైర్మెంట్ బెనిఫిట్స్ గురించి వివరంగా ప్రభుత్వం, మంత్రి, ఐసీడీఎస్ రాష్ట్ర అధికారుల దృష్టికి అనేకసార్లు తీసుకెళ్లామని చెప్పారు. అయినా ఒక్క అంశాన్నీ పరిగణనలోకి తీసుకోకపోవడం అన్యాయమన్నారు. వెంటనే తమ డిమాండ్లను నెరవేర్చాలని డిమాండ్ చేశారు. అనంతరం అరెస్టు చేసిన వారిని విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ మహబూబ్‌నగర్ జిల్లా కార్యదర్శి ఎస్.కురుమూర్తి, నాయకులు మంజుల, నిర్మల, కమల, స్వరూప పాల్గొన్నారు.



రిజర్వు ఫారెస్ట్‌లో పర్యటించిన మంత్రులు, ఎమ్మెల్యేలు

వనమహోత్సవంలో మొక్కలు

నవతెలంగాణ-అచ్చంపేట

స్టడీ టూర్‌లో భాగంగా అచ్చంపేట టైగర్ రిజర్వు ఫారెస్ట్‌లో శుక్రవారం ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ, పర్యాటక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు, ఎమ్మెల్యేలు పర్యటించారు. శ్రీశైలం ఉత్తర ద్వారంగా పేరుగాంచిన ఉమామహేశ్వర క్షేత్రంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. రంగాపూర్‌లో నిరంజన్ షావలి దర్గాను సందర్శించారు. మన్ననూరు చింతల చెరువులో నిర్వహించిన వన మహోత్సవం కార్యక్రమంలో విద్యార్థులతో కలిసి మొక్కలు నాటి నీరు పోశారు. మొక్కలు నాటడంలో ప్రజలు భాగస్వామ్యం కావాలనే ఉద్దేశంతో ప్రత్యేకంగా వన మహోత్సవం నిర్వహిస్తున్నట్టు, జిల్లాలో 40 లక్షల మొక్కలు నాటాలనే లక్ష్యం పెట్టుకున్నట్టు మంత్రులు తెలిపారు. స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ వారికి ఘనంగా స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యేలు కసిరెడ్డి నారాయణరెడ్డి, వాకటి శ్రీహరి, యెన్నం శ్రీనివాస్ రెడ్డి, శంకర్ మధుసూదన్ రెడ్డి, మెగా రెడ్డి, ఏఐసీసీ కార్యదర్శి సంపత్ కుమార్, పర్యాటక, సాంస్కృతిక శాఖ ముఖ్య కార్యదర్శి వాణిప్రసాద్, పీసీసీఎఫ్ ఆర్ఎం డోబ్రియాల్, పర్యాటక అభివృద్ధి సంస్థ ఎండీ ప్రకాష్ రెడ్డి, పురావస్తు శాఖ డైరెక్టర్ భారతి హోళికేరి, కలెక్టర్ బాదావత్ సంతోష్, ఎస్పీ వైభవ్ రఘునాథ్ గైక్వాడ్, అటవీ శాఖ అధికారి రోహిత్ గోపిడి స్థానిక అధికారులు, ప్రజాప్రతినిధులు ఉన్నారు.

ఆర్టీసీ బస్సులో ప్రసవం పురుడు పోసిన మహిళా కండక్టర్

- ఆడబిడ్డకు జన్మనిచ్చిన మహిళ
- అభినందించిన టీజీఎస్ఆర్టీసీ ఎండీ వీసీ సజ్జనార్

నవతెలంగాణ - ధూల్ పేట్



ఆర్టీసీ బస్సులో ప్రయాణిస్తున్న ఓ గర్భిణి ఆడబిడ్డకు జన్మనిచ్చింది. బస్సులో పురిటి నొప్పులతో బాధపడుతున్న ఆ మహిళను గమనించిన కండక్టర్ మహిళా ప్రయాణికుల సహాయంతో పురుడు పోసి మానవత్వం చాటుకున్నారు.

వివరాలిలా ఉన్నాయి.. హైదరాబాద్ ముషీరాబాద్ డిపోకు చెందిన 1 జెడ్ రూట్ బస్సులో శుక్రవారం ఉదయం శ్వేతా రత్నం అనే గర్భిణీ ఆరాంఘర్ వద్ద ఎక్కింది. బహదూర్‌పూరా వద్దకు రాగానే ఆమెకు పురిటి నొప్పులు ఎక్కువయ్యాయి. గమనించిన కండక్టర్ ఆర్.సరోజ అప్రమత్తమై మహిళా ప్రయాణికుల సహాయంతో సాధారణ ప్రసవం చేశారు. ఆమె పండంటి ఆడ బిడ్డకు జన్మనిచ్చింది. అనంతరం మెరుగైన వైద్యం కోసం అదే బస్సులో సమీపంలోని పేట్లబుర్జ్ ప్రభుత్వ ప్రసూతి ఆస్పత్రికి తరలించారు. ప్రస్తుతం తల్లీబిడ్డా క్షేమంగా ఉన్నారని వైద్యులు తెలి పారు. బస్సులోనే కాన్పు చేసి మానవత్వం చాటుకున్న కండక్టర్ సరోజతో పాటు మహిళా ప్రయాణికులకు టీజీఎస్ఆర్టీసీ ఎండీ వీసీ సజ్జనార్ అభినం దనలు తెలిపారు. సకాలంలో స్పందించడం వల్లే తల్లీబిడ్డా క్షేమంగా ఉన్నా రని చెప్పారు. ప్రయాణికులను క్షేమంగా గమ్యస్థానాలకు చేర్చడంతో పాటు సేవా స్ఫూర్తిని ఆర్టీసీ సిబ్బంది చాటుతుండటం ప్రశంసనీయమని అన్నారు.

మిల్లర్ల దగా

- అప్పజెప్పింది కొండంత.. తిరిగొచ్చింది గోరంత
- బయట మార్కెట్‌లో బియ్యం అమ్మకాలు
- కొంతమంది అధికారులు, రాజకీయ నేతల అండదండలు
- ఆర్ఆర్ యాక్టు వినియోగానికి వెనుకంజ
- కేసులు పెట్టి చర్యలు తీసుకున్నా ఆగని దందా..
- ప్రభుత్వానికి రూ. వేల కోట్ల ఎగనామం
- కస్టమ్ మిల్లింగ్ కథ కంచికి..

నవతెలంగాణ-వరంగల్ ప్రాంతీయ ప్రతినిధి

రైస్ మిల్లుల వ్యాపారులు రూ.వేల కోట్ల ప్రభుత్వ ధనాన్ని దారి మళ్లించి సర్కారుకు ఎగనామం పెడుతున్నారు. కొంతమంది అధికారులు, రాజకీయ నేతల అండదండలతో వారి అక్రమదందాకు అడ్డు లేకుండా పోయింది. ప్రభుత్వం మిల్లర్లకు ధాన్యం ఇచ్చి వారి నుంచి బియ్యాన్ని స్వీకరించే పని గత కొన్ని ఏండ్లుగా సాగుతోంది. మిల్లులకు వచ్చిన ధాన్యాన్ని మిల్లింగ్ చేసి ప్రభుత్వానికి అప్పగించాల్సి ఉండగా, ఆ బియ్యాన్ని బహిరంగ మార్కెట్‌లో అమ్ముకుంటూ, ప్రభుత్వానికి మాత్రం సరఫరా చేయడం లేదు. ఇచ్చిన ధాన్యానికి కొంతమాత్రమే బియ్యాన్ని అప్పగించి చేతులు దులుపుకుంటున్నారు. రాష్ట్రవ్యాప్తంగా వరంగల్, ఆదిలాబాద్, కరీంనగర్, రంగారెడ్డి, నిజామాబాద్ తదితర చాలా ప్రాంతాల్లో ఇదే పరిస్థితి నెలకొంది. ధాన్యాన్ని ఇతర రాష్ట్రాలకు తరలించి సొమ్ము చేసుకుంటున్నా, పట్టుకోవాల్సిన అధికారులే చేష్టలుడిగి నిర్లక్ష్యం వహిస్తున్నారంటే దందా ఏ స్థాయిలో జరుగుతుందో తెలుస్తోంది. సదరు మిల్లులపై కేసులు పెట్టినా మిల్లర్లు బెయిల్ తెచ్చుకొని యథేచ్ఛగా వ్యాపారం చేసుకోవడం గమనార్హం. అటువంటి మిల్లులపై ఆర్ఆర్ యాక్టు పెట్టడంలో అధికారులు విఫలమయ్యారన్న విమర్శలొస్తున్నాయి. మిల్లర్లకు రాజకీయ నేతల అండదండలుండటంతో అధికారులపై ఒత్తిళ్లు ఉంటున్నట్టు సమాచారం. దీంతో ధాన్యం కస్టమ్ మిల్లింగ్ కథ కంచికి చేరుతుందా అన్న సందేహాలు వ్యక్తమవుతున్నాయి. మిల్లర్ల బాగోతాలపై కొత్తగా వచ్చిన ప్రభుత్వం తీవ్రంగానే దృష్టి సారించింది. గతంలో రాష్ట్రవ్యాప్తంగా ధాన్యం ఇవ్వకుండా ఎగవేసిన జాబితాలో 1532 మంది మిల్లర్లు ఉన్నారని, వారిలో 116 మందిపై సివిల్ సప్లయిస్ విభాగం రెవెన్యూ రికవరి యాక్టు ప్రయోగించిందని సంబంధిత అధికారులు తెలిపారు. 2023 డిసెంబర్ నుంచి 2024 మే నెలాఖరు వరకు 28 వేల మెట్రిక్ టన్నుల కస్టమ్ మిల్లింగ్ రైస్‌ను ప్రభుత్వం తిరిగి



స్వాధీనం చేసుకుంది. ఇదిపోనూ 2024 యాసంగి సీఎంఆర్ నేటికీ పెండింగ్‌లోనే వుండటం గమనార్హం.

గతంలో ఉన్న ఎమ్మెల్యేల ఒత్తిడితో లొంగిన అధికారులు..

ఉమ్మడి వరంగల్ జిల్లాలో 2023-24 వానాకాలం సీజన్‌లో మిల్లర్లు రాష్ట్ర ప్రభుత్వానికి కస్టమ్ మిల్లింగ్ ద్వారా లక్షా 15 వేలా 948 మెట్రిక్ టన్నుల బియ్యాన్ని ఇవ్వాల్సి ఉంది. కాగా సుమారు రూ.100 కోట్ల బియ్యాన్ని ఇవ్వలేదు. ఈ బియ్యాన్ని ప్రభుత్వానికి ఇవ్వకుండా మిల్లర్లు మార్కెట్‌లో అమ్ముకుంటున్నట్టు పెద్దఎత్తున ఆరోపణలున్నాయి. ఆయా సీజన్‌లలో ప్రభుత్వం నుంచి ధాన్యం తీసుకున్న మిల్లర్లు బియ్యాన్ని మాత్రం సీఎంఆర్ కింద ఇవ్వడం లేదు. 2017 నుంచి 2022 వరకు సీఎంఆర్ బకాయిలున్నాయి. వరంగల్ జిల్లాలోనే రూ.78 కోట్ల సీఎంఆర్ బకాయిలున్నాయి. జిల్లాలో కోట్లలో బకాయిపడిన 13 మంది మిల్లర్లున్నారు. రూ. కోటిలోపు బకాయిలున్న మిల్లర్లు 21 మంది వున్నారు. వీరిపై రెవెన్యూ రికవరీ యాక్టు (ఆర్ఆర్ యాక్టు) పెట్టి రికవరీ చేయడంలో సివిల్ సప్లయిస్ అధికారులు విఫలమయ్యారు. గత ప్రభుత్వంలోని ఎమ్మెల్యేలు మిల్లర్లకు మద్దతుగా నిలవడంతో అధికారులు చర్యలు తీసుకోలేకపోయారని సమాచారం. డిఫాల్టర్లుగా ప్రకటించిన మిల్లర్లకు ధాన్యం కేటాయింపులు చేయాలని గత ఎమ్మెల్యేలు ఒత్తిడి తీసుకురావడంతో అధికారులు ఏమీ చేయలేకపోయారని తెలిసింది. వరంగల్ జిల్లాలో సీఎంఆర్ బియ్యం ఇవ్వని 29 మిల్లులపై అధికారులు కేసులు పెట్టారు. హన్మకొండ జిల్లాలో 2, మహబూబాబాద్‌లో 4, ములుగులో 2, జనగామలో 1 మిల్లుపై కేసులు నమోదయ్యాయి.

ఆర్ఆర్ యాక్టు అమలులో మీనమేషాలు

మిల్లర్లు ధాన్యాన్ని తీసుకొని మిల్లింగ్ చేసి సీఎంఆర్ కింద ప్రభుత్వానికి బియ్యం ఇవ్వకుండా యథేచ్ఛగా వ్యాపారం చేస్తున్నా సివిల్ సప్లయ్ అధికారులు ప్రేక్షకపాత్ర పోషిస్తున్నారన్న ఆరోపణలున్నాయి. గత ప్రభుత్వం మిల్లర్లకు వెన్నుదన్నుగా నిలిచింది. ఈ కొత్త ప్రభుత్వంలోనైనా సీఎంఆర్ బియ్యం సరఫరాపై క్షేత్రస్థాయిలో ప్రత్యేక దృష్టి కేంద్రీకరించి సక్రమంగా నడిచేలా చర్యలు తీసుకోవాలని పలువురు కోరుతున్నారు.

చర్యలు తీసుకుంటేనే దందాకు అడ్డుకట్ట..

రంగారెడ్డి, వికారాబాద్ జిల్లాల్లో 2022-23 రబీ సీజన్‌కు సంబంధించిన ధాన్యం ఆశించిన స్థాయిలో సేకరించారు. అయితే సీఎంఆర్ ద్వారా రంగారెడ్డికి 70 శాతం, వికారాబాద్‌కు పదిశాతం చొప్పున మాత్రమే ఎఫ్‌సీఐ, సీఎస్సీకి బియ్యాన్ని అప్పగించారు.

ఆదిలాబాద్ జిల్లాలో కేటాయించిన ధాన్యాన్ని మిల్లర్లు మహారాష్ట్రకు అమ్ముకుంటూ కోట్ల రూపాయలు గడించారు. నిజామాబాద్ జిల్లాలో సీఎంఆర్ కుంభకోణం జరిగి 200 కోట్ల రూపాయల బియ్యం లెక్కలు తేలలేదని ఇటీవల వెలుగులోకి వచ్చింది. ధాన్యం తీసుకుని బియ్యం ఇవ్వకుండా ఎగనామం పెట్టినా అలాంటి మిల్లర్లకే మళ్లీ మళ్లీ అప్పగిస్తున్నారంటే.. అక్రమాలు ఏ స్థాయిలో జరిగాయో తెలుసుకోవచ్చు. ఇప్పటికైనా అటువంటి వారిపై చర్యలు తీసుకుని బ్లాక్ లిస్టులో పెట్టాలని పలువురు కోరుతున్నారు. సంబంధిత శాఖ అధికారులు కరెక్టుగా ఉంటేనే దందా అడ్డుకట్టకు ఆస్కారం ఏర్పడే అవకాశాలు ఉన్నాయి.

పరగడుపున కాఫీ తాగితే...

చాలామందికి ఉదయాన్నే కాఫీ సిప్ చేయందే రోజు మొదలు కాదు. అది ఓకే కానీ హెల్త్‌కి మంచిదేనా అనే డౌట్ ఎప్పుడో ఒకప్పుడు వచ్చే ఉంటుంది. పరగడుపున కాఫీ తాగితే శరీరంలో సహజంగా విడుదలయ్యే కార్టిసాల్ హార్మోన్ మీద ప్రభావం పడుతుంది. దానివల్ల రోజంతా ఎనర్జీ లేనట్టు ఉంటుంది. పరగడుపున కాఫీ తాగొద్దు అనేందుకు మరో రీజన్... రాత్రిళ్లు నిద్రపోయినప్పుడు శరీరం నుంచి లిక్విడ్స్ పోతాయి. ఉదయం లేచేసరికి శరీరం డీ హైడ్రేట్ మోడ్‌లో ఉంటుంది. కాఫీ ఏమో డైయూరెటిక్. దాంతో పరగడుపున తాగే కాఫీ వంట్లో ఉన్న మరికొన్ని లిక్విడ్స్‌ను బయటకు పంపిస్తుంది. దాంతో శరీరం మరింత డీహైడ్రేట్ అవుతుంది. అయితే.. పరగడుపున కాఫీ తాగందే కొందరికి ఇంజిన్ నడవదు కదా...! అన్నిటికీ ఉపాయాలు ఉన్నట్టే హెల్దీగా కాఫీ తాగేందుకు కూడా మార్గాలు చెప్తున్నారు ఆరోగ్య నిపుణులు. వాళ్లు చెప్పినట్టు తాగితే కాఫీ మీ శరీరానికి మేలు చేస్తుందట!



- ఉదయం నిద్ర లేవగానే పరగడుపున కాఫీ తాగడానికి ముందు కొన్ని నట్స్ తినాలి. దానివల్ల శరీరానికి కావాల్సిన పోషకాలు అందుతాయి.
- కాఫీలో పాలకు బదులుగా ప్రొటీన్ కలుపుకుని తాగాలి. ఇది రుచిగా ఉంటుంది. పాలలా కాకుండా తేలికగా అరిగిపోతుంది. అంతేకాదు జీవక్రియలకు హెల్దీ బూస్ట్ ఇస్తుంది.
- అన్ ఫ్లేవర్డ్, కొల్లాజెన్‌ను కలుపుకుంటే కాఫీలో పోషక విలువలు పెరుగుతాయి.

నాకూ ఆత్మాభిమానం వుంది



పెండ్లి ఎంత గొప్పగా చేసుకుంటారో, సంసార జీవితం కూడా అంతే గొప్పగా ఉండాలనే ఆశతో కొత్త జీవితం మొదలుపెడతారు వధూవరులు. సంతోషంగా ఉండాలని ఈ ఇద్దరే అనుకుంటే సరిపోదు. ఆ కుటుంబ సభ్యులు కూడా భావించాలి. కానీ అలా అందరూ అనుకుంటున్నారా? లేదా అనేదే పెద్ద ప్రశ్న. అందరూ అలా అనుకుంటే పెండ్లి బంధం ఎందుకు విచ్ఛిన్నం అవుతుంది. చాలా మంది విడాకుల వరకు వెళ్ళిపోతున్నారు. భార్యా భర్తలు సర్దుకుపోవడం, పెద్దల అతి జోక్యం లేకుంటే ఆ ఇద్దరి బంధం పదికాలాల పాటు పదిలంగా ఉంటుంది. అలా లేనప్పుడు వచ్చే సమస్యలు ఎలా ఉంటాయో ఈ వారం ఐద్వా అదాలత్‌లో చదువుదాం...

రిజ్వానాకు 24 ఏండ్లు ఉంటాయి. 2021లో హుసెన్‌తో పెండ్లి జరిగింది. కొన్ని రోజులు అంటే ఆరు నెలలు ఇద్దరూ బాగానే ఉన్నారు. ఆ తర్వాత నుండి సమస్యలు మొదలయ్యాయి. అంతకు ముందు అత్తమామలతోనే ఆమెకు సమస్య ఉండేది. తర్వాత భర్త నుండి కూడా ప్రారంభమయ్యాయి. 'నీకు ఏం చేయడం రాదు, ఇంకా చిన్నపిల్లవనుకుంటున్నావా?' అంటుంటారు. ఇంట్లో కొద్ది సేపు కూడా ఖాళీగా కూర్చోనియ్యరు. ఎప్పుడూ ఏదో ఒక పని చేస్తూ ఉండాలి. ఆడపడుచు వచ్చినపుడు కూడా ఆమెతో మాట్లాడనివ్వరు. వాళ్ళ పిల్లలకు మాత్రం అన్ని పనులు చేసి పెట్టాలి. వాళ్ళు తనకు సాయం చేస్తామన్నా తల్లి ఒప్పుకునేది కాదు.

'ఆమెను ఎందుకు పెండ్లి చేసుకొని తెచ్చుకుంది' అని తిట్టేది. అత్త వేరే ఆవిడనా అంటే అది కూడా కాదు. సొంత మేనత్త అయినా కోడలిని ఎప్పుడూ పరాయి అమ్మాయిలాగానే చూసేది. ఇంటికి ఎవరైనా బంధువులు వస్తే వాళ్ళ రూం ఇవ్వమని చెప్పేది. వాళ్ళు 'ఎందుకు వేరే రూం వుంది కదా, అక్కడ వుంటాము' అన్నా వినేది కాదు. రాత్రి పని మొత్తం అయిపోయినా తర్వాత కూడా రిజ్వానాను రూంకి వెళ్ళనిచ్చేది కాదు. ఇంకా ఏదో ఒక పని చెప్తానే ఉండేది. ఆమె వంట చేసినా అత్తకు నచ్చేది కాదు. తిండి కూడా సరిగ్గా తిననివ్వదు. 'ఎంత తింటావు, మీ అమ్మ ఇంటి నుండి ఏమైనా తెచ్చావా' అంటూ సూటి పోటి మాటలు అంటూ తిట్టేది.

అత్త ప్రవర్తనతో విసిగిపోయి భర్తకు చెప్పినా అతను పట్టించుకునేవాడు కాదు. పైగా 'మా అమ్మ ఎందుకు అంటుంది, నువ్వే కావాలని చెప్తున్నావు' అంటూ ఆమెనే తిట్టేవాడు. అత్తమామలు అనే మాటలు భరించలేక వాటి గురించే ఆలోచిస్తూ దిగులుపడుతూ ఆరోగ్యం పాడుచేసుకుంది. ఆస్పత్రికి తీసుకెళ్ళి ఎన్ని మందులు వాడినా పని చేయలేదు. దాంతో అత్త 'రోగిష్టి దాన్ని ఇచ్చి పెండ్లి చేశారు' అనడం మొదలుపెట్టింది. అయినా భర్త ఏమీ మాట్లాడడు. పైగా ఆమెకు ఆరోగ్యం బాగోలేదని వాళ్ళ అమ్మ వాళ్ళకు ఫోన్ చేసి వచ్చి తీసుకెళ్ళమని చెప్పాడు. అక్కడకు వెళ్ళిన తర్వాత ఆమె ఆరోగ్యం కాస్త కుదుటపడింది. దాంతో ఆమెను తీసుకొచ్చి మళ్ళీ అత్తగారింట్లో వదిలిపెట్టి వెళ్లారు.

> ఆరు నెలలు అయినా భర్త, అత్త, మామ ఎవరూ చూడటానికి రాలేదు. అప్పుడప్పుడు వాళ్ళ ఆడపడుచు ఫోన్ చేసి మాట్లాడేది. టీబీ పూర్తిగా తగ్గిపోయింది అని డాక్టర్లు చెప్పిన తర్వాత తల్లిదండ్రులు ఆమెను తీసుకొని అత్తింటికి వెళ్ళారు. కానీ ఇంట్లోకి రానివ్వలేదు.

ఇలా మూడు నాలుగు సార్లు జరిగింది. చిన్న అనారోగ్యం, జలుబు చేసినా వాళ్ళ ఇంటికి పంపించేవారు. 'నేను వెళ్లనూ' అన్నా వినేవారు కాదు. బలవంతంగా పంపించే వారు. పుట్టింటికి వెళితే కనీసం భర్త కూడా వెళ్ళి చూసేవాడు కాదు. 'నీకెందుకు మాటిమాటికి ఏదో ఒక రోగం వస్తుంది. నిన్ను పెండ్లి చేసుకున్న నాటి నుండి నాకు ఎలాంటి సుఖం లేదు' అంటూ తిట్టేవాడు. కనీసం వాళ్ళ రూంలో ఉన్నప్పుడు కూడా ఆమెతో ప్రేమగా ఉండడు. ఇలా ఆ ఇంట్లో ఆమెకు మనశ్శాంతి కరువైపోయింది. కనీసం టీవీ కూడా చూడనివ్వరు. వాళ్ళ అమ్మ వాళ్లతో ఫోన్ కూడా మాట్లాడనివ్వరు. ఈ మధ్యలో బంధువుల పెండ్లి అంటూ అమ్మ వాళ్ళ ఇంటికి వచ్చింది. పెండ్లి తర్వాత రెండు రోజులు బాగానే ఉంది. ఆ తర్వాత తీవ్ర అనారోగ్యం వచ్చింది.

ఐద్వా అదాలత్
సెల్: 9490098024

హాస్పిటల్‌కి వెళితే డాక్టర్లు అన్ని పరీక్షలు చేసి ఆమెకు టీబీ ఉందని చెప్పారు. కొన్ని రోజులు రెగ్యులర్‌గా మందులు వాడితే తగ్గిపోతుందన్నారు. అదే విషయం అత్త వాళ్ళకు చెబితే 'సరే తగ్గే వరకు మీ దగ్గరే వుంచుకోండి. ఆ తర్వాత పంపించండి' అన్నారు. ఆరు నెలలు అయినా భర్త, అత్త, మామ ఎవరూ చూడటానికి రాలేదు. అప్పుడప్పుడు వాళ్ళ ఆడపడుచు ఫోన్ చేసి మాట్లాడేది. టీబీ పూర్తిగా తగ్గిపోయింది అని డాక్టర్లు చెప్పిన తర్వాత తల్లిదండ్రులు ఆమెను తీసుకొని అత్తింటికి వెళ్ళారు. కానీ ఇంట్లోకి రానివ్వలేదు. 'నీవు వస్తే మా అందరికీ నీ రోగం అంటుకుంటది' అన్నారు. అలాంటి పరిస్థితుల్లో ఏం చేయాలో తెలియక వారి కమ్యూనిటీలో ఫిర్యాదు చేస్తే వాళ్లు కూడా ఏమీ చేయలేకపోయారు. చివరకు తెలిసిన వారు చెబితే ఐద్వా లీగల్‌సెల్‌కు వచ్చారు.

రిజ్వానా అత్తింటి వారిని పిలిపించి కౌన్సెలింగ్ ఇచ్చి పంపించాము. ఇలా నాలుగైదు సార్లు చేశాము. కానీ వాళ్లలో ఎలాంటి మార్పు రాలేదు. పైగా గతం కంటే ఆమెపై వాళ్ళకు కోపం మరింత పెరిగింది. మరింతగా ఇబ్బందులు పెట్టడం మొదలుపెట్టారు. భర్తను దగ్గరకు రానిచ్చేవారు కాదు. 'మీ ఇంట్లో నీకే కాదు మీ అమ్మకు కూడా ఈ రోగం వుంది. మీ కుటుంబంలో చాలా మందికి టీబీ ఉంది. రేపు నీకు పుట్టబోయే పిల్లలకు కూడా ఈ రోగం వస్తుంది' అనేవారు.

రిజ్వానాకు పూర్తిగా నయం అయ్యిందని ఎంత చెప్పినా వాళ్లు వినిపించుకోలేదు. ఎలాంటి భయం లేకుండా పిల్లల్ని కనొచ్చు అన్నా వాళ్ళ ధోరణిలో మార్పు లేదు. భర్త కూడా అర్థం చేసుకోవడం లేదు. 'ఆమెకు రోగం వుంది, అది నాకూ వస్తుంది, ఆమె నాకు వద్దు' అని కచ్చితంగా చెప్పేశాడు. అతని మాటలను రిజ్వానా 'మరి నీకు కూడా 'బొల్లి' (తెల్లమచ్చల) జబ్బు ఉంది. నేను దాని గురించి ఎప్పుడూ మాట్లాడలేదు. ఇప్పుడంటే కొద్దిగా ఉంది. తర్వాత ఒళ్లంతా పాకుతుంది. నీ లోపం గురించి నేను ఎప్పుడూ ఎత్తి చూపించలేదు. టీబీ తగ్గిపోయే జబ్బు. ఇప్పుడు నేను ఆరోగ్యంగా ఉన్నానని డాక్టర్లే చెబుతున్నారు. అయినా దీన్ని నువ్వు ఇంత పెద్దది చేసి చూపిస్తున్నావు' అంది.

రిజ్వానా చెప్పినా, మేము ఎంతగా సర్ది చెప్పినా వాళ్లు మాత్రం వినడం లేదు. దాంతో ఆమె కూడా అతనితో కలిసి ఉండటానికి ఇష్టపడలేదు. 'నాకు మాత్రం ఆత్మాభిమానం లేదా మేడమ్, ఇంతగా చెబుతున్నా ఆయన మాట వినడం లేదు. సమస్యను అర్థం చేసుకోలేని ఇలాంటి వ్యక్తితో నేను జీవితాంతం ఎలా కలిసుండాలి. ఇక నేను కూడా అతనితో బతకలేను' అంది. దాంతో మేము ఇద్దరికీ మూడు నెలలు సమయం ఇచ్చాము. ఇద్దరినీ బాగా ఆలోచించుకొని రమ్మని చెప్పి పంపించాము. కానీ మూడు నెలల తర్వాత కూడా వాళ్లలో ఎలాంటి మార్పూ రాలేదు. హుసెన్, రిజ్వానాకు నాలుగు లక్షల రూపాయాలతో పాటు పెండ్లికి ఇచ్చిన సామాన్లు మొత్తం ఇచ్చి విడిపోయాలని నిర్ణయించుకున్నారు.

> రిజ్వానాకు పూర్తిగా నయం అయ్యిందని ఎంత చెప్పినా వాళ్లు వినిపించుకోలేదు. ఎలాంటి భయం లేకుండా పిల్లల్ని కనొచ్చు అన్నా వాళ్ళ ధోరణిలో మార్పు లేదు. భర్త కూడా అర్థం చేసుకోవడం లేదు.

- వై వరలక్ష్మి
9948794051

గ్రేటర్ గులాబీకి గండం..

(మొదటిపేజీ తరువాయి)

ఎమ్మెల్యేలు సీఎం రేవంత్ సమక్షంలో కాంగ్రెస్ కండువా కప్పుకోనున్నారు. వీరు పోగా మిగిలిన వారు కూడా వీలైనంత త్వరగా అధికార పార్టీలో చేరేందుకు సన్నాహాలు చేసుకుంటున్నట్టు ఇటు తెలంగాణ భవన్, అటు గాంధీ భవన్ వర్గాలు చెబుతున్నాయి. వీరిలో కొద్ది మందికి కాంగ్రెస్ అధిష్టానం ఇంకా పచ్చజెండా ఊపలేదు. ఈ క్రమంలో వారు ప్రత్యామ్నాయంగా బీజేపీ వైపు చూస్తున్నట్టు వినికిడి. ఇలాంటి పరిస్థితుల్లో అసలు బీఆర్ఎస్‌లో ఉండేదెవరో..? పోయేదెవరో..? అర్థంగాని పరిస్థితి నెలకొంది. మొత్తం మీద కేసీఆర్ కుటుంబానికి చెందిన ఆ నలుగురే పార్టీలో మిగులుతారా..? అనే సందేహాలు కూడా వెల్లువెత్తుతున్నాయి.

తలసాని కూడా...?

విశ్వసనీయ సమాచారం ప్రకారం కీలక సమావేశానికి అధ్యక్షత వహించిన మాజీ మంత్రి తలసాని శ్రీనివాస యాదవ్ కూడా త్వరలో 'కారు' దిగనున్నారు. అధికార పార్టీలో చేరేందుకు వీలుగా ఆయన రెండు మూడు నెలల నుంచే మంతనాలు జరుపుతున్నారు. తనతోపాటు మరో ఐదారుగురు బీఆర్ఎస్ ఎమ్మెల్యేలను తీసుకు వస్తాననీ, అందుకు ప్రతిఫలంగా మంత్రి పదవినివ్వాలంటూ ఆయన షరతు విధించారు. దీంతో తలసాని చేరికను సీఎం రేవంత్ తిరస్కరించినట్టు అధికార పార్టీ నేతలు చెబుతున్నారు. అయితే పట్టు వీడని ఆయన... ఇండియా కూటమిలో కీలక భాగస్వామిగా ఉన్న యూపీ మాజీ ముఖ్యమంత్రి అఖిలేశ్ యాదవ్ ద్వారా కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీపై ఒత్తిడి తెస్తున్నారని సమాచారం. అక్కడి నుంచి రేవంత్‌ను ఒప్పించి, తద్వారా కాంగ్రెస్‌లో చేరేందుకు తలసాని పక్కాగా ప్లాన్ చేసుకుంటున్నారని తెలిసింది.

బాబు రేవంత్‌ల భేటీ

(మొదటిపేజీ తరువాయి)

వరకూ విభజన వివాదాలపై ఇరు రాష్ట్రాల అధికారుల మధ్య దాదాపు 30 సమావేశాలు జరగ్గా... షెడ్యూల్ తొమ్మిదిలో ఉన్న మొత్తం 91 సంస్థలు, వాటి ఆస్తులు, అప్పులు, నగదు నిల్వల పంపిణీపై కేంద్ర హోం శాఖ షీలాబీడే కమిటీని నియమించింది. వీటిలో 68 సంస్థలకు సంబంధించిన పంపిణీకి అభ్యంతరాలేమీ లేవు. మిగతా 23 సంస్థల పంపిణీపై రెండు రాష్ట్రాల మధ్య ఏకాభిప్రాయం కుదరలేదు. ఇక పదో షెడ్యూల్‌లో ఉన్న 142 సంస్థల్లో తెలుగు అకాడమీ, తెలుగు యూనివర్సిటీ, అంబేద్కర్ యూనివర్సిటీ వంటి 30 సంస్థల పంపిణీపై ఇంకా వివాదాలు కొనసాగుతున్నాయి.

హైదరాబాద్‌కు ఏపీ సీఎం చంద్రబాబు

నవతెలంగాణ-బంజారా హిల్స్



ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టిన తర్వాత తొలిసారిగా చంద్రబాబునాయుడు శుక్రవారం సాయంత్రం హైదరాబాద్‌కు చేరుకున్నారు. ఈ సందర్భంగా ఎయిర్‌పోర్టు నుంచి జూబ్లీహిల్స్‌లోని తన నివాసం వరకు టీడీపీ శ్రేణులు చంద్రబాబు ర్యాలీ నిర్వహించారు. సాయంత్రం 7 గంటలకు బేగంపేట విమానాశ్రయానికి చేరుకున్న ఆయనకు శ్రేణులు ఘన స్వాగతం పలికారు. టపాకాయలు పేల్చారు. రోడ్డు మార్గంలో ప్రజలకు అభివాదం చేస్తూ చంద్రబాబు ముందుకు సాగారు. జోరు వర్షంలోనూ సైతం తనకోసం వచ్చిన అభిమానులు, కార్యకర్తలకు చంద్రబాబు ధన్యవాదాలు తెలిపారు. సుమారు రెండు నుంచి మూడు గంటల పాటు ర్యాలీ వర్షంలోనే కొనసాగింది. బేగంపేట నుంచి జూబ్లీహిల్స్ వరకు టీడీపీ ఫ్లెక్సీలు, తోరణాలతో ఆ రహదారి పసుపు మయంగా మారింది. చంద్రబాబు తెలంగాణ పర్యటన నేపథ్యంలో పోలీసులు కట్టుదిట్టమైన భద్రత ఏర్పాట్లు చేశారు.

(మొదటిపేజీ తరువాయి)

నాయకులు సామ రామ్మోహన్‌రెడ్డి, పవన్ మల్లాది, ప్రొఫెసర్ రియాజ్, టీచర్ల జేఏసీ నాయకులు హర్షవర్ధన్‌రెడ్డి, ఓయూ విద్యార్థి నాయకులు చనగాని దయాకర్, మానవతారాయ్, బాలలక్ష్మి, చారకొండ వెంకటేష్, కాల్వ సుజాత తదితరులు పాల్గొన్నారు. దాదాపు మూడు గంటల పాటు నిరుద్యోగులకు సంబంధించిన డిమాండ్లు, జరుగుతున్న ఆందోళనలను గురించి సీఎం వారిని అడిగి తెలుసుకున్నారు. వెంటనే ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారితోపాటు సంబంధిత అధికారులను పిలిపించి మాట్లాడారు. నిరుద్యోగులు లేవనెత్తిన డిమాండ్లను పరిష్కరించేందుకు ఉన్న సాధ్యాసాధ్యాలపై చర్చించారు. అనంతరం ముఖ్యమంత్రి ఒక ప్రకటన విడుదల చేశారు.

నిరుద్యోగులకు మరింత నష్టం

నిరుద్యోగులకు ఇచ్చిన హామీ ప్రకారం తమ ప్రభుత్వం ఇప్పటికే 28,942 ఉద్యోగ నియామకాలు చేపట్టిందని సీఎం గుర్తు చేశారు. ఏండ్లకు ఏండ్లుగా పెండింగ్‌లో ఉన్న గ్రూప్-1, గ్రూప్-2, గ్రూప్-3 నియామకాలకు ఉన్న కోర్టు చిక్కులన్నింటినీ అధిగమించామని తెలిపారు. జాబ్ క్యాలెండర్ ప్రకారం పోటీ పరీక్షలను నిర్వహించి, ఉద్యోగాలను భర్తీ చేసేందుకు ప్రయత్నిస్తున్నామని పేర్కొన్నారు. శాసనసభ బడ్జెట్ సమావేశాల్లోనేలో చర్చించి జాబ్ క్యాలెండర్ విడుదల చేస్తామని ముఖ్యమంత్రి వెల్లడించారు. కేంద్ర ప్రభుత్వ నియామక పరీక్షలు, వివిధ బోర్డులు నిర్వహించే పరీక్షలతో ఆటంకాలు ఏర్పడకుండా నిరుద్యోగులకు పూర్తి న్యాయం జరిగేలా క్యాలెండర్ రూపొందిస్తామని తెలిపారు. ఇంత కీలకంగా తమ ప్రభుత్వం నిరుద్యోగుల విషయంలో కసరత్తు చేస్తుంటే కొందరు మాత్రం రాజకీయ ప్రయోజనాల కోసం నిరుద్యోగుల జీవితాలతో చెలగాటమాడుతున్నారని ఆరోపించారు. కొందరు చేసే కుట్రలతో నోటిఫికేషన్లలోని నిబంధనలకు విరుద్ధంగా నిర్ణయాలు తీసుకుంటే ఉద్యోగాలు భర్తీ చేసే ప్రక్రియ నిలిచిపోతుందనీ, నిరుద్యోగులు

బీఆర్ఎస్ లెక్కే చేస్తే.. నోటిఫికేషన్లు రద్దయ్యే ప్రమాదం

మరింత నష్టపోతారని ఆందోళన వ్యక్తం చేశారు.

గ్రూప్-1 నోటిఫికేషన్ నిబంధనలు మారిస్తే సమస్యలు

గ్రూప్-1 ప్రిలిమినరీ పరీక్షకు సంబంధించి 1:50 నిష్పత్తి చొప్పున కాకుండా 1:100 ప్రకారం మెయిన్స్‌కు ఎంపిక చేయాలనే డిమాండ్‌పై సుదీర్ఘంగా చర్చించామని రేవంత్‌రెడ్డి తెలిపారు. గత ప్రభుత్వం 2022లో వేసిన గ్రూప్-1 ప్రశ్నాపత్రం లీకేజీ, తప్పుడు నిర్ణయాల కారణంగా రెండు సార్లు వాయిదా పడిందని గుర్తు చేశారు. కాంగ్రెస్ అధికారంలోకి రాగానే సుప్రీంకోర్టులో ఉన్న పిటిషన్ వెనక్కి తీసుకుందని అధికారులు సీఎంకు వివరించారు. పాత నోటిఫికేషన్‌ను రద్దు చేసి అదనంగా మరిన్ని పోస్టులతో కొత్త నోటిఫికేషన్‌ను జారీ చేసిందని తెలిపారు. 12 ఏండ్ల తర్వాత చేపట్టిన గ్రూప్-1 పరీక్షకు నాలుగు లక్షల మంది అభ్యర్థులు పోటీ పడ్డారని వివరించారు. ఇటీవలే ప్రిలిమినరీ పరీక్షను టీజీపీఎస్సీ పకడ్బందీగా నిర్వహించిందని పేర్కొన్నారు. నోటిఫికేషన్ ప్రకారం ప్రిలిమ్స్‌లో మెరిట్ ఆధారంగా ఒక్కో పోస్టుకు 50 మంది చొప్పున మెయిన్స్‌కు ఎంపిక చేస్తామని వివరించారు. ఇప్పుడు 100 మందిని ఎంపిక చేసేలా నిబంధనలను సవరిస్తే కోర్టులు జోక్యం చేసుకునే ప్రమాదముందని అధికారులు సీఎంకు తెలిపారు. అదే జరిగితే మొత్తం నోటిఫికేషన్ మళ్లీ నిలిచిపోతుందని పేర్కొన్నారు. నోటిఫికేషన్‌లో ఉన్న నిబంధనలను మార్చితే న్యాయపరంగా చెల్లుబాటు కాదని సీఎంకు వివరించారు. గ్రూప్-1 పరీక్ష రెండోసారి రద్దయినప్పుడు హైకోర్టు చేసిన వ్యాఖ్యలను సీఎం దృష్టికి తీసుకెళ్లారు. అప్పటి నోటిఫికేషన్‌లో ఉన్న బయోమెట్రిక్ పద్ధతిని ఎందుకు పాటించలేదనే ఏకైక కారణంతో హైకోర్టు పరీక్షను రద్దు చేసిందని గుర్తు చేశారు. 1999లో యూపీఎస్సీ వర్సెస్ గౌరవ్ ద్వివేది కేసులో సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పును ఉదహరించారు. నోటిఫికేషన్‌లో పేర్కొన్న దానికంటే ఎక్కువ మందికి అవకాశమిస్తే, ముందుగా ఉన్నవాళ్లకు అన్యాయం జరిగినట్టేనని సుప్రీంకోర్టు స్పష్టం చేసిందని సీఎంకు వివరించారు.

గ్రూప్-2, 3 పోస్టులు పెంచితే నోటిఫికేషన్‌ను ఉల్లంఘించినట్టే

గ్రూప్-2, గ్రూప్-3 పోస్టుల పెంపుపైనా చర్చించామని రేవంత్‌రెడ్డి తెలిపారు. పరీక్షల ప్రక్రియ కొనసాగుతున్న సమయంలో పోస్టులను పెంచటం కూడా నోటిఫికేషన్‌ను ఉల్లంఘించినట్టే అవుతుందనీ, అప్పుడు కూడా కోర్టులు జోక్యం చేసుకునే పరిస్థితి ఉంటుందని సీఎం దృష్టికి అధికారులు తీసుకెళ్లారు. గ్రూప్-1 కు కొత్త నోటిఫికేషన్ ఇచ్చినందున పోస్టుల సంఖ్య పెంచటం సాధ్యమైందనీ, గ్రూప్-2, గ్రూప్-3 నోటిఫికేషన్లకు అలాంటి వెసులుబాటు లేదని వివరించారు. గ్రూప్-2, డీఎస్సీ పరీక్షలు ఒకదాని వెంటే ఒకటి ఉండటంతో అభ్యర్థులు నష్టపోతున్నారని విద్యార్థి సంఘం నాయకులు సీఎం దృష్టికి తెచ్చారు. ఈనెల 18 నుంచి వచ్చేనెల ఐదు వరకు డీఎస్సీ పరీక్షలున్నాయనీ, ఆ వెంటనే వచ్చేనెల ఏడు, ఎనిమిది తేదీల్లో గ్రూప్-2 పరీక్షలుండటంతో సన్నద్ధమయ్యేందుకు అభ్యర్థులు ఇబ్బంది పడుతున్నారని తెలిపారు. పరీక్షల తేదీల విషయంలో టీజీపీఎస్సీ, విద్యాశాఖతో చర్చించి తదుపరి నిర్ణయం తీసుకుంటామని సీఎం వారికి హామీ ఇచ్చారు.

కరెంటు బిల్లులపై క్యూఆర్ కోడ్

(మొదటిపేజీ తరువాయి)

నిలిపివేసినా, బిల్లు చెల్లింపులపై ఆ ప్రభావం ఏమీ పడలేదని టీజీఎస్పీడీసీఎల్ ఉన్నతాధికారులు తెలిపారు. ఈనెలలో ఇప్పటివరకు 1.20 లక్షల మంది వినియోగదారులు బిల్లు చెల్లింపులు చేశారని వివరించారు. ఈ పరిస్థితుల నేపథ్యంలో బిల్లు చెల్లింపుల్లో జాప్యాన్ని నివారిస్తూ, వినియోగదారులకు మరింత సులభమైన, సౌకర్యవంతమైన పద్ధతిలో కరెంటు బిల్లుపైనే క్యూఆర్ కోడ్ ముద్రించాలని నిర్ణయించినట్టు తెలిసింది. వినియోగదారులు తమ మొబైల్ ఫోన్ ద్వారా ఈ క్యూఆర్ కోడ్‌ను స్కాన్ చేసి, సులభంగా బిల్లులు చెల్లించవచ్చని అధికారులు చెప్తున్నారు. ఈ తరహా బిల్లులు ఆగస్టు ఒకటి నుంచి జారీచేసేందుకు అధికారులు ఏర్పాట్లు చేస్తున్నారు. దీనికోసం బ్యాంకర్లతో సమావేశం ఏర్పాటు చేస్తున్నారు. అయితే డిస్కంలు ఈ తరహా క్యూఆర్ కోడ్ పేమెంట్స్‌ను ఇంటిగ్రేటెడ్ కస్టమర్ సర్వీస్ సెంటర్లలో ఎస్టిమేషన్ పేమెంట్స్‌తో పాటు కొన్ని రకాల బిల్లు చెల్లింపులను స్వీకరిస్తున్నాయి.

భోలే బాబాకు రూ.100 కోట్ల ఆస్తులు

వీటిని నిర్వహిస్తున్నారు. ఆయనకు అత్యంత సన్నిహితంగా ఉండే వారే వీటి నిర్వహణ కార్యకలాపాలు చూస్తున్నారు. నిత్యం తెలుపు రంగు దుస్తులు, టై, కళ్లద్దాల్లో కనిపించే ఆయన అనుచరులకు దర్శనమిచ్చే సమయంలో భారీ పరేడ్‌తో వస్తారు. దాదాపు 16 మంది వ్యక్తిగత కమాండోలు ఆయన కారుకు ముందు 350 సీసీ బైక్‌లపై ప్రయాణిస్తూ దారిని క్లియర్ చేస్తారు. వెనక 15-30 కార్లతో ఆయన కాన్వాయ్ ఉంటుంది. దీంట్లో తెల్లటి టయోటా ఫార్చునర్ కారులో ఆయన ప్రయాణిస్తారు. కారు సీట్లతో సహా ఇంటీరియర్ సైతం పూర్తిగా తెలుపు రంగులోనే ఉంటుందని ఆయన అనుచరుల్లో కొంతమంది తెలిపారు. సూరజ్‌పాల్ మెయిన్‌పురిలోని ఆశ్రమంలో నివాసముంటారు. హరి నగర్‌గా పిలిచే ఈ ఆశ్రమం 13 ఎకరాల్లో విస్తరించి ఉంది. భోలే బాబా , ఆయన భార్య కోసం ఇక్కడ దాదాపు ఆరు విలాసవంతమైన గదులు నిర్మించినట్టు సమాచారం. అలాగే ఆశ్రమంలోకి ప్రవేశిస్తుండగానే దానికి రూ.10 వేల నుంచి రూ.2.5 లక్షల వరకు ఇచ్చిన 200 మంది దాతల వివరాలు ఉంటాయని తెలుస్తోంది. ఇటావాలో మరో కొత్త ఆశ్రమం నిర్మాణంలో ఉంది. జెన్ పేపర్ లీక్ నిందితుడితో బాబాతో లింకులు బోలేబాబా అలియాస్ సూరజ్ పాల్‌కి జెన్ రిక్రూట్‌మెంట్ పరీక్ష పేపర్ లీక్ కేసు నిందితుడితో సంబంధాలు ఉన్నట్లు విచారణలో వెల్లడైంది. రాజస్థాన్‌కి చెందిన హర్షవర్ధన్ మీనాతో సంబంధాలు ఉన్నట్లు ఏడీజీపీ (స్పెషల్ ఆపరేషన్ గ్రూప్) వి.కె.సింగ్ తెలిపారు. 2020 జూనియర్ ఇంజనీర్ ఎగ్జామ్ (జెఇఎన్) రిక్రూట్ మెంట్ పరీక్ష పేపర్ లీక్ కేసులో హర్షవర్ధన్ ప్రధాన నిందితుడు. రాజస్థాన్ వచ్చినప్పుడల్లా బోలే బాబా దౌసాలోని హర్షవర్ధన్ నివాసంలో ఉండేవాడని చెప్పారు.

ఈ ఏడాది జనవరిలో పేపర్ లీక్ కేసులో దౌసాలోని హర్షవర్ధన్ నివాసంలో సోదా చేశామని, ఆ సమయంలో అక్కడే ఉన్న బోలేబాబా పారిపోయారని అన్నారు. అయితే అతనికి ఈ కేసుతో సంబంధం ఉందా లేదా అన్నది తెలియాల్సి వుందని అన్నారు. హర్షవర్ధన్ నివాసంలో కూడా సత్సంగ్ కార్యక్రమాన్ని నిర్వహించే వాడని చెప్పారు. అతనికి సంబంధించిన పోస్టర్లు, బ్యానర్లు నివాసంలో అంటించి ఉన్నాయని అన్నారు. హత్రాస్ తొక్కిసలాట వీడియోలను చూసినపుడు బోలేబాబాను కొందరు ఎస్ఓజీ అధికారులు గుర్తించారని చెప్పారు.

చీఫ్ ఎలక్టోరల్ ఆఫీసర్‌గా సుదర్శన్‌రెడ్డి : సీఈసీ ఆదేశాలు

(మొదటిపేజీ తరువాయి)

శుక్రవారం ఆదేశాలు వెలువడ్డాయి. ప్రస్తుత సీఈవో వికాస్‌రాజ్‌ను ఈసీ రిలీవ్ చేసింది. ఆయన రాష్ట్ర జీఏడీలో రిపోర్టు చేయాల్సి ఉంటుంది. నూతన సీఈవోగా నియమితులైన సుదర్శన్‌రెడ్డి రెండు వారాల క్రితం జీఏడీ ముఖ్యకార్యదర్శిగా బాధ్యతలు చేపట్టారు. అంతలోనే మళ్లీ తాజా నియామకం చేయడం గమనార్హం. సుదర్శన్‌రెడ్డి 2002 ఐఏఎస్ అధికారి. ఉమ్మడి రాష్ట్రంతోపాటు తెలంగాణలోనూ పలు కీలక హోదాల్లో పనిచేశారు. పాడేరు, రంగారెడ్డి, రాజమండ్రి తదితర ప్రాంతాల్లో విధులు నిర్వర్తించారు. రంగారెడ్డి జాయింట్ కలెక్టర్‌గా, కర్నూల్ కలెక్టర్‌గా బాధ్యతలు చేపట్టారు. మున్సిపల్ పరిపాలనా పట్టణ విభాగం సంయుక్త కార్యదర్శిగా, జలమండలి ఎండీగా పనిచేశారు.

బ్రిటన్‌లో 'లేబర్' ఘన విజయం

(మొదటిపేజీ తరువాయి)

కావడానికి ఇంకా కొంత వ్యవధి పట్టవచ్చు. అయితే, ఇప్పటివరకు వెల్లడైన ఫలితాలు, ఆధిక్యతలను బట్టి చూస్తే, లేబర్ పార్టీ 412 సీట్లు గెలుచుకుంది. కన్సర్వేటివ్స్‌కు 121 స్థానాలు దక్కాయి. మొత్తం మీద కన్సర్వేటివ్స్ పద్నాలుగేండ్ల పాలనకు బ్రిటన్ ప్రజలు చరమగీతం పాడారు.

హత్రాస్‌కు రాహుల్

(మొదటిపేజీ తరువాయి)

చీఫ్ అజయ్ రాయ్, రాష్ట్ర కాంగ్రెస్ ఇన్‌చార్జ్ అవినాష్ పాండే, పార్టీ అధికార ప్రతినిధి సుప్రియా శ్రీనాథేలు ఆయన వెంట ఉన్నారు. హత్రాస్ దుర్ఘటనపై విచారణ జరిపేందుకు యూపీ ప్రభుత్వం బుధవారం రిటైర్డ్ హైకోర్టు న్యాయమూర్తి నేతృత్వంలో ముగ్గురు సభ్యుల న్యాయ కమిషన్‌ను ఏర్పాటు చేసిన విషయం విదితమే. తొక్కిసలాట ఘటన అనంతరం యూపీలోని యోగి సర్కారుపై దేశవ్యాప్తంగా తీవ్ర విమర్శలు వచ్చాయి.

ఐదెకరాలలకే కటాఫ్!

(మొదటిపేజీ తరువాయి)

చర్చించడంతోపాటు రైతుభరోసా విధివిధానాలపై మంత్రివర్గ ఉపసంఘం చర్చించింది. ఇదే అంశంపై చర్చించేందుకు ఈనెల 16న మరోసారి భేటీ కావాలని నిర్ణయించింది. రైతు భరోసాపై రైతుల నుంచి అభిప్రాయాలను సేకరించాలని ఉపసంఘం నిర్ణయించింది. ఈనెల 11 నుంచి 16 వరకు అన్ని జిల్లాలో రైతుల అభిప్రాయాలు తీసుకోనుంది. రోజుకు మూడు సమావేశాల చొప్పున జిల్లా మంత్రుల ఆధ్వర్యంలో రైతులతో భేటీ కానుంది. ఐదెకరాలకే రైతుభరోసా కటాఫ్ పెట్టాలనే అంశంపై అధికారులతో చర్చించినట్టు తెలిసింది. 92శాతంగా ఉన్న సన్న, చిన్నకారు రైతులకు ఎక్కువగా ఐదెకరాల లోపు భూమే ఉందని ఉపసంఘం భావిస్తోంది. గత ప్రభుత్వంలో రైతు బంధు నిధులను చేయడంలో రూ. 26వేల కోట్లు దుర్వినియోగానికి గురి అయినట్టు ఉపసంఘానికి వ్యవసాయ అధికారులు నివేదకనిచ్చారు. ఈ క్రమంలో ఇప్పటికే రైతుల నుంచి సేకరించిన అభిప్రాయాలను సబ్ కమిటీకి అందజేశారు. రాష్ట్రంలో సాగు భూమి లెక్కలను అధికారులు మంత్రివర్గానికి అందించినట్టు తెలిసింది.

బెయిల్ కోసం సుప్రీం కోర్టుకు కవిత

నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

ఢిల్లీ ఎక్సైజ్ పాలసీ కేసులో అరెస్టయి తీహార్ జైల్లో ఉన్న బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవితతో పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌తో పాటు మాజీ మంత్రి హరీశ్ రావు శుక్రవారం ములాఖాత్ అయ్యారు.. ఆమెతో మాట్లాడి ధైర్యంగా ఉండాలని కోరారు.న్యాయవ్యవస్థపైన పూర్తి నమ్మకం ఉందనీ, త్వరలోనే బెయిల్ లభిస్తుందని భరోసా వ్యక్తం చేశారు. ఆమె బెయిల్ అభ్యర్థనను హైకోర్టు తిరస్కరించిన నేపథ్యంలో సుప్రీంకోర్టుకు వెళ్లేందుకు ప్రయత్నాలు చేస్తున్నట్టు బీఆర్ఎస్ నేతలు తెలిపారు.



నవతెలంగాణ-హైదరాబాద్

ప్రపంచ చాంపియన్, హైదరాబాదీ మియా భాయ్ మహ్మద్ సిరాజ్‌కు

చాంపియన్‌కు స్వాగతం

సిరాజ్‌కు జన నీరాజనం
హైదరాబాద్‌లో భారీ ర్యాలీ

తెలుగు అభిమానులు బ్రహ్మరథం పట్టారు. ఐసీసీ 2024 టీ20 ప్రపంచకప్ సాధించిన తొలిసారి హైదరాబాద్‌కు చేరుకున్న మహ్మద్ సిరాజ్‌కు నగరంలో అభిమానులు భారీ స్థాయిలో స్వాగతం పలికారు. శంషాబాద్ విమానాశ్రయంలోనే మొదలైన సందడి.. మెహిదిపట్నంలో భారీ ర్యాలీతో ముగిసింది. సాయంత్రం ఆరు గంటలకు హైదరాబాద్‌కు చేరుకున్న మహ్మద్ సిరాజ్‌కు హైదరాబాద్ క్రికెట్ సంఘం (హెచ్‌సీఏ) తరఫున సీఈవో సునీల్, రవి కుమార్‌లు పుష్పగుచ్ఛంతో స్వాగతించారు. మెహిదిపట్నంలోని సరోజిని కంటి ఆసుపత్రి నుంచి ఈద్గా గ్రౌండ్ వరకు మహ్మద్ సిరాజ్ విజయోత్సవ ర్యాలీ సాగింది. 'బడే మియాన, హైదరాబాద్ పేస్ గన' అంటూ అభిమానులు పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. టీ20 ప్రపంచకప్ మెడల్, జాతీయ పతాకం పట్టుకుని సిరాజ్ భావోద్వేగానికి లోనయ్యాడు. డీజే, బ్యాండ్, బాణాసంచా, అభిమానుల సందడితో మెహిదిపట్నం ప్రాంతం జన జాతరను తలపించింది. చాంపియన్ స్టార్‌కు స్వాగతం పలికిందుకు అభిమానులు, ప్రజలు రోడ్డుకు ఇరు వైపులా బారులుతీరారు. నగరం నలుమూలల నుంచి అభిమానులు రావటంతో ముందస్తు ఏర్పాట్లు చేయటంలో పోలీసుల విఫలం అయ్యారు!.

ఇక కుర్రాళ్ల వేట!

- నేడు జింబాబ్వేతో తొలి టీ20 పోరు
- సిరీస్ క్లీన్‌స్వీప్‌పై గిల్ సేన గురి

సాయంత్రం 4.30 నుంచి సోనీస్పోర్ట్స్‌లో..

ఓ పక్క 2024 ఐసీసీ టీ20 ప్రపంచకప్ విజయోత్సవ క్షణాల నుంచి అభిమానులు ఇప్పటికీ బయటపడలేదు. సుదీర్ఘ విరామం అనంతరం వరల్డ్‌కప్ సాధించిన టీమ్ ఇండియాకు స్వదేశంలో కనీవినీ ఎరుగని ఘన స్వాగతం లభించింది. క్రికెటర్లు, అభిమానులు పొట్టి కప్ప మత్తులోనే ఉన్నారు!.


మరోవైపు, స్వదేశంలో జరుగబోయే 2026 ఐసీసీ టీ20 ప్రపంచకప్ సమర సన్నాహకం పూరించేందుకు కుర్రాళ్లు జింబాబ్వే పర్యటనలో సిద్ధమవుతున్నారు. కోహ్లి, రోహిత్, జడేజా వీడ్కోలుతో జట్టులో కనీసం మూడు బెర్తులు ఖాళీ అయ్యాయి. పొట్టి ఫార్మాట్ జట్టులో స్థానం సుస్థిరం చేసుకునేందుకు జింబాబ్వేతో సిరీస్‌లో సత్తా చాటేందుకు ఎదురు చూస్తున్నారు. భారత్, జింబాబ్వే ఐదు మ్యాచుల టీ20 సిరీస్‌లో నేడు తొలి సమరం.

నవతెలంగాణ-హరారే

ఐసీసీ టీ20 ప్రపంచకప్ నయా చాంపియన్‌కు స్వదేశంలో అఖండ స్వాగతం. స్వదేశంలో సంబురాల్లో మునిగినా.. భవిష్యత్ ప్రణాళికలను అప్పుడే పట్టాలు ఎక్కించింది బీసీసీఐ. 15 మందితో కూడిన యువ జట్టుతో శుభ్‌మన్ గిల్ జింబాబ్వే పర్యటనకు వెళ్లాడు. దిగ్గజాలు విరాట్ కోహ్లి, రోహిత్ శర్మ రవీంద్ర జడేజా స్థానాలు సొంతం చేసుకునేందుకు కుర్రాళ్లు కన్నేశారు. మరోవైపు జింబాబ్వే టీ20 ప్రపంచకప్‌కు అర్హత సాధించకపోయినా.. చాంపియన్ టీమ్‌కు గట్టి పోటీ ఇచ్చి అందరి దృష్టిని ఆకర్షించేందుకు ఎదరుచూస్తుంది. హరారేలో నేడు భారత్, జింబాబ్వే తొలి టీ20 పోరు.

కుర్రాళ్లపైనే ఫోకస్

అభిషేక్ శర్మ.. ఐపీఎల్ 2024లో ట్రావిశ్ హెడ్‌తో కలిసి టీ20 బ్యాటింగ్ గతిని మార్చివేసిన విధ్వంసకారుడు. పవర్‌ప్లేలోనే కాదు మిడిల్ ఓవర్లలోనూ నిలకడగా బౌండరీలు బాదగల సత్తా ఉన్నోడు. ఐపీఎల్ 2024లో అత్యధిక సిక్సర్లు కొట్టిన అభిషేక్ శర్మ నేడు భారత్ తరఫున తొలి మ్యాచ్



ఆడనున్నాడు. స్వదేశంలో విజయోత్సవంలో మునిగితేలుతున్న యశస్వి జైస్వాల్ తొలి రెండు మ్యాచులకు అందుబాటులో ఉండటం లేదు. దీంతో కెప్టెన్ శుభ్‌మన్ గిల్‌తో కలిసి ఇన్నింగ్స్ ఓపెన్ చేయనున్నాడు. అభిషేక్ శర్మ పవర్ హిట్టింగ్ స్కిల్స్‌పై ఎక్కువగా ఫోకస్ ఉండనుంది. టీ20 ప్రపంచకప్ జట్టుకు అనూహ్యంగా దూరమైన రింకూ సింగ్.. ఈ ఏడాది ఐపీఎల్‌లో మెరిసేందుకు పెద్దగా అవకాశం చిక్కలేదు. మే 26 తర్వాత ఆటకు దూరంగా ఉన్న రింకూ సింగ్ నేడు మైదానంలో ఏం మ్యాజిక్ చేస్తాడో చూడాలి. సంజు శాంసన్ జింబాబ్వేకు చేరేందుకు సమయం పట్టనుండటంతో.. ధ్రువ్ జురెల్ పొట్టి ఫార్మాట్‌లో అరంగ్రేటం చేసేందుకు అవకాశం కనిపిస్తుంది. స్పిన్‌కు సహకరించే పిచ్‌పై రవి బిష్ణోయ్, వాషింగ్టన్ సుందర్‌లు మాయ చేసేందుకు ఎదురు చేస్తున్నారు. అవేశ్ ఖాన్, తుషార్ దేశ్‌పాండే, ఖలీల్ అహ్మద్ పేస్ బాధ్యతలు పంచుకోనున్నారు. బ్యాటింగ్ లైనప్‌లో రియాన్ పరాగ్, రుతురాజ్ గైక్వాడ్ కీలకం కానున్నారు.

పోటీ ఇవ్వగలరా?

ఆతిథ్య జింబాబ్వే టీ20 సిరీస్‌లో ఒక్క విజయమైనా సాధించాలనే సంకల్పంతో బరిలోకి దిగుతోంది. భారత్‌తో మ్యాచ్ కావటంతో జింబాబ్వే బోర్డుకు కాసుల కొరత తీరనుండగా.. మెరుగైన ప్రదర్శనతో గ్లోబల్ టీ20 ఫ్రాంచైజీలను ఆకర్షించవచ్చని క్రికెటర్లు ఆశిస్తున్నారు. కెప్టెన్ సికందర్ రజా ప్రపంచ శ్రేణి ఆటగాడు. కానీ అతడికి సహచరుల నుంచి ఏ మేరకు మద్దతు లభించేది అనుమానమే. భారత జట్టు కుర్రాళ్లతో కూడినా.. అందరూ ఐపీఎల్‌లో వీరోచిత ప్రదర్శన చేసిన వారే. జింబాబ్వే జట్టులో చాలా మంది క్రికెటర్లు ఈ సిరీస్‌తో అంతర్జాతీయంగా తమను తాము పరిచయం చేసుకోవాలని తపన పడుతున్నారు.

పిచ్, వాతావరణం

హరారేలో ఈ ఏడాది జరగనున్న తొలి టీ20 మ్యాచ్ ఇదే. ఇక్కడ జరిగిన మ్యాచుల్లో ఓ మోస్తరు స్కోర్లే నమోదయ్యాయి. గత 12 మ్యాచుల్లో తొలి ఇన్నింగ్స్‌ల్లో నాలుగు సార్లు మాత్రమే 150 ప్లస్ పరుగులు వచ్చాయి. ఈ పిచ్‌పై స్పిన్నర్లు మెరుగ్గా రాణించారు. పేసర్లకు ఆశించిన సహకారం లభించకపోవచ్చు. నేడు భారత్, జింబాబ్వే తొలి టీ20కి ఎటువంటి వర్షం సూచనలు లేవని వాతావరణ శాఖ సమాచారం.

తుది జట్లు (అంచనా)

భారత్ : శుభ్‌మన్ గిల్ (కెప్టెన్), అభిషేక్ శర్మ, రుతురాజ్ గైక్వాడ్, రియాన్ పరాగ్, రింకూ సింగ్, ధ్రువ్ జురెల్, వాషింగ్టన్ సుందర్, రవి బిష్ణోయ్, అవేశ్ ఖాన్, తుషార్ దేశ్‌పాండే, ఖలీల్ అహ్మద్.

జింబాబ్వే : బ్రియాన్ బెనెట్టె, మరుమణి, సికిందర్ రజా (కెప్టెన్), కాంప్‌బెల్, నక్వీ క్లైవ్ మాదాండె, వెస్లీ, లూక్ జాంగ్వే, ఫరాజ్ అక్రమ్, వెల్లింగ్టన్ మసకద్జ, బ్లెస్సింగ్ ముజరబాని.



పావోలిని జోరు

- ప్రీ క్వార్టర్‌ఫైనల్లో ప్రవేశం
- వింబుల్డన్

లండన్ (ఇంగ్లాండ్) : వింబుల్డన్ గ్రాండ్‌స్లామ్‌లో ఇటలీ భామ జాస్మిన్ పావొలిని ప్రీ క్వార్టర్‌ఫైనల్లోకి ప్రవేశించింది. మహిళల సింగిల్స్‌లో ఏడో సీడ్ జాస్మిన్ శుక్రవారం జరిగిన మూడో రౌండ్ మ్యాచ్‌లో అలవోక విజయం సాధించింది. కెనడా క్రీడాకారిణి బియాంకపై 7-6(7-4), 6-1తో వరుస సెట్లలో విజయం సాధించింది. ఓ ఏస్ కొట్టిన జాస్మిన్.. నాలుగు బ్రేక్ పాయింట్లతో సత్తా చాటింది. పాయింట్ల పరంగా 69-52తో బియాంకపై పైచేయి సాధించింది. 12 సీడ్, అమెరికా స్టార్ మడిసన్ కీస్‌కు మూడో రౌండ్లో మెరిసింది. ఉక్రెయిన్ అమ్మాయి మార్టాపై 6-4, 6-3తో వరుస సెట్లలో గెలుపొందింది. రెండు ఏస్‌లు, నాలుగు బ్రేక్ పాయింట్లతో మడిసన్ మెప్పించింది. మార్టా ఏడు గేమ్ పాయింట్లకే పరిమితం కాగా.. మడిసన్ కీస్ 12 గేమ్ పాయింట్లతో ముందంజ వేసింది. అమెరికా అమ్మాయి ఎమ్మా నవారో మూడు సెట్ల మ్యాచ్‌లో డయానపై పైచేయి సాధించింది. రష్యా అమ్మాయి తొలి సెట్లో 6-2తో గెలుపొంది ముందంజ వేసినా.. వరుస సెట్లలో 6-3, 6-4తో పుంజుకున్న ఎమ్మా ప్రీ క్వార్టర్‌ఫైనల్‌కు చేరుకుంది. 14వ సీడ్, రష్యా అమ్మాయి దరియా కసట్కియ 6-7(6-8), 6-4, 4-6తో పౌలా బడోసాతో మ్యాచ్‌లో పోరాడి ఓడింది. పురుషుల సింగిల్స్‌లో బల్గేరియా ఆటగాడు, పదో సీడ్ గ్రిగర్ దిమిత్రోవ్ 6-3, 6-4, 6-3తో మోన్‌ఫిల్స్ (ఫ్రాన్స్)పై వరుస సెట్లలో విజయం సాధించాడు. 12వ సీడ్ టామీ పాల్ 6-3, 6-4, 6-2తో అలెగ్జాండర్ బబ్లిక్‌పై గెలుపొందాడు. ఆలస్యంగా ముగిసిన రెండో రౌండ్ మ్యాచ్‌లో అలెగ్జాండర్ జ్వెరెవ్ (జర్మనీ) 6-2, 6-1, 6-4తో ఏకపక్ష విజయం సాధించాడు.



క్వార్టర్స్‌లో ట్రెసా, గాయత్రి జోడీ

ప్రియాన్షు రజావత్ సైతం ముందంజ
కెనడా ఓపెన్ బ్యాడ్మింటన్ 2024

న్యూఢిల్లీ : కెనడా ఓపెన్‌లో భారత షట్లర్లు సత్తా చాటుతున్నారు. మహిళల డబుల్స్ విభాగంలో వర్ధమాన స్టార్స్ ట్రెసా జాలి, పుల్లెల గాయత్రి జోడీ క్వార్టర్‌ఫైనల్లోకి దూసుకెళ్లింది. ప్రీ క్వార్టర్‌ఫైనల్లో నటాశ, అలిసా జంటపై ట్రెసా, గాయత్రి జోడీ 17-21, 21-7, 21-8తో ఏకపక్ష విజయం సాధించింది. తొలి గేమ్ కోల్పోయిన మూడో సీడ్ అమ్మాయిలు.. వరుస గేముల్లో అలవోక విజయం నమోదు చేశారు. పురుషుల సింగిల్స్‌లో ప్రియాన్షు రజావత్ 21-19, 21-11తో జపాన్ షట్లర్ టకుమపై వరుస గేముల్లో గెలుపొంది క్వార్టర్‌ఫైనల్స్‌కు చేరుకున్నాడు. మహిళల సింగిల్స్‌లో అనుపమ 14-21, 21-17, 13-21తో కెనడా షట్లర్ మిచెలె లీ చేతిలో పోరాడి ఓడింది. తాన్య హేమంత్ 11-21, 13-21తో మూడో సీడ్ బుసానన్ (థాయ్‌లాండ్) చేతిలో ఓటమిపాలైంది. మిక్స్‌డ్ డబుల్స్ ప్రీ క్వార్టర్స్‌లో రోహన్ కపూర్, రుత్విక శివాని జోడీ 15-21, 21-19, 9-21తో చైనీస్ తైపీ జోడీ చేతిలో పోరాడి ఓడింది. పురుషుల డబుల్స్‌లో కృష్ణ ప్రసాద్, సాయి ప్రతీక్‌లు 19-21, 21-18, 17-21తో నిరాశపరిచారు.

పొట్టి పోరులో భంగపాటు

తొలి టీ20లో అమ్మాయిల పరాజయం

చెన్నై : భారత్, దక్షిణాఫ్రికా మహిళల తొలి టీ20లో ఆతిథ్య టీమ్ ఇండియా పరాజయం పాలైంది. వన్డే, టెస్టు సిరీస్ విజయంతో ఫేవరేట్‌గా బరిలోకి దిగిన హర్మన్‌ప్రీత్ సేనకు సఫారీ అమ్మాయిలు ఝలక్ ఇచ్చారు. 190 పరుగుల ఛేదనలో భారత్ 177/4 పరుగులే చేసింది. 12 పరుగుల తేడాతో దక్షిణాఫ్రికా విజయం సాధించింది. ఛేదనలో స్మృతీ మంధాన (46, 30 బంతుల్లో 7 ఫోర్లు, 2 సిక్స్‌లు), షెఫాలీ వర్మ (18) తొలి వికెట్‌కు 56 పరుగులతో అదిరే ఆరంభం అందించారు. హేమలత (14), హర్మన్‌ప్రీత్ కౌర్ (35) అంచనాలను అందుకోలేదు. జెమీమా రోడ్రిగస్ (53 నాటౌట్, 30 బంతుల్లో 7 ఫోర్లు, 1 సిక్స్) పోరాటం చేసినా.. భారత్‌కు భంగపాటు తప్పలేదు. తొలుత బ్యాటింగ్ చేసిన



దక్షిణాఫ్రికా నిర్ణీత 20 ఓవర్లలో 189/4 పరుగులు చేసింది. బ్రిట్స్ (81), కాప్ (57) అర్ధ సెంచరీలతో కదం తొక్కటంతో సఫారీలు భారీ స్కోరు సాధించారు. భారత్, దక్షిణాఫ్రికా రెండో టీ20 ఆదివారం జరుగనుంది.

నవచిత్రం



కళ్యాణ్ రామ్

పక్కా యాక్షన్ సినిమా

నందమూరి కళ్యాణ్ రామ్ పుట్టినరోజు సందర్భంగా ఆయన నటిస్తున్న 21వ చిత్రానికి సంబంధించి బ్రాండ్ న్యూ పోస్టర్‌ను లాంచ్ చేసి, ఆయనకు మేకర్స్ స్పెషల్ ట్రీట్ అందించారు. ఈ పోస్టర్‌లో కళ్యాణ్ రామ్ ఫెరోషియస్ అవతార్‌లో కనిపించారు. స్టైలిష్ మేకోవర్‌తో ఆయన వైలెంట్‌గా కనిపిస్తున్నారు.
ప్రదీప్ చిలుకూరి దర్శకత్వం వహిస్తున్న ఈ చిత్రంలో కళ్యాణ్ రామ్ కొన్ని డేర్ డెవిల్ స్టంట్స్ చేయనున్నారు. వీటిల్లో ఫైర్ యాక్షన్ ఎపిసోడ్ ప్రధాన ఆకర్షణగా నిలవనుంది. ముప్పా వెంకయ్య చౌదరి సమర్పణలో అశోక్ క్రియేషన్స్, ఎన్టీఆర్ ఆర్ట్స్ బ్యానర్స్ పై అశోక్ వర్ధన్ ముప్పా, సునీల్ బలుసు ఈ సినిమాని నిర్మిస్తున్నారు. విజయశాంతి ఐపీఎస్ ఆఫీసర్‌గా డైనమిక్ క్యారెక్టర్‌ని పోషిస్తోన్నారు. ఈ చిత్రంలో సోహైల్ ఖాన్, సాయి మంజ్రేకర్, శ్రీకాంత్ ప్రముఖ పాత్రల్లో కనిపించనున్నారు. ప్రస్తుతం సినిమా షూటింగ్ శరవేగంగా జరుగుతోంది.

ప్రీ ప్రొడక్షన్‌లో బింబిసార 2

వశిష్ట దర్శకత్వంలో రూపొందిన 'బింబిసార' అఖండ విజయాన్ని సాధించింది. దీనికి సీక్వెల్‌గా 'రొమాంటిక్' సినిమాను తెరకెక్కించిన అనిల్ పాదూరి 'బింబిసార2'కి దర్శకత్వం వహించనున్నారు. ఎన్టీఆర్ ఆర్ట్స్ దీన్ని నిర్మించనుంది. ప్రీ ప్రొడక్షన్ పనులు శరవేగంగా జరుగుతున్న ఈ సినిమాని అతి త్వరలోనే ప్రారంభించబోతున్నారు.

కల్కి విజయాన్ని పరిశ్రమ సక్సెస్‌గా భావిస్తున్నా



నాగ్ అశ్విన్

అమితాబ్ బచ్చన్, కమల్ హాసన్, ప్రభాస్, దీపికా పదుకొనె లీడ్ రోల్స్‌లో నటించిన చిత్రం 'కల్కి 2898 ఎడి'. వైజయంతీ మూవీస్ బ్యానర్ పై సి. అశ్వనీదత్ నిర్మించారు. మైథాలజీ -ఇన్స్‌పైర్డ్ సైన్స్ ఫిక్షన్ విజువల్ వండర్‌గా ఈనె 27న విడుదలై ప్రపంచ వ్యాప్తంగా అన్ని వర్గాల ప్రేక్షకులను అలరించి, ఎపిక్ బ్లాక్ బస్టర్ సక్సెస్‌ని అందుకుంది. రికార్డ్ బ్రేకింగ్ కలెక్షన్స్‌తో హౌస్‌ఫుల్‌గా రన్ అవుతోంది. ఈ నేపథ్యంలో శంకరపల్లిలోని 'కల్కి' సెట్స్‌లో గ్రాండ్‌గా జరిగిన మీడియా ఇంటరాక్షన్‌లో డైరెక్టర్ నాగ్ అశ్విన్ మాట్లాడుతూ, 'అందరూ మూవీ చూస్తునందుకు, ఎంకరేజ్ చేస్తున్నందుకు, ఇంత గొప్ప సక్సెస్‌ని ఇచ్చినందుకు మా టీం, వైజయంతీ మూవీస్ తరఫున థ్యాంక్స్. ఇది హోల్ ఇండస్ట్రీ సక్సెస్‌గా భావిస్తున్నాను. ఎన్నో ప్రొడక్షన్స్, యాక్టర్స్, రైటర్స్, అప్ కమింగ్ డైరెక్టర్స్‌కి ఒక డోర్ ఓపెన్ అయ్యింది. ఇలాంటి సైన్స్ ఫిక్షన్ కథలు రాసుకునే వారికి 'కల్కి' రిఫరెన్స్ పాయింట్‌లా ఉంటుంది. తెలుగు సినిమా అంటే మనకి గుర్తుకొచ్చేది 'మాయాబజార్'. మాయాబజార్ మహాభారతానికి ఒక అడాప్టేషన్. ఆ పర్టిక్యులర్ ఇన్సిడెంట్స్ మహాభారతంలో ఎక్కడా లేదు. అదొక క్రియేటివ్ ఫిక్షన్. అక్కడి నుంచే ఈ కల్కి కథకు ఇన్స్పిరేషన్ వచ్చింది. పార్ట్ 2కి సంబంధించి 20 రోజులు షూట్ చేశాం. ఇంకా చాలా చేయాలి. చాలా యాక్షన్, బ్యాక్ స్టోరీస్, న్యూ వరల్డ్స్ ఇలా చూడటానికి చాలా ఉన్నాయి. అవన్నీ ఇప్పుడు క్రియేట్ చేయాలి (నవ్వుతూ). వైజయంతీ మూవీస్ 50 ఏళ్ల జర్నీలోనే కాదు. తెలుగు సినిమా హిస్టరీలోనే ఇది వన్ అఫ్ ది మోస్ట్ ఎక్స్‌పెన్సీవ్ ఫిల్మ్. ఈ సినిమా గొప్ప సక్సెస్ సాధించి మా ఇన్వెస్ట్‌మెంట్ ఫుల్‌గా రావడం అనేది చాలా థ్యాంక్ ఫుల్‌గా భావిస్తున్నాను. ప్రభాస్‌కి ఈ కథ చెప్పినప్పుడు చాలా ఎగ్జైట్‌మెంట్ అయ్యారు. ప్రాజెక్ట్‌ని బిలీవ్ చేసి, బాగా ప్రోత్సహించారు' అని అన్నారు.

హాస్యభరిత వ్యంగ్య చిత్రం

టైటిల్‌తోనే అందరినీ ఆకర్షిస్తోన్న సెటైరికల్ ఫన్నీ ఎంటర్టైనర్ 'పైలం పిలగా'.
వ్యవసాయం చేస్తే కడుపు నిండుతుంది కానీ కోట్లు కూడబెట్టలేమని బలంగా నమ్మిన ఓ యువకుడికి అనుకోకుండా సొంతూళ్లోనే కోట్ల రూపాయల బిజినెస్ చేసుకునే అవకాశం దొరుకుతుంది. కానీ పద్మవ్యూహం లాంటి బ్యూరోక్రసీ వలలో చిక్కుకుని ఎలాంటి అవస్థలు పడ్డాడు?, చివరకు ఏం చేసాడు? తెలంగాణ నేపథ్యంలో సాగే హాస్యభరిత వ్యంగ్య చిత్రమిది. 'పిల్లా పిలగాడు' వెబ్ సిరీస్ ఫేమ్ సాయి తేజ కల్వకోట, పుష్ప సినిమా ఫేమ్ పావని కరణం జంటగా నటించారు. అగ్రతారలతో 100కి పైగా యాడ్ ఫిల్మ్ చేసిన ఆనంద్ గుర్రం దర్శకత్వంలో ఈ చిత్రం విడుదలకు సిద్ధమవుతోంది.



పావని కరణం, సాయి తేజ కల్వకోట

ఈ సినిమాలోని 'సోదు సోదు నొక్కమే నీ సోకు' అనే పాటను డైరెక్టర్ శేఖర్ కమ్ముల రిలీజ్ చేశారు. ఎన్నో సెన్సేషనల్ సాంగ్స్ అందించిన యశ్వంత్ నాగ్, రామ్ మిర్యాల, ఆనంద్ గుర్రం కాంబినేషన్‌లో వస్తోన్న ఈ పాట గురించి డైరెక్టర్ శేఖర్ కమ్ముల మాట్లాడుతూ,'మంచి సాహిత్యానికి మంచి ట్యూన్ తోడైతే ఆ పాటలు ఎవర్ గ్రీన్‌గా నిలిచిపోతాయి. అలాంటి మంచి పాటల్లో ఈ పాట కచ్చితంగా ఉంటుందని ఆశిస్తున్నాను. పాటతో పాటు సినిమా కూడా విజయవంతం కావాలని కోరుకుకుంటున్నా' అని అన్నారు. 'కంటెంట్ ఓరియెంటెడ్ కాన్సెప్ట్‌తో వస్తున్న మమ్మల్ని ప్రోత్సహిస్తున్న శేఖర్ కమ్ములకి ధన్యవాదాలు' అని ప్రొడ్యూసర్ రామకృష్ణ బొదుల చెప్పారు. హ్యాపీ హార్స్ ఫిలిమ్స్ బ్యానర్ పై రామకృష్ణబొద్దుల, ఎస్.కే.శ్రీనివాస్ ఈచిత్రాన్ని నిర్మించారు.

గల్లీ గ్యాంగ్ స్టార్స్

'క్లూ', 'మంచి కాఫీ లాంటి కథ' వంటి షార్ట్ ఫిలిమ్స్‌లో నటించిన సంజయ్ శ్రీ రాజ్‌ను హీరోగా, ప్రియ శ్రీనివాస్‌ని హీరోయిన్‌గా పరిచయం చేస్తున్న సినిమా 'గల్లీ గ్యాంగ్ స్టార్స్'.
'మే 16' అనే ప్రయోగాత్మక చిత్రాన్ని నిర్మించిన సంస్థ ఏ బి డి ప్రొడక్షన్స్ మరో అడుగు ముందుకు వేస్తూ ఈ సినిమాతో ప్రేక్షకుల ముందుకు వస్తున్నారు. ఇప్పటికే ఈ సినిమాలోని పాటలు ఆపిల్ మ్యూజిక్, స్పోటిఫై, అమెజాన్ మ్యూజిక్, రిసో ప్లేయర్, హంగమ, జియో సావన్, గాన యుట్యూబ్ మ్యూజిక్ తదితర మాధ్యమాలల్లో అందరినీ అలరిస్తున్నాయి. ఈ చిత్రంలోని 'భోలో శంకరా' పాటకి విశేష ఆదరణ లభించింది. దర్శకుడు ధర్మ మాట్లాడుతూ, 'ఈ సినిమాని నెల్లూరులో షూట్ చేశాం. ఒక గల్లీలో నివసించే అనాథలు, వాళ్ళు ఎదుర్కొనే సంఘటనల సమాహారం ఈ సినిమా' అని చెప్పారు. 'ఈ సినిమాకి సినిమాటోగ్రఫీ- ఎడిటింగ్- డి ఐ- దర్శకత్వ పర్యవేక్షణ బాధ్యతలుతో పాటు కథలో కూడా ధర్మ పాత్ర ఎంతో ఉంది' అని డైరెక్టర్ వెంకటేష్ కొండిపోగు అన్నారు. ప్రొడ్యూసర్ డా. ఆరవేటి యశోవర్ధన్ మాట్లాడుతూ, 'క్రైమ్ డ్రామా చుట్టూ జరుగుతుంది. అని ఇందులో నాలుగు ముఖ్య పాత్రలైన అనాథలు, వాళ్ళ జీవితాల చుట్టూ కథ తిరుగుతుంది. ఈనెల 26న సినిమాని రిలీజ్ చేస్తున్నాం' అని తెలిపారు.



సంజయ్ శ్రీ రాజ్, ప్రియ శ్రీనివాస్

సారంగదరియా రిలీజ్‌కి రెడీ



రాజా రవీంద్ర, యశస్విని

రాజా రవీంద్ర ప్రధాన పాత్రలో సాయిజా క్రియేషన్స్ పతాకంపై చల్లపల్లి చలపతిరావు దివ్య ఆశీస్సులతో పద్మారావు అబ్బిశెట్టి (అలియాస్ పండు) దర్శకుడిగా పరిచయం చేస్తూ ఉమాదేవి, శరత్ చంద్ర నిర్మించిన చిత్రం 'సారంగదరియా'.
ఈనెల 12న ఈ చిత్రాన్ని విడుదల చేస్తున్నారు. ఈ నేపథ్యంలో ఈ మూవీ ట్రైలర్‌ను హీరో నిఖిల్ లాంచ్ చేశారు. 'కులం అంటే రక్తం కాదు.. పుట్టుకతో రావడానికి.. మనం చేసే పనే కులం', 'మందు, సిగరెట్, పేకాట, బెట్టింగ్‌లకంటే పెద్ద వ్యసనం ఫెయిల్యూర్.. అది మనకు తెలియకుండానే మనం రాజీ పడి బతికేలా చేస్తుంది.. నువ్వింతే.. ఇంతకు మించి ఏం చేయలేవని చెప్పి బాస్ అయి కూర్చుంటుంది'. అనే డైలాగ్స్ కథ, పాత్రల లోతుని చూపిస్తున్నాయి. ఈ ట్రైలర్‌లో రాజా రవీంద్ర ఓ మిడిల్ క్లాస్ ఫాదర్, గొప్ప ఉపాధ్యాయుడిగా కనిపిస్తున్నారు. ఈ ట్రైలర్‌లో బ్యాక్ గ్రౌండ్‌లో వినిపించే పాటలు, ఆర్ఆర్ చక్కగా ఉన్నాయి. వినయ్ కొట్టి రాసిన డైలాగ్స్ ఆలోచింపజేసేలా ఉన్నాయి.

ఉమ్మడి కుటుంబం నేపథ్యంలో..

షెరాజ్ మెహ్ది దర్శకత్వంలో రూపొందిన కొత్త సినిమా 'పౌరుషం - ది మ్యాన్‌హుడ్'. యువిటీ హాలీవుడ్ స్టూడియోస్ (యూఎస్ఏ), శ్రేయ ప్రొడక్షన్స్ బ్యానర్లపై అశోక్ ఖుల్లార్, దేవేంద్ర నేగి ఈ చిత్రాన్ని నిర్మించారు.
ఓ వైపు షూటింగ్ చేస్తూనే, మరోవైపు జోరుగా ప్రమోషన్స్ చేస్తున్నారు మేకర్స్. ఇందులో భాగంగా తాజాగా చిత్ర ట్రైలర్‌ని రిలీజ్ చేశారు.
లాస్ ఏంజిల్స్‌లో జరిగిన ఈ ట్రైలర్ రిలీజ్ వేడుకలో డాక్టర్ ఒలంపియా ఏ.జెలినీ, హాలీవుడ్ హీరోయిన్, సింగర్ ల్యూబా పామ్, అంబర్ మార్టినేజ్, సాగే, హాలీవుడ్ లక్స్ ఏంజెల్స్ స్టూడియోస్ కో- ప్రొడ్యూసర్ లెన్నీ విటుల్లి ముఖ్య అతిథులుగా విచ్చేశారు.
ఉమ్మడి కుటుంబంలో ఎదురయ్యే సవాళ్లు, పాత సంప్రదాయాలను ప్రశ్నించేలా ఉంది?, యాక్షన్, ఫ్యామిలీ ఎమోషన్స్ రెండూ ఉంటాయని ట్రైలర్ ద్వారా స్పష్టం చేశారు మేకర్స్. నేటి సమాజాన్ని ఆకర్షించే సన్నివేశాలతో కట్ చేసిన ఈ



ట్రైలర్ సినిమాపై ఆసక్తి పెంచేసింది.
సౌండ్‌ట్రాక్‌ను విడుదల చేయడానికి సన్నాహాలు చేస్తున్న ఈ చిత్రంలో సుమన్ తల్వార్, మేకా రామ కృష్ణ, షెరాజ్, అశోక్ ఖుల్లార్, ఆమని, గీతా రెడ్డి తదితరులు నటిస్తున్న ఈ చిత్రానికి సంగీతం, కథ, మాటలు, స్క్రీన్‌ప్లే, దర్శకత్వం: షెరాజ్ మెహ్ది, డిఓపీ: కావేటి ప్రవీణ్.

ఫీల్ గుడ్ ఎంటర్‌టైనర్

సాయికుమార్ మరో ఫెరోషియస్ పాత్రతో ఆడియన్స్‌ను సర్‌ప్రైజ్ చెయ్యబోతున్నారు. ఆయన నటిస్తున్న తాజా చిత్రం 'ప్రణయగోదారి'. ఇందులో పెదకాపు అనే పవర్‌ఫుల్ పాత్రలో కనిపించబోతున్నారు.
పిఎల్ విఘ్నేష్ దర్శకత్వంలో రూపొందుతున్న ఈ సినిమాలో హాస్యనటుడు అలీ కుటుంబానికి చెందిన సదన్ హీరోగా నటిస్తున్నారు. ప్రియాంక ప్రసాద్ హీరోయిన్‌గా నటిస్తోంది. సునీల్ రావినూతల ముఖ్య పాత్రలో నటిసున్నారు. పిఎల్‌వి క్రియేషన్స్‌పై పారమళ్ళ లింగయ్య ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. సాయికుమార్ లుక్ పోస్టర్‌ను శుక్రవారం తెలంగాణ శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, 'మా మునుగోడు ప్రాంతానికి చెందిన పారుమళ్ళ లింగయ్య ఇలాంటి మంచి సినిమాను నిర్మించినందుకు అభినందనలు. ఆయనకు నా సహకారం ఎప్పుడూ ఉంటుంది. ఈ సినిమా ప్రేక్షకుల ఆదరణతో మంచి



విజయం సాధించాలని ఆశిస్తున్నాను' అని అన్నారు.
దర్శక, నిర్మాతలు మాట్లాడుతూ, ఫీల్‌గుడ్ ఎంటర్‌టైనర్‌గా అన్ని వర్గాల వారిని అలరిస్తుంది. టైటిల్‌కి తగ్గట్టుగా నేచురల్ లొకేషన్స్‌లో చిత్రీకరణ చేస్తున్నాం. గోదారి అందాలు, అక్కడి ప్రజల జీవన విధానాలు చిత్రంలో కనిపిస్తాయి. అతి త్వరలోనే విడుదల తేదీని ప్రకటిస్తాం' అని చెప్పారు.

Printed And Published By Nandayala Narsimha Reddy On Behalf Of Navatelangana Printers Private Limited, Printed At Nava Telangana Printers Private Limited Near Manair Hanuman Temple, Godavarikhani Bypass Road, Housing Board Colony, Karimnagar-505001, Telangana State, Published At Navatelangana Printers Private Limited, Near Manair Hanuman Temple, Godavarikhani Bypass Road, Housing Board Colony, Karimnagar-505001, Telangana State. Editor : R.Sudha Bhaskar. TEL TEL/2015/60887.